
# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-02-2026 సంపుటి -3 ఫిబ్రవరి సంచిక-11 రూ 50/-





# సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక



## సుమతి పాఠకులకు
## తెలుగు సాహితీ ప్రియులకు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు
## గత 3 సంవత్సరాలుగా
# సుమతి
## (సమగ్ర సకుటుంబ మాసపత్రికను)

**మీ ప్రేమానురాగాలతో ఆదరాభిమానాలతో ఆదరిస్తున్నందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ**

**- ఎడిటోరియల్ బోర్డ్**

## రచనలకు ఆహ్వానం

యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి.

రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com

## సుమతి పరివారం

# సుమతి

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:11

ఫిబ్రవరి 2026





**సంపాదకురాలు**

అవుతు శ్రీవిద్య

**సహ సంపాదకులు**

శ్రీనివాస్ ఈదర

**ముఖచిత్రం**

మోక్ష

**గ్రాఫిక్స్**

జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 500

ఐదేళ్ళ చందా రూ 2500

ప్రకటనలు , చందాలకు మరియు

అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathi.salahaalu@gmail.com

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

'ప్రశ్న – లక్ష మెదళ్ళ కథలిక' అంటారు పెద్దలు. అలాంటి ప్రశ్నలేవందలు, వేలల్లో వేశాడు ఉత్తరప్రదేశకి చెందిన 14 ఏళ్ల అశ్వమిత్ గౌతమ్ సోషల్ మీడియా వేదికగా అశ్వమితి చేసిన ఆ ప్రశ్నలు దేశంలో జరుగుతున్న అన్యాయాలని, అక్రమాలనిఎండగట్టేవి. అవినీతిని ఎత్తి చూపేవి. పాలకుల ప్రగల్భాలు, ప్రజం వాస్తవ స్థితిగతులని కళ్లకేకట్టినట్లు చూపించేవి. అందుకే అంబేద్కర్, భగత్ సింగ్ వారసుడిగా ఇన్స్టాలో తనని లక్షణాని ముంచి అనుసరిస్తున్నారు. ఈ చైతన్యం చూసిన పాలకులు అధికారికి ముచ్చమటలు పట్టాయి. క్షణం ఆలస్యం చేయకుండా, మైనర్ అని కూడా చూడకుండా సెక్షన్ 151ప్రయోగించి ఈ జనవరిలో అశ్వమిత్ని లక్నో పోలీసులు అరెస్టు చేశారు. గంటల వ్యవధిలోనే తను విడుదలయ్యాడు. అయితేఅరెస్టు దేశంలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

మనం కూడా ప్రశ్నించటం నేర్చుకుందాం .ధైర్యంగా సమజం లో జరుగుతున్న అవినీతిని ,అక్రమాలను నిలదీద్దాం.

మీ

**సుమతి**

## సుమతి – సుభాషితాలు

బంగారాన్ని బంగారం అని చెప్పటానికి పరీక్షలు పెడతారు

మంచి మనుశాలను మంచివాళ్ళని చెప్పటానికి కూడా అంతే

# ఈ నెల కుసుమాలు...

## అందరి కోసం


05 ముఖచిత్ర కథ
06 ఈ నెల కవిత
07 నడుస్తున్న చరిత్ర
12 అంతర్నేత్రం
32 అవగాహన
34 సెటైర్
36 చూడాల్సిన ప్రదేశం
55 నాలుగో కోతి
64 రేపటి కోసం
67 కరెంటు అఫైర్స్
76 చదవాల్సిన పుస్తకం
78 చూడాల్సిన సినిమా
85 ఒకే ఒక తప్పు
87 జీవన చిత్రాలు
89 ధారావాహిక
92 వ్యక్తి నుంచి వ్యవస్థ
94 యువత మేలుకో
98 మన కథానాయికలు
101 కార్టూన్ పేజి
102 వార్తల్లో వ్యక్తి
125 కబుర్లు
127 మన పురాణాలు
131 వాల్ పోస్టర్
133 వెబ్ పోస్టర్
145 మెదడుకు మేత
146 చిత్ర కథ–చిత్రకవిత
147 ఆధ్యాత్మికం
148 సైన్స్ కథలు
151 పిల్లల కథ
153 సృజన
154 పిల్లలు పిడుగులు
155 వార ఫలాలు


## సీరియల్స్


26 పంచవటి
39 రక్షకుడు
50 ఓడిన గెలుపు
104 గడప దీపం
134 పడిలేచిన కెరటం


## కథలు


14 ఈ రేయి తీయనిది
20 సర్దార్ పాపన్న
44 రక్తాక్షి
57 అంత్య నిష్టూరం
70 అనూహ్యం
81 శ్రావణ గీతం
109 ప్రేమ గాయం
119 చిట్టి బాబు
140 జీవితాన్ని పోగొట్టుకోకండి


## కవితలు


30 పండగొచ్చింది
31 పేగులు అరుస్తున్నాయి
33 కుతూహల హేల
66 నగర జీవి
123 లే యువతా



# ముఖచిత్ర కథ

## శివరాత్రి



మహాశివరాత్రి సమీపిస్తున్న వేళ ప్రతి శివభక్తుడి హృదయంలో ఒక ప్రత్యేకమైన ఆత్మీయ ఉత్సాహం అలుముకుంటుంది. “శివరాత్రి” అనే మాట వినగానే భక్తి, భయం, భరితం కలిసిన ఓ పవిత్ర భావన మనసును తాకుతుంది. పరమశివుని కృప కోసం, ఆయన ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఆతృతగా ఈ దినాన్ని ఎదురుచూస్తారు. భారతదేశం నలుమూలలా ఉన్న ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోతాయి. ఉపవాసం, జాగరణ, అభిషేకాలు, రుద్రపారాయణం, భజనలు ఇలా అనేక విధాలుగా శివారాధన జరుగుతుంది. భక్తి భావంతో చేసిన పూజకు మహాదేవుడు తక్షణమే ప్రసన్నమవుతాడని విశ్వాసం. అయితే అదే సమయంలో ఆచార నియమాలను ఉల్లంఘిస్తే ఆయన అసంతృప్తి చెందుతాడని శాస్త్రాలు సూచిస్తున్నాయి.

ముఖ్యంగా ఆ రోజున ధరించే వస్త్రాల విషయంలో జాగ్రత్త అవసరం. కృష్ణవర్ణ (నలుపు రంగు) దుస్తులు ధరించడం శుభప్రదం కాదని చెబుతారు. శివారాధనలో తెలుపు, పసుపు లేదా లేత రంగుల దుస్తులు ధరించడం మంచిదని భావిస్తారు. అలాగే శివలింగంపై ఎట్టి పరిస్థితుల్లోనూ తులసి దళాలు సమర్పించకూడదు. తులసి దేవి విష్ణువుకు ప్రీతికరమైనది, శివార్చనలో దీనికి స్థానం లేదని పురాణాలు వివరిస్తాయి.

అలాగే శివపూజలో కేతకి, చంపక వంటి పుష్పాలను సమర్పించడం నిషిద్ధం. వీటిని శివుడు ఇష్టపడడని ఒక పురాణకథ ఆధారంగా చెబుతారు. శివరాత్రి రోజున స్నానం చేయకముందు ఆహారం తీసుకోవడం మంచిది కాదు. ఉపవాసం చేయకపోయినా, కనీసం పవిత్ర స్నానం చేసి తర్వాతే భోజనం చేయాలని పెద్దలు సూచిస్తారు. ఇది శరీరశుద్ధితో పాటు మనోశుద్ధికి సూచికగా భావిస్తారు.

శివలింగంపై సమర్పించిన ప్రసాదాన్ని స్వయంగా తీసుకోవడం కొంతమంది శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం శ్రేయస్కరం కాదని చెబుతారు. ఆ ప్రసాదాన్ని ఇతరులకు పంచడం మంచిదని విశ్వాసం. శివారాధనలో అత్యంత ముఖ్యమైనది బిల్వదళం. మూడు ఆకులు కలిసిన సంపూర్ణ బిల్వపత్రాన్ని మాత్రమే సమర్పించాలి. చినిగిన లేదా పగిలిన బిల్వదళాన్ని అర్పిస్తే అది శుభప్రదం కాదని భావిస్తారు.

అలాగే శివపూజలో సమర్పించే అక్షతలు (బియ్యం) ఎట్టి పరిస్థితుల్లోనూ విరిగినవిగా ఉండకూడదు. బియ్యం సంపూర్ణతకు ప్రతీక. కాబట్టి సమర్పించే ముందు వాటిని పరిశీలించడం అవసరం. ప్రతి ఆచారంలోనూ ఒక లోతైన ఆధ్యాత్మిక భావన దాగి ఉంటుంది.

మహాశివరాత్రి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అది భక్తి, నియమం, ఆత్మశుద్ధి, ఆధ్యాత్మిక సాధనల సమ్మేళనం. ఆ రోజున పాటించే నియమాలు మనకు క్రమశిక్షణను నేర్పుతాయి. భక్తి భావంతో, నియమ నిష్ఠలతో శివుని ఆరాధిస్తే ఆయన అనుగ్రహం లభించి జీవితంలో శాంతి, సౌఖ్యం నెలకొంటాయని భక్తుల నమ్మకం. పరమశివుడు సర్వలోకాలకు శాంతి ప్రసాదించాలని ప్రతి భక్తుడు మనసారా ప్రార్థిస్తాడు.

# ఈ నెల కవిత

## చరిత్ర హీనులు

బాటలెన్ని వేసినా, కోటలెన్ని కట్టినా
సొంత సంతకాలు పెట్టుకో (రా )ని వాళ్ళు.
సమాజం అంగడిలో సత్తావున్న వాళ్ళకి
చవగ్గా అమ్ముడు పోయిన వాళ్ళు వీళ్ళు.
కనబడకుండా, కాల ప్రవాహంలో
తమ నెత్తురునీ సత్తువనీ సహనాన్నీ
ధారబోసి దూరమైన వాళ్ళు.
తాము కొట్టుకుపోతున్నా ఎందరికో
పట్టుకోడానికి ఆధారమై మిగిలిన వాళ్ళు.
చిట్టచివరి వరకూ ఏమీ మిగుల్చుకోనివాళ్ళు!
శతాబ్దాల నుంచీ ఎవరో చేసే దోషాలను
నిశ్శబ్దంగా పూడ్చి పెట్టింది వీళ్ళే.
శవాల్లాంటి కరెన్సీ కట్టలకు
జీవాల్ని పోసింది వీళ్లే
కూలే వీళ్ల సమాధుల్లో
పునాదులెందరో తోడారు.
పండే వీళ్ళ పంటల్లో
మొండిగా ఎందరో దోచారు.
దేశాల్ని చేసిన మనుషులు వీళ్ళు
దశల్ని మార్చేసిన మిషనులు వీళ్ళు
చరిత్రకి మెత్తని తివాసి పరచిన వాళ్ళు
దానికిందే చట్టుబండలై మరిచిన వాళ్ళు.

అలిశెట్టి ప్రభాకర్



# నడుస్తున్న చరిత్ర




## ఇరాన్‌లో ఏం జరుగుతోంది?

ఇరాన్‌లో జీవనవ్యయం పెరగడంపై అసంతృప్తితో మొదలైన ఆందోళనలు ఐదవ రోజుకు చేరుకున్న వేళ నిరసనకారులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఘర్షణల్లో మరికొంతమంది ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఇరాన్ కరెన్సీ విలువ పడిపోవడంతో చెలరేగిన నిరసనలు కొనసాగుతూ, చాలాప్రాంతాల్లో కలకలం సృష్టిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి.

ఈ నిరసనలు మొదట టెహ్రాన్‌లో మొదలయ్యాయి. బహిరంగ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే ఇరాన్ కరెన్సీ విలువ మరోసారి గణనీయంగా తగ్గడంతో అక్కడి దుకాణదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాత యూనివర్శిటీ విద్యార్థులు కూడా నిరసనల్లో పాల్గొన్నారు. ఈ ఆందోళనలు అనేక నగరాల్లో వ్యాప్తి చెందాయి. అక్కడి ప్రజలు దేశంలోని మతాధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇరాన్ చివరి షా (రాజు) కుమారుడైన బహిష్కృత నేత రెజా పహ్లావి దేశ నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని ఇచ్చిన పిలుపుతో నిరసనలు మరింతగా ఊపందుకున్నాయి. ఇరాన్ చివరి రాజు పెద్ద కుమారుడే రెజా పహ్లావి. 1979 ఇస్లాం విప్లవం తరువాత ఆయన ప్రవాసంలో ఉంటున్నారు.

2022లో మహసా అమిని అనే యువతి బురఖా సరిగ్గా ధరించలేదని మొరాలిటీ పోలీసులు ఆరోపించి కస్టడీలోకి తీసుకున్న తర్వాత ఆమె మరణించింది. దాంతో అప్పట్లో పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. కానీ ఈ నిరసనలన్నీ ఒకేస్థాయిలో జరగలేదు.

ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా నిరోధించడానికి, నిరసనలు మొదలైన టెహ్రాన్ ప్రాంతాల్లో ఇప్పుడు గట్టి భద్రతను ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది.

ఇరాన్‌లో నిరసనలు తెలుపుతున్న ఆందోళనకారులను హతమార్చాలనుకుంటే వారిని రక్షించడానికి అమెరికా రంగంలోకి దిగుతుందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి రాసిన లేఖలో అమెరికాను విమర్శించిన ఇరాన్, తమ దేశంలో జరుగుతున్న నిరసనలను



# నడుస్తున్న చరిత్ర

'హింసాత్మకం, దేశాన్ని అస్థిరపరిచే చర్యలు'గా అభివర్ణించింది.ఈ నిరసనలు పెద్ద ఎత్తున ఆస్తుల విధ్వంసానికి, ఘర్షణలకు దారి తీశాయని ఇరాన్ పేర్కొంది. ప్రజలు శాంతియుతంగా నిరసన చేసే హక్కును కాపాడాలంటూ అంతర్జాతీయ నాయకులు కోరుతున్నారు.ఇరాన్‌లోని చాలా నగరాల్లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు జరుగుతున్నాయి. ఈ నిరసనల్లో 50 మందికి పైగా నిరసనకారులు చనిపోయినట్లు రెండు మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి.

ఎవరీ పహ్లావి ?

ఇరాన్‌లోని 'నెమలి సింహాసనాన్ని' అధిష్ఠించడానికి రెజా పహ్లావిని చిన్నప్పటి నుంచే సిద్ధం చేశారు. 1979 విప్లవం తన తండ్రి రాచరికాన్ని తుడిచిపెట్టేసినప్పుడు ఆయన అమెరికాలో ఫైటర్ పైలట్ శిక్షణలో ఉన్నారు. విదేశాల నుంచే ఆయన తనతండ్రి మొహమ్మద్ రెజా షా పహ్లావిని చూశారు. ఒకనాడు పాశ్చాత్య దేశాల మద్దతు పొందిన షా, విప్లవం తరువాత ఆశ్రయం కోసం దేశదేశాలు తిరుగుతూ చివరకు ఈజిప్ట్‌లో క్యాన్సర్‌తో కన్నుమూశారు. హఠాత్తుగా అధికారం పోవడం ఈ యువరాజుకు, ఆయన కుటుంబానికి సొంత దేశం లేకుండా చేసింది. కొంతమంది రాజవంశ శ్రేయోభిలాషుల సాయంపై వారు ఆధారపడాల్సి వచ్చింది.

తరువాత దశాబ్దాలలో ఆయన కుటుంబాన్ని విషాదాలు వెంటాడాయి. ఆయన తమ్ముడు, సోదరి ఆత్మహత్య చేసుకున్నారు. అలా అనేకమంది చరిత్రలో కలిసిపోయిందని భావించిన రాజవంశానికి ఆయన ఓ ప్రతీకగా నిలిచిపోయారు. ప్రస్తుతం 65 ఏళ్ల వయసులో ఉన్న రెజా పహ్లావి మరోసారి తన దేశ భవితను తీర్చిదిద్దే ఓ పాత్రను కోరుకుంటున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెజా పహ్లావి సందేశం మరింత స్థిరంగా మారింది. 2025లో ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో పలువురు సీనియర్ ఇరాన్ జనరల్స్ మరణించారు.

ఆ తర్వాత పారిస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రెజా పహ్లావి మాట్లాడుతూ, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ కూలిపోతే తాత్కాలిక ప్రభుత్వాన్ని నడిపేందుకు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని నడపడానికి 100 రోజుల ప్రణాళికనూ పంచుకున్నారాయన.
రెజా పహ్లావి 1960 అక్టోబర్‌లో టెహ్రాన్‌లో జన్మించారు. ఆయన తండ్రికి అంతకుముందున్న ఇద్దరు భార్యలకు మగ పిల్లలు పుట్టలేదు, రెజా పహ్లావినే షాకు ఏకైక కుమారుడు. ఆయన గొప్ప సౌకర్యాలతో పెరిగారు, ప్రైవేట్ మాస్టార్లు విద్య నేర్పించారు,చిన్నప్పటి నుంచే రాచరికాన్ని రక్షించడమెలాగో పహ్లావి శిక్షణ పొందారు.

ఫైటర్ పైలట్‌గా శిక్షణ పొందేందుకు 17 ఏళ్ల వయసులో ఆయనను టెక్సాస్‌కు పంపారు. కానీ ఆయన ఇరాన్‌కు తిరిగి రావడానికి ముందే విప్లవం ఆయన తండ్రి పాలనను ముగించింది.అప్పటి నుంచి రెజా పహ్లావి అమెరికాలో నివసించారు.

ఇరాన్‌లోని ప్రతిపక్షాల కూటమిని ఏర్పాటు చేయడానికి ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇరాన్ ఫర్ ఫ్రీ ఎలక్షన్స్‌ను 2013లో ఏర్పాటు చేశారు. కానీ ఆయన ప్రయత్నాలు అంతర్గత విభేదాలు, తక్కువ మద్దతు కారణంగా చాలావరకు విఫలమయ్యాయి. భవిష్యత్తులో ఎలాంటి రాజకీయ వ్యవస్థ ఉండాలో ఇరానియన్లు నిర్ణయించుకోవడానికి జాతీయ ప్రజాభిప్రాయ సేకరణ ఉండాలని, అధికార మార్పిడి శాంతియుతంగా జరగాలని రెజా పహ్లావి చాలాసార్లు చెప్పారు.

★★★



# వెనెజ్వెలా ఆక్రమణ తర్వాత ట్రంప్ టార్గెట్ ఎవరు ?

వెనెజ్వెలా రాజధాని కారకస్‌లో భారీ భద్రత కలిగిన అధ్యక్ష భవనం నుంచి మదురో, ఆయన భార్యను రాత్రికి రాత్రే అదుపులోకి తీసుకుని గతంలో చేసిన హెచ్చరికను అమెరికా అమలు చేసింది.ఈ ఆపరేషన్ గురించి ట్రంప్ వివరిస్తూ 1823 మన్రో సిద్ధాంతాన్ని మరోసారి ప్రస్తావించారు. పశ్చిమార్ధగోళంలో అమెరికా ఆధిపత్యాన్ని సూచించే మన్రో సిద్ధాంతానికి తన పేరు కూడా కలిపి ఆయన కొత్తగా "డోన్రో డాక్ట్రిన్ (Donroe Doctrine)" అన్నారు

గ్రీన్‌ల్యాండ్

అమెరికాకు ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్‌లో పిటుఫిక్ స్పేస్ బేస్ అనే సైనిక స్థావరం ఉంది. కానీ ట్రంప్ ఆ స్థావరాన్నే కాకుండా, గ్రీన్‌ల్యాండ్ మొత్తం కావాలని కోరుకుంటున్నారు.

"జాతీయ భద్రత దృష్ట్యా మాకు గ్రీన్‌ల్యాండ్ అవసరం" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. ఆ ప్రాంతం "రష్యా, చైనా నౌకలతో నిండి ఉంది" అన్నారు.

డెన్మార్క్‌లో భాగమైన విశాలమైన ఆర్కిటిక్ ద్వీపం, అమెరికాకు ఈశాన్యంగా దాదాపు 3,200 కి.మీ దూరంలో ఉంది.స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సైనిక హార్డ్‌వేర్ ఉత్పత్తికి కీలకమైన అరుదైన నిక్షేపాలు ఇక్కడ పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతం, చైనా అమెరికా కంటే చాలా ఎక్కువగా అరుదైన ఖనిజాలను ఉత్పత్తి చేస్తోంది. ఉత్తర అట్లాంటిక్‌లో గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకమైన ప్రాంతం. ఆర్కిటిక్ వలయానికి గ్రీన్‌ల్యాండ్ ప్రవేశద్వారంలా ఉంటుంది. ధ్రువపు మంచు కరిగి కొత్త నౌకా మార్గాలు తెరుచుకుంటాయని భావిస్తుండటంతో ఆర్కిటిక్ సర్కిల్ ప్రాముఖ్యం పెరుగుతోంది.

ట్రంప్ స్పందనకు సమాధానంగా గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ అమెరికా ఈ ద్వీపాన్ని నియంత్రించాలనుకునే ఆలోచనను "ఫాంటసీ"గా పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమించుకోవడానికి అమెరికా చేసే ఏ ప్రయత్నమైనా అది మరొక నేటో సభ్యదేశంతో ఘర్షణకు దారి తీస్తుంది, ఇది కూటమిని ప్రమాదంలో పడేసే అవకాశం ఉంది.

కొలంబియా

వెనెజ్వెలాలో ఆపరేషన్ జరిగిన

కొన్ని గంటల తర్వాత, కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోను జాగ్రత్తగా ఉండమని ట్రంప్ హెచ్చరించారు.వెనెజ్వెలాకు పశ్చిమాన ఉన్న కొలంబియా గణనీయమైన చమురు నిల్వలకు నిలయం. బంగారం, వెండి, పచ్చలు, ప్లాటినం, బొగ్గువంటి ఖనిజాలకు ప్రధాన ఉత్పత్తిదారుగా ఉంది.

ఇరాన్

ప్రస్తుతం ఇరాన్‌లో పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు జరుగుతున్నాయి. మరింత మంది నిరసనకారులు చనిపోతే అక్కడి అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు అని ట్రంప్ హెచ్చరించారు.

“మేం దీన్ని చాలా నిశితంగా గమనిస్తున్నాం. గతంలో చేసినట్లే వాళ్లు ప్రజలను చంపడం మొదలుపెడితే అమెరికా నుంచి వారికి చాలా కఠినమైన స్పందన ఎదురవుతుంది” అని ఆయన ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేఖరులతో అన్నారు.

సైద్ధాంతికంగా ఇరాన్ “డోన్రో డాక్ట్రిన్” పరిధికి వెలుపల ఉంటుంది. కానీ, ట్రంప్ గతంలో ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేసిన తర్వాత, ఇరాన్ ప్రభుత్వంపై అదనపు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇరాన్ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయగల సామర్థ్యాన్ని తగ్గించడానికి ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత ఆ దాడులు జరిగాయి. ఇది 12 రోజుల ఇజ్రాయెల్–ఇరాన్ సంఘర్షణకు దారితీసింది.

గత వారం ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య జరిగిన మార్–ఎ–లాగో సమావేశంలో, అజెండాలో ఇరాన్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. 2026 లో ఇరాన్‌పై కొత్త దాడులు జరిగే అవకాశాన్ని నెతన్యాహు ప్రస్తావించారని యుఎస్ మీడియా నివేదించింది.

ఈ ప్రాంతం కొకైన్ వంటి మాదకద్రవ్యాల వ్యాపారానికి కీలకమైన కేంద్రంగా ఉంది.

ఆధారాలు లేకపోయినప్పటికీ మాదకద్రవ్యాలు తీసుకువెళుతున్నాయనే ఆరోపణలపై సెప్టెంబర్‌లో అమెరికా, కరేబియన్, తూర్పు పసిఫిక్‌లలో పడవలపై దాడులు మొదలుపెట్టినప్పటి నుంచి ట్రంప్‌కు, కొలంబియా వామపక్ష అధ్యక్షుడికి మధ్య వివాదం రాజుకుంది.

అక్టోబర్‌లో కొలంబియా అధ్యక్షుడు పెట్రోపై అమెరికా ఆంక్షలు విధించింది. ఆయన కార్టెల్స్



(అక్రమ వ్యాపార గుంపులు) వృద్ధి చెందడానికి అవకాశం ఇచ్చారని ఆరోపించింది.

ఆదివారం ఎయిర్ ఫోర్స్ వన్‌లో మాట్లాడుతూ.. “కొకైన్ తయారు చేసి అమెరికాకు అమ్మడానికి ఇష్టపడే సంకుచిత మనస్తత్వం కలిగిన వ్యక్తి కొలంబియాను పాలిస్తున్నాడు, కానీ ఎక్కువకాలం పాలించలేడు” అని ట్రంప్ అన్నారు.

కొలంబియాను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఆపరేషన్ నిర్వహిస్తుందా అని అడిగినప్పుడు, ట్రంప్ “ఇదేదో బావున్నట్టు అనిపిస్తోంది” అని బదులిచ్చారు. మాదకద్రవ్యాలపై చేస్తున్న యుద్ధంలో చరిత్రాత్మకంగా వాషింగ్టన్‌కు కొలంబియా మిత్రదేశంగా ఉంది. కార్టెల్స్‌ను ఎదుర్కోవడానికి ఏటా వందల మిలియన్ల డాలర్ల సైనిక సహాయాన్ని అందుకుంటోంది.

మెక్సికో

ట్రంప్ 2016లో అధికారంలోకి

రాగానే మెక్సికో దక్షిణ సరిహద్దు వెంబడి “గోడ నిర్మిస్తాం” అనిప్రకటించి వార్తల్లో నిలిచారు.



ట్రంప్

రెండోసారి 2025లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలి రోజున, ఆయన గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును “ గల్ఫ్ ఆఫ్ అమెరికా “గా మార్చడానికి ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు.

అమెరికాలోకి డ్రగ్స్ లేదా అక్రమ వలసదారులు ప్రవేశించకుండా నిరోధించడంలో మెక్సికో అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన తరచుగా ఆరోపించేవారు.

ఆదివారం ట్రంప్ మాట్లాడుతూ, మెక్సికో ద్వారా మాదకద్రవ్యాలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయని, ఏదో ఒకటి చేయాలని, అక్కడి కార్టెల్స్ చాలా బలంగా ఉన్నాయన్నారు.

కార్టెల్స్‌ను ఎదుర్కోవడానికి మెక్సికోకు అమెరికా దళాలను పంపడానికి ముందుకొచ్చానని ట్రంప్ అన్నారు. కానీ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మెక్సికన్ గడ్డపై అమెరికా సైనిక చర్యలను అంగీకరించమని బహిరంగంగా చెప్పారు.

క్యూబా

ఫ్లోరిడాకు దక్షిణంగా కేవలం 145 కి.మీ దూరంలో ఉన్న ఈ ద్వీప దేశం 1960ల ప్రారంభం నుంచి అమెరికా ఆంక్షల కింద ఉంది.

ఈ దేశం నికోలస్ మదురో నాయకత్వంలోని వెనెజ్వెలాతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉంది. రిపోర్టుల ప్రకారం వెనెజ్వెలా సుమారు 30 శాతం చమురును క్యూబాకు సరఫరా చేసింది. అదే సమయంలో క్యూబా వైద్యులు వెనిజ్వెలాకు వెళ్లేవారు.

ఇప్పుడు వెనెజ్వెలాలో మదురో లేకపోవడం, అక్కడి నుంచి వచ్చే చమూరు క్యూబా పొందలేకపోతే హవానా సమస్యల్లో పడే అవకాశం ఉంది.

క్యూబా ఇప్పటికే పతనానికి సిద్ధంగా ఉంది కాబట్టి, అక్కడ అమెరికా సైనిక జోక్యం అవసరం లేదని ట్రంప్ అన్నారు.

“మనం ఎటువంటి చర్య తీసుకోవాల్సిన పనిలేదనుకుంటున్నాను, దానంతటదే కుప్పకూలుతున్నట్లు కనిపిస్తోంది” అని ఆయన అన్నారు.

“వారు నిలబడగలరో నాకు తెలియదు, కానీ క్యూబాకు ఇప్పుడు ఆదాయం లేదు” అని ఆయన అన్నారు. “వారు తమ ఆదాయమంతా వెనెజ్వెలా నుంచి, వెనిజ్వెలా చమురు నుంచి పొందారని” ఆయన చెప్పారు.

క్యూబా వలసదారుల కుమారుడు అయిన అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చాలా కాలంగా క్యూబాలో పాలనా మార్పు కోసం పిలుపునిస్తున్నారు.

★★★★

# అంతర్నేత్రం

## ఆత్మ నిగ్రహం అవసరం ....



మన ఆలోచనల నుండి మనం విడివడి, వాటిని కేవలం ఒక సాక్షిగా గమనించినప్పుడు, ఆ ఉద్వేగాల తీవ్రత క్రమంగా క్షీణించి మనసు ప్రశాంత నిర్మల సాగరమవుతుంది. నదిలో కొట్టుకుపోయేవాడు ప్రవాహ వేగాన్ని కొలవలేడు, తీరాన నిలబడేవాడే దాని లోతును గ్రహించగలడు. జీవితంలో సంభవించే పరి ణామాలు కూడా అలల వంటివే: అవి మనల్ని తాకవచ్చు గానీ ముంచేయ కూడదు. ఈ నిరంతర జాగరూ కతే మనల్ని నిలబెడుతుంది. నిశ్చలత్వమే నిత్య సత్యమని గ్రహించినప్పుడే మాన వుడు పరిపూర్ణుడు కాగ లడు.

. ఒకే వృక్షంపై నివసించే రెండు పక్షు లలో ఒకటి భౌతిక ఫలాలను భుజిస్తూ సుఖదుఃఖాలకు లోనవు తుంటే, రెండవది కేవలం 'సాక్షి'గా వీక్షిస్తూ ఆనందమయంగా ఉంటుంది. లోకంలోని ద్వంద్వాలను అనుభవించేది ఒక పక్షి అయితే, ఆ అనుభవాన్ని నిర్లిప్తతతో గమనించేది మరో పక్షి. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, ఒత్తిడి కోరల్లో చిక్కుకున్న ఆధునిక మానవుడికి ఈ సాక్షిభావమే అత్యంత ఆవశ్యకమైన సంజీవని.

ఆ దివ్య దృష్టి లోనే జగత్తు అసలైన పరమార్థం నిబిడీకృతమై ఉంది. ఈ నిరంతర ఎరుక కలిగిననాడు మనిషి సామాన్య జీవి నుండి దైవత్వపు అంచులకు చేరుకుంటాడు. జ్ఞానాగ్నితో అజ్ఞానాన్ని దహించి, ఆత్మజ్ఞాన సౌరభాన్ని పొందడమే అర్ష సంస్కృతి మనకు బోధించే పరమ రహస్యం. మానవ జన్మ ధన్యమవ్వడానికి ఇటువంటి తాత్విక చింతన ఎంతో అవసరం.

భగవద్గీతలో కృష్ణ పరమాత్మ బోధించిన 'అసంగ త్వమే' ఈ సాక్షీభావం. తామరాకుపై నీటిబొ ట్టులా సంసారంలో ఉంటూనే, దేనికీ అంట కుండా ఉండటం ఒక దివ్య కళ. 'నేను కోపంగా ఉన్నాను' అని కాకుండా, 'నా మన సులో కోపం అనే తరంగం ఉద్భవించింది' అని గమనించడం ప్రారంభించిన క్షణమే ఆ వికారం ఆవిరైపోతుంది. ఇది పలాయన వాదం కాదు; పరిపూర్ణమైన అవగాహనతో కూడిన ప్రశాంత స్థితి. సుఖం వచ్చినప్పుడు అది ఒక అతిథి అని, దుఃఖం సంభవించిన ప్పుడు అది ఒక తాత్కాలిక మేఘమని భావిం చాలి.

వైదిక విజ్ఞానం మనకు అందించిన ఈ అమో ఘమైన దృక్పథం, వ్యక్తిని సమర్థుడిగా, సమాజాన్ని సలక్షణంగా తీర్చిదిద్దుతుంది. ఎక్కడైతే ద్వేషం ఉండదో, ఎక్కడైతే మమకారపు సంకెళ్లు ఉండవో, అక్కడ నిరతిశయ మైన శాంతి విరాజిల్లుతుంది. సాక్షీభావంతో జీవించడం నేర్చు కుంటే, ప్రతి రోజూ ఒక ఉత్సవమే, ప్రతి క్షణం ఒక పరమప దమే. చీకటిని నిందించడం కంటే చిన్న దీపాన్ని వెలిగిం చడం మేలు అన్నట్లు, కల్లోల ప్రపంచంలో మనశ్శాంతి అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఆ పరమాత్మ స్వరూపం! లోకాః సమస్తాః సుఖినో భవంతు!


★★★

# అవి-ఇవి



## పద్మ అవార్డును తిరస్కరించిన ఆలోక్ సాగర్

గిరిజనుల నుంచి ఈ అవార్డు వేరుచేస్తుందని వ్యాఖ్య
న్యూఢిల్లీ: గిరిజనుల సేవకు అంకితమైన ఢిల్లీ ఐఐటి మాజీ ప్రొఫెసర్, మాజీ ఆర్బిఐ గవర్నర్ రఘురాం రాజన్ గురువైన అలోక్ సాగర్ పద్మ అవార్డును నిరాకరించారు. మూడు దశాబ్దాలుగా మధ్యప్రదేశ్ లోని బేతుల్ జిల్లాలోని మారుమూల కోచాము గ్రామంలో ఆదివాసీలకు సేవలందిస్తున్న అలోక్ సాగర్ నిరాండబర జీవితాన్ని గడుపు తున్నారు. అమెరికాలోని హోస్టన్ యూనివర్సిటీ నుంచి ఆయన పిహెచ్డిని కూడా పొందారు. భారత్కు తిరిగొచ్చిన అనంతరం కొద్దికాలం ప్రొఫెసర్గా పనిచేసిన అలోక్ సాగర్ క్షేత్రస్థాయిలో పనిచేయాలని నిర్ణయించుకుని బేతుల్, హోషంగాబాద్ జిల్లాల్లో గిరిజనులతో కలిసి పని చేశారు. ఆధునిక గాంధీగా అందరూ పిలుచుకునే అలోక్ సాగర్ ప్రతిష్టాత్మక పద్మ అవార్డును తిరస్కరించడం ఆయన నిరాడంబరతకు అద్దం పడుతోంది. గ్రామస్తుల నుంచి ఈ అవార్డు తనను వేరుచేస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. పద్మ అవార్డు కేవలం ఓ అలంకారమేనని. అది ఒక స్టాంప్ అని ఆయన వ్యాఖ్యానించడం విశేషం. అవార్డులు, సన్మానాల కోసం పాకులాడే నేటి సమాజంలో కొంత మంది వ్యక్తులు అలోక్ సాగర్ నిరాడంబరతను చూసి సిగ్గుపడాల్సిందే.





## ప్రాణ దాత

మధ్యప్రదేశ్లోని నీమచ్ జిల్లా రాణ్పూర్ గ్రామంలో ఇప్పుడు ఎవరిని కదిలించినా కాంచన్ బాయి ధైర్యం గురించే మాట్లాడుతున్నారు.
జిల్లా కేంద్రానికి 26 కిలోమీటర్ల దూరంలోని రాణ్పూర్ అంగన్వాడీ కేంద్రంపై ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం తేనెటీగలు ఒక్కసారిగా దాడిచేశాయి. ఈ అంగన్ వాడీ కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తుంటారు.
అప్పటివరకూ పిల్లల నవ్వులు, అల్లరితో సందడిగా ఉన్న ఆ ప్రాంతం ఒక్కసారిగా అరుపులు,కేకలతో భయానకంగా మారింది.'సుమారు మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో తేనెటీగలు అంగన్వాడీ పరిసరాల్లో ఆడుకుంటున్న పిల్లలపై విరుచుకుపడ్డాయి. ఆ సమయంలో అక్కడ 20 నుంచి 25 మంది చిన్నపిల్లలు ఉన్నారు. తేనెటీగలు నేరుగా పిల్లల వైపు దూసుకొస్తున్నాయి. పరిస్థితిని గమనించి అక్కడున్న 55 ఏళ్ల అంగన్వాడీ సహాయకురాలు కాంచన్ బాయి పిల్లలను కాపాడటానికి పరుగున వెళ్లారు. 'కాంచన్ బాయి ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా పిల్లలను వెంటనే అంగన్వాడీ కేంద్రం లోపలకు తీసుకెళ్లడానికి ప్రయత్నించారు. అంగన్వాడీ కేంద్రంలోని తివాచీలు, దుప్పట్లను బయటకు తీసి పిల్లలపై కప్పారు. తర్వాత తన చీరనూ కప్పి పిల్లలను కాపాడటానికి ప్రయత్నించారు. ఆమె సాహసం కారణంగా సుమారు 25 మంది ప్రాణాలు దక్కాయి. వారిలో ఆమె మనవడు కూడా ఉన్నాడు. కానీ పిల్లలను కాపాడే క్రమంలో ఆమె తేనెటీగల దాడికి గురై తీవ్రంగా గాయపడ్డారు.

శృంగార కథ



# ఈ రేయి తీయనిదీ !

తెన్నేటి శ్యామకృష్ణ

బహుమతి పొందిన శృంగార కథ

సంగీత్ కార్యక్రమం అనగానే విరజ, మీనా ఉత్సాహంగా రెడీఐపోయారు హైదరాబాదు వెళ్ళడానికి. జలజ పెళ్ళి మరో మూడు రోజులలోవుంది. సంగీత్, పెళ్ళి రెండూ అటెండ్‌కావాలని ఆహ్వానించింది అందరినీ. బట్టలు సర్దుకుని ట్రైనెక్కారు ఇద్దరూ వైజాగ్‌లో. ఒక నాలుగు రోజులు ఆటవిడుపు ఆఫీస్ రొటీన్ నుండి! వాళ్ళంతా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, అంతా ఒకే కాలేజీలో బీటెక్ చేశారు. వాళ్ళ గ్రూప్‌లో మొదటగా జరిగే పెళ్ళి జలజదే!

ఇంతకీ సంగీత్ కార్యక్రమం అబ్బాయి కారుణ్య తరపునించి, హరిత హోటల్లో ఏర్పాటు చెయ్యబడింది. జలజ, కారుణ్య ముందర సోఫాలో కూర్చున్నారు, ఒక ప్రక్కగా. జలజ తన ఫ్రండ్స్ ఇద్దరినీ పిలిచి పరిచయం చేసింది కారుణ్యకి. సరిగ్గా అదే సమయానికి సుడిగాలిలా ప్రవేశించారు కారుణ్య స్నేహితులు ముగ్గురు, "హలో కారుణ్యా! ఇదే ఆఖరుసారిరా నీ మొహంలో నవ్వు చూడడం!" అంటూ కన్ను గీటాడు అందులో ఒక శాల్తీ.

"అరేయ్, తథాస్తు దేవత[illegible] గగన్!" అని నవ్వుతూ జలజకి, ఆమె మిత్రులకి వాళ్ళని పరిచయం చేశాడు, "జలజా, వీళ్ళు ఇంటర్‌లో నా క్లాస్‌మేట్స్, ఇందులో ఆకాష్, భరత్, ఇద్దరూ మెడిసిన్ ఐపోయి ప్రాక్టీస్ పెట్టబోతున్నారు, ఇదిగో వీడేమో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, పేరు గగన్! " జలజ తన మిత్రురాళ్ళని పరిచయం చేసింది వాళ్ళకి. అంతా వెళ్ళి కూర్చున్నారు, స్నేహితురాళ్ళిద్దరూ ఒకదగ్గర విడిగా కూర్చున్నారు.

కారుణ్య మేనమామ విద్యానాథ్ మైకు అందుకున్నాడు, అందరికీ ఆహ్వానం పలికినాక అన్నాడు, "ఇప్పుడు మనమంతా ఆట పాటలతో ఈ సాయంత్రాన్ని ఎంజాయ్ చేద్దాం!" వెంటనే భరత్ అందుకున్నాడు

# ఈ రేయి తీయనిదీ'!

కథ

వెనకనించి, "అంకుల్, మన ఆకాశ్ స్టాండప్-కామెడీ సూపర్‌గుంటది, చాన్స్ ఇస్తే దున్నేస్తాడు!"

"భరత్, నేను వాడి వేలువిడిచిన మేనమామని, వాడి పుట్టుక గురించి నాకు చెప్పొద్దు! మైక్ ఇస్తే వాడు రెచ్చిపోతాడు, దాంతో మీరు మరీ రెచ్చిపోతారు, చివరలో చూద్దాంలే!"

జలజ మిత్రురాళ్ళు నవ్వుకున్నారు, 'అహఁ, ఆకాశ్, అంత బాగా చేస్తాడా కామెడీ? ఐతే వినాల్సిందే!' మొదటి రెండు డాన్సుల్లో కారుణ్య కజిన్స్ అదరగొట్టే స్టెప్పులేశారు. అందులో ఒకటి 'నాటు, నాటు,' సాంగ్. ఒకటే ఈలలు, గోల యంగ్‌స్టర్స్ అంతా.

"ఇప్పుడు ఆకాశ్ మిమ్మల్ని కాసేపు నవ్విస్తాడు!" అని విద్యానాథ్‌గారు వెంటనే ఆకాశ్‌వైపు తిరిగి, "గుర్తుందిగా, వాళ్ళదగ్గర ..."

ఆకాశ్ వచ్చి మైకు అందుకున్నాడు నవ్వుతూ. విరజ అన్నది గుసగుసగా, "మనిషైతే స్మార్ట్‌గా ఉన్నాడు, నోరువిప్పితే అసలు సంగతి బయటపడుతుంది!" మీనా కిసుక్కున నవ్వింది.

ఆకాశ్ మొదలుపెట్టాడు, "హలో ఫ్రండ్స్, ఒక చిన్న తవిక, అంటే అదే, కవిత నేను రాసింది, దానితో మొదలుపెడతాను —— చుంబనకు గుంభన అనేదుండాలి / వాటేసుకోడానికి చాటుమాటుండాలి / తెరచాటు సరదాలన్నీ, తెరపైకి తీసుకొనొస్తే / నట్టింట టీవీ చూసినా కొట్టేసినట్టుంటోంది తల!"

"వహ్వా!" ఈలలు, గోల. నవ్వుకున్నారు అమ్మాయిలంతా. మీనా విరజవైపు చూసి కళ్ళెగరేసింది, 'ఇప్పుడు చెప్పు!' అన్నట్టు.

ఆకాష్ "థాంక్యూ!" అని "ఈరోజు నా టాపిక్ ... ఫస్ట్ నైట్!" అన్నాడు. వెనకనించి మళ్ళీ ఈలలు, గోల. వైద్యనాథ్‌గారు "ఆకాశ్ ... తగ్గూ!" హెచ్చరించారు.

ఈసారి గగన్ లేచాడు, "ప్లీజ్ అంకుల్, మీరు విన్నాక సెన్సార్ చెయ్యండి, ముందే కత్తెర చూపించి బెదిరిస్తే ఎలా?" "ఔనంకుల్ ప్లీజ్!" మరికొన్ని గొంతులు కలిశాయి వెనకనించి. పెద్దవాళ్ళంతా ముసిముసినవ్వులు నవ్వుకుంటున్నారు.

ఆకాశ్ మొదలుపెట్టాడు, "నాకు చిన్నప్పటినించి పాత సినిమాలు, పాటలు ఇష్టం. భానుమతి పాడిన పాట గుర్తుందా, 'ఎన్నో రాత్రులు వస్తాయి, కానీ ఇదియే తొలిరేయి,' సుశీల పాడింది, 'తొలిరేయి, ఇది తొలిరేయి, ఇద్దరమూ చెరిసగమూ, ముద్దూ ముచ్చట పంచుకునే ...', అసలు మా అన్నగారు ఎన్.టీ.ఆర్. పాడిన, అదే, యాక్ట్ చేసిన పాట ఎంత అద్భుతం 'తిరుపతమ్మ కథ' సినిమాలో," అంటూ పాడడం మొదలుపెట్టాడు, "పూవై విరిసిన పున్నమి వేళా, బిడియము నీకేలా ... బేలా!" అభినయం కూడా జోడించాడు.

పాట పూర్తికాగానే అందరూ చప్పట్లు కొట్టారు, "వావ్," "వహ్వా!" లాంటి కామెంట్లతో.

గగన్ లేచినిలబడ్డాడు, "అన్నా, ఫస్ట్ నైట్ అని మొదలుపెడితివి, అసలు కామెడీ ఎక్కడుంది ఇందుల?" అని అమాయకంగా మొహంపెట్టాడు.

"అక్కడికే వస్తున్నా తమ్మీ, చిన్నప్పుడు ఈ సినిమాలు చూసినప్పుడల్లా నాకొక డౌట్, అసలు ఫస్ట్ నైట్ అంటే ఏమిటి? అని. ఎవరినైనా అడుగుదామాఅంటే మొహమాటం ..." అని ఆగి విద్యనాథ్‌గారి మొహంలో హావభావాలు గమనిస్తూ, "అహఁ ... ఫస్ట్‌నైట్ అంటే అప్పుడర్థమయిందేమిటంటే, ఒక సోలోనో, డ్యూయెట్టో పాడటం,



# ఈ రేయి తీయనిదీ !

కథ

అమ్మాయిని అమాంతం ఎత్తుకెళ్ళి మంచమ్మీద పడుకోబెట్టడం, పాలగ్లాసు అందుకోవడం అంతే, ఇంతకన్న ఏం చెప్పినా సెన్సార్ కత్తెరపడుతుంది కాబట్టి ఇంతటితో ఈ టాపిక్ సమాప్తం!" అన్నాడు అన్నాడు ఒక్క గుక్కలో. అంతా ఒకటే నవ్వులు, చప్పట్లు.

తరవాత పెళ్ళిమీద మరికొన్ని జోక్స్‌చెప్పి నవ్వించాడు. మరికొన్ని డాన్స్‌లతో కార్యక్రమం పూర్తికాగానే అంతా విందు భోజనానికి లేచారు.

మిత్రులు ముగ్గురూ భోజనాలుచేసి ఐస్‌క్రీం తెచ్చుకు హాలులో ఒక మూల తీరికగా కూర్చుని కబుర్లుచెప్పుకుంటూ తింటున్నారు. ఆకాశ్ అన్నాడు, "చూడండి, ఇప్పుడు ఇందాకటి అమ్మాయి విరజవుందిగద, వచ్చి నాతో మాటకలుపుతుంది, నా కామెడీ బాగుందని చెపుతుంది!"

"ఆహాఁ, అంత నమ్మకంగా ఎలాచెప్పగలవు బ్రో?" అడిగాడు భరత్.

"ఆడపిల్లలు ఎక్కువగా ఇష్టపడేది సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న మగాళ్ళను, అంటే మనలాగా అన్నమాట!" తనకేసి చూపించుకుంటూ అన్నాడు, "నేను స్టేజ్‌మీదనించి చూసి చెప్పగలను ఎదుటివారి హావభావాలనుబట్టి!"

భరత్ ఏదో అనబోతుంటే అప్పుడే అక్కడికి వచ్చారు పెళ్ళికూతురు స్నేహితురాళ్ళంతా. విరజ ముందుకువచ్చి అన్నది, "ఆకాశ్‌గారు, మీ స్టాండప్ కామెడీ, పాట కవిత, అన్నీ బాగున్నయి!"

"థాంక్యూ, కూర్చోండి!" కుర్చీ చూపించాడు.

అంతా కూర్చున్నాక కాసేపు తమ ఉద్యోగాలు, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి మాట్లాడుకున్నారు అంతా. భరత్ అడిగాడు వాళ్ళు వెళ్ళగానే, "మరి మగాళ్ళకు ఆడాళ్ళలో బాగా నచ్చేది?"

"వాళ్ళ అందమైన నవ్వు!" అన్నాడు విరజ పువ్వులాంటి నవ్వుని తలుచుకుంటూ.

మరునాడూ అలాగే సందడిగా గడిపారు రెండు గ్రూపులూ, జోక్స్‌వేసుకుంటూ, అమ్మాయిని, అబ్బాయిని వీలైనప్పుడల్లా ఆటపట్టిస్తూ. తెల్లారితే పెళ్ళి. కాసేపు ఊరుచూసొస్తామని అంతా ఒక ఎస్‌యూవీ బండి తీసుకుని తిరిగొచ్చారు, చార్మినార్‌లో చూడీ బజార్, ఏబిడ్స్, బిర్లామందిర్ వగైరా. అందరూవున్నా వీళ్ళిద్దరూ ఒకరినొకరు కవ్వించుకునే మాటలు రువ్వుకోవడం, అంటిపెట్టుకుని తిరగడం గమనించి అంతా గుంభనగా నవ్వుకున్నారు. ఇక భరత్, గగన్ ఇద్దరూ తమవంతు కృషి చేస్తున్నారు అమ్మాయిలతో మాటలు పెంచుకోడానికి! రాత్రి విందు ముగిసాక విడిదికి వెళ్తూ అబ్బాయిలు, అమ్మాయిలు ఒకళ్ళ ఫోన్ నంబర్లు ఒకళ్ళు తీసుకున్నారు, మళ్ళీ రేపంతా హడావిడి, తరవాత తిరుగు ప్రయాణం కద!

ఆరాత్రి ... ఆకాశ్ మనసులో ఒక దిగులు, నిద్ర పట్టడంలేదు. పెళ్ళైతే విరజావాళ్ళు వైజాగ్ వెళ్ళిపోతారు. తరవాత ఇక ఆమె కనబడదేమో అనిపించగానే, 'రేపొకసారి ఆమెని కలవాలి, ఎలా?' అనుకున్నాడు. 'విరహము కూడా సుఖమే కాదా' పాట గుర్తొచ్చింది, నవ్వుకున్నాడు. అసలు విరజతో ప్రేమ ప్రతిపాదనే లేదు ఇక విరహమేమిటి? ఇప్పుడిదంతా వన్-సైడెడ్! మగాడు, తను ముందుబడి చెప్పలేకపోతే ఆమె మాత్రం ఏమని చెప్పగలదు? ఒకవేళ ... కాదంటే? ఇక నిద్ర పట్టేలా లేదు, ఫోన్ అందుకున్నాడు. కాసేపు ఏదో ఒకటి మాట్లాడాక గబుక్కున అన్నాడు, "విరజా, మళ్ళీ ఎప్పుడు కలుస్తామో, రేప్పొద్దున్న ..." చెప్పేసి గుండెలు బిగబట్టుకుని విన్నాడు జవాబు కోసం. కొద్దిసేపు నిశ్శబ్దం అవతలివైపు. తన గుండె చప్పుడు తనకి



# ఈ రేయి తీయనిదీ !

కథ

స్పష్టంగా వినిపిస్తోంది. "సరే!" అని ఆమె ఫోన్ పెట్టేసింది. 'హమ్మయ్య! మెయిన్స్ పాస్, ఇక ఇంటర్వ్యూ వుంది! ప్రిపేర్ కావాలి! వీటికేమైనా సిలబస్, నోట్స్ గాని ఉంటే బాగుండేది' బెడ్‌మీద వెనక్కి వాలాడు. అంతా బ్రహ్మచారిగాళ్ళే, సలహా ఇచ్చే శాల్తీలెవరూ లేరిక్కడ!

రూమ్‌లో దిండుమీద తలవాల్చి పడుకున్న విరజ మనసులో కూడా అలాంటి ఆలోచనలే ముసురుకున్నయి. ఆమెనే గమనిస్తున్న మీనా ఆమెని ఆటపట్టించింది, విచారం నటిస్తూ అన్నది, "ఇంక ఒక్కరోజేనే, నీ రాకుమారుడు రెక్కల గుర్రంమీద ఎగిరిపోతాడేమో సింగిల్‌గా, ఎలా?" విరజ గుంభనగా వింటూండిపోయింది దాని మాటలు.

మీనా అన్నది, " ఔనూ, విరజా, ఒక సంగతి ఆలోచించావా? అతనొక డాక్టర్. అసలు డాక్టర్లకి 'ఫీలింగ్స్' ఉంటయంటావా?" అంటూ కన్నుకొట్టింది, "సప్పోస్, అహఁ ... సప్పోస్, నిన్ను రొమాంటిక్‌గా ఎత్తుకుని బెడ్‌మీద పడుకోబెట్టాలనుకో. జస్ట్, ఒక పేషంటుని లేపి స్ట్రెచర్‌మీద పడుకోబెట్టినలాంటి ఫీలింగేవుంటుందేమో," అంటూ కిసుక్కున నవ్వింది.

ఆమె ఉడుక్కుంటుంటే అన్నది, "అంతేకాదు ... నీకెలా చెప్పాలి, ఆఁ, అనాటమీ క్లాసులో శరీరభాగాలు చూసీ, తెలుసుకున్నాక, 'ఆఁ, ఏముందిలే, ఆడైనా, మొగైనా శరీర గ్రంధుల స్పందనేగా' అనే బుద్ధభగవాన్ వైఖరి వచ్చేస్తుందేమోనే! ఇక 'ఇద్దరిమధ్య కెమిస్ట్రీ కుదిరింది' వగైరా పదజాలం ఇక్కడ పనిచేస్తుందంటావా?" విరగబడినవ్వింది, "పైగా, 'నిన్ను ఆరాధిస్తున్నా విరజా, కావాలంటే ఇదుగో ఈ స్టెతస్కోపుతో విను, నా గుండె చప్పుడు చెపుతుంది!' అంటాడేమోనే!"

సరదాగా నవ్వి వూరుకున్నా విరజ మనసులో నిజంగానే ఒక అనుమానం మొలకెత్తింది, 'తన మాటల్లో నిజంవుందా?' అని.

పదకొండింటికి పెళ్ళి. అంతా తయారై విడిది హాల్లో కలుసుకున్నారు. మీనా అన్నది, "విరజ వాళ్ళ చుట్టాలింటికి వెళ్ళి పెళ్ళి టైంకి వస్తానన్నది, ఇంకా రాలేదే!"

భరత్ అన్నాడు, "ఆకాశ్ కూడా మిస్సింగ్, పొద్దునే ఎవరినో కలవాలని వెళ్ళాడు, ఇంకా రాలేదు, మనం పెళ్ళిహాల్‌కి వెళ్ళే టైమయింది!"

వెంటనే గగన్ అన్నాడు, "ఒక్క నిమిషం, నాకేదో అనుమానంగావుంది! ఇద్దరూ కలిసి ఎక్కడికైనా శికారుకి చెక్కేశారా? అహఁ ఇద్దరూ ఫోన్ కూడా తీయడంలేదంటే ...!" మధ్యలో ఆపేశాడు.

మీనా అన్నది నవ్వుతూ, "నేనేమైన అనుకుంటానేమోనని మొహమాటపడుతున్నావా గగన్, నాకూ ఏదో అనుమానంగానే వుంది!"

భరత్ అన్నాడు, "ఔనూ, మనకు టైమౌతోంది, మనం వెళదాం, వాళ్ళొస్తారులే!" అంటూ ఇద్దరినీ బయలుదేరదీశాడు.

★★★

పొద్దున్నే ఏడుగంటలకల్లా తయారై రోడ్డుమీదికి వచ్చింది విరజ. ఠంచన్‌గా వచ్చేశాడు ఆకాశ్. కానీ, ఇదేమిటి, బైక్‌మీద వచ్చాడు, తనేమో కార్లో వస్తాడనుకున్నది! బైక్ ఆమె పక్కనే ఆపి అన్నాడు ఆకాశ్, "సారీ విరజా, బైక్ ఐతే తొందరగా వెళ్ళిరావచ్చు, కారైతే ట్రాఫిక్‌లో తొందరగా రాలేం, మనం ముహూర్తం సమయానికి అందుకోలేం, అందరికీ అనుమానం వస్తుంది అన్నాడు గబగబ. "నో ఆకాశ్, నేను బైక్ ఎక్కను అన్నదామె బెరుకుగా. ఆమె సమస్య అర్థమై అన్నాడు ఆకాశ్, "నన్ను టచ్ చెయ్యకుండా వెనకనున్న సపోర్ట్



# ఈ రేయి తీయనిదీ !

కథ

రాడ్ పట్టుకోవచ్చు ప్లీజ్!"

ఇక తప్పదని ఆమె బైక్ ఎక్కింది. బైక్ వెళుతుంటే చల్లగాలికి హాయిగావుంది, కానీ లోలోన బెరుకు. ఆకాశ్ సైడ్‌వ్యూ మిర్రర్ని సవరించాడు, విరజకి అర్థమయింది, తనని చూడడానికేనని. నవ్వుకుంది. గాలికి ఎగిరే ఆమె ముంగురులను గమనిస్తూ పోనిస్తున్నాడు. కాచిగూడా స్టేషన్ రోడ్ రాగానే ఒక ఎద్దు హఠాత్తుగా రోడ్డుమీదికి వచ్చింది. దాంతో సడేన్ బ్రేక్ వేశాడు ఆకాశ్, ఆ ఊపుకు విరజ ముందుకు తూలి అతన్ని గట్టిగా వాటేసుకుంది. ఎద్దుని పక్కకి తప్పించి ముందుకుపోతూ "సారీ" అన్నాడు ఆకాశ్. "పరవాలేదు" అంటూనే ఎందుకైనా మంచిదని అతన్ని అలాగే పట్టుకుని కూచుంది. ఆకాశ్‌కి గాల్లో తేలిపోతున్నట్టున్నది.

రెస్టారంట్‌లో ఇద్దరూ ఒక మూల సీట్లు చూసుకుని కూర్చున్నారు. కాఫీ తాగుతూ ఆకాశ్ మొదలుపెట్టాడు, " విరజా, ఒక డాక్టర్‌కి, ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి సంబంధం పొసగుతుందా అని నిన్న రాత్రంతా ఆలోచించాను. మీరేమో టైమంతా ఆ కంప్యూటర్‌ముందర కూర్చుని ప్రోగ్రామింగ్ చేస్తూ, మీరూ ఒక ఒక ప్రోగ్రామింగ్ చేయబడిన రోబోట్లలాగా తయారౌతారని ..."

విరజ కళ్ళు విప్పార్చి చూస్తున్నది అతనివంక, చెవులు రిక్కించింది. ఆకాశ్ అన్నాడు, "మరి మీకూ మా ప్రొఫెషన్ గురించి ఇలాంటి అపోహలేవుండవచ్చు. కానీ వృత్తి వేరు, ప్రవృత్తి వేరు, నీకైనా, నాకైనా ..."

వింటూ విరజ గుండెలనిండా గాలి తీసుకుంది, 'హమ్మయ్య, జవాబు దొరికింది!'

"ఇక అసలు విషయానికి వస్తే, ఈరోజు చెప్పలేకపోతే ఇక జీవితంలో ఎప్పుడూ చెప్పలేనేమో ..." ఆగి జేబులోనించి ఒక కీచైన్ బయటికి తీశాడు. కీచైన్‌కి వ్రేలాడుతూ అందమైన ఒక లవ్‌హార్ట్! "ఒకసారి నీ చెయ్యి చాపు, ప్లీజ్," అని కీచైన్ ఆమె గుప్పిట్లోపెట్టి చెయ్యి మూసేసి ఆమె గుప్పెటని తనచేతుల్లోకి తీసుకున్నాడు, " నువ్వేమనుకోనంటే ... నా గుండెని నీకప్పజెపుతున్నాను. పారేసినా, పదిలపరుచుకున్నా నీ ఇష్టం!" అన్నాడు. రాత్రంతా నెమరేసుకున్న డైలాగ్ అది!

విరజ బుగ్గలు ఎరుపెక్కినాయి, "ఔననడానికి అనేక కారణాలున్నయి, కాదనడానికి ఊహుఁ, ఒక్క కారణమూ కనబడదే!" ఒక చిరునవ్వు నవ్వింది

'అమ్మయ్య, ఆమోదించినట్టే'!

"ఇక పెద్దలు ఏమంటారో, మనసులు కలిసినా జాతకాలు కలవాలంటారేమో, నేను చెపుతాను వాళ్ళకి. నాది సింహరాశి, ఆమె అందాలరాశి, ఇద్దరం కలిస్తే ఇకపై మాది మిధునరాశి అని!"

"మాటల్తోనే కట్టిపడేస్తారు మహానుభావా మనుషుల్ని!" నవ్వుతూ దణ్ణం పెట్టేసింది విరజ.

ఇద్దరూ ఏమీ ఎరగనట్టు విడివిడిగా ముహూర్తం సమయానికి పెళ్ళిపందిట్లోకి వచ్చి అక్షింతలువేశారు!

తరవాత గగన్ అన్నాడు, "అరేయ్, మిత్ర ద్రోహీ, ఏదో గూడుపుఠాణీ జరిగింది, అదేదో చెప్పు!" అని. జరిగింది విన్నాక భరత్ అన్నాడు, "అరేయ్, నేనొస్తా నీ పెళ్ళికి, కామెడీ చేసి చెపుతా సంగీత్‌లో నీ ప్రణయకథ!" అన్నాడు. అంతా నవ్వుకున్నారు.

"ఆకాశ్ ఎంబీబీఎస్‌ని విరజ బీటెక్‌కి ఇచ్చి జరుపు వివాహ శుభవేడుకకి ..." నెలరోజులు తిరగకుండానే వచ్చిన శుభలేఖని అందుకున్న మీనా అన్నది, "ఈసారి నీ పెళ్ళిలో మరో సంబంధం కుదరొచ్చు, చూద్దాం!" అన్నది నవ్వుతూ. "బెస్ట్ ఆఫ్ లక్!" అన్నది విరజ నవ్వుతూ.

ఆరోజే ఫస్ట్‌నైట్. పెద్ద 'ఆర్భాటా'లేమీ చెయ్యకుండా విరజని గదిలోకి పంపించారు. ఆమె తలుపులు

వేసెయ్యగానే బెడ్డుమీదినించి లేచొచ్చి ఆమెచేతిలో పాలగ్లాసు పక్కనపెట్టేసి, ఆమె వద్దని వారిస్తున్నా వినకుండా అమాంతం రెండుచేతులతో ఎత్తుకుని బెడ్డుగగ్గరికి నడిచాడు ఆకాశ్. ఆమెని మంచంమీద పడుకోబెడుతుంటే నడుము కలుక్కుమన్నది ఒక్కసారి. ‘అమ్మో!’ అని ఆమెని వదిలేసి నడుం పట్టుకున్నాడు.

విరజ కంగారుగా అతనికి తన భుజాన్ని ఆసరాఇచ్చి మెల్లిగా బెడ్డుమీదికి చేర్చి సపర్యలుచెయ్యడం మొదలుపెట్టింది. “లంబార్ మసిల్ స్ట్రెయినయింది. ముందుగా వార్మప్ చెయ్యకుండా బరువులెత్తడం తప్పే!” అన్నాడు వైద్య పరిభాషలో.

ఇక తప్పలేదు విరజకి. బయటికెళ్ళి అత్తగారిని అడిగి అమృతాంజనం పట్టుకొచ్చి రాసింది.

నొప్పి అంతగాలేదు, సర్దుకుంది కాసేపటికి. ఇద్దరూ పక్కమీదవొరిగారు. అతని చెవిదగ్గరికి చేరి అన్నది విరజ, “ఇది సినిమా కాదు మహానుభావా, ఎత్తి మంచంమీద పడుకోబెట్టాలనే నియమంలేదు!” అన్నది కిలకిల నవ్వుతూ, “అయ్యో, అలాగా, అనవసరంగా ఈ నడుంనొప్పి ...” అంటూ ఆమెని దగ్గరికి తీసుకోబోయి “అబ్బో!” అన్నాడు నొప్పికి. “టాబ్లెట్ తేనా?” అన్నదామె. “వద్దు, నీ చెయ్యి తగిలితే అదే తగ్గుతుంది. అదే మందు” అని, “ఈ రేయి తీయనిదీ ... ఇంతకు మించి ఏమున్నదీ!” కూనిరాగం తీశాడు ఆకాశ్ ఆమె చేతిని తన గుండెమీద హత్తుకుంటూ.

@@@

★★★★★



చారిత్రక కథ

బహుమతి పొందిన చారిత్రక కథ

# సర్దార్ పాపన్న గౌడ్

అయ్యలసోమయాజుల సుబ్రహ్మణ్యము

పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం ,ఖిలాస్

పూర్ గ్రామంలో జన్మించెను. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్. చుట్టుపక్కల గ్రామ

స్తులు గౌరవంతో ధర్మన్నదొర అని పిలిచేవారు.సర్వమ్మ అతని తల్లి. తండ్రి చిన్నతనం

లోనే చనిపోయారు.అందరూ ఇతనిని పాపన్నగౌడ్, పాపన్నదొర అని పిలిచేవారు.

పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు.అతడు శివుణ్ణి కూడా ఆరాధించేవాడు.తల్లి కోరిక

మేరకు గౌడవృత్తిని స్వీకరించెను. ఈయనే మన కథా నాయకుడు సర్దార్ సర్వాయి

పాపన్న గౌడ్.

ధూళిమిట్ట శాసనం ప్రకారం ఆగస్టు 18 , 1650 నాడు పాపన్నగౌడ్ జన్మిచెను .గౌడచరిత్ర లో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి వీరగల్లు శాసనంలో ఇలా వుంది.”బండిపోత గౌడ

షాపూర్ ఖిలాపులి గౌడ యేబగి రొడ్డి షబ్బారాయుడ, పౌజర్ పాపన్న గౌడ్.

బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించే

వాడు.ఒక్కడే కొడుకు కావడంతో తల్లి గారాబంగా పెంచింది.పాపన్న వంశం వారు అందరూ

శైవమతస్థులై( శివభక్తులు) ( గౌడ కులంవారందరు కూడా ):నిత్యం పూజలు సంప్రదాయా

లను తరాలుగా వస్తున్న సంప్రదాయా జీవితాన్ని యుక్తవయసు వచ్చేసరికి క్రమక్రమంగా

మానుతూ వచ్చాడు.అనేకమంది స్నేహితులతో తిరిగేవాడు.వీరిలో చాకలి సర్వన్న, మంగలి

మాసన్న, కుమ్మరిగోవిందు, జక్కులపెరుమాళ్ళు , దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహెబ్

పాపన్న ప్రధాన అనుచరులు.తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి కల్లు గీయడం ,.

స్నేహితులతో కలిసి కల్లు తాగుతూ లోకం తీరు,చుట్టుపక్కల జరుగుతున్న విషయాల గురించి గంటలు గంటలు చర్చలు , మాటలాడుకునేవారు.

పదహారవ శతాబ్దంలో బహుమనీ సుల్తానేట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది.

గోల్కొండ కుతుబ్‌షాహీ రాజవంశం నియంత్రణ లోకి వచ్చింది.వారు పాలించటానికి చాలా



కథ

తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు.ముస్లిం సైనికులు భూమి పన్నుల వసూలు

విధానంతో ప్రజలను చాలా ఇబ్బందులు గురిచేస్తూ , పీడించి రకరకాల పేర్లతో శిస్తులు

వసూలు చేసేవారు.ముస్లిం సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళే దారిలో పాపన్న

కల్లు అమ్ముకొనే మండువాలో తురుష్కసైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా

హేళనగా నవ్వుకుంటూ వెళ్ళేవారు. రెండు మూడు సార్లు అలాగే జరిగింది.

ముస్లింసైనికులు శిస్తులు వసూలు చేసుకొని, కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా, పాపన్న

పెద్దగా పట్టించుకునేవాడు కాదు. ముస్లిం సైనికులు నావద్ద కల్లు తాగుచున్నారు.రాజుగారి

సైనికులు అంటే నాకు చాలా గౌరవం. వారు చాలా గౌరవనీయులు.అయినా సైనికులు

రాజుగారికి శిస్తు లెక్కలు అప్పగించాలి కదా; కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కదా,

పోనీలే అని అనుకున్నాడు.ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్ళిపోవుటకు

సిద్ధం అవుచుండగా , కల్లు మండువాకు వస్తున్న పాపన్న స్నేహితుడు ఒకరు “ ధన

రాశులు ఉన్నా కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద ముస్లిం సైనికులు వెళ్ళి పోవుటకు

సిద్ధం అయ్యారా” అని వేళాకోళం గా అన్నాడు.

అందుకు ముస్లిం సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితుడిని తన్నుటకు కాలు ఎత్తాడు.

అది చూసి కోపోద్రిక్తుడైన పాపన్న తన వద్ద కల్లు గీయటానికి ఉపయోగించే గీతకత్తి , మారు

కత్తిలో ఒకదానితో , ప్రాణస్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు.దాంతో మిగతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించెను.ఇక అక్కడ మిగిలింది పాపన్న స్నేహితులు, సైనికుల

గుర్రాలు, వసూలు చేసిన శిస్తు డబ్బులు.పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బు వారికే

ఉపయోగపడాలి అంటూ పాపన్న స్నేహితులతో గుర్రాలతో , డబ్బులతో ఇంటికి వెళ్ళెను.

ముస్లిం రాజ్యం లో ఒక విప్లవకారుడు అయ్యెను.

అప్పటి నుండి తురక సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో , పాపన్న అతని

స్నేహితులతో కలిసి తిరుగుబాట్లు ప్రారంభించాడు.అలా మొదలైన తిరుగుబాటుతో ఆయు

దాలు, గుర్రాలు డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు.యుద్ధవిద్యలు నేర్చుకున్నాడు.పేద

వారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమ్రోగింది.

వారికి యుద్ధవిద్యలు నేర్పించి , అతి తొందరలోనే 3,000 మందిని సొంతం గా సైనికులుగా

సమకూర్చుకున్నాడు.వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా స్థానిక జమీందారులు( వంశ

పారంపర్య అధిపతులు–భూస్వాములు ):సైనికులను తరిమికొట్టారు.

తెలంగాణ లో మొఘల్ రాజు అప్పటి పాలకుల , అంతకంతకు పెరుగుతున్న ముస్లిం జనాభా ను, వారి ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని తాబేదారులు, జమీందార్లు, జాగీరు

దార్లు , దొరలు , భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగు

కథ

వర్గాల జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించెను.అయితే

పాపన్నకు వారసత్వం నాయకత్వం కానీ, ధనంకానీ, అధికారం కానీ లేవు.గెరిల్లా సైన్యం

తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొఘల్ సైన్యంపై దాడి చేసి , తన సొంత ఊరు

ఖిలాసపూర్ ను రాజధాని గా చేసుకుని , 1675 లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపిం

చాడు.అతని తరపున పోరాడటానికి వచ్చిన పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం

అతని 10,000 –12000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్య కి సాక్ష్యం.

పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు.శివాజీ ముస్లిం ల పాలన అంతం చేయడానికి

ఎలా పోరాడాడో , పాపన్న కూడా తెలంగాణ లో ముస్లిం ల పాలన అంతానికి పోరాడాడు.

1687–1724 వరకు అప్పటి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు.

పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించుకుని విజయదుర్గాలు




నిర్మించాడు.1678 వరకు

తాటికొండ,వేములకొండ తన అధీనంలోకి తెచ్చుకొని దుర్గా లను నిర్మించాడు.

ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేద్యమైన కోటలను వశపరచుకోవటం అతని వ్యూహానికి

నిదర్శనం.సర్వాయిపేట కోటతో

మొదలుపెట్టి దాదాపు ఇరవై కోటలను తన అధీనంలోకి

తెచ్చుకున్నాడు.అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు , మొగలాయి తొత్తులైన

నిజాములు , కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపరిచారు.1700–1705 మధ్యకాలంలో ఖిలాస్

పూర్ లో మరొక దుర్గం నిర్మించాడు.

ఒక్కోమెట్టు ఎక్కుతూ దాదాపు పన్నెండు వేల సైనికులను సమకూర్చుకుని ఎన్నో కోటలను

జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీన పరచుకుని ఏడు నెలల పాటు అధికారం

చెలాయించారు.

తెలంగాణ లో మొఘలుల సామ్రాజ్య విస్తరణ ను తొలిసారిగా అడ్డుకున్నది పాపన్నే.అతని

సామ్రాజ్యం తాటికొండ,కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్

హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం వనితను వివాహం చేసుకొన్నాడు.

ఆమె భువనగిరి కోట ఫౌజ్‌దార్( మిలటరీ గవర్నర్) సోదరి.భువనగిరి కోటను రాజధానిగా

చేసుకొని ముప్పై సంవత్సరాలు పరిపాలించెను.

పాపన్న సాధారణ గౌడ కుటుంబం నుంచి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్ట

సుఖాలు బాగా తెలుసు.అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను

జమీందారీ, సుబేదారు లపై తన

గెరిల్లా సైన్యం తో దాడి చేయించేవాడు. పాపన్న అనేక

ప్రజామోద యోగ్యమైన పనులు చేశాడు.అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించే

వాడు.తాటికొండ లో చెక్‌డ్యాం నిర్మించాడు.అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు.కావున

హుజూరాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు.అది రూపం మారినా నేటికీ అలానే ఉంది.

మొఘల్ చక్రవర్తి అయిన షాజహాన్ కుతుబ్‌షాహీ సుల్తాన్ నుండి ఖచ్చితమైన ఆదేశా

లను పాటించేవాడు.అతని కుమారుడు ఔరంగజేబు గోల్కొండ లో ప్రాతినిధ్యం వహించ

డానికి పంపబడ్డాడు.ఔరంగజేబు చివరికి 1687 లో ఈ ప్రాంతం పై పూర్తి నియంత్రణ

సాధించాడు.పాపన్న గెరిల్లా సైన్యం తో మొఘల్ సైన్యంతో దాడి చేస్తున్నాడని తెలిసింది.

అతడు రుస్తుం దిల్ ఖాన్‌కు బాధ్యతలు అప్పగించాడు.దిల్‌ఖాన్ యుద్ధానికి ఖాసిం

ఖాన్ ను పంపించాడు.షాపూర్ దగ్గర ఇరు సైన్యాలు తలపడ్డాయి.మూడు నెలలపాటు

యుద్ధం జరిగింది.చివరికి దిల్ ఖాన్ యుద్ధరంగంలోకి దిగాడు.యుద్ధం జరిగింది.

పాపన్న తన ప్రాణస్నేహితుని కోల్పోయాడు.దాంతో పాపన్న యుద్ధం విరమించుకొని

అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. మొఘల్ సైన్యాలు అతని కోసం గాలింపు మొదలు పెట్టాయి.

చాలా చోట్ల వెదికారు.అయితే పాపన్న తన సొంత ఊరు జనగామకు వెళ్ళి అక్కడ గౌడ

కులం వారు ఎక్కువగా ఉండే చోట జీవితం గడిపాడు.

1707 లో ఔరంగజేబు మరణించిన తరువాత గోల్కొండ లో సింహాసనం అధిష్టించాడు.

కొత్తగా రాజు అయిన పిదప దక్కన్ పాలకుడు కంబక్ష్ ఖాన్ బలహీన పాలనను చూసిన

పాపన్న 1708;ఏప్రిల్ ఒకటిన వరంగల్ కోటను ముట్టడించాడు. అయితే ఈ దాడిలో

పాపన్న పట్టుబడ్డాడు.శత్రువు చేతిలో చావటం ఇష్టం లేని పాపన్న బాకుతోనే గుండెల్లో

పొడుచుకుని చనిపోయాడు.1710 లో పాపన్న తలని గోల్కొండ కోట ముఖద్వారానికి

కథ



వేళ్ళతో దీశారు.

ఇంకొక కథనం.

ఔరంగజేబు తరువాత రాజ్యాధికారానికి వారసుల మధ్య యుద్ధం సంభవించింది.

ఔరంగజేబు చిన్న కుమారుడు అజాం షాహ్ తనకు తానే చక్రవర్తిగా ప్రకటించి బహదూర్

తో యుద్ధం చేసి మరణించాడు. మరొక సోదరుడు మహమ్మద్ కంబక్ష్ 1709 లో మరణించాడు. గోల్కొండ సింహాసనం సందికాలపు వ్యవస్థ ఆ సమయంలో గోల్కొండ సింహా

సనాన్ని స్వాధీనపరచుకుని ఏడు నెలల పాటు అధికారం చెలాయించాడు పాపన్న.ఈ

తిరుగుబాటు తో ఆధునిక భావాలున్న బహదూర్షా పాపన్నతో సత్సంబంధాలు ఏర్పరచు

కున్నాడు.ప్రతి ఆరు నెలలకొకసారి సారి కప్పం చెల్లించాలనేది వారి ఒప్పందం.దానికి

పాపన్న మొదట కప్పం చెల్లించి , ఆరు మాసాల కాలం తరువాత

తనకు తానే చక్రవర్తిగా

ప్రకటించి డిల్లీకి కప్పం చెల్లించలేదు. తన బావమరిది ఫౌజ్ తో సహా మరో కోటను ముట్టడి

చేస్తున్నప్పుడు , వారి బందీలను తారుమారు చేసి కోటను స్వాధీనం చేసుకోగలిగారు.

ఆ సమయంలో బహదూర్ షా అనేక బలగాలను గోల్కొండ కోట ముట్టడి చేయడానికి

పంపెను.ఇది సుదీర్ఘ యుద్ధం గా మారి , మార్చి 1710 వరకు కొనసాగింది. అప్పటికే

పాపన్న గెరిల్లా సైన్యం సంఖ్య సుమారు 12,000 కు రెట్టింపు చేశాడు.కనీసం ముప్పై

వేలమంది సైనికులు ఆశ్వికదళం పదాతిదళం —— స్థానిక భూస్వాములు సరఫరా

చేశారు." యుద్ధం జరుగుచున్న సమయంలోనే ఓ రాత్రి పాపన్న బావమరిది కుటిల

నీతితో శత్రువులకు పట్టుబడ్డాడు. బావమరిది ముస్లిం యే కదా; ఇక పాపన్న శత్రువు

ల చేతిలో చచ్చుట కంటే ఇదే నయమని ఎంచి తనబాకుతో పొడుచుకుని మరణించెను.

ఆ పిదప పాపన్న తలను ఖండించి డిల్లీకి పంపారని కథనం.

పీడిత జనాలు అందరూ ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన

సామాన్యుడు.గొప్ప సామాజిక విప్లవకారుడు.కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం

కోసం కృషి చేసిన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

★★★★సమాప్తం ★★★

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి

కామెడి సీరియల్



అలేఖ్య

“ ఒరేయ్ నాతో రా, వాళ్ళతో పాటు మనము ముందుకు వెళ్దాం ..” అంటూ తాతారావుని పిలిచారు వర్లు గారు

“ వాళ్ళ తోపాటు వెళ్తాము సరే , మన చేతకూడా సంత కాలు చేయిస్తే ..” అంటూ అనుమానం లేవదీశాడు తాత రావు .
“ అలగంటవా ..అలా అయితే ఓ పని చేద్దాం ..అంతగా సంతకం చెయ్యాల్సి వస్తే , తిక్కిరి బిక్కిరి గా ఎదో ఒకటి కోడి గెలికి నట్టు గెలుకు” అన్నారు వర్లు గారు

” సరే పద పోతే ఇద్దరివి పోత్తై ..” అని గొణుక్కుంటూ తాతారావు వర్లు గారి వెనకాలే నడుచుకుంటూ వెళ్లి క్యూ లో వెళ్లి నిలుచున్నారు .

ఒక్కక్కరుగా చిన్నగా కదులుతున్నారు ..ఇంకో ఇద్దరు కదిలితే వర్లు గారి వంతు వస్తుంది .



# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఊళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్లు ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేశిస్తాడు .
**ఇక చదవండి**

ఈలోపు పెద్దగా అలారం మోగటం తో ..స్వామీజీ గబగబా లేచి నలుగురు శిష్యులు వెంట రాగ అక్కడనుంచి లోపలి కి వెళ్ళిపోయారు . ఆ హఠాత్ పరిణామానికి అక్కడ పెద్ద కలకలం బయలు దేరింది .ఎక్కడివాళ్ళు అక్కడే నిలబడి పోయారు ఏమి జరుగుతుందో అర్ధం కాక .

ఆ మందిరానికి ఉన్న తలుపులన్నీ మూసేసారు స్వామీజీ శిష్యులు .

“ భక్తులందరూ ఎక్కడి వాళ్ళు అక్కడే కూర్చోవాలి . అనుకోకుండా ఒక చిన్న అవాంతరం వచ్చింది .మీలో ఒకతను స్వామిజి మీద దాడి చెయ్యాలని వచ్చాడు . అతనెవరో బయటకు వస్తే సరే సరి లేకపోతే మేమే అతన్ని గుర్తించి పట్టుకుంటాము “అంటూ మైకులో అనౌన్సు చేస్తున్నారు

ఆ గొంతు స్వామిజి ప్రియ శిష్యుడు శరత్ ది .

ఆ మాటలు విన్న అక్కడి భక్తులందరూ ఒకరి మొఖాలు ఒఖరు చూసుకుంటూ , దొంగ ఎవరి ఉంటారు అని చర్చించు కోసాగారు .

“కొంపదీసి తను లోపలి రావటం తెలిసిపోయిందా “అని శంకరానికి అనుమానం వచ్చింది . వాళ్ళు తనని పట్టుకునే లోపే అక్కడనుంచి ఎదో ఒకలా బయటపడాలి అని ఆలోచనలో పడ్డాడు .

ఈ లోపు ఒక భక్తుడు ఫిట్స్ వచ్చి కింద పది గిల గిలా కొట్టు కోవటం మొదలు పెట్టాడు .

అతని పరిస్థితి చూసి జాలివేసిన కొంతమంది ,అతన్ని బయటకు తీసుకెళ్ళాలి తలుపులు తెరవండి అని భక్తులు అరవటం మొదలు పెట్టారు .

ఆ అరిచే భక్తుల మీద స్వామీజీ శిష్యులు

# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

మండి పడుతుడుతూ
అరుస్తున్నారు .
స్వామీజీ శిష్యుల అరుపులు
భక్తుల ఆక్రందనల తో
అక్కడ అసలు ఏమి
జరుగుతుందో కుడా
తెలియట్లేదు ఎవ్వరికి .

ఇదే అదను అని శంకరం
, తలుపులకు అడ్డంగా
ఉన్న స్వామీజీ శిష్యులను
తోసేసి తలుపులు తీసుకుని
బయటపడ్డాడు .శంకరం
వెనకాలే మిగిలిన భక్తులు
కుడా బయటకు పరిగెత్తారు
.

అంతా క్షణాల్లో
జరిగిపోవటం తో స్వామీజీ
శిష్యులు ఏమి చెయ్యలేక
చూస్తూ ఉండి పోయారు .

ఇదే సందని వర్మ గారు
,తాతారావు అక్కడ
టేబుల్ మీద ఇంతకు
క్రితం భక్తులు సంతకాలు
చేసిన కాగితలన్నిటిని
చేత పట్టుకుని బయటకు
పరిగెడుతున్న గుంపులో
కల్సిపోయారు

పది నిమిషాల్లో ఆ
మందిరం లో స్వామీజీ
శిష్యులు తప్ప ఎవ్వరు
కనపడలేదు .ఫిట్స్ వచ్చిన
అతను కుడా అక్కడ లేదు .

అదంతా చూస్తే ఎవరో
ముందుగానే అనుకుని
ఆడిన నాటకం
లా అనిపించింది
అక్కడున్నవాల్లకి

★★★

"ఒరేయ్ మొత్తానికి మన
పట్ల దేవుడున్నాడు కాబట్టి
బయట పడ్డాము లేకపోతే
ఇవాళ వాళ్ళ చేతుల్లో చిక్కి
ప్రాణాలు పోగొట్టుకునే
వాళ్ళం " ఆయాస పడ్తుతూ
అన్నాడు తాతారావు

"వాళ్ళ మొఖం వాళ్ళేమి
చేస్తారు కాని ...వాళ్ళకు
కాగితాలు మిస్ అయ్యాయి
అని తెలిసేలోపే మనం
త్వరగా ఇంటికి చేరుకోవాలి
" అంటూ వర్మ గారు
అటుగా వస్తున్న ఓ ఆటో ని
ఆపి లోపలి దుకినంత పని
చేసారు .వెనకే తాతారావు
కూడా లోపలి దూకాడు

వాళ్ళ వాలకం చూసి అటో
తను ఆశ్చర్య పోయాడు
"ఎక్కడికి వెళ్ళాలి సార్ "
అంటూ అడిగాడు

"పంచవటి కాలానికి
.." అంటూ అరిచినంత
పనిచేసాదు తాతారావు

" లేదు లేదు పెద్దమ్మ తల్లి
గుడికి పోనీ అన్నారు వర్మ
గారు .."

"ఇప్పుడు అక్కడికేందుకు
రా .." అంటూ

అయోమయంగా చూసారు తాతారావు

" కాసేపు నువ్వు నోరుముసుకో ..బాబు నువ్వు పెద్దమ్మ తల్లి గుడికి పోనీ " అంటూ అటో అతన్ని తొందర పెట్టాడు వర్లు గారు

ఓ పదినిమిషాల తరువాత అటో పెద్దమ్మ తల్లి గుడి ముందు ఆగింది .

అటో అతనికి డబ్బులు ఇచ్చేసి వర్లు గారు వాడి వాడిగా అడుగులు వేసుకుంటూ గుడి లోపలి అడుగు పెట్టారు .

ఏమి అర్ధం కాని తాతారావు చేసేది ఏమి లేకా వర్లు గారి ని అనుసరించాడు .

(ఇంకా ఉంది )

## ఎడమ చేతితో చేసే పనులు, పెట్టిన వస్తువులు గుర్తుండవా?

'ఎడమ చేత్తో పెట్టిన వస్తువులు గుర్తుండవు' అని మనం తరచూ వింటుంటాం. ఇది నిజమా? లేక అపోహనా? కుడి చేయిని ప్రధాన చేయిగా చూడటం చాలాకాలంగా ఉంది. తినడం, రాయడం, శుభకార్యాలు చేయడం... ఇవన్నీ ఎక్కువగా కుడి చేత్తోనే చేస్తుంటాం. అందుకే కుడి చేత్తో చేసే పనులు గొప్పవి, ఎడమ చేత్తో చేసే పనులు తక్కువ అన్న భావన పాతుకుపోయింది. ఈ నేపథ్యంలోనే ఎడమ చేత్తో పెట్టిన వస్తువులు మర్చిపోతామనే నమ్మకం కూడా ఏర్పడింది. మనలో కుడి చేతివాటం వారు ఎక్కువగా ఉంటారు. పదే పదే కుడి చేత్తో చేసే పనులు మైండ్‌లో రిజిస్టర్ అయిపోతాయి. రోజూ చేసే ఒక పనిపట్ల అంటే తాళాలు ఒకచోట పెట్టడం వంటివి చేసినప్పుడు... ఆ చేతికి, ఆ పనికి మధ్య మెదడులో బంధం ఏర్పడి, లాంగ్ టర్మ్ మెమరీ ఏర్పడుతుంది. కానీ, ఆ పనిని అనుకోకుండా ఎడమ చేత్తో చేసినప్పుడు... ఆ పనికి, ఆ చేతికి మధ్య మెదడులో బంధం ఉండదు. దాంతో, ఆ పని వెంటనే గుర్తుకు రాదు. దాన్ని గుర్తు పెట్టుకునేందుకు శ్రమను తీసుకోవాల్సి వస్తుంది. పెట్టిన వస్తువు తిరిగి వెతికినప్పుడు, దానిని గుర్తుకు తెచ్చుకునేందుకు మనం తీసుకునే సమయాన్నే... ఆ వస్తువుని 'మర్చిపోయిన సమయం'గా చెప్పవచ్చు. సహజంగా మనకు ఏ చేయి అలవాటు ఉంటుందో...ఆ చేతినే ఎక్కువగా వాడతాం. దాన్నే డామినెంట్ హ్యాండ్ అంటారు. కుడి చేతివాటం ఉన్నవాళ్లు కుడి చేత్తోనే.. ఎడమ చేతి వాటం ఉన్నవాళ్లు ఎడమ చేత్తోనే పనులు చేస్తుంటారు. అది సహజంగా జరుగుతుంది. ఏదైనా సందర్భంలో రోజూ కుడి చేతితో చేసే పనిని ఎడమ చేత్తో, ఎడమ చేతితో చేసే పనిని కుడి చేత్తో చేస్తే... తిరిగి ఆ పనిని గుర్తు తెచ్చుకోవడానికి సమయం పడుతుంది. కుడి చేతి వాటం ఉన్న వాళ్లు ఎడమ చేత్తో వస్తువు పెట్టినప్పుడు...తర్వాత దాన్ని వెతికితే 'ఏమయ్యిందో గుర్తు రావడం లేదు' అనే భావన కలుగుతుంది. దీనికి కారణం చేతివాటం కాదు. దృష్టి లోపం

# “పండగొచ్చింది “



ఈ  శ్రీనివాస రెడ్డి

పండగొచ్చింది పట్నం పల్లెకొచ్చింది
పల్లె చుట్టూ రంగు రంగుల తోరణాలు కట్టింది
సంప్రదాయమంటూ చలువ పందిళ్ళు వేసింది
సంస్కృతి అంటూ పందాలకు బారులు గీసింది

ముక్క చుక్క పక్క లు పరిచి పల్లెను పిలిచింది
ఇల్లు వాకిలి వదిలి పల్లె మొత్తం పరిగెత్తింది
అలుపు సొలుపు లేకుండా ఆడి పాడి ఊగింది
అడా మగా తేడాలేకుండా తప్ప తాగి తైతక్కలాడింది

కోళ్ళకు కత్తులు కట్టి కొట్టుకుంటుంటే చూడమంది
ఎడ్ల గిత్తల కొమ్ములు వంచి మూకు తాళ్ళు వేయమంది
కాసినోవా లో కోట్లకు కోట్లు పందాలు కట్టి ఆడమంది
ఆరుగాలం కష్టపడి  కూడబెట్టినదంతా క్షణాల్లో దోచుకుంది

పండగ రాత్రి పల్లెను దోచిన  పట్నం పారిపోయింది
పచ్చని పంట పొలాల నిండా మందు సీసాలు ఖాళీ గ్లాసులే
ఎటి గట్టు చుట్టూ చీకేసిన ఎముకలు  చీట్ల పెకాలే
పల్లె మొత్తం  మురికి కూపంగా మారి పోయింది

# " పేగులు అరుస్తున్నాయి "



వాడపల్లి పూర్ణ కామేశ్వరి

బహుమతి పొందిన కవిత

పొలం నిండా పంట పండిందే,
బళ్ళ నిండా ధాన్యం నిండిందే,
కౌలు రైతు కడుపు మాత్రం ఖాళీగా ఉందే
తోవలేక ఆకలితో పేగులు అరుస్తున్నాయి

చెమటోడ్చిన ఆనవాళ్ళతో ఒళ్ళంతా పులిసె
గాట్ల చేతుల్లో రక్తపు గాయాలు
ఆశగా మాత్రం కళ్ళు చూస్తున్నాయి
ఓపలేక ఆకలితో పేగులు అరుస్తున్నాయి

ఇల్లంతా నిరాశానిస్పృహల ఛాయలు
పిల్లాపాపలకిచ్చిన చదువులు ఆకలి బాధలు
ఊరంతటికి భోజనం పెడుతున్న రైతన్న
అన్నంలేక ఆకలితో పేగులు అరుస్తున్నాయి

అన్నమో రామచంద్రా అంటున్న చిన్నారులు
గంజికూడా పోయలేని నిస్సహాయ తల్లి
చెక్కిళ్ళ చిరునవ్వు కన్నీరుగా కారె
దారిలేక ఆకలితో పేగులు అరుస్తున్నాయి

ఉక్రోషం ఉప్పొంగుతోంది, ఆవేశం అదుపు తప్పుతోంది
అన్ని ఆక్రందలనలకూ అర్థమే లెకుంది
ఎవరికీ లక్ష్యం లేకున్నదే
దిక్కుతోచక ఆకలితో పేగులు అరుస్తున్నాయి

వోట్లు అడిగినపుడు నిలదీసి చూద్దాం
కౌలు మాట్లాడినపుడు నివదీసి వేద్దాం
బండ్లు తోలినపుడు అడ్డగించి ఆపుదాం
ఆగ్రహించిన ఆకలి పేగులకు సమాధానం చెపుదాం.

# అవగాహన



## ప్రయాణాల్లో వాంతులు అరికట్టడం ఎలా?



పాఠకులు తమ సందేహాలు ,ప్రశ్నలును sumathi.doctorsalahalu@gmail.com కు పంపవచ్చు.

డా.. మణికంఠ రెడ్డి

బస్సు, కారు, రైలు, విమానం.. వాహనం ఏదైనా సరే.. ప్రయాణంలో వాంతులు చేసుకోవడం అనేక మంది విషయంలో సర్వ సాధారణం.

వైద్య పరిభాషలో దీనిని మోషన్ సిక్‌నెస్ అని పిలుస్తున్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు ఇలా ఎందుకు జరుగుతుంది? ప్రయాణంలో వాంతులు చేసుకోవడానికి మనస్సు, కళ్ళు, శరీర సమతుల్యత మధ్య సంబంధం ఉందా?

ప్రయాణంలో వాంతి కాకుండా నిరోధించే మార్గాలేమైనా ఉన్నాయా?

ప్రయాణంలో తల తిరగడం, వాంతులు, తలనొప్పి, విశ్రాంతి లేక పోవడం వంటి సమస్యలతో బాధ పడటాన్ని మోషన్ సిక్‌నెస్ అంటారు ఈ సమస్య తరచుగా బస్సు, కారు, రైలు, ఓడ, విమాన ప్రయాణాలలో ఏర్పడుతుంది.

కొంతమంది ఘాట్ రోడ్లలో ప్రయాణించేటప్పుడు మలుపుల వద్ద ఇలాంటి సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటారు.

భూమిపైన వాహనాల్లో ప్రయాణించేటప్పుడు వాంతులు వచ్చినట్టు, నౌకలు, పడవలపై సముద్రయానం, విమానయానాల్లోనూ ఇలాంటి సమస్యే ఎదురుకావచ్చు.

మనం ప్రయాణించేటప్పుడు కళ్ళు, చెవుల నుంచి మెదడు వేర్వేరు సంకేతాలను అందుకుంటుంది. మీరు కారులో లేదా బస్సులో కూర్చుని, కిందకు చూస్తూ లేదా పుస్తకం చదువుకుంటూ ఉంటే మీరు కదలడం లేదని మీ కళ్లు మెదడుకు చెబుతాయి. కానీ మీ చెవుల్లోని బ్యాలెన్సింగ్ సిస్టమ్ మీ శరీరం కదులుతోందని మెదడుకు చెబుతుంది. ఈ సంకేతాలు శరీరంలోకి విషపూరితమైన పదార్థం ఏదో ప్రవేశించిందని శరీరాన్ని భావించేలా చేస్తాయి. విషాన్ని ఎలా ఎదుర్కోవాలో శరీరానికి తెలిసిన ఏకైక మార్గం దానిని బయటకు పంపడం,అంటే వాంతి చేసుకోవడం. వాహన ప్రయాణంలో వాంతులు చేసుకోవడం ప్రతీ ముగ్గురిలో ఒకరిని ప్రభావితం చేసే వ్యాధి. ఇది ఎప్పుడు, ఎవరికి వస్తుందో చెప్పలేమని, దీనికి చికిత్స కూడా లేదు . రీరంలో సమతుల్య వ్యవస్థ మధ్య సమన్వయం లోపించినప్పుడు మోషన్ సిక్‌నెస్ వస్తుంది. ఇది ప్రధానంగా చెవిలోపల ఉండే సమతుల్య అవయవం వెస్టిబ్యులర్ వ్యవస్థకు అనుసంధానమై ఉంటుంది.

మనం బస్సు , కారు, రైలు లేదా విమానంలో ప్రయాణించేటప్పుడు

, కళ్లు చెవులు శరీరంలోని ఇతర భాగాల నుంచి మెదకుడు అందే సమాచారం తప్పుగా వెళుతుంది. ఇది శరీర సమతుల్యతలో పాల్గొనే అవయవాలను మరింత సున్నితంగా చేస్తుంది. దీంతో మెదడు కాండం, హైపోథాలమస్ వంటి భాగాలు ఉత్తేజితమవుతాయి. ఇది మైకం, వికారానికి దారి తీస్తుంది.

సరళంగా చెప్పాలంటే చెవి లోపల సమతుల్య వ్యవస్థ, శరీర కదలికను గ్రహించే వాటిలో ఏర్పడే ఆటంకాల వల్ల మోషన్ సిక్‌నెస్ వస్తుంది.

ప్రయాణ సమయంలో వికారం సమస్య అందరికీ ఒకేలా ఉండదు. కొంతమంది ప్రయాణం ప్రారంభించిన వెంటనే అసౌకర్యంగా భావిస్తారు. మరి కొంతమందికి చాలా దూరం ప్రయాణించిన తర్వాత ఇలాంటి భావన కలుగుతుంది. ఎగుడుదిగుడుగా ఉండే రహదారులు, కొండ ప్రాంతాల్లో ప్రయాణం, వాహనంలో కుదుపులు, వాహనంలో దుర్వాసన కూడా ఈ సమస్యను తీవ్రం చేస్తాయి. మన మెదడులో ఒక ద్రవం ఉంటుంది. మనం ప్రయాణించేటప్పుడు ఇది కదిలి దానిలో ఉత్పన్నమయ్యే కంపనాలు మెదను చేరతాయి. మెడ కదలికతో ఈ కంపనాలు పుర్రెకు ప్రయాణిస్తాయి. ఈ ప్రక్రియ మెదడు సమతుల్యతను దెబ్బ తీస్తుంది.

ఖాళీ కడుపుతో ప్రయాణం: గుండె, మెడ నరాలతో అనుసంధానమై పొట్టలో ఉండే వేగస్ నాడి మరింత చురుగ్గా మారుతుంది. ఇది మెదడు, శరీరంపై ప్రభావం చూపుతుంది. తల తిరుగుతున్న అనుభూతిని కలిగిస్తుంది.

బాగా తిన్న తర్వాత ప్రయాణం: కడుపునిండా తిని వాహనంలో కూర్చున్న తర్వాత అది అరగడానికి చాలా సమయం పడుతుంది. వాహనంలో కుదుపులు, ఇతర అంశాల వల్ల ఫుల్‌గా తిని వాహనం ఎక్కే వారికి త్వరగా వాంతులు రావచ్చు. అందుకే ప్రయాణానికి ముందు తేలికపాటి భోజనం తినమని వైద్యులు సిఫార్సు చేస్తారు.

ఇది కొన్నిసార్లు మెదడు వ్యాధికి సంకేతం కావచ్చు లేదా మందుల దుష్ప్రభావం కావచ్చు. కొన్ని సందర్భాల్లో మోషన్ సిక్‌నెస్ బ్రెయిన్ ట్యూమర్‌కు కూడా సంకేతం కావచ్చు. ప్రయాణ సమయంలో తరచుగా వాంతులు అవుతుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

★★★

సాధారణ ప్రచురణకు ఎన్నికైన
**కవిత**

## ★ కుతూహలహేల ★

ఏడుపొస్తే, ఊరడించే మనుషులంటే
ఏడిస్తే తప్పేముంది!!

జీవితంపై గెలుపు కోసం,
తోటి వారి ఆనందం కోసం,
కళ్ళల్లో ప్రాణాలు నిలుపుకొని,
అధర దరహాసాలతో,
మనసులో రోదిస్తే తప్పేముంది!!

జీవితకాల జ్ఞాన సరస్సులో,
శాశ్వత మానసిక సేద కోసం
దుష్ట ఎడారి మరీచికలను,
నీరెండిన మాయ మానసిక
సరస్సులను దాటటానికి,
ఎంత తపించినా, తప్పేముంది!!

కష్టాల ముళ్లపొదలోని
దేశ గులాబీని శిఖరంపై చేర్చి,
ఇష్ట గులాబీగా మార్చేందుకు,
తీగలు తెగిన దేశ వీణపై
తియ్యని రాగం పలికించేందుకు,
పైరు పచ్చల పిల్ల గాలిలో,
దేశ జెండాను రెపరెపలాడించగల,
దేశభక్తుల కోసం, శోధిస్తే తప్పేముంది!!

ఇది జ్ఞానం కోసందేశం కోసం,
వేదన చెందే వారిని
వెతికే కుతూహల వేళ!!!

**మెట్టు శ్రీనివాసరెడ్డి**

# నెట్టింటి రామాయణం

సెటైర్

## అర్ధ నగ్నులు



-ఈ. సాయి అలేఖ్య

రికార్డింగ్ డాన్సులు చాలా అశ్లీలంగా ఉన్నాయి. నిజమే. ఛీ, పాడు!!

అయితే ఇప్పుడు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూన్న వాళ్ళందరికీ అవి అలాగే ఉంటాయన్న సంగతి ఇప్పటివరకూ తెలీదా, వీళ్ళెన్నడూ వాటి ముఖం చూళ్ళేదా అని ఆశ్చర్యంగా ఉంది.

నలభై ఏళ్ల క్రితం మా చిన్నప్పుడు సింగరకొండ, కోటప్పకొండ తిరుణాళ్ళకి వెళ్లినప్పుడు ప్రభల మీద మేం చూసిన డాన్సులు ఇంతకంటే అశ్లీలంగా ఉండేవి. రాత్రి గడిచే కొద్దీ డాన్సర్ల ఒంటి మీద బట్టలు తగ్గిపోతూ ఉండేవి. చివరకొచ్చేసరికి ఒక్క పెద్ద టవలు మాత్రమే ఉంచుకుని దాన్ని తీస్తూ, వేస్తూ ఉండేవాళ్ళు.

అశ్లీలమైన సైగలూ, మాటలూ ఉండేవి. స్టేజి మీదకు కుర్రాళ్లు ఎగబడకుండా నిర్వాహకులు కర్రలతో నిలబడేవాళ్ళు.

వింటానికి కొందరు 'కల్లా కపటం తెలీని ధర్మమూర్తులకు' చేదుగా ఉన్నప్పటికీ, ఇది నిజం. ఎప్పటినుంచో ఉన్న విషయం.

అవునూ, సినిమాల్లో పొడుగ్గా ఉన్న స్టీలు రాడ్డును పట్టుకుని ఒక కాలు పైకి లేపి దాని చుట్టూ మెలివేసి, ఒకటి నేలన ఉంచి మత్తు చూపులతో, పీలికల డ్రస్ తో హీరోయిన్ ఐటమ్ సాంగుకి నర్తిస్తుంటే, అనాచ్ఛాదితంగా ఉన్న తొడ మీద హీరోని కూర్చోబెట్టుకుని ఊగుతూ డాన్స్ చేస్తుంటే అశ్లీలం కానిది ఇదే అశ్లీలమైందా? దీని కంటే దాని ప్రభావమే ఎక్కువ గదా, పిల్లల మీదా, యువకుల మీదా, సమాజం మీదా. ఇప్పుడే నిద్ర లేచి 'అధర్మమూ, అధర్మమూ' అని ఆవులించడం కొంచెం చిత్రంగానే ఉంది.

దేవాలయాల మీద బూతు బొమ్మలుండేవి. అన్ని దేవాలయాలకూ భోగం మేళాలుండేవి. 'గుడి ఎనకా నా సామి..' లాంటి పరిస్థితులుండేవి. ఇది ఒక ప్రాంతానికో, ఒక కులానికో పరిమితమైనది కాదు.

వ్యవసాయ పనులే ప్రధానంగా ఉన్న నిరక్షర, పేద పల్లెటూళ్ళలో ద్వంద్వార్థాల మాటలూ, అశ్లీల నృత్యాలూ ఒక వినోదంగా ఉండటం ఎప్పటినుంచో ఉంది. ఇవాళ కొత్తగా వచ్చింది కాదు.

కొత్త సంవత్సరం వేడుకలలో వెరైటీ పార్టీలలో, వీకెండ్ లో పబ్బులకు పోయి తాగి ఊగడంలో ఆధునిక నాగరికతను మాత్రమే చూసే విశాలహృదయాలు సైతం 'ఏమిటి పండుగ పూట ఈ సంస్కృతీ విధ్వంసం, ఇదేనా సంక్రాంతి' అని బాధ పడుతూ రాయడం మాత్రం చిత్రంగా ఉంది.

పోర్న్ వెబ్సైట్ లకు లార్జెస్ట్ వ్యూయర్షిప్ ఉన్న దేశాలలో మనమూ ఉన్నాం. జూదం మన మహా ఇతిహాసం భారతమున ఓ ప్రధాన వినోదం.

మనం పరిస్థితులు మారాలనుకోవడం అభ్యుదయమేలే గానీ, ఇవి కొత్తగా ఇవాళే పుట్టినట్లుగా బాధపడటమూ, సందు దొరికింది గదా అని 'ఇదేనా ఆంధ్రుల సంక్రాంతి, హవ్వ!' అంటూ 'ప్రాంతీయ ఆశ్చర్యానికి' లోను కావడమూ మటుకు చిత్రంగానే ఉంది. కొంపదీసి ఇది 'రాజకీయ ఆశ్చర్యం' కాదు

# సెటైర్




గదా!

సినిమా వాళ్ళు సగం బట్టలిప్పడం ఎప్పుడో మొదలయ్యింది. వాళ్ళు మాత్రమే టీవీ, సినిమాల్లో బట్టలు విప్పాలని కొన్ని ఏండ్లు రికార్డింగ్ డాన్స్ లు బాన్ కూడా చేయించారు. సినిమా వాళ్ళు బట్టలు విప్పడం అర్ధరాత్రి పాటలు పేరుతో స్పెషల్ సాంగ్స్ జెమిని తో సహా ఎప్పటినుంచో చూపిస్తున్నాయి. సెన్సార్ వాళ్ళు ఎప్పుడో బట్టలు విప్పేసుకున్నారు. ప్రింటు electronic media లు సినిమాల మీద సమీక్షలు / విమర్శ లు BAN చేసి ఎప్పుడో బట్టలు పైకెత్తాయి. కొందరు కవులు కళాకారులు గుడ్డలు ఇప్పుకొని రోజూ స్టూడియో ల చుట్టూ తిరుగుతుంటారు. ప్రభుత్వాలు సమాజానికి సెక్స్, హింస, మోసం, అవినీతి అత్యంత అవసరం అని మహా వృక్షాలకు టికెట్ లు పెంచుకొమ్మని ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు తొక్కొక్కొని మరణిస్తూ ఎగబడి చూస్తున్నారు. ఈ రికార్డింగ్ డాన్స్ పాప లు పాపం ఏదో పొట్టకూటి కోసం రికార్డింగ్ డాన్స్ లు చేస్తున్నారు. ఈ సంస్కృతి మూలాలు సినిమా రంగం లో ఉన్నాయి. వాళ్ళ పొట్ట కొట్టడం అన్యాయం. మీరు నరకాల్సింది సమాజాన్ని నిత్యం సెక్స్, హింస, అవినీతి, స్వార్ధం, విలువలు లేని కొన్ని తెలుగు కమర్షియల్ సినిమా వృక్ష మూలాల పెద్ద వ్రేళ్ళను. ఈ నిరుపేద, గుర్తింపులేని ఆడ కళాకారులను కాదు.

సమాజం లో ఇప్పుడు నూటికి 99శాతం అందరం సగం బట్టలిప్పుకుని తిరుగుతున్నా వాళ్ళమే . కొత్తగా ఇప్పుడు ఆకలి కడుపులు నింపు కోటానికి గతిలేక డాన్సులు చేసే ఆడపిల్లల్ని అనవసరంగా ఆడిపోసుకోవటం మానుకుందాం .

★★★★

# లక్ష్మీ టెంపుల్స్

## యాత్ర



చాలా మంది కొత్త ఏడాదిలో సరికొత్త నిర్ణయాలతో, ఆశలతో, ఆకాంక్షలతో ముందుకెళ్లాలని భావిస్తారు. మరికొంత మంది నూతన సంవత్సరంలో దేశంలోని కొత్త కొత్త ప్రదేశాలను చూడాలని, ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శించాలని భావిస్తారు. అలాంటి వారి కోసం నూతన సంవత్సరం 2026 వేళ భారతదేశంలో తప్పకుండా సందర్శించాల్సిన ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఏంటో.. వాటి విశిష్టత ఏంటో తెలుసుకుందాం.

భారతదేశంలో అనేక సుప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయి. అయితే వీటిని కొన్నింటిని అదృష్ట దేవాలయాలుగా భావిస్తారు. ఈ దేవాలయాలను జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని పెద్దలు చెబుతారు. వాటిలో ప్రముఖంగా మహాలక్ష్మి ఆలయం లక్ష్మీ నారాయణ టెంపుల్ నిమిషాంబ టెంపుల్, వైష్ణో దేవి ఆలయం, స్వర్ణ దేవాలయం మహాకాళేశ్వర జ్యోతిర్లింగం, శ్రీవెంకటేశ్వర స్వామి, సిద్ధి వినాయక ఆలయం, కాశీ విశ్వనాథ్, సూర్య దేవాలయం ఉన్నాయి.

ముంబైలోని మహాలక్ష్మి ఆలయం సంపద, శ్రేయస్సుకు అధిదేవత అయిన మహాలక్ష్మి అమ్మవారి పురాతన సుప్రసిద్ధ దేవాలయం. ఇక్కడ మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి విగ్రహాలు ఉంటాయి. ఇది 1831వ సంవత్సరంలో నిర్మించనబడిని అతి పురాతన దేవాలయం. ముంబై నగరంలో అత్యంత ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణల్లో ఇదొకటి. ముఖ్యంగా నవరాత్రి, దీపావళి వంటి సమయాల్లో ఈ దేవాలయం చాలా సందడిగా ఉంటుంది. ఇక్కడ అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరడంతో పాటు సిరిసంపదలు, శ్రేయస్సు, బుద్ధి కుశలత, జ్ఞానం కలుగుతాయని భక్తుల నమ్మకం.

వెల్లూర్ సమీపంలో ఉన్న శ్రీపురం స్వర్ణ దేవాలయం సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడిన బంగారు ఆలయం. దీనిని శ్రీనారాయణి పీఠం నిర్మించింది. ఇది లక్ష్మీదేవికి సంబంధించిన ఆలయం. దీనిని లక్ష్మీనారాయణి స్వర్ణ దేవాలయం అని కూడా అంటారు. ఈ ఆలయం శ్రీ యంత్రం ఆకారంలో ఉంటుంది. ఏడు ద్వారాలు కలిగి ఉండి వేల కిలోల (సుమారు 15 వేల) బంగారంతో నిర్మించబడి ఉంటుంది. ఇది ఆధ్యాత్మికతకు, గొప్ప శిల్ప కళకు నిదర్శనం. వెల్లూరు నుంచి సులభంగా ఇక్కడకు చేరుకోవచ్చు. జీవితంలో



# యాత్ర

తప్పక చూడాల్సిన దేవాలయాల్లో ఇదీ ఒకటి.

కర్ణాటక రాష్ట్రంలోని శ్రీరంగపట్నానికి కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న గంజాం అనే చిన్న పల్లెటూరిలో పార్వతీ దేవి అవతారమైన నిమిషాంబ దేవి ఆలయం వెలసి ఉంది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో తాగునీరు, సాగునీరుకి ముఖ్య ఆధారం కావేరి నది. సాధారణంగా జీవుల దాహార్తిని తీర్చే కావేరి నది భక్తుల ఆధ్యాత్మిక ఆర్తిని కూడా తీరుస్తుంది. అందుకే శ్రీవైష్ణవులకు ఆరాధ్యమైన శ్రీరంగం క్షేత్రం మరియు శైవులకు ఇష్టమైన తంజావూర్ ఈ కావేరి నదీ తీరంలోనే ఉన్నాయి. ఇక ఈ పవిత్ర ప్రదేశంలోనే వెలసిన పార్వతీ దేవి అవతారమైన నిమిషాంబ దేవి ఆలయం కూడా ఎంతో ప్రసిద్ధి. ఈ ఆలయాన్ని 400 ఏళ్ల క్రితం కృష్ణరాజ ఒడియార్ అనే రాజు నిర్మించినట్లు సమాచారం. ఇక్కడ అమ్మవారి విగ్రహంతో పాటు శ్రీచక్రాన్ని కూడా ఆరాధిస్తారు. అలాగే పార్వతీ దేవి అమ్మవారి ఆలయం పక్కనే శివుడికి సంబంధించిన ఉపాలయం కూడా ఉంటుంది. ఇక్కడి పరమేశ్వరుడిని మౌక్తికేశ్వరునిగా పిలుస్తారు.

హిందువులకు సంబంధించి అత్యంత పవిత్రమైన వైష్ణోదేవి ఆలయం జమ్మూ కశ్మీర్‌లోని త్రికూట కొండలపై ఉంటుంది. దీనిని శ్రీమాతా వైష్ణోదేవి మందిర బోర్డు నిర్వహిస్తోంది. ఇక్కడ అమ్మవారు మహాలక్ష్మి, మహా సరస్వతి, మహాకాళీ త్రిమూర్తుల సమ్మేళనంగా ఉంటుంది. వైష్ణో దేవి మహాలక్ష్మి యొక్క అవివాహిత రూపం. ఆమెలో మహాసరస్వతి, మహాకాళి అంశాలు కూడా ఉంటాయి. హిందూ సంప్రదాయంలో ఇదొక ముఖ్యమైన శక్తిపీఠం. భక్తులకు అత్యంత పవిత్రమైన యాత్రా స్థలం.

అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం (Golden Temple Amritsar) సిక్కుల పవిత్ర పుణ్యక్షేత్రం. ఈ ఆలయం గోపురం స్వచ్ఛమైన బంగారంతో పూత పూయబడింది. ఇది అమృత్ సరోవర్ అనే పవిత్ర కొలను చుట్టూ నిర్మించబడి ఉంటుంది. ఇక్కడ ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక వంటశాల (లంగర్) కూడా ఉంటుంది. ఇది సిక్కుల సమానత్వ, సేవాభావాలకు ప్రతీకగా చెప్పొచ్చు. ఈ ఆలయాన్ని దర్శిస్తే సిక్కు సంస్కృతి, సంప్రదాయాలను దగ్గరగా చూసే అవకాశం కలుగుతుంది. ఇది మానసిక ప్రశాంతతకు ప్రతిరూపం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల శేషాచల కొండలపై వెలసి ఉంది. ఈ పవిత్ర హిందూ దేవాలయాన్ని కలియుగ వైకుంఠం అని కూడా పిలుస్తారు. ఇక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవంగా పూజలందుకుంటున్నారు.







# యాత్ర

దీనిని తిరుపతి బాలాజీ టెంపుల్ అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. ప్రతి రోజూ వేల సంఖ్యలో భక్తులు ఇక్కడకు వస్తుంటారు.

ఉజ్జయినిలో వెలసిన ప్రసిద్ధ కృతయుగం నాటి శ్రీ మహాకాళేశ్వర జ్యోతిర్లింగ ఆలయం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. హిందూ పురాణాల ప్రకారం ఉజ్జయిని నగరానికి అవంతిక అని పేరు. సప్త మోక్ష ధామాల్లో ఒకటిగా విరాజిల్లుతోన్న ఈ ఉజ్జయిని మహాకాళేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రం ఎన్నో రహస్యాలకు నెలవుగా ఉంది. మధ్యప్రదేశ్ (Madhya Pradesh) రాష్ట్రంలోని ఉజ్జయిని వద్ద షిప్రా నది ఒడ్డున వెలసిన ఈ మహాకాళేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రంలో వెలసియున్న శివుడిని మహాకాళుడిగా వ్యవహరిస్తారు. ఈ మహాకాళుడుని కాలానికి మరియు మరణానికి దేవుడిగా భావిస్తారు. ఈ మహాకాళేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రంలో వెలసిన లింగం స్వయంభువు లింగం. ఈ మహా క్షేత్రంలో వెలిసిన శివలింగం ఇతర లింగాల వలె కాకుండా మంత్ర శక్తులతో ఏర్పడిన శివలింగంగా భావిస్తారు. అందుకే ఇక్కడి మహాకాళేశ్వరుడి దర్శనం భయం మరియు పాపాల నుండి విముక్తిని కలిగిస్తుందని చెబుతారు.

సిద్ధిని బుద్ధిని ప్రసాదించే వినాయకుడు ఆగ్రహ ఆవేశాలతో అసుర సంహారం చేసిన ఘట్టాలు కూడా మన పురాణాల్లో ఉన్నాయి. దేవతలకు సహాయం అందించడమే కాదు సాక్షాత్తు శ్రీమహావిష్ణువుకి సైతం కార్యసిద్ధిని కలిగించడం అనేది గణపతి యొక్క గొప్పతనం. సమస్త దేవతలచే పూజలు అందుకునే శ్రీమన్నారాయణుడే గణపతికి ఆలయాన్ని నిర్మించాడంటే వినాయకుడి విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. అంతటి ఖ్యాతి కలిగిన గణపతికి దేశవ్యాప్తంగా అనేక దేవాలయాలు ఉన్నాయి. అయితే.. ముంబైలోని ప్రభాదేవిలో ఉండే శ్రీసిద్ధి వినాయక గణపతి ఆలయం ప్రత్యేకమైనది. ఈ గణపతి క్షేత్రాన్ని దర్శిస్తే మనోభీష్టాలు నెరవేరుతాయని, పనుల్లో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ఈ ఆలయాన్ని దర్శించుకుంటుంటారు. ముఖ్యంగా గణేశ్ నవరాత్రుల వేళ ఈ ఆలయం బహు సందడిగా ఉంటుంది.

వారణాసిలో ఉన్న ప్రసిద్ధ హిందూ దేవాలయం. ఇది శివుడికి అంకితం చేయబడిన ఆలయం. ఇది పన్నెండు జ్యోతిర్లింగాల్లో ఒకటి. ఈ ఆలయం పవిత్రమైన గంగా నది ఒడ్డున ఉంటుంది. ఈ కాశి వారణాసి నగరం అతి పురాతన నగరాల్లో ఒకటి. ఈ కాశీ విశ్వనాథ ఆలయాన్ని విశ్వేశ్వర్ లేదా విశ్వనాథ్ అని కూడా అంటారు. తెలిసీ తెలియక మనం చేసిన పాపాలకు సంబంధించి ప్రాయశ్చిత్తం పొంది ఆ పాపాలను పోగొట్టుకోవడానికి కాశీ విశ్వనాథుని వద్ద ఉన్న గంగా నది పవిత్ర జలాల్లో స్నానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఆదిశంకరాచార్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద వంటి అనేక మంది గొప్ప వ్యక్తులు ఈ కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని సందర్శించారని చెబుతారు.

ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయం 13వ శతాబ్దంలో నిర్మించబడింది. ఇది సూర్య భగవానుడికి అంకితం చేయబడిన ఆలయం. ఈ దేవాలయం పెద్ద రథం ఆకారంలో 24 చక్రాలు, 7 గుర్రాలతో రాతితో చెక్కబడిన అద్భుతమైన వాస్తుశిల్పం కలిగి ఉంటుంది. సూర్య దేవాలయంతో పాటు అక్కడ నుంచి 19 కిలోమీటర్ల దూరంలో ఉండే అస్తరాంగ్ బీచ్ కూడా అద్భుతమైన సందర్శనీయమైన ప్రాంతం. ఈ బీచ్‌లో సూర్యాస్తమయం చూడడం అనేది అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. అలాగే కోణార్క్ మ్యూజియాన్ని కూడా సందర్శించవచ్చు. ఇక్కడ అనేక శిల్పాలు, ఇతర నాగరికతల అవశేషాలను సైతం చూడవచ్చు.



క్రైం సీరియల్



# రక్షకుడు



**డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు**

రంగనాథ్ దర్శకత్వంలో పాటల వీడియో తయారైంది. Leader of the nation, Maker of the future, The fighter, The winner, Why slumber, Wake up, వంటి ఆంగ్ల పదాలు అక్కడక్కడా జయతో పలికించారు. పాడుతున్న నీహారికకు, జయ తోడైనట్లు చిత్రీకరించారు నేపథ్యంలో సందర్భోచితమైన చిత్రాలను జోడించారు. పాట రచయిత్రి జయ, గాయని నీహారిక, సంగీతదర్శకుడు రంగనాథ్ , ఫోటోగ్రఫీ శంకరన్ అని వీడియోలో చూపారు.

వీడియో విడుదల సందర్భంగా, శర్వాణి లె రాయల్ పార్క్ హోటల్లో వీడియో ప్రదర్శన, విందు భోజనం యేర్పాటు చేసింది. దాదాపు వందమంది దాకా ఆమె బంధుమిత్రులు హాజరయ్యారు. వారికి ఆమె వీడియో చూపించి తన కుమార్తెను ఆశీర్వదించమని కోరింది. వేదిక మీదకు నీహారిక బృందాన్ని పిలిచి పరిచయం చేసి సత్కరించింది.

శర్వాణి అత్తగారు సంగీత ప్రియురాలు. ఆమె నీహారిక గొంతు బాగుందని మెచ్చుకుని, ఒక రెండు జయదేవుని అష్టపదులు గానం చేయమని కోరింది. అనుకోని ఈ అభ్యర్థనతో నీహారికకు యేం చెయ్యాలో దిక్కు తోచలేదు. ఎప్పుడో పాడిన అష్ట పదులు. రంగనాథ్ ఆమెకు ధైర్యం చెప్పి, ఆమెకు తెలిసిన రెండు అష్టపదులను పాడమన్నాడు. దానికి తమ వంతు వాయిద్య సహకారం ఇస్తామని చెప్పాడు. నీహారిక తోటి గాయనులను సంప్రదించి, వారితో కలిసి, సా విరహే రాధా, అనిల తరళ కువలయ నయనేన, అను గీతాలను ఆలపించింది. శర్వాణి అత్తగారు సంతోషంతో. నీహారికను కౌగలించుకుని ఒక పట్టు శాలువతో సత్కరించింది. నీహారిక ఆనందానికి అంతు లేదు.

విందు భోజనం తర్వాత, రంగనాథ్, మాధవ్ ని పిలిచి, " చెల్లాయికి రేపు వుదయమే దిష్టి తీయించు. జాగ్రత్తగా ఇంటికి వెళ్ళండి" అని నీహారికను అప్పగించాడు. నీహారిక రంగనాథ్ కి, అతని విద్యార్థులకి ధన్యవాదాలు తెలిపి




# క్రైం సీరియల్

**జరిగిన కధ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

మాధవ్ తో బయలు దేరింది. నిర్మానుష్యంగా మారిన వీధుల్లో కారు మెత్తగా సాగిపోతోంది. ఉన్నది కారులో అయినా,నీహారికకు, మేఘాల్లో తేలిపోతున్నట్లుంది. ఆమె మాధవ్ తో" నీకు నా ధన్యవాదాలు. రంగనాథ్ పరిచయం కాకపొతే, నాకీ ఆనందం దొరికేది కాదు."
"ఇలాంటి రోజుకోసం అమ్మ యెదురు చూసింది. ఆమె సంతోషంతో దివి నుంచి నిన్ను ఆశీర్వదిస్తూ వుంటుంది" అని మెల్లగా, మంద్రస్వరంలో అన్నాడు. అమ్మ అని అతను అనగానే ఆమె ఆనందం ఆవిరైంది. నా తల్లి గురించి అతను మాట్లాడడమెందుకు? నాకు తెలియదా? నాకు పోటీగా నా తల్లిదండ్రులను, తలచుకోవాలా? అంతా తనకే తెలిసినట్లు, వారు తన సొంతమైనట్లు ఒక బిల్డప్. ఆమె మౌనంగా వుండిపోయింది. ఆమె నుంచి బదులు రాకపోయేటప్పటికి మాధవ్ ఇలా అన్నాడు.

"రేపు నాన్న గారి పదమూడవ రోజు. అన్ని యేర్పాట్లు చేసాను. రేపు ఉదయమే నీ మేనత్త , బాబాయి వస్తారు. నాన్నగారి కిష్టమైన పంచవటి ఆలయంలో, వడమాల సమర్పణ, అర్చన. ఆ తర్వాత, హోటల్ గ్రాండ్ సెరెనాలో సంస్మరణ సభ, విందు భోజనాలు. సాయంత్రం లాయరు ఆఫీసులో వీలునామా ప్రకటన. ఇదీ ప్రోగ్రాం. ఉదయం యేడు గంటలకు నిదురలేస్తే, మన పనిమనిషి నీకు దిష్టి తీస్తుంది. నీవు స్నానం చేసి తయారయ్యేలోగా నీ మేనత్త వస్తుంది."

అతనికి సమాధానం చెప్పడం, ఇష్టంలేక ఆమె కనులు మూసుకుని నిద్ర నటించింది.
పదమూడు రోజుల తర్వాత, ఆత్మ తన నిజమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఇన్ని నాళ్ళు సంసార బంధాల చిక్కుముళ్ళను విప్పుకుంటూ వున్న ఆత్మ, భూమి సంబంధాన్ని కోల్పోయి ఆధ్యాత్మిక రూపంలో పరలోకాలకు బయలుదేరుతుంది. అందుకని దీనిని ఆత్మ సాధించిన విజయంగా, బంధు మిత్రులు సంతోషించి, దేవాలయానికి వెళ్ళి పూజలు చేస్తారు.

ఆ తర్వాత బంధుమిత్రులతో కలిసి, మరణించిన వ్యక్తిని కీర్తించి, శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి విందు భోజనం పెడతారు. ఆ వ్యక్తి పేరిట అనాధాశ్రమాలకు విరాళాల నిస్తారు. పేదలకు అన్నవస్త్ర దానాలు చేస్తారు.

వెంకట రమణకు, ఈ సంస్కారాల మీద సదభిప్రాయం లేదు. నరక లోక భటులు క్రూరంగా వుంటారని, నూనెలో వేయించడం లాంటి పనులు చేస్తారంటే, ఆయన పక పకా నవ్వి, " అంతకన్నా వేరే పని లేదా వాళ్ళకు, ఈ శాస్త్రాలలో నూనె, పాలు, నెయ్యి వంటి వాటిని వృధా చేసే పనులను వర్ణిస్తారు. దేవలోక అప్సరసలు కామినిలుగా పురుష ఆత్మలను రంజింపచేస్తాయని, చెప్పడంలో పురుషాధిక్యత తెలియడం లేదా? నాకు నా అరుంధతి చాలు. ఆమె తోడిదే నాకేలోకమైనా? ఏ సుఖమైనా", అని చెప్పేవారు.

ఇదంతా తెలిసిన మాధవ్ కేవలం దేవాలయంలో పూజతో సరిపెట్టుకోవాలనుకున్నాడు. కానీ వెంకట రమణ స్నేహితులు ఒప్పుకోలేదు. వారిలా వాదించారు.
"ఇది నువ్వు చేసే కార్యక్రమం. ఈ రోజు చేసే వన్నీ, సమాజానికి

వుపయోగపడేవే. శ్రద్ధాంజలి వల్ల, పెద్దల పట్ల మనకున్న గౌరవం, వారికి మనమిచ్చే ప్రాధాన్యత వెళ్ళడవుతాయి. విందు భోజనాలు మానవ సంబంధాలను మెరుగు పరుస్తాయి. దాన ధర్మాలు పేదలకు, అనాథలకు వూరటనిస్తాయి. నలుగురికి హితవైన పని ఎన్నడూ మానకూడదు."

అలా ప్రేరణ పొందిన మాధవ్ ఫోన్ చేసి రమణిని, శేషగిరిని, ఒక రోజు ముందుగా రమ్మని పిలిచాడు. వారి అభీష్టం ప్రకారం మరికొంత మంది సమీప బంధువులకు ఈ కార్యక్రమాన్ని గుర్తు చేసాడు. వెంకట రమణను యెరిగిన వారందరికీ ఆహ్వాన పత్రిక పంపాడు.

@@@@

తూరుపు తెల్లవారింది. ఎంతో పవిత్రమైన పదమూడో రోజుకు తెర తొలగింది. అన్ని యేర్పాట్లు పూర్తి చేసిన మాధవ్ నిశ్చింతగా జాగింగుకి వెళ్ళాడు.

నిన్న జరిగిన సన్మాన సత్కారాలతో, నీహారిక మనసు క్రొత్త ఆశలకు నిలయమైంది. రాత్రి మగత నిద్రలో ఆమె ఒక ఊహా ప్రపంచంలో విహరించింది. అందులో అక్షయ్ తన పాటలోని మాధుర్యాన్ని మెచ్చుకుని, తనను కౌగిట చేర్చి, ముద్దాడిన అనుభూతిని పొందింది. వెంటనే అక్షయ్ తో మాట్లాడాలని ఫోన్ చేసింది. కానీ అతను వేరే పనిలో వుండడం వల్ల కాబోలు ఫోన్ యెత్తలేదు. నిరాశగా పడుకున్న నీ హారికకు, నిద్రా దేవత దయ లభించలేదు. ఉదయం ఆరు గంటలకు ఆమె పెట్టుకున్న అలారం మ్రోగింది. మాధవ్ చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి, ఆమె మత్తు వదిలించుకుని, లేచింది.

ఏడు గంటల ప్రాంతంలో పని మనిషి, వంట మనిషి ఒకరి తర్వాత ఒకరుగా వచ్చారు. మెలకువగా వున్న నీహారికను చూసి ఆనందంతో ఆమెకు అభివాదం చేసి, కుశల ప్రశ్నలడిగారు. వాళ్ళు అలా మాట్లాడుతుండగా, మాధవ్ వచ్చి," మీ మేడం గారు నిన్నరాత్రి పాట కచేరి చేసారు. ఒక పాట వీడియో యూ ట్యూబులో పెట్టారు. కాస్త దిష్టి తీయండి" అని అన్నాడు. వారికి ఆ వీడియో చూపించాడు.

వంట మనిషి, "ఎంతో బాగుంది. పిల్లకాయలు చెడిపోతున్నారు. అడుగడుగునా లిక్కర్ షాపులు, ప్రతి స్కూల్ దగ్గర గంజాయి. గవర్నమెంట్ నీతిగా వుంటే, ఇవన్నీ బంద్ అయిపోవా?" అని అంది. పనిమనిషి ఏడు ఎండు మిరపకాయలు తీసుకొని వాటిని తలపై నుండి ఏడుసార్లు నేరుగా, మళ్లీ ఏడుసార్లు రివర్స్ లో తిప్పి వాటిని మంటలో వేసింది. ఎండు మిరపకాయల వల్ల దిష్టి త్వరగా తొలగి, అనుకున్న పనిలో విజయం లభిస్తుందని ఆమె నమ్మకం. అదే ఆమె నీహారికకు చెప్పి," నీకు తిరుగు వుండదు. గొప్ప పాటలు పాడుతావు. " అని విశ్వసనీయంగా చెప్పింది. ఆమె మాటలకు నీహారిక సంతోషించింది. ఆమె సంతోషాన్ని ద్విగుణీకృతం చేస్తూ, ఆమె మేనత్త, బాబాయి వచ్చారు. వారు కూడా విషయం తెలుసుకుని నీహారికను అభినందించి, ఆశీర్వదించారు. సరిగ్గా తొమ్మిదిన్నరకు వారంతా పంచవటి క్షేత్రానికి చేరుకున్నారు. ముందుగా వినాయకుని దర్శించి, ఆంజనేయుని సన్నిధికి చేరారు. అక్కడ అర్చక స్వామి, స్వామి మెడలో వున్న వడమాలను వారికి చూపి, అర్చన చేసారు. ఆ తర్వాత వారంతా ప్రదక్షిణ చేస్తూ వుపాలయాలలో ప్రార్ధనలు చేసారు. ప్రసాదం స్వీకరించిన తరువాత, వారు నేరుగా హోటల్ గ్రాండ్ సెరెనా చేరుకున్నారు.

మెల్లగా అతిథుల రాక మొదలైంది. ఆమె స్నేహితురాండ్రు ఆమె చెంతకు చేరారు. ఆమె మ్లాన వదనం చూసి, తండ్రి జ్ఞాపకాలతో కలిగిన విచారం వల్ల అలా వుందని అనుకున్నారు. సంస్మరణ సభ పదకొండున్నరకు ప్రారంభమైంది. ఒక సీనియర్ ప్రొఫెసర్, సభకు అధ్యక్షత వహించారు. ఆయన వెంకట రమణతో తనకున్న స్నేహం గురించి, కలిసి పని చేసిన సందర్భాల గురించి చెప్పి ఆయన,

# క్రైం సీరియల్

ఒక గొప్ప విద్యావేత్త, మంచి వ్యక్తిత్వం వున్న మనిషి అని పొగిడారు. ఆయన గురించి చెప్ప దలచుకున్న వారు, వేదిక మీదకు రావాలని, క్లుప్తంగా రెండే రెండు నిమిషాలలో వారి ఉపన్యాసం ముగించాలని చెప్పారు. ఒకరి తర్వాత ఒకరుగా, ఆయన శిష్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు నివ్వాళులర్పించారు. సభను ముగిస్తూ, నీహారిక వందన సమర్పణ చేసింది. సభను విజయవంతం చేసిన మీ అందరికీ పాదాభివందనలు చేస్తున్నానని, మీ ఆదరాభిమానాలకు సదా కృతజ్ఞురాలిగా వుంటానని చెప్పింది. సభ తర్వాత విందు భోజనాలు మొదలయ్యాయి. మాధవ్ అందరిని భోజనం చేసి వెళ్లమని అర్థిస్తూ హడవుడిగా వున్న సమయంలో కిరణ్మయి, ఆమె భర్త జగన్ తో కలిసి వచ్చింది. ఆమె మాధవ్ ని హగ్ చేసుకుని కన్నీళ్ళు పెట్టింది.
"ఆయన చనిపోయి ఇన్ని రోజులైనా, కిరణ్ యేడుపు ఆగడం లేదు. అందుకే ఆలస్యంగా తీసుకుని వచ్చాను" అని జగన్, మాధవ్ తో అన్నాడు.
నీహారికకు ఆ దృశ్యాన్ని చూపిస్తూ రమణి," ఆమె తోటలో అమ్మాయి. నీ తండ్రి చనిపోతే, నిన్ను పట్టుకుని యేడవాలి గాని , మాధవ్ ని కాదు. భర్త యెదుటే సిగ్గులేకుండా కౌగలించుకోవడాలు" అని ఛీత్కారంగా అంది.
" అది స్నేహితుల కౌగలింత. అందులో తప్పు లేదు." అంది నీహారిక.

" అదే కాస్త ముందుకు జరిగితే, ఛ! ఛ! పరాయి వాడిని కౌగలించుకోవడం ఎలాగైనా తప్పే. ఇదంతా ఆస్థిని కొట్టేసే ఎత్తుగడ. అందుకే మొగుడు కిమ్మనకుండా వున్నాడు." రుసరుస లాడింది రమణి.

వారికి దగ్గరలో వున్నశేషగిరి, "ఊరుకో అక్కా, సాయంత్రం ఏ కుట్ర చేసారో తెలిసిపోతుంది." అన్నాడు నిర్వేదంగా.
కొందరు అతిధులు నీహారిక దగ్గరకు వచ్చి," మీ నాన్న కోరిక ప్రకారం పెళ్ళి చేసుకుని ఆయనకు ఆత్మ శాంతి కలిగించావు. మంచి కూతురివి. నీకు శుభం కలుగుతుంది" అని ప్రశంసించి వెళ్ళారు. మరి కొందరు," నువ్వూ మాధవ్, మంచి జంట. ఈ ప్రోగ్రాం, చక్కగా జరిపించారు. దీర్ఘ సుమంగళీ భవ!" అని ఆశీర్వదించారు. మరి కొందరు,"పితృ కార్యాలు చేయడం మానకండి. ఈ కాలం పిల్లల్లా, గిల్లి కజ్జాలకే, విడిపోకండి. కలిసి అన్యోన్యంగా పిల్లా పాపలతో సుఖంగా కాపురం చేయండి" అని హితబోధ చేసారు.

అతిధులు వెళ్ళిపోయాక, నీహారిక దగ్గరకు కిరణ్మయి వచ్చింది. "చెల్లీ! నేను గుర్తున్నానా! అమ్మానాన్నలు నన్ను కూతురిలా ప్రేమించి, చదివించారు. ఈ రోజు ఇలా వున్నానంటే వారు పెట్టిన భిక్షే" అంది కన్నీళ్ళతో .
కిరణ్మయి మాటలకు నీహారిక చలించిపోయింది. ఆమె కిరణ్మయిని హగ్ చేసుకుని, "అక్కా! ఈ రోజు నుంచి కన్నీళ్ళు పెట్టకూడదు. ఆయన దేవుడిని చేరుకున్నారు." అని ఓదార్చింది. ఆమె భర్త జగన్ " విన్నావా కిరణ్, నీ కన్నీరు చూస్తే, మామయ్య ఎంత బాధపడతారో ఆలోచించు" అన్నాడు.

"చెల్లీ! నాన్నకు తోటంటే ప్రాణం. నువ్వు ఒక్క ఆదివారం, నీ స్నేహితులతో వచ్చి తోట అంతా చూడు. ఈ తోటకు నేను వచ్చి, దాదాపు పదేళ్లవుతోంది ఈ పదేళ్ళలో నువ్వు ఒక్క సారి కూడా రాలేదు. ఒక్క సారి వస్తే, ఇంక రాకుండా వుండలేవు"
నీహారిక చిరు దరహాసంతో, " తప్పకుండా వస్తా. వచ్చేముందు నీకు ఫోన్ చేస్తాను" అంది. కిరణ్మయి సంతోషంతో, వెళ్ళిపోయింది.

నీహారిక, స్నేహితుల వైపు తిరిగి," ఒక్క సారి మనం తోటకు వెళ్ళాలి. అసలు అక్కడేం జరుగుతోందో, ఆదాయం ఎంత వస్తోందో నాకు అవగాహన లేదు. వెళ్ళి తెలుసుకోవాలి" అని అంది.
"మాధవ్ అందరినీ పంపించి ఇటే వస్తున్నాడు. మేము కూడా

## క్రైం సీరియల్

బయలుదేరుతాం" అని ఆమె స్నేహితులు బయలుదేరారు. మాధవ్ వారి ని కలిసి ధన్యవాదాలు తెలిపి, సాదరంగా సాగనంపాడు.
అందరూ వెళ్ళిపోయాక, విశాలమైన అ హాలులో నిశ్శబ్దం పరుచుకుంది. మాధవ్, నీహారికతో," నాన్న.అమ్మా ఫోటో, వారి యెదుట నువ్వూ, నేనూ. నీది రక్త సంబంధం.వారి యెడబాటును సహించలేక నువ్వు దుఖించటం సహజం. కానీ వారి కరుణలో పెరిగిన నాకూ, కిరణ్మయికి అంతే స్థాయిలో దుఖం వుందంటే, అది వారి గొప్పతనం. నీ తల్లి దండ్రులు ప్రేమ మూర్తులు. వారు లేక నేను అనాధనైపోయాను." అంటూ మాధవ్ నియంత్రణ కోల్పోయి విలపించ సాగాడు. ఇంతవరకు అతను గుండెలో అణచిపెట్టిన శోకం, గాంభీర్యమనే ఆడ్డుకట్టను బ్రద్దలు కొట్టుకుని బయటపడింది. అతడినలా చూసిన నీహారిక, శోక విచలితయై, భాష్పనయనాలతో ,రుద్ధ కంఠంతో, అతడిని ఓదార్చింది.

"నీవు అనాధవు కావు. వారు నీతో నే వున్నారు. నువ్వు వారి ఆశలకు, ఆశయాలకు చేరువగా వుంటూ, వారిని మళ్ళీ మళ్ళీ పొందుతున్నావు. ఇలా శోకించే అవసరం నీకు లేదు."
అనూహ్యంగా నీహారిక నోటినుంచి వచ్చిన ఉపశమన వాక్యాలతో మాధవ్ ఊరట పొందాడు. అతను దుఖాన్ని అదుపు చేసుకుని," థాంక్స్. వెడదామా" అన్నాడు .
"పద. అత్తయ్య, బాబాయి ఇంతకు ముందే వెళ్ళిపోయారు. బాబాయికి ఇంటి కీ యిచ్చాను" అంటూ ఆమె మాధవ్ వెంట నడిచింది.

(ఇంకా ఉంది )

కథ



# "రక్తాక్షి".

అయ్యలసోమయాజుల సుబ్రహ్మణ్యము.

అది తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా నరసాపూర్ కి ఇరవై కిలోమీటర్లు ఉన్న గ్రామం.అది అటవీ ప్రాంతం లో కుకునూర్ అనే కుగ్రామం.చుట్టూ దట్టమైన అటవీప్రాంతం కావడం వలన అక్కడి ప్రజలు దాదాపుగా అన్ని వస్తువులు వారపు సంత శుక్రవారం నాడు నరసాపూర్‌లో జరిగే సంతలోనే సమస్తం కొనుక్కుంటారు.

సంత అంతా తిరిగి కావలసిన సామాను కొనుక్కున్నాడు యాదయ్య.

తిరిగి వస్తూ దూరంగా ఉన్న గంజాయి పుంత వైపుకి వెళ్ళాడు.అది ఒక ఇసుక ప్రదేశం.

పూర్వం అక్కడ గంజాయి పండించేవారు.కానీ ఇప్పుడు లేదు. కానీ సాధారణంగా అక్కడ దొంగలు దొంగతనం చేసి తెచ్చిన సామానుని రహస్యంగా అమ్ముతూ ఉంటారు.అవి చౌకగా లభిస్తుంటాయి.కావున ఎవరో మంచివాళ్ళు తప్ప చాలామంది అవి కొంటూ ఉంటారు.

అక్కడ ఒక పాడుబడ్డ భవంతి ఉంది.అది ఒకప్పుడు దోమకొండ సంస్థానాధీశుల విడిది గృహం. అప్పుడప్పుడూ వేటకు వచ్చి ఇక్కడ సేద తీరేవారు.ప్రస్తుతం వారెవ్వరూ ఇటు రావడం మానేశారు.అలా పాడుబడి పోయింది.నక్సలైట్స్ అప్పుడప్పుడు ఇక్క్కడ బస చేస్తుంటారు.

అందుకని ఊరివాళ్ళని ఎక్కువగా ఏమీ అనరు.

ప్రస్తుతం అక్కడ ఎవరూ లేరు.

కాసేపు చూశాడు యాదయ్య.ఇక వెళ్ళిపోదం అనుకుంటూ ఉండగా ఒక నడివయసు వ్యక్తి వచ్చి ఒక మంచాన్ని విడదీసి ఒక మూటగా భుజం మీద పెట్టు
కుని వస్తున్నాడు.అతను యాదయ్యను చూశాడు.

"అన్నా, ఇది చాలా పాతది.. టేకుమంచం.మీరు ఎక్కడ కొన్నా ముప్పేవేల కన్నా ఎక్కువే ఉంటుంది.ఇది కామారెడ్డి దగ్గర ఒక ఊళ్ళనుంచి ఎత్తుకొని వచ్చిన. " ఎంత ఇస్తావో చెప్పన్నా? అన్నాడు.

మంచం చూడగానే యాదయ్యకు సానా ఖుషీ అయ్యిండు .తాను ఎప్పటిసందో మంచాన్ని కొనాలి అనుకుంటుండు.కాబట్టి కొంత పైకం ముట్ట జెప్పి తీసుకున్నాడు. వెళ్ళిపోయేటప్పుడు అడిగాడు.

'నీ పేరు ఏమిటీ?'

' నా పేరు ఎదైనా నీకెందుకు?అందరూ భూక్యా అని పిలుస్తారు.

కథ

'మీరు కూడా గట్లనే పిలవొచ్చు' అని నవ్వుతూ.
ఆడనుండి బయలుదేరింది యాదయ్య.

———————

ఆ చుట్టుపక్కల అన్నీ తండాలు. చిన్నచిన్న పల్లె లాంటివి.అంతా లంబాడా వాళ్ళు ఎక్కువ ఉంటారు.ఆ కుకునూరు ఊళ్ళో ఒక మంత్రగాడు ఉండేవాడు.అతని పేరు బిజోయ్.
ఆ ఊరి వాళ్ళు ఏసమస్య వచ్చినా ముందు బిజోయ్ దగ్గరకే వస్తారు.ఆ తర్వాతే డాక్టర్ దగ్గరికి.
తలుపు కొట్టాడు యాదయ్య.
'ఏం కావాలి దొరా పొద్దుగాలనే వచ్చినవ్'
తలుపు తీసి అడిగాడు బిజోయ్.
'చెబుతాను విను.మా ఇంట్లో ఒకమంచం ఉంది.అది మాట్లాడుతోంది.'
కళ్ళు పెద్దవి చేసి గట్టిగా చెప్పాడు యాదయ్య.
గంభీరంగా చూశాడు బిజోయ్.
'ఏందీ మంచం మాట్లాడుతోంది?' పొద్దుగాల్న నేనే దొరికినన దొరా' నవ్వుతూ అన్నాడు బిజోయ్.
'అవును స్వామీ నువ్వు ఇన్నది నిజమే..మాట్లాడుతోంది , మూలుగుతోంది,ఏడుస్తున్నది కూడా'.
ఇంకా గట్టిగా అరిచి చెప్పిండు యాదయ్య.
'గట్లనా, గా మంచం కొని ఎన్ని దినాలైంది.ఏడ కొన్నవ్' ఆలోచిస్తూ అడిగిండు బిజోయ్.
అంతా సెప్పిండు యాదయ్య.
'నేను కొన్న కొన్ని దినాలు దాంక మంచిగనే ఉంది.రెండు దినాల నుంచి రాత్రి పండుకున్నప్పుడు అర్ధరాత్రి మూలుగుతూ ఏడుస్తోంది.'.
ప్లీజ్, నన్ను ఇడిసేయండి.
నన్ను వదిలిపెట్టండి.నేను రాలేకపోతున్నాను.దయచేసి నన్ను వదిలి పెట్టండి' మస్తు ఏడుస్తూ చెబుతోంది అన్నాడు యాదయ్య.
'నువ్వేం ఫికర్ కాకు.ఈ రోజు అర్ధరాత్రి మీ ఇంటి కాడకు ఒస్తా.ఆ మంచం మీద నేను పంట'...
ఏం చెబుతోంది ఇంట.తరువాత ఏం చెయ్యాలో అది చేద్దాం' అని యాదయ్యకు హామీ ఇచ్చిండు బిజోయ్.
హమ్మయ్య అనుకుని ప్రశాంతంగా ఇంటికి వెళ్ళాడు యాదయ్య.
మాట ఇచ్చినట్టే రాత్రి యాదయ్య ఇంటికెళ్ళాడు బిజోయ్.
దోమతెర కట్టుకుని అక్కడే పడుకున్నాడు బిజోయ్.చుట్టూ ప్రహారీ గోడ ఉండడం వల్ల అడవి జంతువుల నుంచి భయం లేదు అనుకున్నాడు.
హాయిగా నిద్ర పోదం అనుకున్నాడు కానీ ఏదో తెలియని భయం.నిద్ర పట్టడం లేదు.అయినా అలాగే పడుకున్నాడు.అర్ధరాత్రి అయ్యింది...ముందు రోజు కురిసిన వర్షం వల్ల చుట్టూ కప్పల బెకబెకలు..నిమిషాలు దొర్లుతున్నాయి...హఠాత్తుగా తన చెవులను తాకుతున్న చిన్న మూలుగు.
చిన్నగా ఎవరో ఏడుస్తున్నట్లు తెలుస్తోంది.అది క్రమక్రమంగా పెద్దగా అవుతోంది....
ఆ మూలుగు తన తలగడ నుంచా లేక దుప్పటి నుంచా అన్న సందేహంతో వచ్చి అన్నీ తీసేశాడు.
అయినా వస్తోంది సన్నని ఏడుపు.
తన శరీరం వణకడం మొదలైంది..
చుట్టూ నిశ్శబ్దం...క్రమ క్రమంగా చిన్నగా మాటలు వినవస్తున్నాయి.
"దయచేసి నన్ను వదిలిపెట్టు.నేను మోయలేక పోతున్నాను". అంటూ అరుపులు..
"ఎవరు నువ్వు?"
"నువ్వు ఎవరు?"
"నాకు చెప్పు" ధైర్యం చేసి అడిగాడు బిజోయ్.
"నేనెవర్ని?"
అదే మాట మళ్ళీ మళ్ళీ వినవస్తోంది.
మరింత భయం పెరిగింది బిజోయ్ కి.
"నిన్ను విడిచి పెడతా.నాకు ఏమిస్తావు?" మళ్ళీ అడిగాడు బిజోయ్.
ఈసారి కాసేపు ఏడుపు ఆపి, విరామం....చిన్నగా నవ్వు...
ఆ నవ్వు కూడా భయపెట్టేట్టె ఉంది.
నవ్వుతూ చెప్పింది.
'నీకు ఇస్తాను.ఇప్పటివరకూ నీకు లేని గొప్ప శక్తులు నీకు ఇస్తాను."
కాస్త ధైర్యంతో , సంతోషం కలిగి బిజోయ్.

కథ

" సరే , నేను ఏం చేయాలో చెప్పు".
ఉత్సాహాన్ని ఆపుకుంటూ
అడిగాడు.
" బలి ఇవ్వాలి"
ఒక్కసారిగా బిజోయ్ ముఖంలో
భయం నాట్యం చేసింది
" అవును."
" బలి ఇవ్వాలి".
" ఇస్తే నీకు నా శక్తులు ఇస్తాను."
కొంచెం గంభీరంగా ఉంది ఆ
గొంతు ...
కాస్త కీడు శంకించింది బిజోయ్
మనసులో....
అది గమనించిన ఆ మంచం
" నువ్వేమీ చేయక్కర్లేదు.నేను
చెప్పింది చెయ్యి..రెండు రోజుల్లో
అమావాస్య వస్తోంది.
రాత్రి అయితే నాకు బలం
రెట్టింపవుతుంది.ఆ రాత్రి అయితే
నాకు బలం పదిరెట్లవుతుంది.
ఆ సమయంలో ఈ మంచాన్ని
తీసుకువెళ్ళి అడవిలో ఉత్తరాన
ఉన్న మర్రిచెట్టు మొదట్లో ఉన్న
పెద్దశిల దగ్గర వదిలిపెట్టమని
చెప్పు..ఆ శిలే నారూపం, నా
నివాసం.మంచాన్ని
అక్కడ వదిలివేయండి
చాలు.."అంది ఆ మంచం.
" మరి బలి" ఆశ్చర్యంగా
అడిగాడు బిజోయ్.
" మూర్ఖుడా, అది చెబుతాను.ఈ
మంచం శిల దగ్గరకు వెళ్ళగానే
నాలోని శక్తి బైటకి వస్తుంది....ఆ
వ్యక్తిని బలి తీసుకుంటుంది..."
" ఆ సమయంలో నువ్వు
అక్రమంగా ఉండి ఉంటే అతని
బూడిద నుదుటిన పెట్టుకో.నీకు
కావలసిన శక్తి
లభిస్తుంది."వికటంగా చెప్పింది
మంచం.....
" బాగుంది.నాకో సందేహం...
అతని శరీరాన్ని ఎవరైనా చూస్తే ?"
"నాకు తెలుసు నీ భయం...నేనొక
భయంకరమైన దుష్టశక్తిని.నన్ను
రక్తాక్షి అంటారు.మనిషి
రక్తమే నాకు దాహం .అతని
మాంసమే నాకు ఆహారం..అతని
అస్తికలు నాకు రూపం.అతని
శరీరమే నాకు ప్రాణం.కాబట్టి అతని
శరీరములో ఏ భాగము అక్కడ
మిగలదు...".
బిగ్గరగా ఏడుస్తూ , నవ్వుతూ
వికటంగా చెప్పింది.
వినడానికే భయంగా అనిపించింది
బిజోయ్‌కు తన జీవితం
లోనఎన్నడూ లేని భయంకర
అనుభవం ఇది..
" కానీ"
ఇంకా ఏదో అనబోయాడు.
"నాకు తెలుసు.నీ గుండె శబ్దం నేను
వినగలను.నువ్వు కూడా అక్కడే
ఉంటావు.నీకు మాత్రం
ఎందుకు హాని జరగదు అనే కదా
నీ సందేహం..నువ్వు ఒక పని
చెయ్యి.ఈ మంచం పట్టెడ
చివర ఉన్న ముక్క కత్తిరించి దగ్గర
ఉంచుకో..నీకు అదే రక్ష.."
ఈ సారి కాస్త ధైర్యం. వచ్చింది.
" సరే ", అన్నాడు.

---

ప్రయత్నిస్తే పోలా అనుకున్నాడు.
కొంతసేపు నిశ్శబ్దం గానే గడిచింది.
అర్ధరాత్రి హటాత్తుగా మరలా
మూలుగు చిన్నగా మరలా
ఏడుపు.........
" ఎవరు నువ్వు?
అంతే ఒక్కసారి ఏడుపు
ఆగిపోయింది....
" చూడు.నువ్వు ఈ మంచం కొని
తప్పు చేశానని బాధపడుతున్నావని
నాకు తెలుసు....
నీ బాధ పోయే మార్గం
చెబుతాను.."
ఎనలేని ఆశ్చర్యం యాదయ్య
లో...
" సరే చెప్పు" ఆతృతగా అడిగాడు.
" నువ్వు నన్ను వదిలిపెడితే నీకు
అపారమైన నిధి ఉన్న స్థలాన్ని
చూపిస్తాను.."
కొంచెం సంతోషం యాదయ్య
మనసులో.
" మరి నేనేం చేయాలి"? అడిగాడు
యాదయ్య.
" బలి ఇవ్వాలి" ప్రశాంతంగా
చెప్పింది మంచం.
ఉలిక్కిపడ్డాడు యాదయ్య.నోట
మాట రాలేదు.
" కంగారు పడకు.నువ్వేమీ
చేయనవసరం లేదు.నువ్వు రేపు
ఈ మంచాన్ని తీసుకువచ్చే పనిని
ఎవరికైనా అప్పగించు..మంచాన్ని
శిల దగ్గరే వదిలి దాన్నే చూడమను.
నేను అతని కళ్ళ ద్వారా
అతనిలోకి ప్రవేశించి వాడిని బలి
తీసుకుంటాను...ఆ తర్వాత
నీకు నేను చూపిన స్థలంలో
తవ్వితే అపారమైన నిధి నీకు
దొరుకుతుంది..."

## కథ

"కానీ------"
" నాకు తెలుసు.నీవు
ఏమంటున్నావో నువ్వు ఈ మంచం
పట్టెడ చివరలో చిన్నముక్క
కత్తిరించి
నీ దగ్గర ఉంచుకో.అది నిన్ను
కాపాడుతుంది.లేకపోతే నీవు
కూడా చనిపోతావు---"
" సరే.తప్పకుండా అలా చేస్తాను.."
అలా మట్లాడడిన తరువాత ఇక
పడుకోకుండా నిద్రపట్టక బయటికి
వచ్చేశాడు యాదయ్య.
అంటే బిజోయి తనని బలి ఇచ్చి
నిధిని పొందుదాం అనుకున్నాడు
అన్నమాట----మన
సంతా ఒకటే ఆందోళన.
ఏమైనా ఈ రాత్రి మంచం మీద
పడుకోబట్టి తనకు నిజం తెలిసింది.
లేకపోతే అంతే సంగతులు.
తలుచుకుంటేనే వణుకు వచ్చింది
యాదయ్యకు.

---

" యాదయ్య ఇల్లు ఎక్కడ?
జర చూపించన్న". అడిగిండు
పోషయ్య.
గా గల్లీలో ఆఖరి ఇల్లు.
పెంకుటిల్లు"
అని చెప్పి యెళ్ళిపోయిండు ఆ
మనిషి.
పోషయ్య ఆ ఇంటి వైపు ఎళ్ళిండు.
చూడంగనే దోస్తును పట్టుకుని
మంచిచెడ్డ అడిగిండు యాదయ్య.
"ముందు నేను వచ్చిన పని
తెలుసుగా.ఆ సంగతి చెప్పు"
అడిగిండు యాదయ్య.
" సరే సరే నేను చెబుతా రా "
అన్నాడు పోషయ్య.
" తొందరగా చెప్పు.
యాదన్న.నిజంగనే మంచం
మాట్లాడుతోందా?.
ఆతృతగా అడిగిండు పోషయ్య.
"కంగారెందుకు.నువ్వే చూద్దువు
గానీ." అంటూ ఇంట్లో వేసిన
మంచాన్ని చూపించాడు
యాదయ్య.
" గిదే----
నేను నెల దినాల క్రితం కొన్న .కొన్ని
దినాలు మంచిగనే ఉంది.మంచిగ
పన్నగూడా.కానీ ఏమైందో
తెల్వదు.అనామత్ మాట్లాడాడు
షురూ చేసింది.గిట్ల కాదని బిజోయ్
కాడికి పోయిన.అతను రేపు
అమాస అర్ధరాత్రి ఈ మంచాన్ని
ఒక్కళ్ళే తీసుకెళ్ళి అడవిలో ఉన్న
మర్రిచెట్టుకాడ పెద్దబండ
దగ్గర పెట్టి వెనక్కి వచ్చేయమని
చెప్పిండు..అందుకే రేపు ఈ మంచం
వెళ్ళిపోతది.ఎప్పటి
నుంచో దయ్యాలను,ప్రేతాత్మలను
తెలుసుకోవాలని అని అనుకుంటూ
ఉంటావు కదా; గందుకే
నిన్ను పిలిచిన.నా సోపతివి కదా:
రేపు రాత్రి మంచాన్ని తీసుకపోయేది
కూడా నువ్వే"
అన్నాడు యాదయ్య.
' అవునా అయితే ఈ రాత్రి
ఖచ్చితంగా నేను దీనిమీద పంట.
రేపు దీన్ని దాని జాగాలకు
పంపుతా." అన్నాడు పోషయ్య
కొంచెం ఆవేశంగా.
" కానీ ఇందాక బిజోయ్ చెప్పిండు.
ఎవరినీ పండుకోనియ్యద్దని.కాబట్టి
వద్దు".
" లేదు లేదు.నేను పండుకొని
తీరుత." మొండిగా అన్నడు
పోషయ్య.
" కానీ పోషన్న, ఒక్కటి మాత్రం
దిమాగ్ లో పెట్టుకో.నువ్వు ఎట్టి
పరిస్థితుల్లోనూ నోరు మెదపకు.
విను---అంతే---సరేనా" అని
మరీ మరీ చెప్పిండు యాదయ్య.
++++
అర్ధరాత్రి అవుతోంది.నిద్ర పట్టడం
లేదు పోషయ్యకి.ఎలాగైనా మంచం
మాటలు వినాలి.
అది కథ చెబితే ఊకొట్టాలి.
నేనూ ఏదో ఒకటి చెప్పాలని
నవ్వుకొన్నాను పోషయ్య.
దూరంగా గుడ్లగూబల అరుపులు
---అప్పుడప్పుడు నక్కల ఊళ్లు తప్ప
ఇక శబ్దాలు ఏమీలేవు.
హఠాత్తుగా మూలుగు అతనిని
ఆశ్చర్యపరిచింది.కాస్త చెవులు
రిక్కించాడు.
ఆ తరువాత సన్నని ఏడుపు.కానీ
అది అనుకున్నంత మంచిగ
ఇనసొంపుగ లేదు.
అతని మెదడుని , గుండెని ఎవరో
నులిమేస్తున్నట్లుగా ఉంది----తన
స్నేహితుడు ఎట్టి పరిస్థితులలోనూ
మాట్లాడవద్దని హెచ్చరించాడు.
కానీ-----------
పదే పదే ఏడుస్తూ అది
మాట్లాడుతున్న మాటలు వింటూ
ఉండలేకపోయాడు.
అందుకే అడిగాడు
భయంభయంగా.
" ఎందుకు అలాఏడుస్తున్నవు?"

# కథ

ఒక్కసారిగా ఏడుపు ఆగిపోయింది.ఒక ముసలి గొంతు మాట్లాడడం మొదలుపెట్టింది.
" నువ్వు చాలా మంచివాడవు. ఇప్పటివరకూ నన్ను ఎవరూ ఇలా అడగలేదు.కానీ, నువ్వు నా బాధను తీర్చగలవా?ఆప్యాయత నిండిన ఆ గొంతులో్...
" చెప్పు.తీరుస్తాను.."
సరే, రేపు నన్ను అడవుల్లో ఉన్న మఱ్ఱిచెట్టు కింద శిలదగ్గర వదిలిపెట్టి వచ్చేస్తారు వాళ్ళు.కానీ, అది నాకు ఇష్టం లేదు.ఎందుకంటే దానివల్ల వాళ్ళకి లాభం కలుగుతుంది.కానీ అదే పని నువ్వు
చెయ్యి.అలా చేస్తే నీకు నేను శక్తులు ఇస్తాను.ఆ దుర్మార్గులకి ఆ శక్తులు ఇవ్వడం నాకు ఇష్టం లేదు." నిరాశగా అంది మంచం.
" సరే.ఏం చేయాలో చెప్పు..."
" నిజానికి నన్ను అక్కడ వదిలిపెట్టిన వాళ్ళు అక్కడే చనిపోతారు.అది వాళ్ళకి తెలుసు. అందుకే ఆ పని నీకు అప్పగించాడు యాదయ్య..."
వింటేనే మనసు ఉడికిపోయింది పోషయ్యకు..నమ్మకద్రోహం చేసిన స్నేహితుడి మీద విపరీత మైన కోపం .....
" నీ బాధ నేను అర్థం చేసుకోగలను.నీ స్నేహితుడు నిన్ను మోసం చేశాడు...కానీ నీకు నేను
సాయం చేస్తాను...".
" సరే చెప్పు".

అతని కంఠంలో కోపధ్వని కనిపిస్తోంది.
" సరే.విను.రేపు మంచం తీసుకుని మఱ్ఱి చెట్టు దగ్గర శిల వద్దకు రా.నిన్ను చూడటానికి , నీ చావు చూడటానికి వాళ్ళిద్దరూ నీ వెనకాల నక్కి నక్కి వస్తారు... వారికి తెలియని విషయం ఏమిటంటే అక్కడ ఉన్న వాళ్ళు అందరూ చస్తారు.కానీ ఒక పని చేయి.ఈ మంచం పట్టెడ అంచును కత్తిరించి నీ దగ్గర ఉంచుకో...అప్పుడు నా శక్తి నిన్ను ఏమీ చేయదు.వాళ్ళిద్దరినీ చంపి , నీవు క్షేమంగా రావచ్చు. పైగా నీకు కొంత శక్తి కూడా వస్తుంది." అంది."
" ఆ శక్తి ఏమిటీ?" అడిగాడు పోషయ్య.
" నీకు బాగా ఇష్టమైనది.ఆత్మలతో మాట్లాడగలిగే శక్తిని నీకు ఇస్తాను.."
సరే అన్నాడు పోషయ్య సంతోషంగా.
తెల్లవారింది.
" ఈ రోజు మంచాన్ని తీసుకెళ్ళడానికి నీకు అభ్యంతరం లేదు కదా" అడిగాడు యాదయ్య.
" తప్పకుండా తీసుకువెళతాను" కోపాణ్ణి దాచుకుంటూ అన్నాడు పోషయ్య.

---

అర్ధరాత్రి పన్నెండు గంటలు అయ్యింది.అమావాస్య కారు చీకట్లు.చుట్టూ దారి కనబడ నివ్వడం లేదు...అంత చీకటిలోన చిన్న టార్చ్‌లైట్ వేసుకుని మంచం నెత్తిమీద పెట్టుకుని నడుచుకుంటూ వెళుతున్నాడు పోషయ్య.
ఊరు దాటాక స్మశానం దగ్గర ఉన్న బిజోయ్ వెళుతున్న పోషయ్యను చూశాడు.
" ఎందుకు యాదయ్య వెళ్ళటము లేదు?" అర్థం కాలేదు....
ఈ లోగా పోషయ్య వెనుకు వెళుతున్న యాదయ్య కూడా కనిపించాడు.వాళ్ళిద్దరూ వెళ్ళిన కాసేపటికి వెనుకగా వెళ్ళాడు బిజోయ్...
చుట్టూ చీకటి కీచురాళ్ళ .అరుపులు. అప్పుడప్పుడు గాలికి చెట్ల ఆకులు శబ్దాలు చెవులకు చేరుతున్నాయి.అప్పుడప్పుడు పొదల్లో ఆడుకుంటున్న నిశాచరాల చప్పుళ్ళు.వాటి మధ్య తీవ్ర మైన ఆదుర్దా తో చెమట పడుతున్నా లెక్కచేయకుండా ఆయాసపడుతూ వెళుతున్నాడు పోషయ్య.అతని వెనుక నిశ్శబ్దంగా యాదయ్య..అతని వెనుక .....బిజోయ్.ముగ్గురూ దూరం
దూరంగా వెళుతున్నారు.దట్టమైన మేఘాలు ఎప్పుడైనా వర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి.
గాలి వేగం పెరిగింది.ఎండిపోయిన చెట్ల కొమ్మలు అప్పుడప్పుడు విరిగి కింద పడుతున్నాయి.
ఆ శబ్దానికి చిన్నచిన్న జీవులు పరుగులు పెడుతున్నాయి.
రానురాను శబ్దాలు పెరిగాక కీచు

కథ

రాళ్ళ రొదలతో పాటు గుడ్లగూబల
అరుపులు , పాముల బుసబుసలు ,
నక్కల ఊళలు,
తోడేళ్ళ అరుపులతో ఆ ప్రదేశం
భయానకంగా మారింది...కానీ
ఆయాసపడుతూ వెళుతున్నాడు
పోషయ్య.అతను అనుకున్న
మర్రిచెట్టు రానే వచ్చింది.
దానికింద ఐదుఅడుగుల
పెద్దశిల...
యాదయ్య చెప్పాడు నిన్న .పూర్వం
ఆ శిల దగ్గర చాలాకాలం బలులు
ఇచ్చేవారట.క్రమక్రమంగా
ఆ దుష్ట శక్తి ఆ బాధ తట్టులేక
ఊరు జనం అక్కడినుంచి
వెళ్ళిపోయారట.అప్పుడు ఆ ఊరు
కాస్తా అడవిగా మారిపోయిందట..
మంచాన్ని శిల దగ్గర
దింపాడు పోషయ్య.ఇప్పుడు
ఏం జరుగుతుందో చూడాలి
అనుకుంటూ రెండు అడుగులు
వెనక్కి వేశాడు పోషయ్య.....
అతనికి మరో మూడు అడుగులు
వెనుక యాదయ్య.....
అతనికి మరో మూడు అడుగుల
వెనక బిజోయ్.
అందరి దృష్టి ఆ మంచం మీదే
ఉందిట
హఠాత్తుగా ఒక వెలుగు...
మిణుకు మిణుకు మంటూ ..ఆ
వెలుగు క్రమంగా పెద్దదై చుట్టూ
ఉన్న
మొక్కలను చెట్లను
ఆక్రమించింది.ఆ వెలుగు మరింత
ఎక్కువైంది.
అవి వెలుగు రేఖలు కాదు.
కాళరాత్రి యముని పాశాల్లా
ఉన్నాయి....ఆ వెలుగు .
వారి కళ్ళను మూసివేసింది...
వారిలోని నవనాడులూ
కుచించుకుపోతున్నాయి.ఏమి
జరుగతోందో తెలుసుకునే పరిస్థితి
లేదు వారికి.
వారిలో ఉన్న రక్తాన్ని పీల్చేస్తుంది.
శరీరాన్ని కాల్చేసింది.ఎముకలను
బూడిదగా మార్చేసింది.
చూస్తుండగానే ఆ కబంధ
హస్తాలు ఆ ముగ్గురిని తనలోనికి
లాగేసుకున్నాయి.
అతి భయంకరమైన ఆ దుష్టశక్తి
ధాటికి అక్కడ బూడిద కూడా
మిగలలేదు.అంతా కొన్ని నిమిషా
ల లోనే జరిగిపోయింది.ఆహారం
దొరికిన సంతృప్తితో అది
శాంతించింది.చూడటానికి వచ్చిన
గుడ్లగూబలు తమ పని
అయిపోయినట్లు అక్కడనుంచి
ఎగురుకుంటూ వెళ్ళిపోయాయి.
కాసేపటికి అంతా ప్రశాంతంగా
అయిపోయింది.
చుట్టూ నిశ్శబ్దం...ఈ లోగా
దూరం నుంచి మెల్లగా అడుగుల
చప్పుడు ...నెమ్మదిగా నడుస్తూ
ఓ నడివయసు వ్యక్తి ......

"భూక్యా.....
భూక్యా ..."

వికటంగా నవ్వింది శిల..దణ్ణం
పెట్టాడు భూక్యా.
ఆ మంచం నెత్తిమీద పెట్టుకున్నాడు
.అక్కడనుంచి నడుచుకుంటూ
వెళ్ళిపోయాడు.
" రేపు ఉదయం నరసాపూర్
సంతలో అమ్మాలి" అనుకున్నాడు
మనసులో.
క్రమంగా అతను
దూరమయ్యాడు.....
అసలు ఏమీ తెలియని దానిలా
అలాగే నిశ్చలంగా ఉంది ఆ శిల...

————————————
———సమాప్తం————

సీరియల్

# ఓడిన గెలుపు





వాడపల్లి పూర్ణ కామేశ్వరి

"కుందన, కారుణ్యా మనం చాక్లేట్లూ బిస్కట్లూ కొనుక్కుందుకు వెళదామా" చిరునవ్వుతో పిల్లలకు చేరిక అయ్యే విధంగా అడిగాడు.

వాళ్ళు సమాధానం చెప్పకుండా అమ్మకేసి తిరిగి చూడగానే, మళ్ళీ అతనే కలగ చేసుకుంటూ, "అమ్మ ఎమీ అనరులే. పదండి, ఇప్పుడే వచ్చేద్దాం" అంటూ వారిని రెండు చేతలతో చెరో వైపూ పట్టుకుని అక్కడి నుంచి తీసుకు వెళ్ళాడు.

మరో పది హేను నిముషాల తరువాత పిల్లలను తీసుకొచ్చి వాళ్ళమ్మ నానమ్మల దగ్గర వదిలాడు. వారిద్దరికీ కాఫీ ఇచ్చాడు. కవరు నిండా చాక్లేట్లు బిస్కెట్లతో పిల్లలు సంతోషంగా వున్నారు. జరుగుతున్నది తెలియని పాపలు.

"నేను లోపలికి వెళ్ళి ఎలా వున్నదీ కనుక్కుని వస్తాను, మీరు ఇక్కడే ఉండండి" వినయంగా హిమతో చెప్పి వెళ్ళి పోయాడు సాత్విక్.

★★

ఎమర్జెన్సీలో గోవర్ధన్ ప్రాణాలను కాపాడడానికి శత విధాల ప్రయత్నిస్తున్నారు డాక్టర్లు. రక్త స్రావం జరిగినందు వల్ల రక్తం ఎక్కించే ప్రయత్నం చేసారు. ఇంటర్నెల్ బ్లీడింగ్ ఆపడానికి ఇంజక్షన్లు చేసారు. వెంటనే అనేక పరికరాలతో ప్రాణాలను నిలబెట్టడానికి అనేక విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. పల్సు తక్కువైపోవడం ప్రారంభించింది. మరింత గట్టి ప్రయత్నం చేసారు. చివరి ప్రయత్నంగా సీపీఆర్ చేశారు. ప్రయోజనం లేక పోయింది. టైమ్ ఆఫ్ డెత్ అని చీఫ్ డాక్టర్ చెప్పగా మరణించాడని తీర్మానించారు. ప్రాణాలను కాపాడడానికి అరగంట పాటు పోరాడి ఓడిపోయారు డాక్టర్లు.

ఆక్సిడెంట్ కేసు అవ్వడంతో పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ ఫైల్ చెయ్యడం జరిగింది. ఐతే, అప్పుడు గోవర్ధన్ ఉన్న

# సీరియల్

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

పరిస్థితిలో కుటుంబ సభ్యులు చూస్తే తట్టుకోలేరని, వారిని వేచి ఉండమన్నారు. ఈ లోపు అతడి శరీరాన్ని శుభ్ర పరిచారు. రక్తపు మరకలను శుభ్రం చేసి, శరీరాన్నంతా తేటగా తుడిచి సిద్ధం చేసారు. కడిగిన ముత్యంలా మెరిసిపోతోంది గోవర్ధన్ ముఖము. హాండిల్ గట్టిగా తగలడం వల్ల, లోపలి గాయాలు ఎక్కువ అయ్యాయే కానీ పైకి మాత్రం అసలు ప్రమాదానికి గుర్తైన ఆనవాళ్ళే కనిపించ లేదు.

ఆసుపత్రి వాతావరణంలో అంత సేపు వేచి ఉన్న ఆ సమయం కుటుంబ సభ్యులు తేరుకోవడానికి ఉపయోగ పడింది. వాస్తవాన్ని అర్థం చేసుకోవడానికి, మానసికంగా ధైర్యాన్ని కూడకట్టుకుని పుంజుకోవడానికి, గుండెలను చీల్చేసే ఆ ఘోర వార్తను విని ఓర్చుకోవడానికి సిద్ధమయ్యేలా చేసింది.

శ్మసాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యం అని పెద్దలు అన్నట్టుగానే ఆసుపత్రి వైరాగ్యం కూడా అనాలి. ఆసుపత్రిలో అలాంటి ఘడియల్లో వేచి వుండడంలో కలిగే వైరాగ్యం చెప్పనలవి కాదు. ఆ జీవన్మరణ పోరాటాలు జరిగే చోటనే మనిషికి మరో వైరాగ్య భావన కలుగుతుంది. అందులోనూ ఎమర్జెన్సీ వార్డ్ కి పక్కనే వున్న హాల్ లో కూర్చున్న హిమ, సుశీలమ్మలకు అక్కడ గడిపిన ఆ సమయం జీవితంలో అతి క్లిష్టమైనది. ఎందరి కన్నీళ్లకూ, ఆశలకు నిలయమై నిలిచిందో ఈ ఆసుపత్రి. ఎందరి ఉద్వేగాలకు, మనో వ్యధకూ ప్రత్యక్ష సాక్షులుగా నిలిచాయో ఆ గోడలూ గదులూ. ఎన్ని కళ్ళు ఆ గోడలను ఆశతో చూశాయో. మరెన్ని కళ్ళు ఓడిపోయి కన్నీరు కార్చాయో. ఎన్ని జీవితాలు మరణాన్ని జయించి నిలిచాయో. మరెన్ని ప్రాణాలు మృత్యువు చెంత చేరాయో. ఎందరెందరు ప్రసవ వేదనలు పడ్డారో మరెందరు మరణ యాతనలు చూసారో.

మనిషి పుట్టుకా వేదనతోనే, గిట్టుకా వేదనతోనే. అలాంటి వేదనలన్నిటికీ నిలయమైన ఈ చోటు ఎంత భయానకమో.

"బేటా, గప్పుడే నన్నిడిసేసి పొయ్యినవేందిర కొడకా..." కుడి పమిట వేసుకుని మోకాళ్ళ కిందకు చీర కట్టిన ఒక ముసలావిడ ఆర్తనాదం వినిపించింది.

"యు విల్ బీ ఫైన్ సూన్, ఐ లవ్ యూ" స్ట్రెచర్ లో ఆపరేషనుకు వెళుతున్న భర్తతో జీన్స్ ప్యాంటులో వున్న యువతి అంటోంది.

రెండు కాళ్ళకూ కట్లు-కట్టి వీల్-చైర్ లోని ఐదేళ్ల చిన్నారిని చూసి గుండెలు పిండేసి నట్టయ్యింది హిమ కు.

ఇంత చిన్న పాపకు ఇన్ని గాయాలా అని మనసు విలవిలలాడిపోయింది. చుట్టూ చూస్తున్న కొలదీ గుండె వేగం హెచ్చింది. అంతలోనే

"రండి, వెళదాము" అంటూ తీసుకెళ్లాడు సాత్విక్.

క్యాజువాలిటీ వార్డు దాటి, స్పెషల్ వార్డుల మీదుగానున్న మరో గదిలోకి తీసుకెళ్ళాడు. అక్కడ ఒక బెడ్ మీద పడుకోపెట్టి వున్న గోవర్ధన్ ను చూపిస్తూ,

"సారీ మేడమ్, లోపలి గాయాల వల్ల ఇంటర్నల్ బ్లీడింగ్ జరిగింది. హేండిల్ కి స్కూటరుకీ మధ్య చిక్కడిపోయి, బలంగా కిందకు పడడం వలన ఊపిరి తిత్తులు, కిడ్నీస్ గాయ పడ్డాయి. లోపలి రక్త స్రావం వల్ల మిగిలిన అవయువాలన్నీ ప్రభావితమైయ్యాయి. మల్టిపుల్ ఆర్గన్ ఫేల్యూర్ అయ్యింది. కాపాడ లేక పోయారు" జీరబోయిన

స్వరంతో చెప్పాడు.
భోరున ఏడ్చింది హిమ. శూన్యం లోకి చూస్తూ ఉండిపోయింది సుశీలమ్మ. పిల్లలను గట్టిగా కరుచుకు పట్టుకుని విలపించండి హిమ.

అంటాప్సీ, పంచనామా, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టమోర్టమ్ జరిపిన పిమ్మట గోవర్ధన్ దేహాన్ని ఇంటికి తీసుకు వచ్చారు.
ఎప్పుడూ లేనిది ఆరోజు ప్రయాణమైవెళ్ళిన వాడు వెనక్కి వచ్చి, మళ్ళీ జన్మలో కూడా నువ్వే నాకు తోడుగా వుండాలని చెప్పి చెక్కిళ్ళపై తన ప్రేమ గురుతుల్ని ముద్రించి వెళ్లిన గోవర్ధన్ మళ్ళీ ఇంటికి పార్థివ దేహంగా వచ్చాడు.
ఇది నిజమని నమ్మడానికి మనసు అంగీకరించట్లేదు. కళ్ల ఎదురుగా వాస్తవం ఆరడుగుల గాజు పెట్టెలో కనిపిస్తోంది. ఒప్పుకోక తప్పలేదు. తనను ఒంటరిని చేసి వెళ్ళిపోయాడని ఒప్పుకోక తప్పలేదు.
జీవితం ఒక్క సరిగా తల్లకిందులయ్యింది. మూడు దశాబ్దాలు దాటని జీవితం మోడువారి పోయింది. దిక్కుతోచని స్థితికి విధి తీసుకొచ్చి నిలబెట్టింది. ఊహ తెలియని చిన్న పిల్లలు. వాళ్ళను ఎలా ఒక దారికి తీసుకు రావాలి. ఉద్యోగం చేస్తానంటున్నా ఒప్పుకోకుండా కళ్ళల్లో పెట్టుకుని చూసుకున్న భర్త, ఇప్పుడు అర్ధాంతరంగా అంతర్ధానమైపోతే తనకి గతి ఏమిటి. అతని ప్రేమ లేకుండా తను ఎలా బతికేది. ఇవన్నీ ఆలోచించే స్థితి కూడా ఇంకా రాలేదు హిమకు. నిర్లిప్తంగా వుండిపోయింది.
ఎట్టి గాయాలనైనా మాన్పగలిగేది కాల మొక్కటే. ఆ కాలచక్రంలో ఎంతటి బాధైనా కరుగక తప్పదు. ఎంతటి ఆనందమైనా తరుగకా తప్పదు. అదే కాల మహిమ.
మూడు నెలలు ఎలా తిరిగిపోయాయో తెలియలేదు. ఆ ఇల్లంతా నిరాశతో నిండిపోయి నిశ్శబ్దంలో కూరుకుపోతోంది. పసిపిల్లలు దిక్కుతోచక తల్లడిల్లిపోతున్నారు. కాలమన్నది ఎవ్వరికోసమూ ఆగదు. ఆ కాలంతోనే మనమూ సాగి పోవాలి. మీ వెంటనేనున్నానని వెన్ను తట్టి నిలపడానికి వారికొకరు కావాలి.

ఆ కుటుంబాన్ని ఏళ్ళ తరబడి ఎరిగిన విజయే అందుకు సరైన వ్యక్తి. సుశీల స్నేహితురాలిగా, హిమను ఆ ఇంటి కోడలిని చేసిన ముఖ్య వ్యక్తిగా ఆ ఇంటి బాగోగులు ఎరిగిన మనిషి విజయ మాత్రమే. మోడైన కూతూరిని ఆ పరిస్థితిలో చూడలేని రామయ్య మంచం పట్టాడు. అత్త చాటున అన్నీ పోగొట్టుకుని వున్న కూతురిని మరేమి చెప్పి సముదాయించలేని వివశుడై శివుడు కంఠంలో గరళం దాచుకున్నట్టు గుండెల్లోనే దుఃఖాన్నంతా దాచుకుని కుమిలిపోయాడు.
అట్టి పరిస్థితుల్లో, విజయే వారికి అన్ని విధాలా అండై నిలిచింది.
"చూడమ్మా హిమా, ఇలా నీరుగారిపోతే కడుపున పుట్టిన నీ పిల్లల సంగతి ఏం గానూ. నువ్వు మనసు గట్టి పరుచుకుని ఈ షాక్ లోంచి తేరుకుని బయటకు రావాలి కానీ"
"నిన్ను చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. బాధ కలుగుతోంది. ఇలా నాలాంటి వాళ్లు ఎంత మంది వచ్చి ఎంత సానుభూతి చూపినా నీకు జరిగే మేలు ఏమీ ఉండదు. మాటలు కొంత వరకూ ఓదార్పు కాగలవే కానీ నీవున్న పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరమైన శక్తిని ఇచ్చే మంత్రాలు కాలేవు. అందుకే నీకు నేను ఒకటే చెప్ప దలచు కున్నాను. గోవర్ధన్ లేడు, ఇక రాడు. కానీ నీ ఇద్దరిపిల్లలు నీ కళ్ళ ఎదుగా ఉన్నారు. ఇదే నీ వాస్తవము. ఇదే నీ వర్తమానము. వారిని మంచి పౌరులు గా తీర్చి దిద్దాల్సిన పెద్ద బాధ్యత ఇప్పుడు నీ మీద పడింది. ఇది నిజం. మనసు ఒప్పనంటున్న నిజం. ఈ నిజాన్ని ఎంత తొందరగా ఒప్పుకుని నువ్వు తేరుకుని నీ గమ్యం వైపు నడక సాగించడం మొదలు పెడతావో అదే విజయం వైపు నువ్వు వేసే తొలి అడుగు అవుతుంది. ఆ అడుగు ఈరోజో ప్రారంభించాలి. ఇప్పుడే ఆరంభించాలి.
ఇలా నీలో నువ్వు కుమిలి పోతూ ఇంకా కూరుకు పోవడంతో ఏమీ సాధించలేవు. నువ్వు సాధించాల్సింది ఎంతో ఉంది. నా పిల్లలను పెద్ద పెద్ద చదువులు

# సీరియల్

చదివిస్తా అంటూ నీతో గోవర్ధన్ అనేవాడని నువ్వే నాకు చాలా సార్లు చెప్పావు. నీ భర్త బలమైన కోరిక నెరవేర్చాల్సింది ఇప్పుడు నువ్వేగా. ఇలా బాధ పడుతూ ఉంటే బాధ పెరుగుతుందే కానీ సమస్యకు సమాధానం ఎన్నటికీ దొరకదు. అతని కలలు నెరవేర్చాల్సిన బాధ్యత నీ మీద ఉంది. తక్షణ కర్తవ్యం, నీ కాళ్ళ మీద నువ్వు నిలబడడమే కాకుండా పిల్లలని కూడా కాపాడాలి. పెంచాలి. పెద్ద వాళ్లను చెయ్యాలి. సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి" ధైర్యం చెప్పింది విజయ.

"ఇంక నిన్ను ఇలానే వదిలేస్తే కుదరదు. లేచి తెంవులు. నిన్ను ఒక చోటకి తీసుకెళతాను" అంది విజయ అదే గంభీర స్వరంతో.

విజయగారి మాటలు నాగరాజు చెవిన ఊదన నాదంలా వినిపించాయి హిమకు. మరో ఆలోచనకు తావు లేకుండా ఆమె వెంట వెళ్ళింది.

విజయా సుశీలమ్మలది నలభైయేళ్ళనాటి స్నేహం. చిన్నప్పుడెప్పుడూ జంట కవుల్లా తిరిగేవారు. అలా మొదలైన స్నేహం యాభై వసంతాలు దాటుతున్నా పటిష్ఠమవుతూనే వచ్చింది కానీ కాల చక్ర వేగానికో, ఋతువుల మార్పుకో పలుచ పడలేదు. ప్రతి విషయంలోనూ సుశీలమ్మ విజయను సంప్రదించడం జరుగుతూనే వచ్చింది. ఇప్పుడు చెట్టంత కొడుకుని పోగొట్టుకుని కుమిలి పోతున్న సుశీలకు తోడై నిలవడం

ఆమె కర్తవ్యంగా భావించింది విజయ. ఆ కుటుంబానికి ఏమి కావాలో సుశీల తనని అడగక్కర్లేదు. వారికి మేలు చేసే దిశగా ప్రయత్నాలు విజయ ప్రారంభించేసింది.

విజయగారూ ఇచ్చే సలహా ఏమిటో కూడా తెలియకుండానే ఆమె చెప్పబోతున్న బాటకు సిద్ధమైయ్యింది హిమ. ఆమెపై వారికున్న గౌరవం అలాంటిది.

"చూడమ్మా హిమా, ఇప్పుడు నువ్వున్న పరిస్థితిలో నీకు ఆదాయం రావడమొక్కటే కాదు, సురక్షితంగా ఉండడం కూడా చాల అవసరం. పట్టుమని ముప్పైయేళ్లు లేవు నీకు. వయసులో వున్న ఒంటరి స్త్రీకి సమాజంలో బతకడం చాలా కష్టం. ఎప్పుడెప్పుడు అవకాశం చిక్కుతుందా అని చూస్తూ వుండే మేక వన్నె పులులు అడుగడుగునా వుంటూనే వుంటారు.

పట్టుమని ముప్పై ఏళ్ళు లేని నీపై చిన్న చూపే చూసాడు ఆ దేవుడు. ఐతే, ఒక ద్వారం మూసేస్తే పది ద్వారాలు తెరుచుకుంటాయన్న సిద్ధాంతాన్ని నేను ప్రగాఢంగా నమ్ముతాను.

ఈ అవకాశం నాకు అలా తెరుచుకున్న దారే అని అనిపిస్తోంది. ఇలాంటి మంచి అవకాశమే అదృష్టమై నీ తలుపు తట్టి వచ్చిందని అనిపిస్తోంది. మా ఆఫీస్ లో రికార్డు సార్టర్ గా కూడా నువ్వు అప్లికేషన్ పెట్టు కోవచ్చు. అదీ ఒక అవకాశమే. నీ కుటుంబాన్ని నువ్వు పోషించుకోవడానికి ఆదాయాన్నిచ్చే అవకాశం. గట్టిగా ప్రయత్నిస్తే ఆ ఉద్యోగమూ దొరకొచ్చు. కానీ, ఈ సంవత్సరంలోనే నేను రిటైర్ అవుతున్నాను. నీకు ఆ అవకాశం లభించినా, ఆ పనిలో చేరడం పెద్ద శ్రేయస్కరమని నాకు అనిపించడం లేదు. ఇప్పుడు మన ముందున్న రెండు దారుల్లోని మంచి చెడులు నేను చెపుతాను, నిర్ణయం నువ్వే తీసుకోవచ్చును. బెల్లం చుట్టూ ఈగలు ముసిరినట్టు ఒంటరి స్త్రీ చుట్టూ ఎంతో మంది కామాంధులు కాచుకుని ఉంటారు. ఒంటరిగా స్త్రీ సమాజంలో నెగ్గుకు రావడం అంత సులువైన పనేమీ కాదు. అందులోనూ నీకు ప్రపంచం జ్ఞానం కూడా తక్కువే.

కళ్ళల్లో పెట్టుకుని నిన్ను అలా చూసుకున్నాడు గోవర్ధన్. బయట బతకాలంటే కాస్త కరుకుగా వుండాలి. లేకపోతే రెప్పపాటులో ఏమార్చడానికి సిద్ధంగా వుంటారు. సరిగ్గా ఇదే సమయానికి మనస్విని గారి ఇంట్లో మాలి పోస్టుకు దరఖాస్తులు కోరుతున్నారన్న వార్త వచ్చింది. ఇది నీ ముందున్న రెండవ అవకాశం.

# సీరియల్

నువ్వున్న స్థితిలో మనస్విని గారి వద్ద ఉద్యోగం అంటే నీ చుటూ పెద్ద కోట కట్టినట్టే. ఎందుకంటే ఆమె అంటే అందరికీ దడే. ఆమె పెద్దపులిలా వుండడమే నీకు లభించే సురక్షితమైన వాతావరణం.
నా సలహా అడిగితే, నీకున్న రెండు అవకాశాలలో ఇప్పుడు మనస్విని దేవిగారి బంగళాలో పని ఐతేనే నీకు అన్ని విధాలా సరిపోతుందని నా ఉద్దేశ్యం" జీవితానుభవాన్నంతా రంగరించి చెప్పింది విజయ.
"మనస్విని దేవి గారి బంగళాలో పని అంటే, సాక్షాత్తూ మహారాణి గారి అంతఃపురంలో కొలువు అన్నమాట. అంత సురక్షితంగా ఉంటుంది. నీ తల్లి స్థానంలో నిలబడి చెపుతున్నాను. నీకు భగవంతుడు ఇప్పుడు మంచి దారే చూపించాడు. మనస్వినీ దేవిగారు పెద్ద పులి లాంటి వారు. తోటి అధికారులు సైతం ఆవిడంటే గడగడలాడతారు.

మనస్వినీ దేవి అలా ఉండడానికి కారణం లేకపోలేదు. ఆవిడా ఒంటరిదే. ఆమె జీవితం కూడా వడ్డించిన విస్తరి కాదు. ఎన్నో మానసిక ఉద్వేగాలకు గురై, ఎక్కడా తొణకకుండా ఎవరి ప్రలోభాలకూ లొంగకుండా నెగ్గుకు రావడం, ఏళ్ళ ఆవిడ తరబడి ఆమె నేర్చిన విద్య. ఈ ఉద్యోగం నీకు ఆర్జనతో పాటు జీవితాన్ని కూడా నేర్పుతుంది" అంది విజయ.
అదేంటి ఒక కార్యాలయంలో కంటే ఒక బంగళాలో పనికి ప్రోత్సహిస్తున్నానేంటి అనే సందేహం నీక కలగొచ్చు. వివరంగా చెపుతాను విను.
పురుషలతో సమానంగా చదువులు చదువుకుంటూ ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు సైతం ఎదుర్కుంటున్న సమస్యలు ఎన్నో మన చుట్టూ వుంటూనే వున్నాయి. అవి నీకు ఎంత అవగతమో నాకు తెలియదు.
నిజమైన స్వాతంత్ర్యమో, సాధికారతో ఆడ వారికి వచ్చిందనుకుంటే అది ఉత్తి మాటే. ఎందరో చదువుకున్న స్త్రీలు ఇప్పటికీ వరకట్నపు హత్యలకు, లైంగిక వేధింపులకూ గురవుతునే వున్నారు. అంతెందుకు ఇప్పటికీ, ఇరవైరెండో శతాబ్దంలో కూడా భ్రూహత్యలు భారత దేశంలో జరుగుతూనే వున్నాయి.
ఓ పక్క సాధికారిత సంపాదించి ముందడుగు వేస్తున్న స్త్రీల సంఖ్య పెరుగుతుండగా, మరో పక్క అనేక రకమైన అత్యాచారాలకు గురవుతున్న స్త్రీల సంఖ్యా పెరుగుతూనే వుంది.
వైజ్ఞానిక వికాసంతో సమాజానికి కొంత మేలు జరుగుతోందని ఆనందం కలిగినా, ఆ వైజ్ఞానిక వికాసం కారణంగానే స్త్రీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనీ ఒప్పుకోక తప్పదు. రోజు రోజుకీ అవి పెరుగుతున్నాయనీ ఒప్పుకోవలసిందే. పలు రకాలుగా పెరిగి వెర్రితలలేస్తున్నాయని కూడా చెప్పవచు.

(ఇంకా ఉంది )



## నాలుగో కోతి



# ప్రశ్నించటం చేతకాని నాలుగో కోతి !

‘ప్రశ్న– లక్ష మెదళ్ల కదలిక’ అంటారు పెద్దలు. అలాంటి ప్రశ్నలేవందలు, వేలల్లో వేశాడు ఉత్తరప్రదేశకి చెందిన 14 ఏళ్ల అశ్వమిత్ గౌతమ్ సోషల్ మీడియా వేదికగా అశ్వమిత్ చేసిన ఆ ప్రశ్నలు దేశంలో జరుగుతున్న అన్యాయాలని, అక్రమాలనిఎండగట్టేవి. అవినీతిని ఎత్తి చూపేవి. పాలకుల ప్రగల్భాలు, ప్రజం వాస్తవ స్థితిగతులని కళ్లకేకట్టినట్లు చూపించేవి. అందుకే అంబేద్కర్, భగత్ సింగ్ వారసుడిగా ఇన్స్టాలో తనని లక్షణాని ముంచి అనుసరిస్తున్నారు. ఈ చైతన్యం చూసిన పాలకులు అధికారికి ముచ్చమటలు పట్టాయి. క్షణం ఆలస్యం చేయకుండా, మైనర్ అని కూడా చూడకుండా సెక్షన్ 151 ప్రయోగించి ఈ జనవరిలో అశ్వమిత్ని లక్నో పోలీసులు అరెస్టు చేశారు. గంటల వ్యవధిలోనే తను విడుదలయ్యాడు. అయితే అరెస్టు దేశంలో పెద్ద ఎత్తున చరకి దారితీసింది. పాలకులని ఇంతలా భయపెట్టిన తన గురించి, తను సంధించిన ప్రశ్నల గురించి సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. పాలకులు, అధికారులు ఉన్నపళంగా తన గొంతు మలిమేంతగా అశ్వమిత్ ఏయే ప్రశ్నలు వేశాడో తెలుసుకుంటే మేధావులు సైతం ఆశ్చర్యపోతారు. ల్మ బీహార్, పంజాబ్, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఇలా ప్రభుత్వాలు ఎక్కద విన్యాయంగా ప్రజలని దోచుకుంట అశ్వమిత్ ప్రశ్నలు సంధించాడు. తను, పరిశీలించిన అంశాలపై ఎంతో పరిణితితో మాట్లాడతాడు. ప్రభుత్వాలు కార్పొరేట్లకి దోచుకుపెడుతున్న వైనాలు, రైతుల నుండి లాక్కొంటున్న భూములు, రోడ్ల మరమ్మతులు, వరదలు, కరువు, కాటకాలు, క్రీడాకారులు, మహిళలు, హత్యలు, ఆత్మహత్యలు.. ఇలా ఒకటా రెండా ఎన్నో అంశాలపై తన ప్రశ్నల చిట్టా చాలానే ఉంది.

షెడ్యూల్ కుటుంబానికి చెందిన అశ్వమితే పేద కుటుంబం. మొబైల్ ఫోన్ పట్టుకుని చాలా మన్నితమైన అంశాలపై అలవోకగా మాట్లాడడం అతని వీడియోల్లో కనిపిస్తుంటుంది. పెరుగుతున్న జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం, యువతకి ఉపాధి అవకాశాలు లేకపోవడం, సామాజిక అసమానత, దళిత సమాణాన్ని ప్రభావితం చేసే సమస్యలు, సంక్లిష్టమైన సామాజిక రాజకీయ సమస్యలపై కంటెంట్ క్రియేటర్





# నాలుగో కోతి

చిన్న చిన్న వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తాడు. అవి తరచూ వాట్సాప్ షేర్ అవుతూ ఉంటాయి.

దేశంలోని యువత కొందరు నల్లమందు ప్రభావంలో ఉన్నారు. ఇప్పుడు మీరంతా మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. తప్పుకు వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చే యువత ఉన్న దేశం ప్రపంచంలోనే శక్తిమంతమైనది. మీరు భారతదేశాన్ని సూపర్ పవర్ మార్చాలనుకుంటే పోరాడండి. రైతుల కోసం, విద్య ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా ఆరోగ్య సౌకర్యాల కోసం, పేదలు, కార్మికుల ఉన్యాయానికి వ్యతిరేకంగా, రాజ్యాంగంపై దాడులకి వ్యతిరేకంగా, మానవాళిని సిగ్గుపడేలా చేస్తున్న ప్రతి చెడుకు వ్యతిరేకంగా పోరాడండి.

అశ్వమిత్ చేసిన ఎన్నో వీడియోల్లో తనని విపరీతంగా ప్రభావితం చేసిన పుస్తకాలని ప్రదర్శించేవాడు 2025 చివరిలో ఆ ఏడాది చదివిన పుస్తకాల జాబితాని చూపుతూ చేసిన వీడియోలో ఒక గది నిండా పుస్తకాలు ఉన్నాయి. అది అందించిన జ్ఞానంతోనే భిన్నమైన మార్గాన్ని అశ్వమిత్ ఎంచుకున్నాడు. ప్రశ్నలు తను సంధించిన వందల ప్రశ్నల్లో కొన్ని మాత్రమే. మరెన్నింటినో సూటిగా, చైతన్యవంతంగా ప్రజల ముందుకు తీసుకువచ్చాడు. దేశంలో ఎంతోమంది 14 ఏళ్ల పిల్లలు సెల్ఫోన్లో రీల్స్ చూస్తూ కాలం గడుపుతుంటే..

అశ్వమిత్ మాత్రం అందుకు పూర్తి భిన్నంగా దేశం కోసం సమయం వెచ్చిస్తున్నాడు.

★★★



హాస్య కథ



# అంత్య నిష్ఠూరం కంటే ...

బహుమతి పొందిన హాస్య కథ

మద్దూరి నరసింహమూర్తి

ఆదికి అంత్యకు పెళ్లిచూపుల కార్యక్రమం జరుగుతూండగా –

"పెద్దవాళ్ళను ఇలా వదలి మనం ఇద్దరం పక్క గదిలో మాట్లాడుకుందాం రండి" అని ఆదితో చెప్పిన అంత్య అక్కడనుంచి లేచి పక్కగదిలోకి వెళ్లింది.

తల్లి తండ్రులతో కానీ, కాబోయే అత్తమామలైన తమతో కానీ, మాట మాత్రమైనా చెప్పకుండా, తమ పిల్లడిని పిలుచుకొని అంత్య అలా వెళ్ళడం ఆశ్చర్యంతో కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయేరు ఆది తల్లితండ్రులు.

"మా అమ్మాయి బాగా స్వతంత్రంగా పెరిగింది. ఎవరి దగ్గరా కొత్త చూడకపోగా చనువుగా వ్యవహరిస్తూ ఉంటుంది. ఏమీ అనుకోకండి" అని అంత్య తల్లితండ్రులు సర్దిచెప్పే ప్రయత్నంలో పడ్డారు.

వీళ్ళ నలుగురూ అలా మాటలాడుకుంటూ ఎవరి ఆలోచనల్లో వారు ఉండగానే –

ఎవరికీ చెప్పకుండా ఆది కూడా అంత్య వెంట వెళ్ళడంతో, నలుగురి నోళ్ళు మూతలు పడిపోయేయి.

"రండి ఇలా కూర్చోండి" అని అక్కడున్న కుర్చీలో ఆది కూర్చున్న తరువాత మరో కుర్చీలో అంత్య కూడా కూర్చుంది.

"ధన్యవాదాలు"

"మనలో మనకు వాదాలెందుకండీ"

"మన మధ్య ఇంకా ఎటువంటి సంబంధం ఏర్పడలేదు కదండీ, అందుకే మీకు ధన్యవాదాలు చెప్పకుండా ఉండలేకపోయేను"

"మన మధ్య సంబంధం ఏర్పడడానికి ఎంత సేపు పడుతుంది చెప్పండి, మీకు నేను నచ్చేనా లేదా"

"అదే నేను అడుగుతున్నాను"

"ప్రశ్నకు ప్రశ్న జవాబు కాదు"

"ఆడవారిది అగ్రతాంబూలం

కాబట్టి మొదట మీరే చెప్పండి – మీకు నేను నచ్చేనా లేదా"

"చతురులే, ప్రశ్న ముందు వేసిన నన్నే జవాబు ఇమ్మంటున్నారు. నాకు మీరు పిచ్చపిచ్చగా నచ్చేరు. ఇప్పుడు మీ వంతు"

"మిమ్మల్ని నచ్చుకోని వెధవ ఎవ్వడైనా ఉంటాడా? నాకు కూడా మీరు పిచ్చ పిచ్చగా నచ్చేరో లేదో చెప్పాలంటే నేను మీ వాస్తు గురించి పూర్తిగా తెలుసుకోవాలి, అందుకు మీ సహకారం కావాలి"

"మనిషినైన నాకు వాస్తు ఏమిటి, వింతగా మాటలాడుతున్నారే"

"నన్ను తిట్టుకోక, ఒకసారి నిలబడతారా"

"ఎందుకు?"

"చెప్పేనుకదా, మీ వాస్తు తెలుసుకోవాలంటే మీ సహకారం కావాలి అని"

"నాకు వాస్తు ఏమిటో" అంటూ అయిష్టంగానే అంత్య కుర్చీలోంచి లేచి నిలుచుంది.

ఆమెను నఖ శిఖ పర్యంతం చూసి – "ఒకసారి వెనక్కి తిరగండి"

"మళ్ళా ఇదేమిటి, ఎందుకు?"

"చెప్పేనుకదా, మీ సహకారం లేనిదే మీ వాస్తు తెలుసుకోలేను అని"

"మీ వాస్తు గొడవతో నన్ను నపరుస్తున్నారు"

"నిజం చెప్పండి – అలాటి పొరపాటు కానీ, సాహసం చేసేవాడిలా కానీ, మీకు కనిపిస్తున్నానా"

"లేదనుకోండి, ఈసారి వెనక్కు తిరగడంతో ఆఖరు. మీ వాస్తు కోసం నేను మరి ఏమీ చేయను"

"నా వాస్తు కాదు మీ వాస్తు కోసమే, వెనక్కు తిరగండి ప్లీజ్"

అయిష్టంగానే అంత్య వెనక్కు తిరిగి నిలుచుంది.

ఆమెను అలా కూడా నఖ శిఖ పర్యంతం చూసి –

"చాలు, ఇక కూర్చోండి. నాకు సహకరించినందుకు చాలా ధన్యవాదాలు"

"ఏమిటండి మీ వాస్తు పరీక్ష? మనిషినైన నాకు వాస్తు పరీక్ష ఏమిటో అసలు అర్థం కావడం లేదు"

"కొత్తవాళ్లు ఎవరైనా ఇంటికి వస్తే, ఇల్లు చూసి ఇల్లాలుని చూడాలి అంటారు కదా"

"అయితే"

"ఇల్లు బాగా ఉండాలంటే, వాస్తు ప్రకారం ఉండాలి కదా. అలా ఉంది అని ఎలా తెలుస్తుంది చెప్పండి"

"నాకు తెలియదు, మీరు చెప్పండి, నేను వ్రాసి ఉంచుకుంటాను"

"ఇంట్లో ఉండవలసినవి ఏవేవి ఎక్కడెక్కడ ఎంత పరిమాణంలో ఉండాలో అవన్నీ అక్కడక్కడ అంత పరిమాణంలో ఉందో లేదో తెలుసుకోవడమే 'వాస్తు'. వ్రాసుకున్నారా"

"మీరు చెప్పినది యధాతథంగా వ్రాసుకున్నాను"

"ఇప్పుడు నేను చెప్పిన వాక్యంలో 'ఇంట్లో' అన్న పదానికి బదులుగా 'ఒంట్లో' అన్న పదం వాడుకొని, మీ వాస్తు గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నాను"

అంత్య కూడా అలా చదువుకొని, సిగ్గు పడి, "మీకు బొత్తిగా సిగ్గు లేదండీ"

"నిజమే, నాకు అసలు సిగ్గు లేదు. మీ వాస్తు క్షుణ్ణంగా పరీక్షించి చూసిన నేను – ఇప్పుడు చెప్తున్నాను, మీరు కూడా నాకు పిచ్చపిచ్చగా నచ్చేసేరు"

వాస్తు పేరుతో తనను ఆట పట్టించినా, అది ఇప్పుడు చెప్పిన మాటలతో అంత్యకు స్త్రీ సహజమైన సిగ్గు తొంగి చూసినా, మనసంతా సంతోషంతో నిండిపోయింది.

# కథ

"వాస్తు నెపంతో మీరు నన్ను ఆట పట్టించేరని తెలిసినా, నన్ను పిచ్చపిచ్చగా నచ్చుకున్నారని తెలియచేసి, నాలోని భయాన్ని దూరం చేసి, నా మనసుకు ఆనందం కలగచేసేరు.

"మీ ఆనందమే ఇక నా ఆనందం"

"ఇద్దరం ఒకరినొకరం నచ్చుకున్నాము కాబట్టి, ముందుగా మీరు బయటకు వెళ్ళి మీ అమ్మానాన్నలతో – 'మేము ఒకరినొకరం నచ్చుకున్నాము, మేము చాలా మాటలాడుకోవాలి, మీరు వెళ్లిపోండి నేను తరువాత వస్తాను' – అని చెప్పి ఇక్కడకు వచ్చి కూర్చోండి"

"చాలా మంచి ఆలోచన" అంటూ గది బయటకు వెళ్ళిన ఆది, అంత్య చెప్పినట్టే తన అమ్మానాన్నలకు చెప్పి, వచ్చి కూర్చున్నాడు.

"కూల్ గా కానీ హాట్ గా కానీ ఏమైనా డ్రింక్ తీసుకుంటారా"

"అబ్బే ఏమీ వద్దండీ"

"మీరు మొహమాట పడుతున్నట్టుంది"

"అదేమీ లేదండీ"

"ఈ అమ్మాయి ఇలా అడుగుతున్నదేమిటి అనుకుంటున్నారా"

"అనుకోవడానికి ఏముందండీ, ఇంకా మనం భార్యాభర్తలం కాలేదు కదా"

"స్నేహితుల మధ్య ఏదైనా హాట్ డ్రింక్ లిమిటెడ్ గా తీసుకోవడం నాకు అలవాటు, మీకో"

"కోరి కోరి రెండు వైపులా పదునున్న కత్తిని నా పీక మీద పెట్టుకోవడం నాకు ఇష్టం లేదు"

"అంటే"

"అలవాటు లేదు అంటే – అబద్ధం ఆడుతున్నాననుకుంటారు. అలవాటు ఉంది అంటే నేనొక 'త్రాగుబోతు' అని మీరు పొరపడవచ్చు"

"అంటే మీరు నన్ను 'త్రాగుబోతు' అనుకుంటున్నారన్నమాట"

"అబ్బే, నాకు అలాంటి ఉద్దేశం లేదండీ. నేను త్రాగుబోతునో కాదో తెలుసుకుందికి మీరు చేస్తున్న ప్రయత్నం అని మాత్రం తెలుసుకున్నాను"

"మీరు చాలా చురుకుగా ఆలోచిస్తారన్నమాట"

"ఉన్నమాటే. మీకు అంతగా ఆ అలవాటుంటే, మన పెళ్ళైన తరువాత ప్రతీ రాత్రి ఇద్దరం చెరో పెగ్ తీసుకుంటే, అన్నీ విధాలా లాభదాయకంగా ఉంటుంది"

ఆ మాటలతో అంత్య బుగ్గలు కెంపులవడం అధరాలు అదరడం చూసిన ఆదికి ఆనందం వేసింది.

అంతలోనే సర్దుకున్న అంత్య "నన్ను 'త్రాగుబోతు' అనుకొని నచ్చుకోవడం మానేయరు కదా"

"నేను 'త్రాగుబోతు' కాదేమో అని పొరపడి మీరు నన్ను నచ్చుకోవడం మానేయరు కదా"

"మీరు మాటలాడడంలో చాలా 'చతురులు' "

"రానున్న రోజుల్లో 'చేతలలో' కూడా ' చతురులే ' అని మీ చేత అనిపిస్తాను లెండి"

ఇద్దరూ మనసా హాయిగా నవ్వుకున్నారు.

"మనం ఇలా వేరుగా కూర్చొని మాటలాడుకుంటే భవిష్యత్తుకు మంచిదని మిమ్మల్ని ఇలా పిలిచేను"

"మంచి ఆలోచన"

"మీరు మితభాషిలా ఉన్నారు, నేను వాగుడుకాయలా అనిపిస్తున్నానా మీకు"

"లేదు. అన్నీ తెలిసినట్టు మీరు మాటలాడుతూ ఉంటే, వింటూంటే చాలు అనిపిస్తున్నది నాకు"

"మన భవిష్యత్ జీవితం గురించి వీలైనంత విపులంగా ఇప్పుడే మాటలాడుకుంటే, తరువాత మన మధ్య మనస్పర్ధలు ఏమీ ఉండవు,

కథ

విడాకుల వరకూ వెళ్ళనక్కరలేదు. ‘ అంత్య నిష్టూరం కంటే ఆది నిష్టూరం మేలు ’ అంటారు కదా. మీరేమంటారు”

“మీరు చెప్పినది నిజమే” అని బయటకు అంటూ –

‘పెళ్లి కాకుండానే విడాకుల గురించి ఇప్పుడే ఆలోచిస్తున్నదే’ అని మనసులో అనుకోకుండా ఉండలేకపోయేడు ఆది.

“పెళ్లి కాకుండానే విడాకులు గురించి ఇప్పుడే ఆలోచిస్తున్నదే – అని మీరు మనసులో అనుకుంటున్నారు కదూ”

“మనస్తత్వశాస్త్రం ఏమైనా చదివేరా మీరు”

“ఈ మాత్రానికే మనస్తత్వశాస్త్రం చదవాలా ఏమిటి”

“మీతో మాటలాడుతూ ఉంటే సమయం అలా గడిచిపోతూ, మనం మాటలాడుకోవలసినవి అలా ఉండిపోవడం బాగుంది కదండీ”

“మీరు భలే చమత్కారంగా మాటలాడతారండీ”

“నేనేమన్నానండీ ఇప్పుడు”

“మనం ఎన్నో మాటలాడుకోవాలని కూర్చొని, అవేమీ మాటలాడుకోవడం లేదు అని బహు చమత్కారంగా గుర్తు చేసేరు”

“అయితే మాటలాడండి మరి”

“పెళ్లైనా నేను ఉద్యోగం చేస్తూనే ఉంటాను, మీకేమీ అభ్యంతరమా”

“నాకు అభ్యంతరం అంటే మానేస్తారా”

“మీరు ఎప్పుడు ప్రశ్నకు జవాబుగా ప్రశ్న వేస్తూంటారా”

“నా అంచనా ప్రకారం నాకు అభ్యంతరమైనా మీరు మానరు కదూ”

“నిజమే. కానీ, మీ అంగీకారంతో చేస్తే అదొక తృప్తి”

“మీరు తృప్తిగా ఉండడమే నాకు తృప్తి”

“మీకు కానీ మీ వారికి కానీ నా జీతంలో ఒక్క రూపాయి ఇవ్వను”

“ఈ కాలంలో ఒక్క రూపాయితో ఏమి రావని తెలిసి మీరు తీసుకున్న నిర్ణయం శ్లాఘనీయం”

“నేను ఎప్పుడైనా ఉద్యోగం మానేస్తే, మీరెవరూ అదేమిటని అడగకూడదు”

“ఉద్యోగం మానివేయడంలో మీకు తృప్తి ఉంటే, మీరు తృప్తిగా ఉండడం నాకు తృప్తియే”

“నేను పిల్లలను కనాలనుకొనే దాకా, ‘ఇంకా ఎప్పుడు పిల్లల్ని కంటావని’ నన్ను మీతో సహా ఎవరూ విసిగించకూడదు”

“అడ్డూ ఆపూ లేకుండా, 365 రోజులూ మన సంసారం సరసమయంగా సాగుతూనే ఉండాలన్న మీ ఆలోచన అభినందనీయం. మీ ఆలోచనకు నేను మనసా స్వాగతిస్తున్నాను”

“మీ మాటలు వినడానికి ఎంతో బాగుంటాయి. కానీ, సులువుగా అర్థం కావడం లేదు”

“నా మాటల గురించి ఆలోచించేందుకు జీవిత కాలం ముందుంది. మీ తరువాతి ఆలోచనలు చెప్పండి”

“పనిమనిషి చేసే పనులేవీ నేను చేయను”

“పనిమనిషి తన పని ఎప్పటికీ మానకుండా చూసుకుంటే సరి”

“ఎలాగ”

“అది మీ సమస్య కాబట్టి మీరే ఆలోచించాలి”

“నాకోసం కారు ఒకటి ఉంచుకొని నేను వేరుగా వాడుకుంటాను”

“మీ భర్తను కారు డ్రైవరుగా చూడడం ఇష్టం లేదన్న మీ ఆలోచన అమోఘం”

“భార్యాభర్తలు ఇద్దరిలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కాదని నా అభిప్రాయం, మీరేమంటారు”

“నేను మాత్రం కాదనగలనా”

“అందుకే, వారంలో ఒక రోజు

కథ

నేను వంట చేస్తే మరొక రోజు మీరు వంట చేయాలి"

"మిగిలిపోయిన ఆ ఏడో రోజున?"

"ఇద్దరం విశ్రాంతి తీసుకొని, కావలసినవి ఇంటికే తెప్పించుకొని తినడమో, లేదా హోటల్ కి వెళ్ళి తినడమో చేస్తే సరి"

"ఆ రెండింటిలో ఏది సరైనదో ఇప్పుడే యించుకోనక్కరలేదనుకుంటాను"

"అవును, ఎప్పటికప్పుడు నిర్ణయిస్తే సరిపోతుంది"

"ఆ నిర్ణయం కూడా బాగుంది"

"నన్ను ఎంత ప్రేమగా చూసుకుంటారో నా వాళ్ళను కూడా అంతే ప్రేమగా చూసుకోవాలి మీరు"

"నేను మిమ్మల్ని ఎంత ప్రేమగా చూసుకుంటానో, అంత కంటే ఎక్కువ ప్రేమతో మీ అత్తవారిని చూసుకుంటాను అని మీకు మాటిస్తున్నాను"

"నాకు కావలసినవి కావాలనుకున్నప్పుడు కొంటూనే ఉంటాను, మీరు కానీ ఎవరు కానీ కాదనకూడదు"

"మీ జీతం మీరు ఎలా ఖర్చు చేసుకున్నా అడిగే హక్కు నాకే కాదు ఎవరికీ లేదు"

"నేనొక్కర్తినే మార్కెట్ కు వెళ్ళి కొనుక్కుంటాను"

"భర్తను కూడా మార్కెట్ కి తీసుకొని వెళ్ళి శ్రమ పెట్టకూడదు అన్న మీ సిద్ధాంతానికి నా జోహార్లు"

"క్లుప్తంగా చెప్పాలంటే, నేనేమి చేసినా 'ఎందుకు, ఏమిటి' అని నన్ను ప్రశ్నించకూడదు"

"మీ గత జన్మ గురించి మీకు తెలుసా?"

"తెలియదు. కానీ, మధ్యలో నా గత జన్మ గురించి ఏమిటి? ఎందుకు అలా అడిగేరు"

"మీకు తెలియకపోయినా, మీ గత జన్మ గురించి నాకు తెలుసు"

"మీకెలా తెలుసు, అసలింతకూ మీకు తెలిసినదేమిటి"

"శంతన మహారాజుకు మీరు ఇప్పుడు చెప్పిన ఆంక్షలన్నీ విధించి, వాటికి ఒప్పుకుంటేనే వివాహం చేసుకుందుకి సిద్ధం అని నిర్మొహమాటంగా చెప్పిన గంగాభవానియే మీరు మీ గత జన్మలో"

"అంటే మిమ్మల్ని మీరు శంతన మహారాజుగా ఊహించుకుంటున్నారా"

"లేదు, గత జన్మలో మీరు గంగాభవాని అని తెలియచేస్తున్నాను"

"నన్ను గంగాభవానితో పోల్చడం చాలా ఆనందంగా ఉంది"

"క్రిందటి జన్మలో లాగ ఈ జన్మలో కూడా మీరు గంగాభవానీలా వ్యవహరించాలంటే ఒక విషయానికి మీరు సిద్ధపడాలి"

"ఏ విషయానికి"

"ఎనిమిది సార్లు పురుడు పోసుకునేందుకు మీరు సిద్ధపడాలి"

"అమ్మో" అని భయం ఆశ్చర్యం కలగలిపి కేక వేసిన అంత్య -- "ఎనిమిదిసార్లు గర్భిణిగా ఉండడం ఊహించడానికే భయం వేస్తున్నది బాబోయ్"

"మీకు ఆ విషయంలో నా వంతు సహాయం నేను చేస్తాను లెండి"

"మీరు బొత్తిగా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు"

"మీరు ఈ జన్మలో కూడా గంగాభవానిలా వెలిగిపోవాలని నా తాపత్రయం"

"మీ ప్రతీ మాటలో చతురత దాగి ఉండి, మీతో జీవితం చాలా బాగుంటుంది అన్న భరోసా కలిగిస్తున్నారు"

కథ

"నేనేమీ భరోసా ఇవ్వడం లేదండీ, మీరే అనుకుంటున్నారు. తరువాత ఏమైనా తేడా వస్తే నేను ఏ మాత్రం బాధ్యుడుని కాను"

"అంటే మీ ఉద్దేశం"

"నాకు ఏ ఉద్దేశమూ లేదు. మీ మాటలకు సరైన అర్థం మీకు విడమరచి చెప్తున్నాను అంతే"

"మీ మాటలు సులువుగా అర్థం అవడం లేదు"

"నాకు మాత్రం మీ మాటలు సులువుగా అర్థం అవుతున్నాయి లెండి"

"అదే కావాలి"

"అంటే నా మాటలు మీకు అర్థం కాకపోయినా ఏమీ నష్టం లేదన్నమాట"

"అలా నేనలేదండీ"

"మీ మాటల్లో అదే అర్థం వినిపిస్తోంది"

"మీరు హాస్యంగా మాటలాడుతున్నారో లేక గంభీరంగా మాటలాడుతున్నారో అర్థం కావడం లేదు"

"ఎంతో స్పష్టంగా సరదాగా మాటలాడుతున్న నన్ను పట్టుకొని, గంభీరంగా మాటలాడుతున్నానని నింద వేస్తే ఎలా చెప్పండి"

"ఇప్పుడే మీ మాటలలో ఇంత శ్లేష ఉంటే, మునుముందు మీతో ఎలా వేగాలో అని భయం వేస్తున్నది"

"అంటే కొంపతీసి నన్ను మరి పెళ్లి చేసుకోరా మీరు"

"అదేమీ కాదండీ"

"ఏమో, మీరు అలా అనగానే నాకు ఒక్కసారిగా భయం వేసింది"

"భయం ఎందుకు"

"మీరు నన్ను పెళ్లి చేసుకోకపోతే, మా అమ్మానాన్నలు నాకు మరో సంబంధం చూసి మరోసారి పెళ్లిచూపులలో కూర్చోపెడతారు కదండీ"

"మంచిదే కదా, నా కంటే మంచి అమ్మాయి దొరుకుతుందేమో"

"ఏమి మంచి లెండి. ఆ అమ్మాయి మీ కంటే తెలివైనదైతే నా పని సఫా"

"అదేమిటి"

"నన్ను మీరు కాదనడానికి నాలో ఏదో లోపం ఉందంటూ నన్ను అల్లరి చేసి, తను కూడా నన్ను చేసుకోనని తేల్చేయడమే కాక, నాలో ఏదో లోపం ఉంది అని టాం టాం వేసి, ఇంకెవరూ పెళ్లిచూపులకు కూడా నన్ను పిలవకుండా చేసేస్తుంది"

"అయినా, నేను మిమ్మల్ని చేసుకోనని ఎప్పుడు చెప్పేనండీ"

"హమ్మయ్య, ఇప్పుడు నాకు కాస్తా ఊపిరి సలిపినట్టు చేసేరు, ధన్యవాదాలు"

"భలేవారే మీరు"

"మీ కోరికలు ఉద్దేశాలు విన్న నేను మీతో నా మనసులోని మాట చెప్పకుండా ఉండలేకపోతున్నాను, చెప్పమంటారా"

"చెప్పండి"

"విన్న తరువాత మీరు కోపగించుకోకూడదు"

"కోపగించుకోను, అదేమిటో చెప్పండి"

"నిజంగా కోపగించుకోరు కదా"

"నిజంగా కోపగించుకోను బాబూ, అదేమిటో త్వరగా చెప్పండి"

"అగో నేను ఏమీ చెప్పకుండానే మీకు విసుగొస్తున్నది, చెప్తే మీకు తప్పకుండా కోపం కూడా వస్తుంది"

"ఇప్పుడు విసుగు లేదూ, తరువాత కోపం ఉండదు, మీ మీద ఒట్టు"

"నా మీద ఒట్టు వేస్తున్నారంటే, నేను ఏమైపోయినా ఫరవాలేదన్నమాట"

"పోనీ నా మీద ఒట్టు"

"అంటే, మీకేదైనా అయితే నన్ను కారణభూతుడిని చేయొచ్చనే కదా"

"మీకు చెప్పాలని ఉంటే చెప్పండి లేకపోతే లేదు. కాలుకి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలుకు వేస్తున్నారు మీరు"

"నా మాటలు మీకు అంత కష్టం కలిగిస్తున్నాయంటే నన్ను క్షమించండి"

"నన్ను సస్పెన్స్ లో ఉంచక అసలు సంగతి త్వరగా చెప్పండి ప్లీజ్"

"మీ కోరికలు ఉద్దేశాలు వింటూంటే మీకు గంగిరెద్దు అవసరం ఎంతగానో ఉంది. పోనీ, తెచ్చి పెడదామంటే ఇవి సంక్రాంతి రోజులు కావాయే"

"నాకు గంగిరెద్దు అవసరం ఎందుకు? ఇప్పుడు సంక్రాంతి రోజులు కాకపోతే ఏమైంది"

"సంక్రాంతి రోజులు కాకపోతే గంగిరెద్దు దొరకదు కదా"

"అసలు గంగిరెద్దు ఎందుకు"

"మనసంటూ ఉండే మగడు ఒకరోజు కాకపోతే మరొకరోజైనా మీరు చెప్పినదానికి తల ఊపకపోవొచ్చు. అదే మగాడికి బదులుగా గంగిరెద్దు మీ భర్తగా ఉంటే, మీరు ఎప్పుడు ఏది చెప్పినా తల ఊపుతూ మీకు సంతోషం కలగచేస్తుంది కదా"

"మీరు నన్ను విమర్శించి బాధ పెడుతున్నారు" అని చిన్నపోయిన అంత్యతో –

"ఈ మాత్రం హాస్యమైనా ఉండకపోతే భార్యా భర్తల జీవితం ఉప్పులేని పప్పులా ఉంటుంది కదండీ"

"మిమ్మల్ని పెళ్లిచేసుకున్న ఆడదానికి జీవితం హాయిగా సంతోషంగా గడిచిపోతుంది"

"అంతేగానీ మీరు నన్ను చేసుకోరన్నమాట"

"నేనలా ఎప్పుడన్నానండీ బాబూ"

"మీ మాటలకు అర్థం అదే కదండీ"

"బాబూ పదండి, మా అమ్మానాన్నలతో నన్ను మీకిచ్చి పెళ్లి చేయమని ఇప్పుడే మీ ఎదురుగానే చెప్పేస్తాను" అంటూ అందించిన అంత్య చేయి పట్టుకున్న ఆది –– ఆమెను ఆనందంగా అనుసరించేడు.

★★శ్రీరామ★★

# రేపటి కోసం-మేలుకొలుపు

## నమ్మకాలు- నిజాలు

## 'సున్తీ'ఒక అనాగరిక ఆచారం !



ప్రపంచ జనాభాలో ప్రతి 20 మంది మహిళల్లో (బాలికలు సహా) ఒకరు 'సున్తీ' అనే ఆచారానికి బాధితులేనని ఐక్యరాజ్య సమితి అంచనా.

'సున్తీ' చేయడం అంటే మహిళల జననేంద్రియంలో క్లైటోరిస్ అనే భాగాన్ని కత్తిరించడం. దీన్నే ఆంగ్లంలో 'ఫీమేల్ జెనిటల్ మ్యూటిలేషన్' (ఎఫ్‌జీఎం)గా వ్యవహరిస్తున్నారు.

ఈ ఆచారాన్ని పాటించే కుటుంబాల్లో చాలావరకు ఊహ తెలియని వయసులోనే (ఆరు, ఏడేళ్లప్పుడే) బాలికలకు 'సున్తీ' చేస్తారు. కొందరికి యుక్త వయసొచ్చాక చేస్తారు.

శారీరకంగా, మానసికంగా మహిళల్లో జీవితాంతం అది ప్రభావం చూపుతుంది. వారి లైంగిక జీవితంపై ప్రభావం చూపుతుంది.

'స్త్రీ జననేంద్రియం భాగాన్ని కోసివేయడం లేదా చర్మాన్ని తొలగించడాన్ని ఎఫ్‌జీఎంగా వ్యవహరించాలి అని ఐక్యరాజ్య సమితి నిర్వచించింది. స్త్రీ జననేంద్రియంలో వెలుపలి భాగాన్ని కోసివేయడం లేదా చర్మాన్ని తొలగించడాన్ని 'ఫీమేల్ జెనిటల్ మ్యూటిలేషన్' (ఎఫ్‌జీఎం)గా వ్యవహరించాలి.

చాలా దేశాల్లో సున్తీ చేయడం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ఆఫ్రికా, ఆసియా, మధ్య ప్రాచ్యలో చాలా ప్రాంతాల్లో దీన్ని చేపడుతూనే ఉన్నారు. సున్తీ చేయడం మామూలు విషయమేనని ఇంకా ఈ దేశాలు భావిస్తున్నాయి. కొన్ని దేశాలు దీనిని నేరంగా పరిగణిస్తున్నాయి.

సున్తీల్లో నాలుగు రకాలు ఉంటాయి.

టైప్ 1 : క్లిటోరిడెక్టమీ – సున్నితమైన క్లిటోరిస్‌ను, దాని చుట్టూ ఉన్న చర్మాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం.

టైప్ 2: ఎక్సిషన్ – క్లిటోరిస్‌ను పూర్తిగా లేదా పాక్షికంగా తొలగించడంతో పాటు, జననేంద్రియ లోపలి ముడుతల్లాంటి భాగాలను కూడా తొలగిస్తారు.

టైప్ 3: ఇన్ఫిబ్యులేషన్ – జననేంద్రియం లోపలి భాగంతో పాటు వెలుపలి భాగాన్ని కూడా పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించి

# రేపటి కోసం-మేలుకొలుపు




కుట్లు వేస్తారు. కుట్లు వేసేటప్పుడు చిన్న గ్యాప్‌ను మాత్రమే ఉంచుతారు.

ఈ విధానం తీవ్ర వేదనను, బాధను మిగల్చడమే కాకుండా, వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతోంది. చిన్న గ్యాప్‌తో యోనిని, మూత్రాశయాన్ని మూసివేయడంతో, దాని నుంచే రుతుస్రావం, మూత్రం బయటికి వెళ్తుంది.

కొన్నిసార్లు ఇది చాలా చిన్నగా ఉండటం వల్ల, లైంగికంగా పాల్గొనేటప్పుడు లేదా పిల్లలకు జన్మనిచ్చేటప్పుడు దాన్ని కోయాల్సి వస్తుంది. ఇది తల్లికి, బిడ్డకు ప్రమాదకరంగా మారుతుంది.

టైప్ 4: ఈ విధానం చాలా ప్రమాదకరం. జననేంద్రియాన్ని పొడవడం, కత్తిరించడం, గీరడం లాంటివి చేస్తారు. సున్తీ వల్ల లైంగికానందం ఉండదు. ఇన్‌ఫెక్షన్, వంధ్యత్వం వస్తాయి. అలా చేయడాన్ని మానవ హక్కుల ఉల్లంఘన చర్యగా ఐక్యరాజ్యసమితి పరిగణిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎఫ్‌జీఎం పద్ధతికి ముగింపు పలుకుతూ, 2012 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించింది.

దానిని పూర్తిగా నిర్మూలించేందుకు, అందుకోసం ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు యేటా ఫిబ్రవరి 6ను 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ జీరో టోలరన్స్ ఫర్ ఎఫ్‌జీఎం'గా జరుపుకోవాలని పిలుపునిచ్చింది.

★★★

# నగరజీవి

బహుమతి పొందిన కవిత

ది ఒక మహానగరం

ఇక్కడ హవా గరం గరం

కట్టడాల నడుమ చిక్కి

ఊపిరిసల్పక ఉస్సురనే గాలి

నగరం జనసాగరం, నీరేమో కరువు

చినుకు పడితే మాత్రం బండారం బట్టబయలు

కాలువలూ, కాసారాలూ నగరం నడిబొడ్డున చూడు

అపార్ట్మెంట్ సంస్కృతి ఏలుబడిలో

మూసిన తలుపుల మూగ పలకరింపే

కిటికీలోంచి తొంగిచూడదు చంద్రుడు

కతలూ, కవితలలో మల్లే

ఆకాశ హర్మ్యాలపైనించి గెంతుతాడు బంతిలా

వీధి దీపాల కాంతిలో తారకలు వెలవెల

ఇక్కడ రహదారులపై రద్దీ పెరిగేకొద్దీ

సమర శంఖారావమై మోగే హారన్ల మోత

ఆపై రసాయన కాలుష్యం తోడై చేసే దాడిని

కూడలిలో నిలబడి అభిమన్యుడిలా

కాచుకునే పోలీసుకు సలాం అనాల్సిందే!

చెట్టుకొకటి పుట్టకొకటి నానుడి చెప్పినట్టు

మొక్కుబడిగ పార్కులు,

ఇసకేస్తే రాలని జనం

ఇసక ఎడారిగ మారుతుందేమొ ముందు!

బెంగళూరైనా, అది నా భాగ్యనగరమైనా

నగరిలో నీరు పాతాళ్ళాన్నంటి

ఆక్సిజను శ్వాసకోశాల అడుగంటి

కాసింత పచ్చిగాలి పీల్చను

పార్కుల వెంబడి పరుగిడాల్సిందే

విస్తరిస్తూ నగరాలు, హరిస్తూపోయే పచ్చదనాలు

సమాంతరంగా సాగకుంటే ఆగుతుంది పయనం

ఈ నగరానికి గుండెపోటు రావడం ఖాయం!

**శ్యామ్ తెన్నేటి**

**(తెన్నేటి శ్యామకృష్ణ)**

# కరెంట్ అఫైర్స్




## అమెరికా 500 శాతం సుంకాలు విధిస్తే ఏమవుతుంది ?

రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించే కొత్త బిల్లుపై అమెరికాలో ముమ్మరంగా చర్చలు జరుగుతున్నాయి.

'రష్యన్ శాంక్షన్స్ బిల్'గా పిలిచే ఈ బిల్లును 'ది లిండ్సే గ్రాహం బిల్' అని కూడా అంటున్నారు. ఎందుకంటే, అమెరికా రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు కనుక ఆమోదం పొందితే.. భారత్, చైనా వంటి దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికాకు అవకాశం లభిస్తుంది.

దీంతో, ఈ దేశాలు రష్యా నుంచి చౌకగా లభించే చమురు కొనుగోళ్లను ఆపివేస్తాయన్నది అమెరికా పాలకుల ఉద్దేశం.

ఇలాంటి పరిస్థితుల్లో.. భారత్ దగ్గర ఉన్న దారులు ఏంటి?

మొదటిది: అమెరికా విధించిన 500 శాతం సుంకాలను ఎదుర్కోవడం

రెండోది: రష్యా నుంచి చమురు దిగుమతిని నిలిపివేయడం.

సెనేటర్ బ్లూమెంథాల్, మరికొందరితో కలిసి తాను నెలలు తరబడి శ్రమించి రూపొందించిన 'రష్యన్ శాంక్షన్స్ బిల్'కు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని గ్రాహం పేర్కొన్నారు. బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు.

చౌకగా లభించే రష్యా చమురును కొనుగోలు చేస్తూ, పుతిన్ 'వార్ మిషన్'కు సాయపడుతోన్న దేశాలను శిక్షించేందుకు ప్రెసిడెంట్ ట్రంప్‌కు ఈ బిల్లు వీలు కల్పిస్తుందని గ్రాహం తెలిపారు.

భారత్ పెద్ద మొత్తంలో రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్నది వాస్తవం.

కానీ, అమెరికా సుంకాల తర్వాత,

# కరెంట్ అఫైర్స్

విడుదలైన చాలా గణాంకాల్లో.. రష్యా నుంచి భారత చమురు దిగుమతుల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది.

ఒకవేళ ఈ బిల్లు పాస్ అయితే.. భారత్‌పై 500 శాతం వరకు సుంకం విధిస్తుందా? ఒకవేళ విధిస్తే, భారత్‌పై దీని ప్రభావమెంత?



ఇప్పటి వరకు భారత్‌పై ట్రంప్ సొంతంగా సుంకాలను విధిస్తూ వచ్చారు. కానీ, ఇప్పుడు ఈ బిల్లును కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉంది. ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అనుకోవడం లేదు. భారత తన విధానాన్ని స్పష్టం చేయాలి. ఒక సార్వభౌమ దేశంగా రష్యా నుంచి చమురును భారత్ కొనుగోలు చేసుకోవాలనుకుంటే, దాన్ని బహిరంగంగా చెప్పాలి. కొనొద్దు అనుకుంటే అది కూడా చెప్పాలి. అమెరికా సుంకాలతో కలిగే నష్టాలను ఎదుర్కొంటూ, రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకోవడం అనే రెండు పనులు చేయడం మంచిదికాదు.

రష్యా నుంచి భారత చమురు దిగుమతులు జూన్ నెలలో రోజుకు 21 లక్షల బ్యారెళ్లతో గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. డిసెంబర్ నెలలో 40 శాతం తగ్గాయి. వ్లాదిమిర్ పుతిన్ వార్ మిషన్‌కు చేరుతోన్న క్యాష్ ఫ్లోను నిలిపివేసేందుకు, యుక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ట్రంప్ ప్రారంభించిన ప్రయత్నాలకు.. దీన్ని ఆయన సాధించిన గణనీయమైన విజయంగా చూడొచ్చు. 2024లో భారత్ 87.4 బిలియన్ డాలర్ల (రూ.7,88,599 కోట్ల) విలువైన ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. దేశ మొత్తం ఎగుమతుల్లో ఇవి సుమారు ఐదో వంతు

సుంకాలను 500 శాతం పెంచుకునేలా అమెరికాలో ఈ బిల్లును తీసుకురావడంతో పాటు.. భారత నేతృత్వంలోని ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ (ఐఎస్ఏ) వంటి పలు అంతర్జాతీయ సంస్థల నుంచి తనకు తానుగా అమెరికా వైదొలిగింది.

ఐఎస్ఏ నుంచి వైదొలగాలని అమెరికా తీసుకున్న నిర్ణయంపై భారత ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు.

భారత్, ఫ్రాన్స్ కలిసి ఈ సంస్థను స్థాపించాయి. 90కి పైగా సభ్య

# కరెంట్ అఫైర్స్

దేశాలున్న ఈ అంతర్జాతీయ సంస్థ.. న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తోంది.

దేశాలు పవర్‌ను బ్యాలెన్స్ చేసేందుకు మాత్రమే కాక, వారు ఎదుర్కొనే ముప్పుల ఆధారంగా కూడా కూటములుగా ఏర్పడతాయి. ఒకవేళ అమెరికా ఇలానే హద్దులు లేకుండా సూపర్ పవర్‌గా వ్యవహరిస్తే.. దానికి వ్యతిరేకంగా అధికారాన్ని బ్యాలెన్స్ చేసే మరిన్ని కూటములు ఏర్పడతాయి. అత్యంత దూకుడు నిర్ణయంగా కనిపిస్తున్న ఈ 500 శాతం సుంకాల చట్టాన్ని కనుక అమలు చేస్తే.. అమెరికాతో ఉన్న 'సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యానికి' చెందిన ప్రాథమిక సూత్రాన్ని భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో పున:పరిశీలించాల్సి ఉంటుంది.

లిండ్సే గ్రాహం రూపొందించిన ఈ బిల్లు గత తొమ్మిది నెలలుగా నిలిచిపోయింది. యుక్రెయిన్ భవిష్యత్ కోసం యూరోపియన్ యూనియన్, అమెరికా మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా ప్రస్తుతం దీన్ని తీసుకొచ్చారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ రెండూ తమ తుది ప్రతిపాదనను రష్యా ముందు ఉంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఇదంతా భారత్‌కు ప్రతికూలమే. కానీ, అసలైన లక్ష్యం చైనానే.

భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా ఆంక్షలు విధిస్తే, దానికి ప్రతిఫలంగా.. యుక్రెయిన్‌కు సంబంధించిన డీల్ విషయంలో యూరోపియన్ యూనియన్ అంగీకారం తెలుపుతుండొచ్చు. ఈ డీల్‌లో భాగంగా మాస్కోకు అనుకూలంగా కీయెవ్ కొన్ని భూభాగాల విషయంలో రాజీ పడాల్సి ఉంటుంది.

'ఎకనామిక్ టైమ్స్' ఇటీవల రాసిన కథనంలో ఈ బిల్లు భారత్‌ను ప్రధానంగా లక్ష్యం చేసుకున్నట్లు ఉందని పేర్కొంది. చైనా చాలా వరకు సేఫ్‌గా ఉండే అవకాశం ఉందని తెలిపింది.


భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలు రష్యన్ చమురును అత్యధికంగా కొనుగోలు చేసే దేశాలలో ఉన్నాయి. ఈ బిల్లు మూడింటినీ లక్ష్యంగా చేసుకున్నట్లు చెబుతున్నారు.

ఇప్పటి వరకు రష్యా చమురు కొంటున్నందుకు భారత్‌పై మాత్రమే 25 శాతం సుంకాన్ని పెనాల్టీగా విధించింది అమెరికా. బీజింగ్ ఈ చర్యల నుంచి తప్పించుకుంది. ఒకవేళ ఈ బిల్లు సెనేట్‌లో ఆమోదం పొందినా.. ఆచరణలో కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది. ఇదే సమయంలో చైనా సురక్షితంగా దానికి అందనంత దూరంలో ఉంటుంది. ఒకవేళ 500 శాతం సుంకం చెల్లిస్తే, అమెరికాలో ఎవరూ భారత్ నుంచి దిగుమతి చేసుకున్న ఉత్పత్తులను కొనుగోలు చేయలేరు. వీలైనంత త్వరగా మనం ప్రత్యామ్నాయ మార్కెట్లను కనుక్కోవాలి

★★★



క్రైం కథ




బహుమతి పొందిన క్రైం కథ

# అనూహ్యం

పాట్నీడి వీర వెంకట సత్యనారాయణ

" షల్ ఐ జాయిన్ యు" సుత్తిమెత్తగా ధ్వనించిన స్వరానికి తలెత్తి చూశాడు శ్యాం. ఎదుటి వ్యక్తిని తన సర్కిల్లో ఎక్కడా చూసిన గుర్తు రాలేదతనికి. అయినా, నటించక తప్పదనెమో...

" ఎస్ ప్లీజ్.." అంటూ తన ఎదురుగా ఖాళీగా ఉన్న ఒకే కుర్చీ చూపించాడు.

ఎకరం స్థలంలో కట్టిన విల్లా అది. చుట్టూ ఉన్న విదేశీ జాతి చెట్లు, ఉండి ఉండి వీస్తున్న గాలికి తలలూపుతూ ఆహూతులకు స్వాగతం పలుకుతూ ఉన్నాయి.

" సారి, మీరెవరో గుర్తు రావడం లేదు.." అంటూ అర్థోక్తిగా ఆపాడు, ఎవరో చెప్పమన్నట్టు.

" మనం కలుసుకొని చాలా రోజులయ్యింది లెండి, బహుశా .. రెండేళ్ళయి ఉంటుంది, అందుకే గుర్తు పట్టి ఉండరు. అప్పుడూ ఇలాంటి పార్టీలోనే కలుసుకున్నాం. నా ఊహ తప్పు కాకపోతే, మీరు శ్యాం కదూ! ఏంటిలా ఒంటరిగా కూర్చున్నారు ?"

" యా, ఐ యాం శ్యాం , ఇంతకూ మీరెవరో చెప్పనే లేదు" తీరని తన అనుమానాన్ని వ్యక్తపరుస్తూ, ఆ వ్యక్తి కళ్ళలో సూటిగా చూసాడు. మొక్కుబడిగా పలకరించి పోవడానికి సిద్ధపడుతున్నట్టు కదులుతున్నాడా వ్యక్తి.

ఓ పక్క సర్వర్లు వింటేజ్ వైన్లు, రేర్ విస్కీలు, ష్రిమ్ప్ కాక్టెల్ లాంటి స్టార్టర్స్, క్రాబ్ కేక్స్ ప్రాన్ కర్రీ విత్ కోకోనట్ మిల్క్ సర్వ్ చేస్తుంటే, మరోపక్క లక్షలు ఖరీదు చేసే క్రిష్టల్ షాండ్లియార్ల నుండి వచ్చే లైటింగ్ వెలుగులో తనను చూసుకుంటున్న శ్యాం, పొరపాటున తన సెల్ కిందపడ్డం గమనించాడు. కిందకు వంగొని సెల్ తీసుకొని చూస్తే, ఆ అపరిచిత వ్యక్తి మాయమవడం గమనించి, ఆశ్చర్య చకితుడై గ్లాసులోని పినో గ్రిజియ వైన్ ను కొంచెం చప్పరించాడు. అదింతవరకూ ఎంతో మజానిచ్చినా, రుచిలో ఇప్పుడు కొంత చేదుగా ఉన్నట్టు తోచింది.

శ్యాంకిలాంటి పార్టీలంటే ఎంతమాత్రం ఇష్టం లేక పోయినా, అందర్నీ పలకరించి గడిపాడంతవరకూ. ఆడా మగా కలిసిపోయి జంట జంటలుగా , తాగి తందనాలాడుతూ నృత్యాలు చేస్తున్నారు. ఇలాంటి వాటితో అంతగా ఉత్సాహం లేక, ఇక్కడో

కథ

మూలకొచ్చి కూర్చున్నాడు. కాస్సేపటికి ఒక్కొక్కరూ ఇళ్ళకు జారుకుంటున్నారు. ఉన్నట్టుండి అతనిలో ఏదో మార్పు వచ్చింది. అకస్మాత్తుగా అతనూ, అతని చేతిలోని గ్లాసూ ఒకేసారి కిందకు ఒరిగిపోయారు. డిజె శబ్దాల హోరులో ఎవరి మానాన వారుంటూ, గమనించ లేదా దృశ్యాన్ని.

జరిగింది చూడకపోయినా, అప్పడప్పుడూ అక్కడికి వచ్చే సర్వర్ దృష్టిని ఇది ఆకర్షించింది. అతనికి అర్ధం కాలేదు జరిగిన సంఘటన. ఇటాలియన్ వైను అంత మత్తునిచ్చే అవకాశం లేదు. బాగా ఉంటే ఏడెనిమిది శాతం అల్కాహాల్ ఉంటుంది తప్ప అంతకు మించి ఆస్కారం లేదు. దానికే శ్వాస ఆడకపోవడం ఆశ్చర్యం అనిపించింది.

★★★ ★★★

నానక్ రాం గుడాలోని ఫైవ్ స్టోరీడ్ బిల్డింగ్ చూస్తూ, కిందనున్న వాచ్ మాన్ వైపు నడిచింది ఓ యువతి. అతనిచ్చిన జవాబుతో లిఫ్ట్ వైపు కదిలింది. లిఫ్ట్ మూడో ఫ్లోరులో ఆగిన వెంటనే, గౌతమి 123 ఫ్లాట్ దగ్గరకి వచ్చి ఆగి, తల కొంచెం పైకెత్తి చూసింది. కంటికి రెండడుగుల దూరంలో స్వర్ణ వర్ణపు అక్షరాలతో మెరిసిపోతూ ఉంది, "డిటెక్టివ్ అన్వేష వర్మ" అని తగిలించిన ఓ నేమ్ ప్లేట్. ఇలాంటివార్ని తమ వ్యాపారంలో సమయానుకూలంగా ఉపయోగించుకుంటారు బిజినెస్ టైకూన్లు.

ఒక్క క్షణం బాస్ జ్ఞాపకం వచ్చాడామెకు. పైకి కరుకుగా కనబడే మనోహర్ రావు గారి మనసంతా వెన్న. తన లాంటి వారికెందరికో నీడ నిచ్చిన ఆయనకి, వారసులెవ్వరూ లేక పోవడం తన లాంటి వారి దురదృష్టం. ఎందరెందరినో చేరదీసి చదివిస్తూ ఉంటారాయన. మానవతావాది. ఈ మధ్య అయన ఆరోగ్యం బాగా క్షీణించింది.

"ప్లీజ్ కమిన్" అంటూ, మృదువుగా వినిపిస్తుండగా, ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూలోపలికి అడుగు పెట్టిందామె.

"ప్లీజ్ బీ సీటేడ్. ఐ యాం అన్వేష్.. డిటెక్టివ్ అన్వేష్" అంటూ సీట్ ఆఫర్ చేసి "ఏం తీసుకుంటారు" అంటూ లోపలున్న వ్యక్తి అడగడంతో తేరిపారా చూసిందామె. ఆకర్షించే కళ్ళతో ఉన్న ఆ యువకుడు చిరునవ్వు చిందిస్తున్నాడు. పక్కనే ఉన్న మరో యువకుడు ల్యాప్టాప్ లో ఏదో వర్క్ చేసుకుంటూ ఉన్నాడు.

"నో థాంక్స్. ఐ యాం అవంతిక. ఇండస్ట్రియలిస్టు మనోహర్ రావు గారు పంపించారు నన్ను. నేనాయన పర్సనల్ సెక్రటరీని. మిమ్మల్ని దగ్గరుండి తీసుకొని రమ్మన్నారు" అంటూ సూటిగా పాయింటుకి వచ్చేసింది.

"వెల్ .. దిస్ ఇస్ మిష్టర్ సుందర్, నా పార్టనర్" అంటూ పరిచయం చేసాడు పక్కన ఉన్న యువకుణ్ణి చూపిస్తూ.

"మీరిప్పుడు ఫ్రీగా ఉంటే, ఓసారి నా కూడా రాగలరా"

"ష్యూర్, లేట్ అజ్ గో" అంటూ లేచాడు అన్వేష్.

★★★ ★★★

"నాకంటూ వారసులెవరూ లేరు. దూరపు బంధువులున్నా వారిని చేరదీయడం నాకిష్టం లేదు. చేసిన సాయం చెప్పకూడదు అంటారు, కానీ ఇప్పుడు తప్పనిసరై చెబుతున్నాను. ఈ ఫోటో చూడండి, వీళ్ళిద్దరూ కవలలు, బుద్ధిమంతులు, సహృదయులు. వీరిలో రాం అనే ఈ కుర్రాడు తలిదండ్రుల దగ్గరే ఉన్నాడు. ఇతని పక్కనున్న కుర్రాడు శ్యాం ప్రస్తుతం నా దగ్గరే ఉంటున్నాడు. ఇద్దర్నీ నేనే చదివించాను. నా వారసునిగా నా తదనంతరం శ్యాం పేర విల్లు కూడా రాసి పెట్టాను. అయితే, విల్లు రాసినట్టు మాత్రం ఎవ్వరికీ తెలియదు.

వారం కితం నా స్నేహితుడు

కథ

శ్రీనివాసరావు ఇచ్చిన విందుకి శ్యాంని పంపించాను నా ఆరోగ్యం బాగోక. ఏమయ్యిందో తెలియదు, అక్కడే వీడికి విషప్రయోగం చేసి, పొట్టన పెట్టుకున్నారెవరో. నా పంచప్రాణాలు ఇతని మీదే పెట్టుకున్నాను. అన్యాయంగా ఇలా ఇతన్ని చంపేసిన వారిని, నే వదలదలుచుకోలేదు.

మీలాంటి ప్రైవేటు డిటెక్టివ్ లను అందరూ వ్యక్తిగత రహస్యాలకు, న్యాయసహాయాలకు, వ్యాపార భద్రతకు ఉపయోగించుకుంటారని నాకు తెలుసు. పోలిసులెంత ఇన్వెస్టిగేట్ చేసినా, వాళ్ళకు తోడుగా వెంటనే మీ సహాయం తీసుకొని, త్వరగా ఆ హంతకుల్ని కనిపెట్టి కటకటాల్లో పెట్టాలనే తొందర నాది. ఇదిగో బ్లాంక్ చెక్, అంకె మీరే వేసుకోండి, కానీ వారిని .." గద్గద స్వరంతో మాట పెగలలేదు మనోహర్ రావు గారికి.

"డోంట్ వర్రీ సర్, ఈ కేసును సాల్వ్ చేయడానికి నా సాయిశక్తులా కృషి చేస్తాను. ఈ చెక్ మీ దగ్గరే ఉంచండి. నా ఫీజెంతో అవంతికకు చెప్పాను. అది నాకు చాలు. పోస్ట్ మార్టం రిపోర్ట్ కాపీ ఇవ్వండి. పార్టీ జరిగిన చోటుకోసారి నన్ను తీసుకొని వెళ్ళండి. అక్కడున్న సి.సి. కెమెరాల ఫుటేజ్ చూడాలి. అలాగే, మీ దూరపు బంధువుల వివరాలు కావాలి" అంటూ చెక్ తిరిగి అయన చేతిలో పెట్టేసాడు అన్వేష్.

వెంటనే పోస్ట్ మార్టం రిపోర్ట్ కాపీ అన్వేష్ చేతికిచ్చారు మనోహర్ రావు గారు. చర్మం, ముఖం, పెదవులు ఎర్రగా గులాబీ రంగుకు మారడం, నోటి దగ్గర ముక్కు దగ్గర బాదం వాసన రావడం, ఊపిరి తిత్తులు గులాబీ ఎరుపుకు మారడంతో చేసిన పరీక్షలతో, రక్తంలో హైడ్రోజెన్ సైనెడ్ కలిసినట్టుగా నిర్ధారణ అయినట్టు రిపోర్ట్ రాసి ఉంది.

"చెప్పాను కదా, నాకంటూ తోబుట్టువులెవరూ లేరని. అలాగని బంధువులెవర్నీ రానీయను. ఇదంతా శ్యాంను చేరదీయడం ఇష్టం లేని వారి పని అని నాకు తెలుసు. ఇక దగ్గర బంధువుల విషయానికొస్తే , నా భార్య పోయిన తర్వాత నా బావమరిది రాజారావుకీ నాకూ అంతగా రాకపోకలు లేవు. అలాగని మా ఇద్దరి మధ్యా మనస్పర్థలేమీ లేదు. నాకు తెలిసినంత వరకూ అయన సౌమ్యుడు. ఈ ఆల్బం చూడండి. నేను చెబుతున్న మా బావమరిది రాజారావు ఇతనే. ఈవిడ అతని భార్యా, పక్కన వాళ్ళబ్బాయి, వీళ్లేమో మా తోడల్లుడి గారి కుటుంబం, వీళ్లేమో .. " అంటూ అందరినీ పరిచయం చేసాడాయన.

★★★

★★★ ★★★

"సుందర్, ఈ వీడియో కొంచెం ప్లే బ్యాక్ చెయ్ .. యా, అక్కడే పాస్ చెయ్" అంటూ అన్వేష్ ఇచ్చే సూచనలకు అనుగుణంగా, పార్టీ తాలుకు వీడియో ప్లే చేస్తున్నాడు సుందర్. పార్టీలో అక్కడక్కడా కనిపిస్తూ కొంతమందిని పలకరిస్తూ కనిపించాడు శ్యాం. కాస్సేపయిన తర్వాత అందరికీ దూరంగా కూర్చున్నాడో కుర్చీలో.

" చూడు సుందర్, ఇతనెవరో శ్యాంకెదురుగా సుమారు యాభై సెకన్ల పాటు కూర్చున్నాడు. ముఖం కన్పించకుండా శ్యాం వైపు తిరిగి ఉంది. శ్యాం నేల మీద పడ్డ సెల్ తీస్తున్న సమయంలో, స్కై బ్లూ షర్టు టక్ చేసుకున్న ఈ వ్యక్తి హడావుడిగా జనాల్లో కలసిపోయాడు. అతను వెళ్ళిన కాస్సేపటికి శ్యాం కింద పడ్డాడు. ఇప్పుడు మనం ఆ బ్లూ షర్టు టక్ చేసుకున్న వ్యక్తిని ట్రేస్ చేయాలి" అంటూ ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చాడు అన్వేష్.

సుందర్ ఫుటేజ్ చూస్తుంటే, అలాంటి వ్యక్తులే అక్కడ మరో

# కథ

అయిదుగురు ఉండడంతో, విస్తుబోయాడు అన్వేష్. ఆతిథ్యం ఇచ్చిన శ్రీనివాసరావు గారికీ, అయన భార్యకీ వారెవరో తెలియక పోవడం ఆశ్చర్యమనిపించింది ఇద్దరికీ. దాంతో "ఇది ప్రీ ప్లాన్డ్ మర్డర్" అని అనుకున్నారిద్దరూ.

అన్వేష్ దీర్ఘాలోచనలో పడిపోయి, మళ్ళీ మళ్ళీ ఫుటేజ్ రివైండ్ చేసి చూసాడు. వాళ్ళలో ఓ వ్యక్తి మాటిమాటికీ ఫేంట్ జేబు తడుముకోవడం గమనించాడు. అతనెందుకలా చేస్తున్నాడో అర్థం కాలేదు.

"సుందర్ ఈ వ్యక్తిని ఫోకస్ చెయ్" అన్నాడు అన్వేష్.

ఆ వ్యక్తి ఫుటేజ్ మొత్తం పరిశీలించారు. శ్యాం వొంగి కిందపడిన సెల్ తీస్తున్నప్పుడు, ఎదురుగా కూర్చున్న వ్యక్తి మో చెయ్యి ఓ సారి ముడుచుకుని, రెండు సెకన్లలోనే మళ్ళీ నిటారుగా అయి, ఫేంట్ జేబులో ఏదో పెట్టేసింది. ఏమై ఉంటుందది? అతనినే లక్ష్యంగా చేసుకొని ఫుటేజ్ చెక్ చేస్తూ రివైండ్ చేసాడు. ఓ వ్యక్తి టాక్సీ దిగేటప్పుడు కూడా ఫాంట్ జేబు చెక్ చేసుకోవడం గమనించి, ఆ వాహనం నెంబర్ నోట్ చేసుకొన్నాడు. మనోహర్ రావు గారికీ, ఆ వ్యక్తి తెలియదని చెప్పారు. ఆ టాక్సీ ఓనర్ చిరునామా తెలుసుకోమని, అలాగే మనోహర్ రావు గారి బావమరిది రాజారావు పాత్ర మీద ఓ కన్నేయమని పురమాయించాడు అన్వేష్. మనోహర్ రావు గారి బావమరిది పాత్ర దీనిలో ఉందా? ఆలోచిస్తూనే, బంధువుల ఫోటోలూ చిరునామాలూ తీసుకున్నాడు.

రెండో రోజు సాయంత్రానికల్లా చాలా సమాచారం సేకరించాడు సుందర్. మనోహర్ రావు గారి బావమరిది రాజారావు, అయన కొడుకు చందూ, ఈ మధ్య తరచూ గొడవ పడుతురన్నారన్నది ఓ ఆసక్తికర విషయం. ఫాంట్ జేబులో చేయి పెట్టుకున్న ఆ వ్యక్తి ఓ ఇంటి దగ్గర్నుండి తన టాక్సీ అద్దెకు బుక్ చేసుకున్నాడని డ్రైవర్ చెప్పాడు. టాక్సీ ఓనరే డ్రైవర్ కావడం ఓ విశేషం. ఆ ఇంటి చిరునామాలో ఆ వ్యక్తి గత రెండు నెలలుగా ఒంటరిగా ఉంటున్నాడని, ఇంతవరకూ ఆ ఇంట్లో అతను తప్ప ఎవరూ అడుగుపెట్టడం చూడలేదని ఆ ఇంటికి ఎదురుగా ఉండే కిళ్ళీ కొట్టు నుండి సమాచారం సేకరించాడు సుందర్.

ఆ తర్వాత రోజంతా ఆ ఇంటికి ఎదురుగా ఉన్న కిళ్ళీ కొట్టు పక్కనున్న అరుగు మీద న్యూస్ పేపర్ చదువుతున్నట్టు కాలక్షేపం చేస్తూ, గమనించారిద్దరూ. ఆ వ్యక్తి మధ్యాహ్నం ఇంటి నుండి కారులో రావడం చూసి, అలర్టయ్యాడు అన్వేష్. ఆ కారును అనుసరిస్తూ సుందర్ వెళ్ళిన వెంటనే, గోడ దూకి లోపలకి ప్రవేశించాడు అన్వేష్.

★★★ ★★★

ల్యాండ్ రోవర్ కారులో ఇంటికి రెండు కిలోమీటర్ల దూరంలోని కెబిఆర్ నేషనల్ పార్కుకు కారులో వెళ్ళి రోజూ వాకింగ్ చేయడం మనోహర్ రావు గారి బావమరిది రాజారావుకి అలవాటు.

రోజూ వెళ్ళినట్టే ఈ రోజూ అలాగే బయలుదేరాడు. సాయంత్రం నాలుగు కావస్తోంది.

కారు రోడ్ నెం. 3 కి తిరిగే మలుపులో, కారు ముందు పోతున్న భారీ వాహనం ఉన్నట్టుండి ఆగిపోయింది. వంద మీటర్ల దూరంలో, కారు వెనక వస్తున్న మరో భారీ వాహనం, అకస్మాత్తుగా వేగం పెంచి కారును గుద్దేసింది. మధ్యలో నలిగిపోయిన కారులో, రాజారావు గారి ప్రాణం క్షణాల్లో అనంత వాయువుల్లో కలిసిపోయింది.

★★★ ★★★

ఓ సారి ఇంటి చుట్టూ తిరిగి చూశాడు అన్వేష్. పడమర పేస్ ఇల్లేమో, లోపలున్న విశాలమైన తూర్పు స్థలంలో మొక్కలు చాలానే

పెంచారు. ఇంట్లో ఎక్కడా అలికిడి లేదు. దొంగ తాళం చెవుల గుత్తి తీసి, మెల్లగా డోర్ ఓపెన్ చేసాడు. ఎప్పుడో పాతకాలం నాటి డబల్ బెడ్రూమ్ ఇల్లు. ఎక్కువ సామనేం లేదు. కిచెన్ లో కూడా సామాను తక్కువే. డస్ట్ బిన్లో ఎండిపోయిన ఆపిల్ ముక్కలు చాలా పడి ఉన్నాయి. మాస్టర్ బెడ్రూములో కబ్ బోర్డులు అన్నీ ఓపెన్ గా ఉన్నాయి. ఓ కబ్బోర్డులో ఏవేవో సీసాలు. మధ్యలో ఏదో చిన్న భరిణా ఉంది. తెరిచి చూస్తే, ఏదో పొడి. వాసన చూసాడు. ఘాటుగా, చేదుగా బాదం వాసన వేస్తూ ఉంది. అప్పుడే చిన్నగా తల నొప్పి మొదలైంది. ఇంతలో వైబ్రేషన్ మోడ్లో పెట్టిన ఫోన్, స్పర్శ తగిలిన అనుభూతి. చూస్తే సుందర్.

"బాస్, ఆ బ్లూ షర్టు టక్ చేసుకున్న వ్యక్తి, అదే.. ఇప్పుడే మన కళ్ళెదురుగా కారులో బయలుదేరిన వ్యక్తిని నేను ఫాలో అయ్యాను. అతను మనోహర్ రావు గారి బావమరిది రాజారావు గారింటికి వెళ్ళాడు. మరో ముఖ్య విషయం, అవంతిక ఇప్పుడే ఫోన్ చేసింది. మనోహర్ రావు గారి బావమరిది రాజారావు ఆక్సిడెంట్లో మరణించారట" అంటూ ఫోన్ డిస్ కనెక్ట్ చేసాడు.

పక్కనే ఉన్న మరో బెడ్రూములో ఒక అల్మరా మాత్రం తాళం వేసి ఉంది. నాలుగైదు నిమిషాలు పట్టింది దానిని ఓపెన్ చేయడానికి అన్వేష్ కి. లోపల ఓ విల్లు తాలుకు జిరాక్స్ కాపీ. అది మనోహర్ రావు గారు శ్యాంకి రాసిన విల్లు. సెల్ లో దాని ఫొటో తీసుకున్నాడు.

"హలో విక్రం, ఇక్కడే కిళ్ళీ కొట్టు దగ్గరే ఉన్నారు కదా! అర్జెంటుగా రండి, అనుకుంటున్నట్టుగానే, చేప మన వలలో పడింది" అంటూ ఇన్స్పెక్టర్ విక్రమ్ కి ఫోన్ చేసాడు అన్వేష్.

ఆలోచిస్తూ తలుపు తీసి బయటికి రాబోతుంటే, ఏదో కారు ఆ ఇంటి ముందుకొచ్చి ఆగడం చూసి అలెర్ట్ అయ్యాడు అన్వేష్. ఇంటి గుమ్మానికేసింది ఆటోమాటిక్ తాళం ఏమో, నొక్కిన వెంటనే లాక్ అయిపోయింది. ఒక్క దూకుడులో ప్రహరీ గోడకానుకుని ఉన్న చెట్టు చాటుకు పోయాడు. కారు దిగి లోపలికి వస్తున్న ఆ వ్యక్తులను చూడడానికి అవకాశం లేకుండా, ఇద్దరూ తలుపు తీసి లోపలికి వెళ్ళి తలుపేసుకున్నారు.

కాస్సేపు ఎదురుచూసి, కిటికీ దగ్గరకు వచ్చి నిలబడ్డాడు. మాటలు లోపలి నుండి లీలగా వినబడుతూ ఉంటే, ఆసక్తిగా వినడానికి ప్రయత్నిస్తూ, కిటికీ రెక్క కొంచెం తీసి, వీడియో తీయడానికి సిద్ధం అయ్యాడు.

"రెండు నెలల నుండీ ఇదే పనిలో తిరిగుతున్నాను. నాకు అప్పజెప్పిన రెండు పనులూ ముగించాను. ఆ కుర్రాడు శ్యాంని నేను, మా వాడు మీ ముసలాడినీ పంపించేసాడు... అవును, నువ్వన్నది నిజమే. తన తదనంతరం తన ఆస్థి శ్యాంకి చెందేట్టు వీలునామా రాసాడు మీ మావయ్య. ఇదిగో మీ మావయ్య ఆ శ్యాంకి రాసిన విల్లు జిరక్స్ కాపీ... పది వేలు కాదనుకుని, రెండ్రోజుల్లో దీనిని సంపాదించాను ఆ ఇంట్లోని డ్రైవర్ ద్వారా. అయితే, నువ్వు ఇస్తానన్నది ఇప్పుడు సరిపోదు. మరో పది లక్షలు ఇస్తే కానీ కిట్టుబాటు అవదు. మిగతా బేలన్సు ఇస్తే నేను పోతాను" అంటున్న ఓ వ్యక్తినీ...

"శభాష్, నేను చెప్పింది చెప్పినట్టు చేసావ్. ఎంతిచ్చినా నీకు తక్కువే. తీసుకో నా బహుమతి" అంటూ రివాల్వర్ గురి పెట్టిన వ్యక్తిని చూసి దిగ్భ్రాంతి చెందాడు అన్వేష్.

మొదటి వ్యక్తి వీడియోలో జేబును మాటి మాటికీ చెక్ చేసుకున్న వ్యక్తయితే, రెండో వ్యక్తి రాజారావు గారి అబ్బాయి చందూ. ఇక ఆపద ముంచుకొచ్చే సమయం ఆసన్నం అయిందని గ్రహించిన, అన్వేష్ అప్పుడే పక్కకు వచ్చి నిలబడ్డ ఇన్స్పెక్టర్ విక్రంకి సైగ చేసాడు.

★★★ ★★★



కథ

" అతను మీ బావమరిది గారి అబ్బాయి చందూ. తన అత్త చనిపోయిన్ తర్వాత, మనోహర్ రావు గారు తన ఆస్తిని శ్యాంకు విల్లు రాయడం ఆ ఇంటి డ్రైవర్ ద్వారా తెలుసుకున్నాడు. ఆ విల్లు కాపీని కూడా సంపాదించాడు. మనోహర్రావు గారిని గుర్తు తెలియకుండా అంతం చేయమని తండ్రి రాజారావు గారితో నిత్యం ఘర్షణ పడేవాడు. తండ్రి దానికి ఒప్పుకోక పోవడంతో, అయన వాకింగ్ వెళ్ళే సమయం చూసి, ఆయన్ని చంపించాడు. వారసుడిగా అవతరిస్తున్న శ్యాంను చంపడానికి కిరాయి హంతకుని పురమాయించాడు. ఆ హంతకుడు అనూహ్యంగా ఎవరికీ అనుమానం రాకుండా, ఆపిల్ గింజల పౌదరును వైనులో కలిపాడు. ఇది హైడ్రోజెన్ సైనెడ్ గా మారి రక్తంలో కలిసి శ్యాం ప్రాణం తీసింది. దీనిని కనిపెట్టడం చాలా కష్టం. అయితే శ్యాంని వెంటనే హాస్పిటల్ కి తీసుకెళ్ళడం వల్ల అది హైడ్రోజెన్ సైనెడ్ అని నిర్ధారణ అయింది కానీ, అది ఏ రూపంలో కలిసింది అన్నది ఎవరికీ తెలియదు. చట్టానికి తెలియకుండా తప్పించుకోవడానికి వేసిన తెలివైన పథకం ఇది.

గతంలో కూడా చందూ మీద పోలీస్ కేసులున్నాయి. తండ్రి ఎంత మందలించినా ఇతను వినేవాడు కాదు.


డిటెక్టివ్ అన్వేష్ నాకు చిన్ననాటి స్నేహితుడు. చాలా చురుకైన వాడు. ఈ కేసు వివరాలు ఎప్పటికప్పుడు నాకు తెలియజేస్తున్నాడు. తన స్నేహితుడు సుందర్ తో హంతకుని నీడలా వెంటాడి, అతని ఆధారంగా దీనికి కారణం అయిన చందూను కూడా చట్టానికి పట్టించాడు" అంటూ ఇన్స్పెక్టర్ విక్రం చందూకి బేడీలు వేసాడు.

" ఒరేయ్ చందూ, ఇదిగో మరో విల్లు. దీని ప్రకారం నా ఆస్థిలో సగం అనాథ శరణాలయంకీ, సగం శ్యాం సోదరుడు రాంకి చెందుతుంది. అంతే తప్ప నీలాంటి వాడిని వారసునిగా ఎన్నడూ నేను అంగీకరించలేను .. ఇన్స్పెక్టర్ తీసుకెళ్లండి ఈ మూర్ఖుణ్ణి. ఇప్పుడు శ్యాం ఆత్మకి శాంతి కలుగుతుంది " అంటూ ప్రకటించి, డిటెక్టివ్ అన్వేష్ ని, సుందర్ని, ఇన్స్పెక్టర్ విక్రంని మనస్ఫూర్తిగా అభినందించారు మనోహర్ రావు గారు.

------ శుభం ---

# "తేరు"






నాగరికమైనా అనాగరికమైనా అన్ని మతాలు రెండు లక్షణాలను అనివార్యంగా కలిగి ఉంటాయి. ఒకటి చారిత్రాత్మకత రెండు మానసిక స్వాంతన కలగించడమని బీఆర్ అంబేద్కర్ ఖచ్చితంగా ప్రకటించారు. వీటిని ఆ తరువాత మతానికి సంబంధించిన తాత్వికతగా చిత్రీకరిస్తారు. నిజానికి ముందే ఏర్పాటైన ఈ చిత్రీకరణకు భిన్నంగానే తత్వశాస్త్ర సారాంశం ఉంటుంది. ఏ మతానికైనా స్వరూపాన్నిచ్చే మౌలికాంశం భ్రమ/పురాణం.

వెండి డెనిగెర్ మాటల్లో చెప్పాలంటే నిజంకాదని తెలిసినా అనేక మంది ఈ పురాణ గాధను నమ్ముతారు. పురాణ సారాంశం కప్పబడి ఉంటుంది. కాబట్టి ప్రజలు దాన్ని పట్టించుకోరు. లేదా అవగాహన చేసుకోలేరు. అట్లాగ పురాణం సంకలితమైన క్రతువులతో కలసి వ్యక్తికి సమాజానికి మధ్య ఒక సమతుల్యం ఏర్పరచడానికి సహాయపడుతుంది. ఒక కపట అర్థంలో ఒక వ్యక్తి లేదా బృందం ఈ తత్వశాస్త్ర శక్తిని ఉపయోగించుకుని వారి ఆధిపత్యాన్ని స్థాపించడం ద్వారా సామాజిక క్రమాన్ని పురుషాధిక్య భావపు బలాన్ని వాడి నిర్వహించడానికి ఇవి దారి తీస్తాయి.

ప్రతీకాత్మకత, మార్మికత, పురాణం(భ్రమ), ఆధ్యాత్మికత క్రతువులు, మతాత్మకత, తాత్వికత అనేది భారత ప్రజల జీవన విధానంలో భాగం. వారివారి మతాల తాత్వికతను పాటించడం అనుసరించడం అనేవి క్రతువులు నిర్వహించడంతోనూ ఈ కల్పిత పురాణాలని నమ్మడంతోనూ అనుసంధానించబడి ఉన్నాయి. వీటిని ప్రచారం చేసే సంస్థలని కానీ ప్రతీకలని కానీ సాంప్రదాయమైన/రుద్దబడిన/ప్రకటిత అధికారులని కానీ ప్రశ్నించకుండా అనుసరించడం దీనిలో భాగం. ఈ సంక్లిష్టతలు, అనేక పొరల మతపు విభిన్న సిద్ధాంతాల గతితార్కికతను



## చదవాల్సిన పుస్తకం



ఒక విశిష్టమైన ఆధునికాంతర పద్ధతిలో అది కూడా స్థానికమైన సాహితీ ప్రక్రియతో విడగొట్టి చూసే పనిని రాఘవేంద్ర పాటిల్ సాహితీ అకాడమీ బహుమతి పొందిన నవల "తేరు"లో చేశారు.

"తేరు" అంటే ఇంగ్లీష్‌లో ఛారియట్ (రథం) మత తత్వశాస్త్ర నిఘంటువు ప్రకారం చూస్తే ఈ రథం అనే చిత్రం విభిన్నమైన వాఖ్యానాలకు (పోమన్ ఎఫెక్ట్) తావిస్తుంది.

బౌద్ధుల అఖిల దేవతా గణంలో ఇది "దమ్మ" చక్రానికి ప్రతీక ఇది పురోగతికి కొనసాగింపు. హిందువుల సర్వదేవతల్లో ఇది యుద్ధాన్ని సూచిస్తుంది. రామాయణం మహాభారతాల్లో చూసినట్టుగా పౌరాణికంగా కానీ, వాస్తవ చరిత్ర కానీ, లేదా పౌరాణిక చరిత్ర రంగంలో లోపాలుగా ఒక కాలం నుంచి మరొక కాలానికి మారుతున్నప్పుడల్లా ఈ చిత్రం గుణాత్మక అర్థాల్లోకి వివర్తనం చెందుతుంది.

తేరు నవల బెళగావి మాండలికంలో రాయబడింది. బెళగావి భాష, యాస రచనను ఆద్యంతం చదివిస్తాయి. ఒక దోపిడి దొంగ (పిండారీ) పీష్వా సైనికులను తప్పించుకుని ధరమనట్టి ప్రాంతానికి వచ్చి 'దేసగతి'ని స్థాపిస్తాడు. దేసగతి – రాజకీయ అధికారం చెలాయించే ఒక వ్యవస్థ. కపటం, క్రూరత్వం వంటి చర్యలతో దేసగతి క్రమేణా వికృత రూపం సంతరించుకుంటుంది. దేసగతిని అడ్డుగా పెట్టుకున్న అధికార వర్గం అణగారిన ప్రజలను దళితులను, బహుజనులను భక్తి పేరుతో, మతం పేరుతో బలిదానాలకు, అవమానాలకు గురి చేస్తుంటుంది. వీటికి పాత తరం బలైనా, కొత్త తరం అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. అలాంటి ప్రయత్నమే కొత్త తరం ద్యావప్ప చేస్తాడు. మూఢత్వం నుండి చైతన్యం వైపుకు ఒక మెలుకువన కలిగించే దిశగా ఈ నవల సాగింది. చదవడం మొదలు పెట్టామంటే పూర్తి అయ్యేవరకు చదవడం ఆపం. అత్యంత సహజమైన కథనంతో ఒక సీరియస్ విషయాన్ని చెప్పడంలో రచయిత నైపుణ్యం మనలను ఆశ్చర్యపరుస్తుంది.

బెంగళూరు విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన, అధ్యాపన రంగాలలో పనిచేస్తున్న ఆచార్య కె. ఆశాజ్యోతి గారు ఈ నవలను తెలుగులోకి చక్కగా అనువదించారు.



# చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు




**ఈదర శ్రీవిద్య**

యన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా ఏయన్నార్ ముఖ్యమంత్రిగా నటించిన ఈ సినిమా 1989 సంక్రాంతికి విడుదలయింది . అంటే 37 ఏళ్ళయింది .ఈ సినిమాకు మరో విశేషం ఉంది . సినిమాలో ఏయన్నార్ ముఖ్యమంత్రిగా ఎన్నికయిన పార్టీ పేరు ప్రజారాజ్యం పార్టీ . 1988 లో షూటింగ్ ప్రారంభమైన ఈ సినిమాలో ఈ పేరుతోనే చిరంజీవి 20 ఎళ్ళ తర్వాత ఆగస్టు 2008 లో అదే పేరుతో పార్టీ పెట్టడం యాదృచ్ఛికం .

ఈ సినిమాలో ఓడిపోయిన పార్టీ పేరు సర్వం నేనే పార్టీ .చాలామంది యన్టీఆర్ని మనసులో పెట్టుకునే కృష్ణ ఆ పార్టీ ఓడిపోయి వేరే పార్టీ ఎన్నికల్లో గెలిచినట్లు చూపారని అనుకునేవారు . అలా అర్థం వచ్చేటట్లు మహారధి చేత డైలాగులను వ్రాయించారని కూడా అనుకునే వారు . ఇలా అనుకోవటానికి కారణం లేకపోలేదు . ఈ సినిమా టైంకే కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు . Of course . తర్వాత 1989 నవంబర్ ఎన్నికల్లో లోకసభ సభ్యుడిగా గెలవటం , 1991 ఎన్నికల్లో ఓడిపోవటం , ఆ ఎన్నికల మధ్యలో రాజీవ్ గాంధీ చనిపోవటం , కృష్ణ రాజకీయాల నుండి బయటకు వచ్చేయటం జరిగిపోయాయి .

ఇంక సినిమా విషయానికి వస్తే మళయాళంలో 1988 లో వచ్చిన ఆగస్టు 1? అనే సినిమాకు రీమేక్ మన రాజకీయ చదరంగం సినిమా . మళయాళంలో మమ్ముట్టి , సుకుమారన్ , ఊర్వశి , కెప్టెన్ రాజులు ప్రధాన పాత్రల్లో నటించారు . మన తెలుగు వాతావరణానికి , ఏయన్నార్ కృష్ణల స్టార్డంలకు అనుగుణంగా మార్పులు , చేర్పులు , కూర్పులు చేయబడ్డాయి .

మళయాళం సినిమా కన్నా మన తెలుగు సినిమా చాలా బాగుంటుంది . పి చంద్రశేఖర రెడ్డి చక్కటి స్క్రీన్ ప్లే ని తయారు చేయటమే కాకుండా

## చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు

బాగానే నడిపారు సినిమాను . కృష్ణ స్వంత బేనరయిన పద్మాలయ స్టూడియోస్ బేనర్లో తీయబడింది . త్రిపురనేని మహారధి డైలాగులను ఓ రాజకీయ సినిమాకు ఎలా ఉండాలో అంతే పదునుగా అందించారు . ఇదంతా ఓకే అయినా సినిమా ఏయన్నార్ , కృష్ణ కాంబినేషన్ లెవెల్లో ఆడలేదు . ఇప్పటిలాగా సోషల్ మీడియా లేకపోయినా , రివ్యూలు వ్రాయకూడదంటూ కోర్టు ఉత్తర్వులు లేకపోయినా రాజకీయ కారణాల వలన సినిమా ఆడలేకపోయింది అని అనుకున్నారు .

కథ ఏంటంటే : అధికారంలో ఉన్న సర్వం నేనే పార్టీ ఎన్నికల్లో ఓడిపోయి ప్రజారాజ్యం పార్టీ గెలిచి ఏయన్నార్ ముఖ్యమంత్రి అవుతాడు . ముఖ్యమంత్రి అవ్వాలనే ఘట్టి కోరిక ఉన్న కోట శ్రీనివాసరావు నిరాశకు గురవుతాడు . కాంట్రాక్టర్ పాపారావు , పార్టీ అధ్యక్షుడు నాగభూషణం , కోట శ్రీనివాసరావు కలిసి ఓ ప్రొఫెషనల్ కిల్లర్ చరణ్ రాజుకి సుపారీ ఇస్తారు .

ముఖ్యమంత్రి ప్రత్యేక భద్రత కోసం ఆయన స్నేహితుడు అయిన కృష్ణను నియమిస్తారు . పార్టీలోనే అసమ్మతి వర్గం , కాంట్రాక్టర్ పాపారావు పాత్రలో ప్రభాకరరెడ్డి కలిసి ముఖ్యమంత్రిని హత్య చేసే ప్లానుని కృష్ణ భంగం చేయటమే మిగిలిన సినిమా అంతా . క్లైమాక్సులో ముఖ్యమంత్రి రక్షించబడటంతో శుభాంతం అవుతుంది .

సినిమాకు ప్రత్యేకత ఏమిటంటే కృష్ణకు హీరోయిన్ లేకపోవటం . డ్యూటీ మైండెడ్ పోలీస్ ఆఫీసరుగా ఉద్యోగం చేయటమే . బాగుంది పాత్ర . కృష్ణ చాలా బాగా , stable గా చేసారు . ఏయన్నార్ ముఖ్యమంత్రిగా , ప్రజా ముఖ్యమంత్రిగా చాలా బాగా నటించారు . ఏ టంగుటూరి ప్రకాశం పంతులు గారో మా తరం వారికి , మాకన్నా పెద్ద వారికి గుర్తుకొస్తారు .

సినిమాలో విలువలతో కూడిన రాజకీయాల గురించి ఎక్కువ ప్రస్తావన ఉంటుంది . Not approved అనే ముఖ్యమంత్రి గారి ఆదేశాలను Note approved గా మార్చే అవినీతి అధికారుల గురించి ఉంటుంది . ఇప్పుడు ఈ సినిమా వచ్చాక 37 ఏళ్ళకు చూస్తుంటే గత 30 ఏళ్ళలో , మరీ ముఖ్యంగా గత ఇరవై ఏళ్ళలో , జరిగిన , జరుగుతున్న ఎన్నో రాజకీయ పరిణామాలు గుర్తుకు వస్తూ ఉంటాయి .

ముఖ్యమంత్రి భార్యగా సుజాత , పిఏగా బ్రహ్మానందం , కూతురిగా ప్రియాంక , ప్రొఫెషనల్ కిల్లరుగా చరణ్ రాజ్ , పార్టీ అధ్యక్షుడుగా నాగభూషణం , అసమ్మతి గ్రూప్ నాయకుడిగా కోట శ్రీనివాసరావు , కాంట్రాక్టరుగా ప్రభాకరరెడ్డి , ఐజీగా గుమ్మడి , మరో పోలీస్ అధికారిగా బాలయ్య , గవర్నరమ్మగా జమున , ఇతర పాత్రల్లో ప్రదీప్ శక్తి , ఈశ్వరరావు , త్యాగరాజు , తదితరులు నటించారు . ఈ సినిమాలో చరణ్ రాజుకు మంచి పేరు వచ్చింది .

ప్రత్యేకంగా చెప్పుకోవలసిన రెండు హాస్య పాత్రలు ఉన్నాయి . నూతన్ ప్రసాద్ , శ్రీలక్ష్మి పాత్రలు . ఇద్దరూ చిల్లర దొంగలు . స్టార్ హోటళ్ళలో దొంగతనాలు చేసే పాత్రలు . కిల్లరుని పట్టిచ్చే కీలక పాత్రలని చాలా బాగా పోషించారు .

సినిమా యూట్యూబులో ఉంది . ఇంతకముందు చూడకపోతే తప్పక చూడండి

★★★★

సామాజిక
కథ

బహుమతి పొందిన సామాజిక కథ



# శ్రావణ గీతం

## వాడపల్లి పూర్ణ కామేశ్వరి

"అన్నయ్యా, నేను వెళ్ళేది రెండు రోజులకి, అదీ, మానసిక శాస్త్ర సదస్సుకి హాజరు అవ్వడానికి. అక్కడ అన్ని ఏర్పాట్లూ ఉంటాయి. ఇవన్నీ పట్టికెళితే నేను దుకాణం తెరవాల్సిందే" అన్నయ్య తెచ్చిన తినుబండారాలను చూస్తూ మురిపెంగా అంది శ్రావణి.

"సర్లే చెల్లెమ్మా, అక్కడ భోజనం సరిగ్గ లేకపోతే.. అవి ఖర్చు అవ్వకపోతే తిరిగి తెచ్చెయ్యొచ్చుకానీ ఇబ్బంది పడకూడదు కదమ్మా.." అన్నాడు రాఘవ.

రైలు కదలడానికి ఇంకా ఐదు నిముషాలుంది. శ్రావణి సూట్కేసును బెర్త్ కింది సర్దేసి దిగడానికి సిద్ధమైయ్యాడు రాఘవ.

ఏసీ కంపార్టుమెంటు అవ్వడంచేత ప్లాట్ఫామ్ లో జరుగుతున్న హడావుడి అక్కడికి వినిపించట్లేదు.

ఒక మీసాలు వ్యక్తి చంటిపిల్లాడితో ఉన్న స్త్రీతో తగువులాడుతున్నాడు. అతడిని తప్పించుకుంటూ ఐదేళ్ళ బాబు జబ్బను పట్టుకు లాక్కెళుతోంది సుమారు పాతికేళ్ళ స్త్రీ. అక్కడ జరుగుతున్నదంతా గమనిస్తున్నాడు ప్లాట్ఫామ్ మీద నడుస్తున్న శ్రేయస్. మంత్రి గారి భద్రతకై ప్రత్యేకంగా నియమించిన టాస్క్ టీమ్ అధినేత శ్రేయస్. యూనీఫామ్ ధరించిని కారణంగా సాధారణ ప్రయాణీకుడిగానే సంచరిస్తున్నట్టు కనిపిస్తోంది.

ఐపీఎస్ పూర్తి చేసి, ట్రైనింగు తరువాత రెండు పోస్టింగులు పూర్తి చేసాడు. ఇపుడు శ్రేయసును ప్రత్యేకంగా ఎంపిక చేసి స్వంత ఊర్లోనే పోస్టింగ్ చేస్తూ ప్రత్యేక దళానికి అధినేతగా నియమించారు. మంత్రిగారి పేరు మావోయిస్టుల హిట్ లిస్టులో ఉన్న కారణంగా జెడ్ సెక్యూరిటీని అందించారు. వారి సంరక్షణకై ప్రత్యేక బృందాన్ని ఎన్నుకుని, దానికి అధినేతగా శ్రేయస్ ను నియమించడం జరిగింది.

నియామకంలో భాగంగా శ్రేయస్ మావోయిస్టుల వివరాలన్నీ సేకరించి, ఇంటెలిజెన్సు ద్వారా వారి పన్నాగాలను తెలుసుకుని, తగు ఏర్పాట్లన్నీ నాలుగు రోజులనుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాడు. అన్నీ సానుకులమేనని నిర్ధారించుకున్న తరువాతే మంత్రిగారి ప్రయాణానికి పచ్చజండా ఊపాడు. మంత్రిగారిని సురక్షితంగా తీసుకువెళ్ళి తీసుకు రావలిన బాధ్యత తనపై

ఉన్నందువల్ల, వ్యూహాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తూ అన్ని జాగ్రత్తలూ తీసుకున్నాడు. ఎటువంటి చిన్న సంఘటననైనా తనవరకూ చేర్చాలని తన బృందంలోని ప్రతీ వ్యక్తికీ సూచించాడు. అనుమానాస్పద పరిస్థితి ఏమున్నా వెంటనే అప్రమత్తమవ్వవలసిన అవసరం ఉందని, క్షణక్షణం ఆపద పొంచి ఉందని గ్రహించాలని హెచ్చరించాడు.

ప్లాట్ఫామ్ పై జరుగుతున్న రభసను గమనిస్తూనే ఏసీ కంపార్టుమెంటు దిశగా నడవ సాగాడు శ్రేయస్.

“వాట్ ఎ ప్లెసెంట్ సర్ప్రైస్? నువ్వేంటిరా ఇక్కడ? ఊళ్ళోకి ఎప్పుడొచ్చావు?” అడుగుతున్న రాఘవకు ఆశ్చర్యంతో పాటు ఆనందమూ కలిగింది.

“మొన్ననే ఇక్కడ ఛార్జి తీసుకున్నాను. డ్యూటీలో మునిగి నిన్ను కలవలేకపోయాను. ఇదిగో ఇప్పుడూ డ్యూటీలోనే ఉన్నాను. మినిస్టర్ ప్రయాణం రా, స్పెషల్ ప్రొటెక్షన్!” తగ్గు స్వరంలో అంటూ, సర్లే కానీ, నువ్వేంటి, బెంగుళూరు ప్రయాణమా?”

“లేదురా మా చెల్లెలు నిమ్హాన్స్ ఇన్స్టిట్యూటులో సెమినార్ కు వెళుతోంది. రైలెక్కించడానికి వచ్చాను. ఫస్ట్ ఎసీలో ఉంది” అన్నాడు.

స్నేహితులిద్దరూ మళ్ళీ రైలెక్కారు. కాళ్ళు చాపుకుని సీటులో జారగిలపడి కూర్చున్న శ్రావణి మళ్ళీ అన్నయ్య రావడంతో గబాల్న లేస్తూ “అన్నయ్యా ఏమైంది?” అంటూ ఆశ్చర్యంగా చూసింది.

“శ్రావణీ, వీడు నా స్నేహితుడు శ్రేయస్, ఈ రైల్లో నీ సహప్రయాణీకుడు. ఐపీయస్ ఆఫీసరు, పనిమీద బెంగుళూరు వెళుతున్నాడుట” అంటూ పరిచయం చేసాడు.

కళైన వర్ఛస్సు, చక్కని తలకట్టు, మెరుస్తున్న కళ్ళతో చురుగ్గా చూస్తూ “హలో” అంటున్న శ్రేయస్ ని రెప్పార్పకుండా చూస్తోంది శ్రావణి.

“సీక్రెట్ ఫోర్సును లీడ్ చేస్తున్నాడు” రహస్యంగా అన్నాడు రాఘవ చిరునవ్వు చిందిస్తూ.

“మళ్ళీ కలుస్తాను శ్రావణి గారూ, చాలా దూరం కలసి ప్రయాణం చెయ్యబోతున్నాం, కబుర్లు చెప్పుకోవచ్చు మళ్ళీ వస్తా” అంటూ సెలవు తీసుకున్నాడు శ్రేయస్.

“సరేనమ్మా, వస్తాను మరి. ఏకంగా పోలీసుల రక్షణతోనే వెళుతున్నావు కనుక నీ భద్రతకు ఎటువంటి ఢోకాలేదు” వీడ్కోలు పలుకుతున్న రాఘవ మాటలకు అందరూ నవ్వేసుకున్నారు. రైలు కదల సాగింది.

★★★★★★

ఎసీ మొదటి శ్రేణి కంపార్టుమెంటు అవ్వడంతో ఎవరి సీట్లల్లో వాళ్ళు సద్దుమణిగారు. వెలుపల అలికిడి పెద్దగా తెలియట్లేదు. ఇద్దరు గన్-మాన్లు మాత్రం ద్వారం దగ్గర నుండి ఫస్ట్ ఎసీలో మంత్రిగారి క్యాబిన్ వరకూ అటూఇటూ పచార్లు చేస్తున్నారు.

అప్పుడే కదులుతున్న రైల్లోకి ఐదేళ్ళ బాబుని విసిరినంత పని చేస్తూ ఎక్కించింది ముప్పెయ్యేళ్ళ మహిళ. తరువాత తానూ ఎక్కింది.

“ఏ అమ్మాయ్ ఇది ఫస్ట్ క్లాసు. తెలుస్తోందా? నువ్వెలా ఎక్కావు?” చీదరింపుగా అంటూ లోపలికి వెళ్ళిపోయాడు సూటుబూటులో ఉన్న పెద్దమనిషి.

చికాకుతో మేళవించిన ఆక్రోషం కనపరిచినా, ఆ అమ్మాయి ముఖంలో మాత్రం ఎటువంటి నదురూబెదురూ కనిపించలేదు. ఒంటిని పూర్తిగా కప్పేన్ని బట్టలైనా లేకుండా బిక్కుబిక్కుమంటూ చూస్తున్న బాలుడితో కూడా ఆమె చిరాగ్గానే వ్యవహరిస్తోంది. ఆమె పొలికలలోనే కొట్టొచ్చినట్టున్న బాబు మాత్రం అప్పుడప్పుడు “అమ్మా, ఆకలి!” అంటున్నాడు.

కథ

బాత్రూమ్ నుండి సీటుకి వెళుతూ చిరాకుపడుతున్న పెద్దమనిషిని అసలు పట్టించుకోలేదు సరికదా, నిర్లక్ష్యంగా ఒక చూపును విసిరి కాళ్ళు చాచుకుని కూర్చుంది.

వస్తూపోతున్న గన్-మాన్లు ఆమెను గురించి శ్రేయస్ కు అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. అప్పుడప్పుడు మొబైల్లో ఉన్న అనుమానితుల ఫోటోలను చూస్తూ జాగ్రత్తపడుతున్నాడు శ్రేయస్.

★★★★★★

కంపార్టుమెంటు రెండు వైపులా గల సిబ్బందిని అప్పుడప్పుడూ సంప్రదిస్తూ అప్రమత్తం చేస్తున్నాడు శ్రేయస్. రైలు వేగం మరింత పుంజుకుంది. ఎక్కడివాళ్ళు అక్కడ స్థిరపడిపోయారు. మంత్రి గారికన్నీ సౌకర్యపరచి, క్యాబిన్ ద్వారం వద్ద ఇద్దరు గన్-మాన్లకూ ఆదేశాలి ఇచ్చిన శ్రేయస్, రెండు కాబిన్లు దాటి శ్రావణి ఉన్న క్యాబిను చేరుకున్నాడు.

'థింకింగ్ ఫాస్ట్ ఎండ్ స్లో' పుస్తకాన్ని చదువుతున్న శ్రావణితో, "రేపు మీరు వెళ్ళేది సెమినార్ కని అన్నాడు రాఘవ, మిమ్మల్ని చూస్తేనేమో పరీక్షకన్నట్టుగా పుస్తకంలోకి మునిగిపోయి ఉన్నారు?" నవ్వుతూ అన్నాడు శ్రేయస్.

"అదేం కాదండీ డానియల్ కాహ్నెమాన్ పుస్తకాలంటే నాకు చాలా ఇష్టం. ఒకటైనా నాతో తీసుకెళతాను. ఒక్కద్దాన్నేగా బోరు కొడుతోందని తీసి చదువుతున్నాను" అంటున్న శ్రావణి కళ్ళల్లోని భావాలన్నిటినీ చదివేస్తున్నాడు శ్రేయస్. ఒత్తైన జడ, పువ్వుల సల్వార్ ధరించి నాజూగ్గా ఉన్న ఆమె నుండి క్షణం పాటు చూపు తప్పించుకోలేకపోయాడు. మాట్లాడుతున్నది ఆమె పెదవులే అయినా, కళ్ళే చెపుతున్నట్టుగా అనిపించింది.

'మొదటి చూపులోనే మనసు ఆకట్టేసే అందం, అందానికి తగ్గ చదువు, సంస్కారం ఆమె ఆస్తులు. పెదాలపైన అందమైన చిరునవ్వు ఆమెకే సొంతమైన సంతకము' అన్నయ్యకు వీడ్కోలు చెపుతున్నప్పుడే దాన్ని గమనించాడు శ్రేయస్.

"ఇంతకీ మీ మంత్రిగారు విశ్రమిస్తున్నారా, మీరు తీరుబడిగా కనిపిస్తున్నారంటే అదేగా అర్థం!" కొద్దిపాటి వ్యంగ్యం కలబోస్తూ అంది.

"ఆఁ అన్నీ చూసే వచ్చాను. అక్కడిక నా అవసరం ఇప్పుడు లేదులెండి. అయినా, రాత్రి తెల్లవార్లూ అప్రమత్తంగానే ఉండాలనుకోండి. వచ్చినది అందుకేగా!"

"దేశవ్యాప్తంగా నేరాలూ, ఘోరాలు జరుగుతుంటే, ఇంతటి హోదోలో ఉన్న పెద్ద ఆఫీసర్లను కూడా ఇలాంటి పనులకు వినియోగించడం ఏం న్యాయం చెప్పండి! ఈస్ ఇట్ నాట్ అండర్ యుటిలైసేషన్ ఆఫ్ స్కిల్?" అంది శ్రావణి.

"కోరి వచ్చాకా తప్పేదేముంది. సివిల్ సర్వీసెస్ కావాలనుకుని, ఐపీఎస్ పట్టుపట్టి సాధించాను. నియామకాన్ని బట్టి వృత్తి బాధ్యతలను నిర్వర్తించడం తప్పదుగా!"

"అది సరేకానీ, మీ గురించి చెప్పండి!" అంటూ ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు.

"ఏముంది, నేను చదివింది మనస్తత్వ శాస్త్రం. మాస్టర్స్ అయ్యింది. రిసెర్చ్ చెయ్యాలన్నది నా అభిలాష" అంది.

"అమ్మో అయితే, జాగ్రత్తగా ఉండాలి, మనసులను ఇట్టే చదివేస్తూ అందులో ఉన్నవన్నీ పట్టేస్తారన్నమాట!" కొంటెగా అన్నాడు.

"మనస్తత్వాలు చదువుతాము, మనసులు కాదు!" చిలిపిగా అంటూనే "ఉదాహరణకి, మీ గన్-మాన్ లలో ఒకరు కొంత మానసిక

కథ

ఒత్తిడికి గురవుతున్నారని అతడి శరీర భాషను చూస్తే తెలుస్తోంది" విషయాన్ని చెప్పింది.

"ఓహ్, అయితే మా మనసులు పదిలమేనన్న మాట!" కొంటెగా అన్నాడు శ్రేయస్.

తెచ్చుకున్న అల్పాహారం పొట్లాన్ని విప్పి శ్రేయస్ కి అందించింది శ్రావణి.

"మీరిచ్చినదే తీపి పదార్థమా, లేక మీ చేతులమీదుగా అందుకున్న కారణంగా మధురంగా ఉందా?" అంటున్న శ్రేయస్ ని చూస్తూ చిరుకోపం నటించింది శ్రావణి. శ్రేయస్ మనసు మాత్రం శ్రావణగీతం పాడుతోంది.

కొద్ది సేపట్లోనే వారి మధ్య మంచి స్నేహం కుదిరింది.

అంతలో వెలుపలినుండి ఏదో అలికిడికి ఒక్క ఉదుటున లేచి తలుపు తీసి చూసాడు శ్రేయస్. చురుగ్గా రెండు వైపులా చూసాడు. బాత్రూమ్ ద్వారం వద్ద చిన్నపిల్లవాడితో ఎక్కిన మహిళ కంఠానికి కత్తిని పెట్టి బెదిరిస్తున్నాడు దుండగుడు. ప్లాట్ఫామ్ పై చూసిన మీసాల వ్యక్తిలా అనిపించింది శ్రేయస్ కి. ఆమె కంఠానికి అంగుళం దూరంలో ఉంది కత్తి. పెనుగులాడుతూ దాన్నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. ఆమె ప్రాణాలకు ప్రమాదమని చూస్తుంటేనే తెలుస్తోంది. బిక్కుబిక్కుమని చూస్తున్న పిల్లవాడి నోటమాటలారేదు.

"శ్రావణీ, డోర్ లాక్ చేసుకో, ఎవ్వరు వచ్చినా తెరవకు సరేనా!" శ్రావణికి జాగ్రత్తలు చెపుతూ మరు క్షణమే అటువైపుగా పరుగు తీసాడు శ్రేయస్. ఆ వ్యక్తిని సమీపించి అతడిని అడ్డుకుని ఆమెను రక్షించే ప్రయత్నం చేసాడు శ్రేయస్. ఆ పెనుగులాటలో అతడి చేతి కత్తి ఆమె కంఠంపై సన్నని గాయాన్ని చేసింది. ఒక్క ఉదుటన అతడిని తోసేసి అతడి చేతులను వెనక్కి గట్టిగా అదిమి పట్టుకున్నాడు. తన బృందం ద్వారా టీటీఈని పిలిచి ఆమెకు ప్రాథమిక చికిత్స చేసే ఏర్పాటు చేసాడు శ్రేయస్. అంతలో ఆ దుండగుడు జారుకున్నాడు. అంతవరకూ అక్కడే ఉన్న పిల్లవాడు అప్పుడు కనిపించకపోయేసరికి భయపడ్డాడు శ్రేయస్. పిల్లవాడి ప్రాణాలకు ఎటువంటి ఆపద తలపెట్టాడోనని చుట్టూ వెతికే ప్రయత్నం చేసాడు. అదును చూసుకుని జారుకున్న దుండగుణ్ణి పక్క కంపార్టుమెంటులోకి పరుగు తీయడం చూసాడు. అతడిని వెంబడించాడు శ్రేయస్.

★★★★★★

గంట గడిచిపోయినా శ్రేయస్ రాలేదని ఆందోళన పడుతోంది శ్రావణి. మధ్యలో వచ్చిన స్టేషనులో రైలు ఆగి మళ్ళీ కదలడం కూడా జరిగింది. అప్పటికీ శ్రేయస్ జాడలేదు. శ్రావణి మనసంతా బరువెక్కింది. మళ్ళీ రైలు కదిలింది. నెమ్మదిగా తలుపు తెరిచి చూసింది. చేతికి కత్తి గాయంతో అడుగులో అడుగు వేస్తూ కాలు ఈడుస్తూ వస్తున్నాడు శ్రేయస్.

"అయ్యయో, ఏమైంది?" ఆందోళనగా అంది. చిన్న గాయాలతో ఉన్న శ్రేయస్ ను కూర్చోపెట్టి మంచి నీళ్ళు అందించింది. కొద్దిగా స్థిమిత పడ్డాక విషయం అడిగింది.

"మంత్రిగారికి ప్రమాదం పొంచి ఉందని ముందుగానే తెలుసును. దుండగుడు ఆ మావోయిస్టుల దళానికి చెందినవాడు. ప్లాట్ఫాముపైనే వాడిని చూసి సిబ్బందిని అప్రమత్తం చేసాను. కానీ, వాడక్కడ్నుంచి తప్పుకున్నాడు. చిన్న పిల్లవాడిని అడ్డుపెట్టుకుని రైలెక్కిన మహిళను పావుగా వాడారు. మంత్రిగారి పై యాత్రలో భాగమే ఆమె, పిల్లవాడూ అంతా.. ఆమె ద్వారా మంత్రిగారి క్యాబిన్ వరకూ చేరాలన్నదే వారి ప్లాన్. వాళ్ళిద్దరి ఘర్షణతో దృష్టిని మరల్చే ప్రయత్నం చేసాడు. ఆమె ప్రాణాలకు అపాయం తలపెడుతున్నాడని నేను వాడిని వెంబడించాను. ఇంతలో

కథ

ఆమె, మంత్రిగారి క్యాబిన్ లోనికి ప్రవేశించే ప్రయత్నం చేసింది. గన్-మాన్ల అప్రమత్తత వల్ల విషయాన్ని గ్రహించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వాడిని పక్క కంపార్టుమెంటులో అదుపులోకి తీసుకుని ఇద్దరినీ స్టేషనులో పోలీసులకు అప్పచెప్పడమైంది. అదీ జరిగింది!" అంటూ వివరించాడు శ్రేయస్.

"సారీ, ఇన్ని సాధకబాధకాలతో కూడిన వృత్తిని గురించి వ్యగ్యంగా మాట్లాడాను. ఎంత ప్రమాదం తప్పిందో!" బేలగా అంటున్న శ్రావణి కళ్ళు చిప్పిల్లాయి.

"అయ్యో, పిచ్చి శ్రావణి, దిస్ ఈస్ ఆల్ పార్ట్ ఆఫ్ అవర్ జాబ్. రిలాక్స్!" అనునయంగా అన్నాడు శ్రేయస్.

"చాలా పొద్దుపోయింది. రేపు మళ్ళీ సెమినార్ ఉంది. ఇక పడుకో. నేను మేలుకొనే ఉండాలి. ఇక్కడే కూర్చుంటాను. మళ్ళీ అప్పుడప్పుడు వెళ్ళి వస్తూ ఉండాలి. నువ్వు నిశ్చింతగా పడుకో" అంటూ ఎదురు సీటుపైకి కాళ్ళు చాపుకుని జారగిలపడ్డాడు. శ్రావణి పడుకుంది.

శ్రేయస్ మనసు నిండా ఎన్నెన్నో ఆలోచనలు. అవన్నీ శ్రావణిని గురించినవేనని అతడూ అప్పుడే గ్రహించాడు. కవితలా పుట్టి కథలా సాగుతుంది ప్రేమ. సంభాషణలకన్నా ప్రేమలో నిశ్శబ్దాలే ఎక్కువేమో అనుకున్నాడు శ్రేయస్. మొదటి చూపులోనే శ్రావణి తన మనసుని దోచేసిందని అప్పుడే గ్రహించాడు శ్రేయస్.

★★★★★★

రెండు నెలలు ఇట్టే గడిచిపోయాయి.

"శ్రేయస్, ఈ రోజు సాయంత్రం కలుద్దామా, సరదాగా కబుర్లకే. నీకు ఓకే అయితే మామూలు చోటుకే వస్తాను" ఫోన్లో అడిగాడు రాఘవ.

శ్రావణి మనసును కనిపెట్టిన రాఘవ, స్నేహితుడి మనసు చదివేందుకే పిలిచిన విషయం శ్రేయస్ కి చెప్పలేదు.

స్నేహితులు ఎప్పుడూ కలిసేచోట అనుకున్న సమయానికే వచ్చేసారు.

"పీహెచ్డీలో చేరేలోపు శ్రావణి పెళ్ళి చేసేద్దామనుకుంటున్నామురా!" అన్నాడు రాఘవ.

"సంబంధం కుదిరిందా?" రైలు ప్రయాణంలో పోగొట్టుకున్న మనసు ఉన్నట్టుండి దిగులు పడింది. మనసులోని భావనను ముఖంలో కనిపించకుండా చేసిన ప్రయత్నంలో శ్రేయస్ విఫలమైయ్యాడు.

శ్రేయస్ మనసును పసిగట్టేసాడు రాఘవ. శ్రావణి వివాహం గురించిన ప్రస్తావనతో శ్రేయస్ కళ్ళల్లోని కాంతి మాయమైంది.

'మనసంతా శ్రావణి నిండి ఉందని రాఘవకు చెప్పాలనే అనుకున్నాను. ఇంతలో...' శ్రేయస్ ముఖం వివర్ణమైంది.

"ఆఁ, ఇంచుమించు కుదిరినట్టే!!!" అంటున్న రాఘవ మాటలకు శ్రావణగీతం పాడుతున్న శ్రేయస్ మనసు మౌనాన్ని ఆశ్రయించింది. స్నేహితుల మధ్య కొంత సమయం మౌనమే రాజ్యమేలింది.

బరువెక్కిన శ్రేయస్ మనసక్కడ లేదని గ్రహిస్తూ "ఐ పీ ఎస్ ఆఫీసరు" అన్నాడు రాఘవ కొంటెగా.

★★★★★★

★★★




## ఒకే ఒక తప్పు




# బైజు చేసిన తప్పు

బైజూ రవీంద్రన్ కన్నూర్ ( కాలికట్ విశ్వవిద్యాలయ పరిధి లోని ) ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. రవీంద్రన్ చిన్నప్పటి నుండి క్రీడలపై ఆసక్తి కలిగి ఉన్నాడు. తన పాఠశాల,కళాశాల రోజులలో క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఆడేవాడు. బైజూ రవీంద్రన్ దివ్య ను వివాహం చేసుకున్నాడు. తన బి.టెక్ పూర్తి చేసిన తరువాత,ఒక బహుళ-జాతీయ షిప్పింగ్ సంస్థలో సర్వీస్ ఇంజనీర్‌గా ఉద్యోగం పొందాడు. చిన్నతనం నుంచి చురుకుగా ఉండే రవీంద్రన్ ను అతని స్నేహితులు కొంతమంది తమ ఎం.బి.ఏ ( క్యాట్ ) 2003 ప్రవేశ పరిక్షల శిక్షణ ,( కోచింగ్ ) కు వెళ్ళమని ప్రోత్సహించినారు . స్నేహితుల సలహాలతో రవీంద్రన్ క్యాట్ ప్రవేశ పరీక్షలో 100% మార్కులతో ఉత్తీర్ణత సాధించినాడు . ఇతని ఫలితాలను చూసిన తరువాత, స్నేహితులు కోచింగ్ క్లాస్ ప్రారంభించాలని, విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శిక్షణ ( కోచింగ్ ) లాంటి సంస్థలు ప్రారంభంచ మని సలహా ఇచ్చారు. వారి సూచనలతో, ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకొని , కోచింగ్ సంస్థను 2011 సంవత్సరం లో ప్రారంభించాడు. ప్రారంభములో పెను సవాళ్ళలను ఎదుర్కొన్నాడు. తదుపరి బైజు రవీంద్రన్, బైజు లెర్నింగ్ ఆప్ ను ( BYJU's – The Learning App ) 2015 లో పాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభించాడు, ఇది విద్య కు సంభందించిన సమాచారం కొరకు విద్యార్థులకు సహాయపడుతుంది. ఈ లెర్నింగ్ మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించడానికి సుమారు 4 సంవత్సరాలు పట్టింది. తదుపరి క్యాట్ , నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ), సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (జిమాట్ ), జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ), గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్ (జిఆర్ఇ) లకు సంభందించిన సమాచారం కూడా చేర్చినాడు. బైజూ లెర్నింగ్ యాప్ నాల్గవ తరగతి నుండి 12 వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ కోచింగ్ అందించడం. బైజు దానిని సమర్థవంతంగా, ఆసక్తికరంగా చేసినాడు. బైజూ లెర్నింగ్ మొబైల్ అభ్యాస అనువర్తనం 3.50,000 కంటే ఎక్కువ వార్షిక




చందాదారులను కలిగి ఉంది, ఇవి రోజుకు సగటున 40 నిమిషాలు, 6 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను నేర్చుకునే అనువర్తనాన్ని ఉపయోగిస్తాయి. బైజు యొక్క అభ్యాస అనువర్తనం విద్యార్థులకు అత్యంత ఇష్టపడే విద్య మొబైల్ లో అనువర్తనంగా మారింది. బైజూ ఆప్ కు ఉన్న ఆకర్షణీయమైన వీడియో, యానిమేషన్లు, ఇంటరాక్టివ్ సిమ్యులేషన్స్, ఒరిజినల్ కంటెంట్ ,భారతదేశపు లో ఉన్న ఉత్తమ ఉపాధ్యాయుల పాఠాలను ఉపయోగించుకుంటుంది ఒకప్పుడు విద్యా ఐటీ రంగంలో అగ్రగామిగా ఉన్న BYJU'S, ఇప్పుడు స్టార్టప్ కార్మికులను, పెట్టుబడిదారులను ఇబ్బందుల్లో పడేసింది. ఆర్థిక నిర్వహణలో లోపం కారణంగా BYJU విఫలమైంది. చెడు నిర్ణయాలు, కంపెనీ విభేదాలు మరియు నాయకత్వ అస్థిరత BYJU కార్యకలాపాలను దెబ్బతీసింది. ప్రతికూల ప్రెస్ కారణంగా, BYJU'S బ్రాండ్ దెబ్బతిన్నది . డేటా ఉల్లంఘనలు, తప్పుడు ప్రకటనలు మరియు బలవంతపు కొనుగోళ్ల కారణంగా దాని ఖ్యాతి దెబ్బతింది. ఆర్థిక వ్యవస్థ భయంకరంగా ఉన్నప్పుడు, ఎక్కువ సంపాదించడం కష్టం. సాంకేతికత భవిష్యత్తు కోసం ఈ సమస్యలను పరిష్కరించాలి. వ్యాపారాలు పొదుపుగా, పారదర్శకంగా మరియు ఆర్థికంగా అవగాహన కలిగి ఉండాలి. అందరికీ అనుగుణంగా మార్కెటింగ్ మరియు మార్కెట్ విభజనను అనుకూలీకరించండి. వేగంగా మారుతున్న మార్కెట్లో పోటీ పడటానికి కొత్త ఆలోచనలకు బహిరంగత మరియు వశ్యత అవసరం. ఆవిష్కరణ, పట్టుదల మరియు నైతికత Ed-tech సమస్యలను అధిగమించడానికి మరియు అవకాశాలను సంగ్రహించడానికి సహాయపడతాయి. వ్యాపారాలు స్థిరంగా అభివృద్ధి చెందడానికి, నమ్మకాన్ని స్థాపించడానికి మరియు వేగవంతమైన, పోటీతత్వ విద్యా సాంకేతిక వ్యాపారంలో నాయకత్వం వహించడానికి BYJU యొక్క లోపాల నుండి నేర్చుకోవచ్చు. Byju విఫలమైన తర్వాత Ed-tech కొత్త ఆవిష్కరణలు చేయాలి. కంపెనీ కొత్త ఆవిష్కరణలు చేయలేకపోయింది; అందువల్ల, అది పోటీ పడటానికి మరియు మనుగడ సాగించడానికి కష్టపడింది. ఎడ్-టెక్ కంపెనీలు ఆవిష్కరణాత్మకంగా, కస్టమర్-కేంద్రీకృతంగా మరియు పోటీతత్వంతో కూడిన, నిరంతరం మారుతున్న వ్యాపారంలో పోటీ పడటానికి అనుగుణంగా ఉండాలి. ఎదురుదెబ్బల నుండి నేర్చుకోవడం మరియు స్థితిస్థాపకత మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడం ఎడ్-టెక్ కంపెనీలు అభివృద్ధి చెందడానికి సహాయపడవచ్చు.

ఒకప్పుడు US$22 బిలియన్ల విలువైన బైజూస్ ప్రస్తుతం దివాలా ప్రక్రియలో ఉంది . స్పాన్సర్‌షిప్ ఒప్పందం కోసం బకాయిపడిన 158 కోట్ల రూపాయలు (US$18.57 మిలియన్లు) తిరిగి పొందేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి పోరాటం చేస్తోంది

★★★

# జీవన చిత్రాలు




23 జనవరి 2026

బస్‌లో వెళ్తున్నప్పుడు తనను అనుచితంగా తాకారంటూ ఓ మహిళ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం ఆరోపణలు ఎదుర్కొన్న ఆయన ఆత్మహత్య చేసుకున్నారు.

మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేరళ పోలీసులు వీడియో పోస్ట్ చేసిన మహిళను అరెస్ట్ చేశారు.

మహిళ సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన తరువాత ఆయన ఆన్‌లైన్‌లో వేధింపులను ఎదుర్కొన్నారని కుటుంబీకులు తమ ఫిర్యాదులో ఆరోపించారు.

దీపక్.యు(42) బస్‌లో తన వక్షోజాలకు మోచేతిని తాకించారని ఆరోపిస్తూ షింజిత ముస్తఫా(35) అనే మహిళ గత శుక్రవారం తాను రికార్డ్ చేసిన ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఆ ఫుటేజ్‌పై అనేక మంది తీవ్రంగా స్పందించారు, కొందరు దీపక్‌ను విమర్శించారు. అక్కడికి రెండు రోజుల తరువాత దీపక్ ఆత్మహత్య చేసుకున్నారు. కాగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దీపక్ తోసిపుచ్చారని, ఆయన అమాయకుడని దీపక్ స్నేహితులు, కుటుంబసభ్యులు చెప్పారు.

'సోషల్ మీడియాలో తనపై ప్రజలు ఏర్పరుచుకుంటున్న అభిప్రాయాలను' చూసి కలత చెందిన ఆయన చనిపోయారని కుటుంబసభ్యులు, స్నేహితులు అన్నారు.

కేరళలోని రాజకీయ పార్టీ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌తో సంబంధాలున్న సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ షింజిత ముస్తఫా ఫాలోవర్లను పెంచుకోవడానికి ఈ వీడియో ఉపయోగించుకున్నారని వారు ఆరోపించారు.

మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేరళ పోలీసులు వీడియో పోస్ట్ చేసిన మహిళను అరెస్ట్ చేశారు.


మహిళ సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన తరువాత ఆయన ఆన్‌లైన్‌లో వేధింపులను ఎదుర్కొన్నారని కుటుంబీకులు తమ ఫిర్యాదులో ఆరోపించారు.

దీపక్.యు(42) బస్‌లో తన వక్షోజాలకు మోచేతిని తాకించారని ఆరోపిస్తూ షింజిత ముస్తఫా(35) అనే మహిళ గత శుక్రవారం తాను రికార్డ్ చేసిన ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

బస్సులో తనను అసభ్యంగా తాకాడంటూ కేరళలో ఓ యువతి చేసిన ఆరోపణలతో దీపక్ అనే వ్యక్తి చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో బస్సుల్లో పురుషులకు భద్రత లేదంటూ సోషల్ మీడియాలో వినూత్న నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది మగవాళ్లు తమపై ఆరోపణలు రాకుండా అట్టపెట్టెలను అడ్డుగా పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. అటు కండక్టర్లు కూడా భయపడుతున్నారు. మెన్స్ కమిషన్ కావాలని డిమాండ్ చేస్తున్నారు.

★★★★★







# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక



## ఎపిసోడ్ –10 :” సినిమా చూపిస్తా మామా “

ఓకే అశుభ ముహూర్తాన ఆంజనేయులు ,కోతిముకతో హైదరాబాదు లోని తమ ఊరి రైటరు గారి ఇంట్లో దిగబడ్డారు . ఎదో తమ ఊరి వాళ్లు అనే అభిమానం తో రానిచ్చినా , మావాడి తింగరి వేషాలు , కోతి ముక చేసే వెధవ గోల చూసి రైటరు గారు ఎదో ఒక రకంగా వాళ్ళను వదిలించు కోవటమే మేలని అనుకున్నాడు .

“ ఇంతకి సినిమా ఎంతలో తీయాలని అనుకుంటున్నారు “ అని ఆంజనేయులను అడిగాడు .

“ ఎంతైనా పరవాలేదు సార్ , కాని మన హీరో ఉన్నాడే అతనితోనే సినిమా తీయాలి ..” అన్నాడు కోతిముక వంక చూస్తూ కాస్త గర్వంగా

“ఎందుకు ఆయనతోనే తీయ్యాలి అనుకుంటున్నారు ..అయన కాల్షీట్లు దొరకటం చాల కష్టం “అన్నాడు రైటరు

“ ఎందుకేమిటండి ..అయన మనవాడు ..తీస్తే గీస్తే మనవాడితో తీయాలి ...మనవాళ్ళందరూ చూసి మెచ్చుకోవాలి ..”అన్నారు కోతిముక లోని నలుగురు

# ధారావాహిక

వాళ్ళ భావం అర్ధమయిన రైటరు ..”మీరు అనుకున్తున్నట్లు ఇక్కడ మన తన లాంటివి ఏమి ఉండవు .ఎవడి దగ్గర డబ్బు ఉంటె వాడే మనవాడు .ఇంతకి మీ బడ్జెట్ ఎంత ..”అంటూ అడిగాడు

“బడ్జెట్ ..అంటే ..” అంటూ నీళ్లు నమిలాడు ఆంజనేయులు

“అదేనండి మీరు ఎంత పెట్టగలరు ..”అని రైటరు అడిగాడు

ఆనజనేయులు ఎదో చెప్పబోయే లోపే కోతి ముకలో ఒకడు “ వంద కోట్లు ..” అనేసాడు

ఆ మాట వినగానే , అప్పటిద్నాక వాళ్ళను వదిలిన్చుకుందాం అనుకున్న రైటరు , ఎలాగిఅన ఓ పదికోట్లన్న వల్లదగ్గ రనుంచి లాగాలి అని నిర్ణయించుకుని

“ఓహ్ అయితే ఇంకే ..ఓ పని చేద్దాం ముందు మన వాడొక డైరెక్టరు ఉన్నాడు వాడిని కలుద్దాము ..వాడె అన్ని చూసుకుంటాడు “ అన్నాడు

“ డైరెక్టరు గారు ఎంత తీసుకుంటారు ..అమాయకంగా అడిగాడు ఆంజనేయులు ..”

“ ఓహ్ ముప్పె ముప్పెయిదు ఉంటుంది “అన్నాడు రైటరు

“ముప్పె లక్షలా అంది ..” కోతి ముకలో ఒఅక్డు ఆశ్చర్య పోయాడు

“లక్షలా ..మీరు ఏ కాలం లో ఉన్నారు ..ముప్పె కోట్లు “అంటూ చెప్పాడు

“ముప్పె కోట్లా ..”అంటూ అందరు మొఖాలు తేలవేసారు

“అయితే మన హీరో గారు ఎంత తీసుకుంటారు ..”గొణిగాడు ఆంజ నేయులు

“ ఓ వంద ..ఉంటుంది “రైటరు తేల్చేసాడు

“ అంటే సినిమా మొత్తానికి ఓ మూడు నలుగు వందల కోట్లు అవుతుంది కదండీ “ఓ కొండముచ్చు నవ్వుతు అంది

“అవుతుంది ..మొన్న రిలీజు అయిన మన హీరోగారి సినిమా ..మూడు వందలకోట్లయ్యింది ..”

“ ఇంత డబ్బు పెట్టి సినిమా తీస్తున్నాం కదండీ ..మరి తిరిగి వస్తుందండీ పెట్టిన పెట్టుబడి ..” అనుమానంగా అడిగాడు ఆంజ నేయులు

“మీరు చాల అమాయకుల్ల ఉన్నారే ..ఏముంది ప్రభుత్వం మనది ..మన హీరోగారి సినిమా అంటే ..టిక్కెట్టు

ఎంత రేటైనా  పెట్టుకోటానికి అనుమతిస్తారు ..మీరు పెట్టిన పెట్టుబడి పది రోజుల్లో తిరిగి వచ్చేస్తుంది “అంటూ నమ్మబలికాడు

నిజానికి ఆంజ నేయులుకి అంత డబ్బు పెట్టి సినిమా తియ్యటం ఇష్టం లేదు .కాని కోతిమూక ముందుకు తోయ్యటం తో , తన స్నేహితులందరి దగ్గర అందినకాడికి అప్పులు చేసి సినిమా మొదలెట్టాడు .

★★

సినిమా పూర్తయ్యేటప్పటికి అనుకున్న దానికంటే ఎక్కువే అయ్యింది . ఆంజనేయులు ఉన్న త ఆస్తులు కుడా అమ్మేశాడు సినిమా పూర్తి చెయ్యటానికి .

మధ్య మధ్య ఆంజ నేయులు బాధపడుతుంటే “ఎందుకన్నా బాధ పడతావు ..సినిమా హిట్టయితే పోయినవన్ని మళ్ళి  తిరిగి వస్తాయి “ అని కోతిముక ఓదార్చేది

సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ పెద్ద ఎత్తున ప్లాన్ చేసాదు ఆంజ నేయులు

ఈ మధ్య ఎంత పెద్ద సినిమా అయినా ప్రీ రిలీజ్ ఈవెంట్లు  లేకుండా విడుదల కావట్లేదు . అక్కడ ఎదో ఒకటి అడ్డ దిడ్డంగా వాగటం ..పేపర్లో పడటం ..వార్తల్లోకి ఎక్కటం ..వంటివి చేస్తూ సినిమాకి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించటం ఆనవాయితీగా మారి పోయింది .


మనవాడు కూడా ఇందుకు మినహాయింపు ఏమి కాదు .అందుకనే ముందుగానే తిక్క తిక్క ప్రశ్నలు అడగమని యాన్కరంమకు ముందుగానే ముట్ట చెప్పాడు .

దానితో యాంకరమ్మ అడిగిన తిక్క ప్రశ్నలకు , తిక్క తిక్కగా హీరో గారు సమాధానాలు చెప్పటమ తో , మర్నాడు పేపర్లో పడటమే కాక మహిళల ను  కించ పరుస్తూ హీరో గారు మాట్లాడిన మాటల పట్ల పెద్ద  ఎత్తున మహిళా సంఘాలు నిరసనలు తెలియ చెయ్యటం మొదలు పెట్టాయి .

మనవాడికి కావలిసింది అదే .ఫ్రీగా పబ్లిసిటీ వస్తోందని ఆనందించ సాగాడు .

కాని ఆ ఆనందం ఎంతో కాలం సాగలేదు . ఇటువంటి సిన్మాలు సమాజానికి చేటు అంటూ విడుదలకానివ్వకిండా చూడాలని , ఒక మహిళా సంఘం కోర్టు మెట్లు ఎక్కింది . చూడాలి మరి ఏమవుతుందో ?

## వ్యక్తి నుంచి ..వ్యవస్థగా



# గ్రంధి మల్లికార్జున రావు

ఢిల్లీలో ప్రధాన కార్యాలయం కలిగిన GMR గ్రూప్‌లో GMR ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, GMR ఎనర్జీ, GMR విమానాశ్రయాలు మరియు GMR ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఈ గ్రూప్ భారతదేశంలోని ప్రముఖ విమానాశ్రయ తయారీదారులలో ఒకటి, అంతర్జాతీయంగా దేశాలలో ప్రాజెక్టులు విస్తరించి ఉన్నాయి . ఈ భారతీయ బహుళజాతి సంస్థ విజయానికి వెనుక ఉన్న వ్యక్తి మరెవరో కాదు GM రావు. గ్రాంధి మల్లికార్జున రావు GMR గ్రూప్ యజమాని మరియు ఫోర్బ్స్ ఉదహరించిన దాని ప్రకారం ఆయన నికర విలువ సుమారు $3.2 బిలియన్లు. 74 ఏళ్ల ఈ పారిశ్రామికవేత్త బెంగళూరులోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్తలలో ఒకరు.

గ్రంధి మల్లికార్జున రావు లేదా జి.ఎమ్.ఆర్. ఒక ప్రముఖ వ్యాపారవేత్త. జి.ఎమ్.ఆర్.గ్రూపు అనబడే వ్యాపార సంస్థల సముదాయానికి అధినేత. జి.ఎమ్.ఆర్. వ్యాపార సంస్థలు రోడ్లు, విద్యుత్తు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన వ్యాపారాలలో దేశంలో ఒక ముఖ్య స్థానాన్ని సాధించాయి.. ఇతను 2007 సంవత్సరంప్రపంచంలో ధనికుల జాబితాలో 349వ స్థానంలో ఉన్నాడు. జి.ఎమ్.ఆర్ ఆస్తి 2.6 బిలియన్ డాలర్లగా అంచనా వేశారు.ఫోర్బ్స్ భారతదేశంలో ధనికుల జాబితాలో 13వ స్థానంలో ఉన్నాడు.

మల్లికార్జునరావు 1974లో ఇంజనీరింగ్ పూర్తయిన వెంటనే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ విభాగంలో చేరాడు. 1976 ఇలా చిన్న ఉద్యోగస్తులు ఎక్కువ డబ్బు సంపాదించలేరని కుటుంబ రీత్యా వస్తున్న జూట్ మిల్లులలో వ్యాపారానికి ఉపక్రమించాడు. చెన్నైలో ఒక పాత జూట్ మిల్లుకొని దానిని పార్టు పార్టులుగా రాజాం తరలించి అక్కడ "వాసవి మిల్స్" అనే ఒక మిల్లును మొదలుపెట్టాడు. 1978లో వరలక్ష్మి మిల్స్ అనే మరొక జూట్ మిల్లును ప్రారంభించాడు. 1983లో ఫెర్రో అల్లాయ్స్ కర్మాగారాన్ని నిర్మించాడు. అప్పుడే "జి.ఎమ్.ఆర్. టెక్నాలజీస్ & ఇండస్ట్రీస్" ప్రాంభమయ్యింది.

1984–85 ప్రాంతంలో వైశ్యా బ్యాంకులో పెట్టుబడులు పెట్టసాగాడు. తన మిత్రుడైన రమేష్ గెల్లి ప్రోద్బలంతో వైశ్యాబ్యాంకు బోర్డు సభ్యుడయ్యాడు. 1991–982లో వైశ్యాబ్యాంకు హక్కుదారుల షేర్లను పెద్దమొత్తంలో కొని ఆ బ్యాంకుకు అతిపెద్ద వాటాదారుడయ్యాడు. 1994లో బ్యాంకునుండి రమేష్ గెల్లి నిష్క్రమించినపుడు మల్లికార్జునరావు తన కార్యకలాపాలను బెంగళూరు, శ్రీకాకుళం – రెండు చోట్లనుండి నడుపుకోవాల్సివచ్చింది. 1995లో ఒక చక్కెర మిల్లు లైసెన్సు పొంది, దానితోపాటు 16 మెగావాట్ల కో–జెనరేషన్ విద్యుత్‌కర్మాగారాన్ని శ్రీకాకుళంలో మొదలుపెట్టాడు. 1996లో మద్రాసు వద్ద బేసిన్‌బ్రిడ్జి డీసెల్ విద్యుత్కేంద్రం కంట్రాక్టు పొందాడు. 1996–97లో బెంగళూరుకు మారాడు. 1998లో మంగళూరు వద్ద తనీర్ భావి పవర్ ప్రాజెక్టు మొదలయ్యింది. 1998లో మొదలు పెట్టిన బ్రూవరీ బిజినెస్ 2001లో విజయ్ మాల్యాకు చెందిన యు.బి. గ్రూప్‌కు 53 కోట్లకు అమ్మివేశారు.

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

2002లో తమిళనాడులో ఒకటి, ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి జాతీయ రహదారుల ప్రాజెక్టులు చేజిక్కించుకొన్నారు. 2003లో హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం వారికి చిక్కింది.ఇది ఈయనకు మంచి గుర్తింపు తెచ్చింది. 2003లో తన వైశ్యాబ్యాంకు షేర్లను 560 కోట్లకు అమ్మేశాడు. అలాగే 2003లో మొదలుపెట్టిన ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని 13కోట్ల లాభానికి అమ్మేశాడు. 2004లో వేమగిరి విద్యుత్‌కర్మాగారం పని మొదలయ్యింది. ఇది ఈ సంస్థయొక్క మూడవ విద్యుదుత్పాదక కేంద్రం.

2006లో భారతదేశంలో రెండవ పెద్ద విమానాశ్రయం అయిన ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రైవేటీకరణకు కంట్రాక్టును సాధించి జి.ఎమ్.ఆర్. సంస్థ దేశంలో గుర్తింపు పొందింది. ఈ కాంట్రాక్టు సాధించడానికి తగిన అర్హత కోసం Fraport AG అనే అంతర్జాతీయ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడానికి 500 మిలియన్ డాలర్లు వెచ్చించారని అంచనా. ఇదే సంస్థ నిర్మించిన హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం 2008లో ప్రారంభం అయ్యింది.



## వ్యక్తిత వికాసం

# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## కోపాన్ని కోపగించుకోకండి..

నీవు నీ కోసం జీవిస్తున్నావు. నీ జీవితం గెలుచుకోవాలని నీ లక్ష్యం. సమాజంలో భాగంగా జీవిస్తున్నందున సమాజాన్ని దాని పరిణామాల్ని పరిశీలించాలి. కలిసి పనిచేయాలి. ఇలా కాకుండా తన అభివృద్ధి వ్యక్తిగతంగా, వ్యక్తిగా ఆలోచించేవాళ్లు ఒంటరితనం ఫీలవుతుంటారు. తనకు వెనకా ముందూ మద్దతు ఎవరూ లేరని భయపడుతుంటారు. దాన్నుంచి బయట పడడంకోసం తిరిగి వ్యక్తిగతంగా ఎదగడం ఎలా? అనే పుస్తకాలను చదువుతుంటారు. అవి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగించినట్టు కనపడతాయి. కాని అదంతా వ్యక్తిగత ఆలోచనావిధానమే కనుక తిరిగి ఏదో ఒక దశలో భయానికి, సంకోచానికి, ఇన్ఫిరియారిటీకి, అధైర్యానికి గురౌతుంటారు. వ్యక్తిగత వికాస గ్రంథాలు, సిద్ధాంతాలు ఇలా ధైర్యాన్ని నూరిపోస్తూనే దానివెంట నీడలా అధైర్యాన్ని, భయాన్ని, అభద్రతాభావాన్ని కలిగిస్తుంటాయి.

ఇదంతా వ్యక్తిగత ఆలోచనావిధానం ద్వారా జరిగే పరిణామం. మనిషి సామాజికంగా, సామూహికంగా ఆలోచించినప్పుడు భయం, సంకోచం, అధైర్యం, అభద్రతాభావం, ఇన్ఫిరియారిటీ మొదలైనవి అసలు ఉంటాయి అనే విషయమే మరిచిపోతారు. ఒకరికొకరు తోడుగా తామే ఒక శక్తిగా ఎదుగుతారు. పది మందిలో చావు పెళ్లితో సమానం అని సామెత. అందువల్ల వ్యక్తిగత ఆలోచనావిధానం వల్ల సమాజం నిర్వీర్యమవుతుంది. అంతేకాదు, వ్యక్తి కూడా వ్యక్తిగత వికాసం సాధించవచ్చేమో కాని ఒక శక్తిగా, ధైర్యంగా నిలబడలేడు. తద్వారా వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి రెండూ ఆగిపోతాయి.

ఉద్యమం... ఊరేగింపు అవుతుంది. సామాజిక శక్తిగా ఎదిగి సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. వ్యక్తిగా ఇవి ఏ ఒక్కరు చేయగలిగినవి కావు.

ఎవరికి వారే యమునా తీరేగా వ్యక్తిగతంగా సమాజాన్ని పట్టించుకోకుండా బతికితే ఏం జరుగుతుందో ఊహకు అందదు. మానవ సంబంధాలు, అనుబంధాలు శిధిలమౌతాయి. స్వార్థమే, సుఖమే పరమాధిగా జీవిస్తారు. సమాజం సంఘటిత శక్తిని కోల్పోయి విచ్ఛిన్నమౌతుంది. అమెరికాలో 11 సెప్టెంబర్న ప్రపంచ వాణిజ్య కేంద్రాన్ని కూల్చేసిన సంఘటన అక్కడి ప్రజలను షాక్కు గురిచేసింది. ఆ సంఘటనతో అక్కడ విడాకులు తగ్గిపోయాయి. మానవ సంబంధాల పట్ల పునరాలోచన పెరిగింది. ఇండియాలో అలాంటి సంఘటనలు ఏటా జరుగుతూనే వున్నాయి. కాని అమెరికాలో ఒక్కసారే జరిగేసరికి ఆశ్చర్యపోయారు. భయం నుండి తేరుకోలేకపోయారు. అమెరికా ప్రజలు వ్యక్తిగత ఆలోచనావిధానంతో బతకడంవల్లనే ఆ సంఘటనలకు షాక్ తిన్నారు.

ఇండియాలో కులం పేరిట, మతం



పేరిట, ఉద్యమాల పేరిట, ట్రేడ్ యూనియన్ల పేరిట ప్రజలు సంఘటితంగా వున్నారు. సమిష్టి ఆలోచనావిధానాన్ని, గ్రామీణ ప్రాంతాల్లో ఉమ్మడి కుటుంబం వంటి ఆలోచనావిధానాన్ని కలిగివున్నారు. అందువల్ల ఎన్ని సమస్యలు ఎదురైనా ఇండియాలో అమెరికాలో లాగా అకస్మాత్తుగా బెదిరిపోవడం లేదు. నక్సలైట్ల సమస్య, కాశ్మీరు సమస్య, కులసమస్య, పంజాబ్ సమస్య, అస్సాం సమస్య, ప్రాంతీయ అసమానతల సమస్య మొదలైనవి ఎన్ని ఇబ్బందులను కలుగజేసినా ఆయా ప్రాంతాల్లో ప్రజలు అక్కడే జీవిస్తున్నారు. అలా జీవించడానికి వాళ్లు సమిష్టి ఆలోచనావిధానాన్ని కలిగివుండడం వల్ల కలిగిన ఆత్మవిశ్వాసం, ధైర్యం, ప్రధానకారణం.

# మీ పిల్లల అల్లరి మాటలు మాకు పంపండి

-ప్రచురిస్తాము

చిన్నతనంలో అందరం అల్లరి చేసిన వాళ్ళమే .తెలిసి తెలియని వయసులో అర్థం పర్థం లేని ఎన్నో అల్లరి పనులు చేస్తూ ఉంటాము, వాటిని ఒకసారి గుర్తుచేసుకుంటే మనకే నవ్వు వస్తు ఉంటుంది . అలాగే మన ఇంట్లో చిన్నపిల్లలు కూడా తెలిసి తెలియని మాటలు మాట్లాడుతూ అందరిని నవ్విస్తూ ఉంటారు .ఇటువంటి సంఘటనలు మీ ఇంట్లో జరిగితే, అవి ఇంకా మీకు గుర్తుండి ఉంటె , కాగితం మీద రాసి మాకు పంపండి ప్రచురిస్తాము. అందరం కలసి హాయిగా నవ్వుకుందాము . మీ పిల్లల ఫోటోలు పంపటం మాత్రం మరిచిపోవద్దు .ఉత్తమైన వాటికి బహుమతి కుడా ఉంటుంది .

పంపాల్సిన మెయిల్ అడ్రస్ :

sumathibalapatrika@gmail.com







# ద్వాదశ జ్యోతిర్లింగాలు















# ద్వాదశ జ్యోతిర్లింగాలు








# మన "కథా"నాయికలు




## " సుందరమ్మ "

చలం సుందరమ్మ పాత్ర సృష్టి ద్వారా ఒక భిన్నమైన రచనా శైలిని అవలంభించాడు ఈ నవలలో. వ్యక్తిత్వం నిలుపుకోవడం కోసం పోరాటం చేసిన ఆయన మిగతా నాయికలు ఆయన ఊహల్లోంచి పుట్టిన వారు అయ్యుండొచ్చేమో కానీ సుందరమ్మని మాత్రం ఆయన సమాజం నుండే తీసుకున్నారు. తిరగబడ్డ స్త్రీల ధైర్య సాహసాల్ని, వారి ఆకాశమెత్తు వ్యక్తిత్వాల్ని, బలమైన మోహాన్ని, ప్రేమని వ్యక్తం చేస్తూ స్వేచ్ఛ కోసం పరితపిస్తూ, కుల పంజరాల్ని, నాలుగ్గోడల్లోని యాంత్రికతని, ప్రేమ రాహిత్య వాతావరణాన్ని బద్దలు కొట్టుకొని బైటపడే తన బ్రాహ్మణ నాయకలకు భిన్నంగా ఆయన సుందరమ్మని మన ముందుకు తెస్తాడు. అలాగని చలం కలంలో సృజనాత్మకతకి ఏమీ లోటు లేదు. అతను సుందరమ్మ మనసులోకి దూరి అలాంటి వ్యక్తుల థాట్ ప్రాసెస్ని చదివినట్లు మన ముందు పరుస్తాడు. సుందరమ్మ అభద్రత, దుఃఖం, అంతస్సంఘర్షణ మనల్ని కమ్మేస్తాయి. ఆమె దయనీయ స్థితి మనల్ని తడిపేస్తుంది. నిజానికి ఈ నవలలోని ఒక్క సుందరమ్మ ఆ కాలపు లక్షలాది సుందరమ్మలకి ప్రతినిధి. ఈమె చలం ఊహా సుందరి కాదు. సుందరమ్మ ఒక వాస్తవం. “సుందరమ్మలు వున్న సమాజంలో తిరుగుబాట్లు ఎందుకు రావు? అసలెందుకు రాకూడదు?” అనే ప్రశ్నలు వేయించగల సత్తా బ్రాహ్మణీకం నవలకుంది.

బ్రాహ్మణీక వ్యవస్థలో భాగమై, బ్రాహ్మణ్యాన్ని మనసా వాచా కర్మణా అవలంభించినప్పటికీ సుందరమ్మ జీవితం ఎందుకు నాశనమైంది? స్త్రీ పురుష సంబంధ రూపంలో సుందరమ్మ జీవితంలోకి ముగ్గురు పురుషులు వస్తారు. మొదటి పురుషుడు ఆమె భర్త. రెండు సంవత్సరాలు ఆమెతో స్వర్గ సౌఖ్యాలు అనుభవించిన భర్త తన జాతకం ప్రకారం అల్పాయిష్కుడు కాబట్టి రోగం వస్తే వైద్యం తీసుకోకుండా చావుని కొనితెచ్చుకోడమే కాకుండా తన మరణానంతరమూ ఆమెకి భర్తగానే కొనసాగుతానని ఆమెలో ఒక అంధ విశ్వాసాన్ని నాటుతాడు. ఆ రకంగా మనిషి మరణించినా భర్త అనే అధికారం మరణించక అతను ఆమె అస్తిత్వంలో భాగమై పోయే చేస్తుంది బ్రాహ్మణీకపు పితృస్వామ్యం. రెండో పురుషుడు చంద్రశేఖరం. మాయ మాటలతో, ఎమోషనల్ బ్లాక్మెయిల్ తో ఆమెని శారీరికంగా లోబరుచుకొని, ఆమెకి గర్భం రాగానే పారిపోయి, తప్పనిసరి పరిస్థితుల్లో మళ్లీ తిరిగి వచ్చి, ఆమెని పెళ్లి చేసుకున్న చంద్రశేఖరంలో ఏ మాత్రం పశ్చాత్తాపం కనబడక పోవడానికి, ఆమె పట్ల నిర్లక్ష్యంగా, బాధ్యతా రాహిత్యంగా వుండగలగటానికి కారణం కూడా ఆ కులంలో దట్టించిన పితృస్వామ్యమే. విధవా పునర్వివాహం ఆమెకి వరం కాగా తనకి చేయాల్సిన ఒక త్యాగంగా భావిస్తాడతను.



# మన "కధా"నాయికలు

భార్య అంటే వండి పెట్టేది, పడక సుఖాన్నిచ్చేది అనే భావజాలం ఈ శ్రామికేతర కులంలో వున్నంతగా మరే కులంలోనూ కనబడదని చంద్రశేఖరం నిరూపిస్తాడు. ఇంక మూడో పురుషుడు. గవల్ల రామయ్య నాయుడు. ఇతరత్రా ఉదాత్తుడైన రామయ్య బ్రాహ్మణ కులం పట్ల ద్వేషాన్ని పెంచుకుంటాడు. సమాజంలోని ఘోర పర్యవసనాలకి కృతయుగం నాటి నుంచి వచ్చే వర్ణబేధము, ఆ బ్రాహ్మణ వర్ణస్తులు కారనమని అతను నమ్ముతాడు / తన తండ్రి జవానుగా నౌకరీ చేసే ఇంట్లోనూ రామయ్య ఆ బ్రాహ్మణుల నించి పొందిన నీచానుభవం అతని ద్వేషానికి అసలు ప్నాదని, అతని ద్వేషం ఇంటలెక్చువల్ మాత్రమే కాదు ముఖ్యంగా ఎమోషనల్ అని చలం రాస్తాదు. అతని ద్వేషం ఎటు తీసుకెళ్లింది అతన్ని అంటే ఆ కులం మీద తన కసి తీర్చుకోడానికి అతనికి స్త్రీనే సాధనమైంది. అతనిలో కుల ద్వేషానికి బ్రాహ్మణీకం కారణం కాగా ఆ ద్వేషాన్ని తృప్తి పరిచే ప్రతీకార చర్యగా సుందరమ్మని ఎర వేసింది స్త్రీని మనిషిగా కాక అనుభవించదగ్గ వస్తువుగా భావించేలా చేసే పితృస్వామ్యం! అందుకే సుందరమ్మని బ్రాహ్మణీకానికి బలి పశువు అన్నది.

చలం మిగతా కథానాయకలు అందరూ సంప్రదాయం, కుటుంబ బంధాల్ని దాటి, బైటికెళ్లి కష్టాలు పడ్డారని దెప్పిపొడిచే సంప్రదాయవాదులు అదే సంప్రదాయ పరిధిలో ఎంతమంది సుందరమ్మలు నిత్య జీవన హింసని ఎదుర్కుంటున్నారో, మృత్యువాత పడుతున్నారో లేదా జీవచ్ఛవాల్లా బతుకుతున్నారో గమనిస్తున్నారా? సమాజాన్ని లెక్క చేయక వ్యక్తిత్వ పరంగా ఎంచుకునే స్వేచ్ఛలో రిస్కు వుంటే వుండొచ్చేమో కానీ అప్పటి సంప్రదాయ కుటుంబ జీవన శైలిలో హింస తాలూకు ప్రమాదమైతే ఖచ్చితంగా వుంది.

ఈ నవలలో వెంకశ్త్రామయ్య ఒక భిన్నమైన వ్యక్తి. సంస్కరణోద్యమాల ప్రభావం వ్యక్తుల సంస్కారం మీద ఎలా వుంటుందో చెప్పే పాత్ర వెంకట్రామయ్యది. ఆ కాలంలో ఇంటి పెద్ద చనిపోవడంతో తోబుట్టువుల, దగ్గర బంధువుల కుటుంబాలు వారు ఆదరించడం అత్యంత సహజం. ఇది చలం "వివాహం" నవలలో కూడా కనబడుతుంది. బ్రాహ్మణీకం దగ్గరకొస్తే సుందరమ్మని, ఆమె తల్లిని మేనమామైన వెంకట్రామయ్య దగ్గర తీసి తన ఇంట్లోనే ఆశ్రయమిస్తాడు. ఇంతకుముందే చెప్పినట్లు ఆయన చాలావరకు లౌకికుడు. అతనిలో బ్రాహ్మణీకం తాలూకు చాదస్తం బొత్తిగా లేదు. అసౌకర్యంగా వుండే ఏ ఆచారానికి ఆ ఇంట్లో తావు లేదు. అందుకే బైట నుండి వచ్చిన బట్టలతోనే ఇంట్లో తిరిగేస్తుంటారు. స్వంతంగా క్షవరం చేసుకోవడం, కంచాలలో తినడమూ చేస్తుంటారు. ఆధునికతని ఆమోదించి, జీవనంలో అంతర్భాగం చేసుకున్న వెంకట్రామయ్యలో ఉచితానుచితాల విచక్షణా శక్తి మెండు. అందుకే చంద్రశేఖరం వల్లనే సుందరమ్మకి నెల తప్పిందని నిర్ధారించుకోగానే ఎంతో బాధపడతాడు. సుందరమ్మని తప్పు పట్టి, ఛీవాట్లు వేయడం చేయకుండా ఆమె పట్ల దయగా వ్యవహరిస్తాడు. సానుభూతి చూపిస్తాడు. భరోస ఇస్తాడు. "ఆ ఈశ్వరుడికేమీ జోక్యంల్ లేదా?

మానావులే ఈ సంఘ స్ధితులను కల్పించింది!___. ఆ నీచుడికి ఈ దీనురాల్ని కట్టడం కన్న వేరు గతి లేకుండా చేసింది ఈ లోకం.

పాపం. ఆ వీరేశలింగం గారి వల్ల ఈ మాత్రం మార్గం లభించింది ఈ ఆంధ్ర లోకానికి! లేకపోతే ఏం చెయ్యాలి ఈ సుందరమ్మని, గొంతు పిసకడం తప్ప?" అని అనుకుంటాడు వెంకట్రామయ్య. చంద్రశేఖరానికి సుందరమ్మని వివాహం చేసుకునే అర్హత లేకున్నా, ఇంక తప్పనిసరి పరిస్ధితుల్లో

# మన "కథా"నాయికలు


తనలోని వ్యవహార్తని బైటకి తీసి, నయానో భయానో చంద్రశేఖరాన్ని తీసుకొచ్చి సుందరమ్మకిచ్చి వివాహం చేస్తాడు. చలం నవలల్లో సంస్కరణోద్యమాల ప్రసక్తి వస్తుంటుంది. సంస్కరణోద్యమాల మీద కొన్ని అనుమానాలు వున్నా, కొద్దిపాటి విమర్శలు చేసినా మొత్తానికి చలానిది వాటి పట్ల సానుకూల దృక్పథమే. ఐతే ఈ నవలలో కూడా సంఘ సంస్కర్తల ద్వంద్వ స్వభావం మీద ఓ చిన్న చురక వేస్తాడు చలం. సుందరమ్మ తల్లితో కలిసి బెజవాడకి రైల్లో వెళుతున్నప్పుడు ఓ సంస్కర్త తారసపడతాడు. సుందరమ్మ ఇబ్బందిని గమనించకుండా విధవా పునర్వివాహం తప్పులేదని, ఆమె కూడా చేసుకోవచ్చని వాదిస్తుంటాడు. అప్పుడు చలం "తన కులాభిమానమూ, శాకాహార నియమమూ, శివార్చనా అన్నీ కూడా హేతువాదానికి నిలబడవని అతను పరీక్షించుకోలేదు. వృధాపోయే ఆమె యవ్వనం మీద దయే గాని, అటువంటి భావమే లేని ఆమె మనసులో తాను కదిలిస్తున్న వికారాన్ని గురించి తలుచుకోడు>" అంటాడు.

చలం రచనా శైలి కూడా ఉత్కృష్ట స్థాయిలో సాగిన నవల "బ్రాహ్మణీకం". నవల మొత్తాన్ని ఒక ఉద్ధృత ఉరవడిలో నడిపిస్తాడాయన. సుందరమ్మ ఇంటి వాతావరణాన్ని మనకి తనదైన వ్యంగ్య శైలిలో పరిచయం చేస్తాడు. వున్నట్లుండి ఒక చోట చలం తానే దిగబడిపోతాడు. సుందరమ్మ భర్త మరణించాక "సౌందర్యాన్ని, ముఖ్యంగా కళ్లలో ప్రకాశించే ఆత్మ ముఖానికిచ్చే సౌందర్యాన్ని వొదలక వెర్రిపడే నేను ఆమెని చూసి 'అక్కడే ఆ చీకటిలోనే ఆమెని చూస్తో ఆరాధిస్తో కూచోడానికి వీలవుతుందా? ఆ శరీరంలోకి కొత్త బలాన్ని, ఆ కళ్లల్లోకి కొత్త వుత్సాహాన్ని తెప్పించే మార్గమునందా?' అని తపనపడ్డాను" అని రాస్తాడు. ఆయన తనే సృష్టించిన పాత్రల్ని ఎంతగా అంతరీకరించుకుంటాడో, ఎంతగా ప్రేమిస్తాడో, ఆ పాత్రల ఉనికిని ఎంతగా విశ్వసిస్తాడో మనకి అర్థమవుతుంది. చలం మళ్లీ ఈ నవలలో ఎక్కడా కనబడడు.

★★★★

కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్






**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**

వాస్ కార్టూన్లు





# వార్తల్లో వ్యక్తి






## అంకె గౌడ

ఓ భారీ భవనం అంతటా పేర్చిన 20లక్షల పుస్తకాలు. అందరికీ ఉచితమే. ఎవరైనా తీసుకెళ్లి చదవొచ్చు.

కర్ణాటకకు చెందిన రిటైర్డ్ షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగి అంకె గౌడ సంపద ఇది. 50ఏళ్లగా ఆయన ఈ పుస్తకాలను సేకరించారు. అక్షరాస్యత, విజ్ఞానాన్ని అసాధారణ స్థాయిలో పెంపొందించినందుకు 79ఏళ్ల అంకె గౌడను గత నెలలో భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది.బైబిల్ అరుదైన ఎడిషన్లు సహా అన్ని రకాల పుస్తకాలను ఆయన అద్భుతమైన రీతిలో సేకరించారు. ఆయన ఓ సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. చిన్నతనంలో పుస్తకాలను విలాసవంతమైనవిగా భావించేవారు. 'ఏ పుస్తకం ఎక్కడ ఉందో ఠక్కున చెప్పేయగలరు'

''నేనో గ్రామంలో పుట్టిపెరిగాను. మాకు చదువుకోడానికి పుస్తకాలుండేవి కాదు. కానీ పుస్తకాలంటే నాకెప్పుడూ ఆసక్తిగా ఉండేది. నేను బాగా చదవాలి, పుస్తకాలు సేకరించాలి, విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఎప్పుడూ ఆలోచిస్తుండేవాణ్ని'' అని అంకె గౌడ చెప్పారు.

కర్ణాటక రాష్ట్రం, మాండ్య జిల్లాలోని చిన్న మున్సిపాలిటీ పాండవపురలో అంకె గౌడ గ్రంథాలయం ఉంది. అన్ని లైబ్రరీల్లా ఈ గ్రంథాలయం నిర్వహణకు సరైన వ్యవస్థ లేదు. లైబ్రేరియన్ కూడా లేరు. అరల్లో, నేలమీద పుస్తకాలు ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా ఉంటాయి.లైబ్రరీ బయట షెడ్లలో ఇంకా తెరవని పుస్తకాల సంచులు చాలా ఉన్నాయి. వాటిల్లో 8లక్షల పుస్తకాలు ఉంటాయని అంచనా. అంకె గౌడ పుస్తకాల సేకరణ ఇంకా కొనసాగుతోంది. కొన్ని పుస్తకాలను ఆయన కొంటున్నారు. కొందరు ఆయనకు పుస్తకాలను డొనేషన్ల రూపంలో ఇస్తున్నారు. ఈ లైబ్రరీకి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్లు, పుస్తకాల ప్రేమికులు తరచుగా వస్తుంటారు. నిత్యం వచ్చే వారికి గ్రంథాలయం అంతా తెలుసు. తమకు కావాల్సిన పుస్తకాలను తేలిగ్గా గుర్తించి తీసుకుంటారు.

ఒకవేళ తాము గుర్తించలేకపోయినా, గౌడకు పుస్తకాల గురించి, ఏ పుస్తకం ఎక్కడ ఉంటుందో మొత్తం తెలుసని వారు చెప్పారు.

గౌడ, ఆయన భార్య, కొడుకు లైబ్రరీ ఉన్న ప్రాంగణంలోనే నివసిస్తారు. వారమంతా లైబ్రరీ తెరిచే ఉంటుంది. రోజులో చాలా గంటలు గ్రంథాలయం అందుబాటులో ఉంటుంది.

# వార్తల్లో వ్యక్తి

'జీతంలో ఎక్కువ భాగం పుస్తకాలకే'

స్కూల్‌లో చదువుకునే రోజుల్లో గౌడ తన తండ్రికి వ్యవసాయ పనుల్లో సాయం చేసేవారు. తన తల్లిదండ్రులను, అక్కను పుస్తకాల కొనుగోలుకు తరచూ డబ్బులు అడుగుతుండేవారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల గురించి, ఆధ్యాత్మికవేత్తల గురించి పుస్తకాలు చదవడం ప్రారంభించాక ఆయనకు పఠనాసక్తి మరింతపెరిగింది. ''అవి నాకు మిఠాయిలా అనిపించేవి''అని ఆయన చెప్పారు.

ఓ టీచర్‌ను స్ఫూర్తిగా తీసుకుని చిన్న స్థాయిలో పుస్తకాల సేకరణ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఇతర విద్యార్థులు చదువుకోడానికి ఇది వీలుగా ఉండేది. తిండి కోసం తల్లిదండ్రులు ఇచ్చే డబ్బును ఆయన పుస్తకాలు కొనేందుకు ఖర్చుపెట్టేవారు.

స్కూల్ విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే ఆయన బస్సు కండక్టర్‌గా పనిచేయడం ప్రారంభించారు. పదినెలల తర్వాత ఆయన ఓ సారి తన పాత టీచర్ దగ్గరకు వెళ్లారు. అంకె గౌడ చదువుకోవడం లేదని తెలిసి ఆ టీచర్ షాక్ తిన్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసి, కాలేజీకి వెళ్లాల్సిందిగా అంకె గౌడను ఆయన ఒత్తిడి చేశారు.

టీచర్ సలహాలను పాటించిన గౌడ తిరిగి చదువు కొనసాగించారు. కన్నడలో పీజీ పూర్తిచేశారు. తర్వాత పాండవపుర షుగర్ ఫ్యాక్టరీలో టైమ్‌కీపర్‌గా చేరారు. తన జీతంలో రెండింట మూడోవంతు ఆయన పుస్తకాలకే ఖర్చుచేసేవారు. మిగిలిన మొత్తంతో కుటుంబ అవసరాలు తీర్చేవారు.

''అప్పుడు జీతాలు తక్కువ. రేట్లూ తక్కువే'' అని ఆయన చెప్పారు. ఆ ఫ్యాక్టరీలో అంకె గౌడ 33ఏళ్లు పనిచేశారు. ఆ కాలంలో ఆయన అనేక కన్నడ సాహిత్య పరిషత్ సమావేశాలకు హాజరయ్యారు. ఇది లాభాపేక్ష లేని సంస్థ. కన్నడ భాష, సాహిత్యం అభివృద్ధి కోసం పనిచేసేది. ఈ సంస్థ దగ్గరనుంచి ఆయన తరచుగా డిస్కౌంట్‌లో పుస్తకాలు కొనేవారు.అదనపు ఆదాయం కోసం ఆవులు పెంచి, పాలు అమ్మేవారు. ఇన్సూరెన్స్ ఏజెంట్‌గానూ పనిచేశారు. 'ఈ పుస్తకాలన్నీ ఎక్కడ పెట్టాలి?' పుస్తకాల ప్రేమికుల అందరిలానే తన దగ్గరున్న పుస్తకాలను ఉంచడానికి సరైన స్థలంలేక ఆయన ఇబ్బందులు పడ్డారు. ''పుస్తకాలను ట్రంకుపెట్టెల్లో పెట్టేవాణ్ని. తర్వాత మా ఇంట్లో పుస్తకాల అరలు పెట్టుకున్నా. అయినప్పటికీ కొన్నాళ్లకు స్థలం లేకుండా పోయింది'' అని ఆయన చెప్పారు.

ఆ సమయానికి ఆయన దగ్గర దాదాపు 50వేల పుస్తకాలుండేవి. ఆయన స్నేహితులు మద్యం వ్యాపారి హరి ఖోడేను కలిశారు. ఆయన అప్పుడు పాండవపురలో ఆలయం నిర్మిస్తున్నారు. ఒక్క వ్యక్తి దగ్గర అన్ని పుస్తకాలుంటాయంటే ఖోడే నమ్మలేకపోయారని గౌడ గుర్తుచేసుకున్నారు. ''ఆయన స్వయంగా వచ్చి పుస్తకాలు చూశారు. నాకేం కావాలని అడిగారు. నాకు డబ్బులు అవసరం లేదు. ఒక లైబ్రరీ కట్టమని అడిగాను'' అని గౌడ చెప్పారు. ఖోడే దానికి అంగీకరించి భారీ భవనం నిర్మించేందుకు డబ్బులిచ్చారు. అదిప్పుడు 15,800 చదరపు అడుగులున్న గౌడ భారీ లైబ్రరీలో భాగంగా ఉంది. కొన్నేళ్లు గడిచిన తర్వాత స్థానిక శాసనసభ్యుడు అప్పటి ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామిని తీసుకొచ్చి ఆ లైబ్రరీని చూపించారు. మొదటి భవనానికి అదనంగా మరో రెండు నిర్మాణాల కోసం ఆయన నిధులు మంజూరుచేశారు.'నేను చేయాల్సిందంతా చేశా' ఇప్పుడు రాష్ట్రం నలుమూలల నుంచీ టీచర్లు, విద్యార్థులు ఆ గ్రంథాలయానికి వస్తుంటారు. ఈ లైబ్రరీ చూసి స్ఫూర్తి పొంది తాను కూడా వేలపుస్తకాలు సేకరించానని ఓ ప్రయివేట్ కాలేజ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన రవి బెట్టస్వామి చెప్పారు.

## కొత్త సీరియల్

చారిత్రాత్మక సీరియల్



# గడప దీపం

అవధానుల విజయ

ఒక అర్చకుడు రాణిని ఆహ్వానించి, పక్కనున్న స్తంభాన్ని తాకాడు. వెంటనే ఆ రాతి నుంచి ఒక మృదువైన శబ్దం వినిపించింది... సప్తస్వరాలలో ఒక నాదం.... మరో స్తంభాన్ని తాకగానే మరొక శబ్దం వినిపించింది. అలా స్తంభాలు ఒకదానితో ఒకటి కలిసి సరిగమలు ఆలపించాయి..

రాణి ఆశ్చర్యంతో చేతులు జోడించి నిలబడింది. “రాళ్లకే సంగీతం పుట్టే కాలం ఇది... అదే కాకతీయ శిల్పకళ మహిమ” అనుకొంది.

★★★★★★★★

## చారిత్రాత్మిక సీరియల్

మండపపు గోడలపై రామాయణ, మహాభారత ఘట్టాలు చెక్కబడ్డాయి. సీతా స్వయంవరం, గీతోపదేశం, అర్జునుని కఠిన వ్రతం అన్నీ రాతిలో ప్రతిబింబించాయి.

ఆ దృశ్యాలు గోడలపై నిలిచిపోయినా, వాటి భావం గాల్లో తేలుతూ రాణి గుండెలో దిగింది.

ప్రాంగణం మధ్యలో పెద్ద నంది విగ్రహం ఉంది. రాతిలో చెక్కిన ఆ నంది అద్భుతమైనది. ఆ నంది కన్నుల్లో జీవం మెరిసినట్లు అనిపించింది.

రాణి దానిని నమస్కరించి గర్భగుడి వైపు సాగింది.

★★★★★★★★

గర్భగుడిలో అడుగు పెట్టగానే రాణి కళ్ళలో కన్నీళ్లు మెరిశాయి. మధ్యలో మహత్తరమైన శివలింగం నిలిచింది. ఆ శిలా రూపంలో పరమశక్తి సాక్షాత్కరించుకున్నట్లు కనిపించింది.

దీపాల వెలుగు శివలింగం మీద ప్రతిఫలిస్తోంది. అర్చకులు మంత్రోచ్చారణ చేస్తూ అభిషేకం చేస్తున్నారు. పంచామృతాల సువాసన, పూల పరిమళం, గంధపు సుగంధం అన్నీ కలసి ఆ గర్భగుడిని ఒక స్వర్గంలా మార్చేశాయి.

రుద్రమదేవి భక్తిగా శివలింగం ముందు వంగి నమస్కరించింది. ఆమె చేతిలో తీసుకొచ్చిన పూలదండను సమర్పించింది.

"ప్రభూ, నా ప్రజల కడుపు ఎప్పటికీ ఖాళీగా ఉండకూడదు. మన గడప దీపం ఎప్పటికీ ఆరిపోకూడదు. నా కత్తి శత్రువులను తరిమిపారేయగలగాలి" అని ఆమె మౌన ప్రార్థన చేసింది.

ఆమె కళ్ళలో మెరిసిన నీటిబిందువులు కేవలం కన్నీళ్లు కాదు, ప్రజల పట్ల కరుణ, రాజ్యం పట్ల ధైర్యం.

గర్భగుడిలో వేదఘోషలు, ఘంటానాదాలు మోగుతూనే ఉన్నాయి. అర్చకులు అభిషేకం ముగించి రుద్రమదేవిని పూజా ఘట్టానికి ఆహ్వానించారు.

రాణి తన చేతులతో తాంబూలం, పుష్పాలు, ఫలాలు సమర్పించింది. నెల్లూరు బియ్యంతో చేసిన చిత్రాన్నం, చిక్కని ఆవు పాలతో చేసిన పాయసం, బూరెలు, బొబ్బట్లు అన్నీ నైవేద్యముగా పెట్టారు.

"ఇది నా రాజ్యం శ్రమ ఫలం. ప్రజల శ్రమ పంట. దీనిని అంగీకరించు పరమేశ్వరా" అని ఆమె మౌనంగా ప్రార్థన చేసింది.

## చారిత్రాత్మిక సీరియల్

ఆమె చేతులు వణికినా, ఆ వణుకు భయంతో కాదు, భక్తి భావంతో.

★★★★★★★★

పూజా ఘట్టం ముగిసిన తర్వాత రాణి దేవాలయం బయటకి వచ్చింది...

ఆ క్షణం కోసం వెయ్యి మంది గుడి బయట ఎదురు చూస్తున్నారు. ప్రజలందరూ ఒకేసారి కేకలు వేశారు: "జయహో రుద్రమదేవి! హరహర మహాదేవ శంభో!

రాణి తన చేతులను ఎత్తి ప్రజలకు నమస్కరించింది. ఆమె చూపు ప్రతి ముఖంపై ఆగింది. ఆ చూపులో ఒకే భావన "మీరు నా ప్రజలు కాదు... నా కుటుంబం."

★★★★★★★★

ప్రాంగణంలోకి పెద్ద పెద్ద పాత్రల్లో శివునికి పెట్టిన ప్రసాదం సిద్ధం చేశారు. రాణి స్వయంగా పళ్లెం పట్టుకుని కొందరికి వడ్డించింది. ముసలివాళ్లు ఆశీర్వదించారు. "దేవుడు నీకు దీర్ఘాయుష్షు ఇవ్వాలి, రాణీ," అని వారు గుండె లోతుల నుండి పలికారు. పిల్లలు పాయసం తింటూ ఆనందంతో కేరింతలు కొట్టారు. మహిళలు చేతులు ముడిచి రాణికి నమస్కరించారు.

ఆ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరికీ ఒక భావన కలిగింది... "ఇది కేవలం రాణి కాదు, రాజ్యమాత."

రాణి మహిళలకు పట్టు వస్త్రాలు, గాజులు బహుమానంగా ఇచ్చింది. వృద్ధులకు ధాన్య బస్తాలు అందజేసింది. పండితులకు దక్షిణ, గౌడలకు విత్తనాలు ఇచ్చింది.

ప్రతి ఒక్కరూ ఆశీర్వాదాలు కురిపించారు.

ఆ రోజు దేవాలయ ప్రాంగణం కేవలం పూజామండపం కాదు, ప్రజల కడుపులు నింపిన అన్నదానం, ప్రజల గుండెలు నింపిన ఆశీర్వాదం..

★★★★★★★★

సూర్యుడు పశ్చిమ గోపురం వెనుక మునిగిపోతున్నాడు. రాణి రథం తిరుగు ప్రయాణానికి సిద్ధమైంది. ప్రజలు మళ్లీ పూలు చల్లారు. శంఖాలు, ఘంటారావాలు మోగాయి.

రథం కదిలినప్పుడు ప్రజల హృదయాలు కూడా ఆ రథంతో పాటు నడిచాయి. వారి గుండెల్లో ఒకే వెలుగు...

"మన రాణి మనకు కేవలం రక్షకురాలు కాదు... ఆమె మన తల్లి, మన ఆశ."

★★★★★★★★

హనుమకొండ యాత్ర ఆ రోజు ఒక పూజ మాత్రమే

## చారిత్రాత్మిక సీరియల్

కాదు. అది ఒక చరిత్ర. రుద్రమదేవి భక్తి, ప్రజల ప్రేమ, దేవాలయ కాంతి l కలసి ఒక యుగగీతంలా మారాయి.

ఆ యాత్రతో రాణి గుండెల్లో ఒక సంకల్పం మరింత గట్టిగా ముద్ర పడింది...

"నా రాజ్యం వెయ్యి స్తంభాల్లా అచంచలంగా నిలవాలి."

★★★★★★★

రాణి రుద్రమదేవి హనుమకొండ వెయ్యి స్తంభాల గుడి సందర్శించడానికి కారణం తెలుసుకొనే ముందు ఆమె పరిపాలన గురించి కొంత తెలుసుకోవాలి.

రుద్రమదేవి పరిపాలించిన ఆ కాలం తెలుగు దేశానికి ఒక సువర్ణయుగం. ఆమె రాజ్యం విస్తీర్ణం తూర్పున గోదావరి, పడమరన తుంగభద్ర వరకు వ్యాపించి, దక్షిణాన కృష్ణానది, ఉత్తరాన సముద్రతీరాలు తాకేది.

ఇంత విస్తారమైన భూభాగం ఒక స్త్రీ శాసనంలో నిశ్చింతగా సాగిందంటే అది చరిత్రలో ఒక అద్భుత ఘట్టం.

వరంగల్ కోట నాలుగు దిక్కులా ఎత్తైన గోడలతో, బలమైన రక్షణ వ్యవస్థతో కట్టబడింది.

ప్రతి గోడపై అద్భుత శిల్పకళ అచ్చెరువొందిస్తుంది. రథయాత్రలు, యోధుల ప్రతిమలు, నర్తకుల రూపాలు గోడలపై శిల్పకారుల చేతుల వ్రేళ్లతో సజీవమయ్యాయి. ప్రవేశ ద్వారం దగ్గర పెద్ద రథచక్ర శిల్పం, అది కేవలం శిల కాదు... రాజ్యం ఎప్పటికీ చలించని బలం అని సూచించే ప్రతీక.

రాజధాని వరంగల్ నుంచి బయటకి వెళ్ళిన రహదారులు విస్తారమైనవి.

రాజవీధుల్లో వ్యాపార బజార్లు నిండా కదలాడేవి.

వజ్రాలు, బంగారు ఆభరణాలు, పత్తి వస్త్రాలు, ఉప్పు, మిరియాలు——ఇవి అన్నీ మార్పిడి అయ్యేవి.

దూర దేశాల వాణిజ్యులు కూడా వరంగల్ బజార్లలో కనబడేవారు.

వీధులపై గుమ్మాల దగ్గర గడపల ముందు ఎప్పుడూ దీపాలు వెలిగేవి.

అది ఒక సంప్రదాయం మాత్రమే కాదు, భద్రతకు ప్రతీక.

★★★★★★★★.

మాసమునకు రెండు రోజులు...

అంటే ప్రతీ దశమి నాడు రుద్రమ దేవి ప్రజా కొలువు

## చారిత్రాత్మిక సీరియల్

నిర్వహిస్తుంది...

ఆ రోజు ఆమె రాజ్యంలోని ప్రజలు ఎవరైనా సరే తమ సమస్యను రాణికి చెప్పుకోవచ్చు.

సమస్య విన్న వెంటనే రాణి అప్పటికప్పుడు కొలువులో సమస్యకు పరిష్కారం చెప్తుంది... తనకు పరిష్కారం తోచని సమస్యలను తన మంత్రులతో చర్చిస్తుంది.

ఆ రోజు కార్తీక బహుళ దశమి...

రుద్రమ దేవి కొలువు తీరి ఉన్న ప్రాంగణం అంతా ప్రజలతో కిటకిటలాడుతోంది...

తమ సమస్యలు చెప్పుకోడానికి వచ్చిన ప్రజలు ఎవ్వరూ కూడా వేచి చూసే సమయంలో ఇబ్బందులు పడకూడదని రాణి ఆజ్ఞ!

రాణి సభా మందిరం వెలుపల మూడు దిక్కులా ప్రజలు వేచి ఉండడానికి వీలుగా మొగసాలలు నిర్మించబడి ఉన్నాయి.

ప్రతీ మొగసాల లోనూ ప్రజలు కూర్చుందికి వీలుగా పొడుగాటి చాపలు పరిచి ఉన్నాయి.

ఎక్కువ సేపు వేచి ఉండేవారు ఆకలికి నీరసించి పోకుండా మగసాలలో ఒక మూల పెద్ద బల్ల మీద రకరకాల ఆహార పదార్థాలు.. పళ్ళు, పానీయాలు ఉన్నాయి... మరో మూల నిలువెత్తు కుండలలో శుభ్రమైన నీరు నింపి ఉంది...

వేచి చూస్తున్న వారు ఒక క్రమంలో రాణి గారి దగ్గరకు వెళ్ళేటట్లు చూడడానికి, తమలో తాము దెబ్బలాడుకోకుండా కాపలా కాయడానికి రక్షకభటులు ఈ చివరి నుండి ఆ చివరకు తిరుగుతున్నారు..

బయట మగసాల లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఉన్నారు..

అందరూ ఒకరితో ఒకరు అతి నెమ్మదైన స్వరంతో మాట్లాడుకుంటున్నప్పటికీ, అక్కడంతా తుమ్మెద ఝూంకారం లాంటి శబ్దం వ్యాపించి ఉంది...

(ఇంకా ఉంది )

కథ



# ప్రేమ గాయం

పులిపాక గాయత్రి

మధ్యాహ్నం మూడు గంటలు అయింది మధు కలవాల్సిన వ్యక్తి లోపల వేరే పనిలో ఉండటంతో అయన కోసం ఎదురు చూస్తూ హాల్లో కూర్చున్నాడు. మెల్లగా అతని గతం కళ్ళ ముందు మెదిలింది తనకి శ్రీవల్లికి పెళ్లి అయ్యి మూడు సంవత్సరాలు కావస్తుంది పెద్దలు కుదిర్చిన పెళ్లి.తనంటే శ్రీవల్లికి చాలా ఇష్టం ఎప్పుడు చాలా ప్రేమగా ఉండేది తనకి ప్రతి విషయంలో సహకరించేది,తన పనులు ఇంటి పనులు అన్ని చేసుకొని జాబ్ కి వెళ్ళేది తన కన్న తండ్రికి ఆరోగ్యం బాలేనప్పుడు తనంతట తనే జాబ్ మానేసి మామగారిని సొంత కొడుకులా చూసింది.అనుకోకుండా తన తండ్రి చనిపోవడంతో ఇంట్లో వల్లి తన తల్లి తను మాత్రమే ఉండే వాళ్ళు తన అక్క చెల్లెలు సంవత్సరానికి ఒక్కసారి వచ్చి రెండు నెలలు ఉండి వెళతారు. వల్లిని తన తల్లి మాటలంటే ఆడపడుచులు వచ్చినప్పుడు ఇంకా టార్చర్ ఎక్కువ అయ్యేది ముగ్గురు ఆడపడుచులు కూడా తనని సాధిస్తూనే ఉండేవాళ్ళు,తనకు చెప్పుకొని బాధపడేది తప్ప ఏనాడు కోపం తెచ్చుకోలేదు కానీ తను ఇంట్లో తన తల్లి అక్క ఇద్దరు చెల్లెలు వల్లి మీద చెప్పే పితురిలు అన్ని విని విసిగిపోయి తనమీద అరుస్తూ ఉండేవాడు. ఒక్కరోజు వల్లి వాళ్ళ అన్నయ్య అమెరికా వెళ్తూ వాళ్ళని చూసి పోదామని వచ్చి తనతో కొన్ని గంటలు గడిపే తిరిగి వెళ్ళిపోయాడు అనుకోకుండా అదే రోజు తన అక్క డైమండ్ నెక్లెస్ మిస్ అవ్వడంతో ఇంట్లో అందరూ వల్లిని అనుమానించారు నక్లెస్ తీసి వాళ్ళ అన్నయ్యకి ఇచ్చి పంపించిందని సగం వాళ్ళు అన్నయ్య దొంగతనం చేసాడని సగం గొడవ పెద్దదయింది వల్లి “తనే తప్పు చేయలేదు” అని చెప్పినా తన అక్కలు, అమ్మ ఒంటి కాలు మీద లేవడంతో వాళ్ల మాటలు నమ్మి తను కూడా ఆమెను అవమానించాడు డైమండ్ నెక్లెస్ తీసుకురాకపోతే ఊరుకోను అని చెప్పి వల్లిని తిట్టాడు నక్లెస్ తీసుకువచ్చేదాకా ఇంట్లోకి రావద్దని తన ఆడపడుచులు ఇంట్లోంచి వల్లిని గెంటేశారు తనకి మనసులో ఏదో ఒక మూల వల్లి మీద నమ్మకం ఉన్న వీళ్ళ మాటలకి తను కూడా బలైపోయాడు తనని



కథ

అవమానించడు వల్లి "నేను అలా చేయలేదు నేను మీ భార్యని ఈ ఇంట్లోంచి వెళ్ళను" అని ఎదురు తిరగటంతో కోపంతో "నీకు నాకు భార్య భర్తల బంధం తెగిపోయింది నువ్వు నా భార్యవి కానే కాదు ఇప్పుడు" అని సీరియస్ అయ్యి వల్లిని 'ఇంట్లోంచి గెంటేశాడు'దాంతో వల్లి మాట మాట్లాడకుండా వెళ్ళిపోయింది ఇది జరిగిన రెండు రోజుల్లోనే ఇంట్లోనే ఒకచోట డైమండ్ నెక్లెస్ దొరికింది ఆ విషయాన్ని దాచటానికి ప్రయత్నించి తన అక్కవాళ్ళు దొరికిపోయారు దాంతో అనవసరంగా వల్లి మీద కోపం తెచ్చుకున్నందుకు బాధగా ఉన్నా తన తల్లి తన అక్క చెల్లెలు చెప్పిన మాటలు విని తన బుర్ర కూడా కలుషితం అయిపోయింది అందుకే వల్లిని వెనక్కి తీసుకురావాలని ఆలోచన వచ్చిన ఎక్కడికి పోతుందిరా దాని కాపురం కోసం చచ్చినట్టు అదే వస్తుంది అని అమ్మ చెప్పటంతో తను నిర్లక్ష్యంగా ఊరుకున్నాడు నిజమే వల్లికి తనంటే పిచ్చి ప్రేమ తను ఎన్ని తిట్టినా కోపంలో ఏమన్నా అన్నా మల్లికాసేపటికి తనే ప్రేమగా మాట్లాడేది అందుకే తను తిరిగి వస్తుందన్న భ్రమలోనే బ్రతికాడు కానీ తను తిరిగి రాలేదు ఫోన్ చేయలేదు చేస్తే తీయలేదు మెసేజ్ కూడా లేదు ఇంట్లో వాళ్లకి ఫోన్ చేసినా స్పందన లేదు ఏమి చేయాలో తనకు అర్థం కాలేదు చివరికి శ్రీవల్లి ఒక చిన్న ఉద్యోగంలో చేరిందని తెలుసుకొని డైమండ్ నెక్లెస్ దొరికిందని తెలిసిన వారి ద్వారా కబురు పంపి వల్లిని ఇంటికి రమ్మని ఇన్ డైరెక్ట్ గా రాయబారం పంపింన వల్లి స్పందించలేదు దాంతో తనే 15 రోజులకి స్వయంగా వల్లి దగ్గరికి వెళ్ళాడు ఎందుకంటే తన అక్కచెల్లెలు తల్లి అనారోగ్యంతో ఉన్న సరిగా పట్టించుకోకపోవడం ఇంట్లో చికాకులు వంట చేయకపోవడం ఒక పూట చేస్తే ఒక పూట బయట నుంచి తెచ్చుకోవటం డబ్బులు ఖర్చులు అన్నీ చూసి తనకి ఇంకా మనశ్శాంతి కరువైంది అందుకే లేడీస్ హాస్టల్ కి వెళ్ళి వల్లిని కలిసి ఇంటికి తీసుకెళ్దాం అనుకున్నాడు వల్లిని చూసిన తర్వాత ఎలా ఉన్నావ్?ఇక్కడ ఏం చేస్తున్నావ్? అని ప్రేమగా అడగడానికి ప్రయత్నించాడు అతను,

మీరెందుకు వచ్చారు సూటిగా అడిగింది తను ఇక్కడ ఏం చేస్తున్నావ్ సమాధానం చెప్పకుండా మళ్ళీ అడిగాడు. మీకు నాతో ఏం పని ఎందుకు వచ్చారు సీరియస్ గానే అంది తను నెక్లెస్ దొరికింది నువ్వు ఇంకా ఇంటికి రావచ్చు సాధగా చెప్పేసాడు అతను అది నాకెందుకు చెప్తున్నారు? నువ్వు ఇంకా ఇంటికి రావచ్చు కదా అందుకని అన్నడు.

దేనికి?

అదేంటి నువ్వు నా పెళ్ళానివి అలా అంటావేంటి మనసుతో వేస్తే అది బంధమవుతుంది తప్ప తాడుకి విలువ ఉంటుంది అనుకోవడం మీ పిచ్చితనం మీరు నన్ను వెళ్ళిపోమనడం దొంగతనం చేసానని నమ్మడం అన్నీ నాకు గుర్తున్నాయి కాబట్టి నేను ఆ ఇంటికి రాను అనట్లేదు మీరు నాతో బంధం మనస్ఫూర్తిగా తెంచుకున్నప్పుడే బయటికి వచ్చాను తెగేసి చెప్పింది వల్లి.మొగుడు పెళ్ళాం అన్నక గొడవలు రావా కఠినంగా అన్నాడు అతను ఇక్కడ మొగుడు పెళ్ళాలు ఎవరు లేరు ఆ బంధం తెగిపోయింది సూటిగా చెప్పింది తను. అంటే నేను మొగుడ్ని కాదా సీరియస్గా అన్నాడు.కాదని మీరన్న మాటే నేను అనలేదు,అది ఏదో కోపంలో అన్నాను అంతమాత్రానికే అయిపోతుంద పద ఇంటికి అన్నాడు,మీరన్న మాటకి నా మనస్సులో బంధం తెగిపోయింది సూటిగా చెప్పింది వల్లి నిచ్చేస్తుడై చూస్తుండిపోయాడు మధు అందుకె మీరు నా మీద ఆశ పెట్టుకోవద్దు నేను మీతో రాను మీ జీవితంలో ఉండాలని,మీ భార్యగా బతకాలని,మీ ఇంటి కోడలుగా ఇంటి విషయాలు చక్క పెట్టాలని నాకు కోరిక కానీ ఆలోచన కానీ ఏవి లేవు అందుకనే ఇంకోసారి నన్ను కలవటానికి రాకండి మీకు దండం పెడతాను సీరియస్ గా చెప్పి లోపలికి వెళ్ళిపోయింది శ్రీవల్లి.

అ ఆలోచనలతో ఇంటికి వచ్చాడు మధు అక్క అమ్మ శ్రీవల్లి లేకపోవడంతో పనులు చేసిన భారంతో చికాకు మీద ఉన్నారు

కథ

వల్లి రానన్న విషయం తెలుసుకొని ఎంత పొగరు దానికి పోతేపోని నేను ఇక్కడ నీకు రెండో పెళ్లి చేస్తాను అని మళ్ళీ మొదలుపెట్టారు దాంతో మధు వద్దని చెప్పిన వినకుండా సంబంధాలు చూసి అమ్మాయిలని కలిశారు కానీ వీళ్ళ గురించి తెలిసి ఏ ఆడపిల్ల పెళ్లి చేసుకుంటానికి ముందుకు రాలేదు అందుకే ఇంట్లో ప్రశాంతత లేకపోవడం అక్కచెల్లెలు ఒక పూట చేస్తే మూడు పూటలు బయటనుంచి తెప్పించుకొని తినడం అమ్మకి ఆరోగ్యం బాగా లేకున్నా పట్టించుకోకపోవడం అలాగే పనులు చేయడానికి వంతులు పోవడం గొడవలు పడడం తట్టుకోలేక ఎవరిదారిన వారు వెళ్ళిపోయారు వీళ్లు చేసిన గొడవ అందరికీ తెలియటంతో మధు కాలనీ కాళీ చేసి వేరే చోటికి వచ్చి కాపురం ఉంటున్నాడు తల్లి ఆరోగ్యం కూడా బాగా పాడైంది అక్కవాళ్ళని కొన్ని రోజులు చూసుకోమంటే కుదరదు అని చెప్పారు తను ఒక్కడే ఇంటిని,ఆఫీస్ని,తల్లి హాస్పిటల్ నీ,హ్యాండిల్ చేయలేక ఇబ్బంది పడుతున్నాడు,ఉద్యోగాన్ని కి కూడా సెలవులు ఎక్కువ అవ్వటంతో జీతం కూడా సరిగ్గా రావట్లా ఆర్థికంగా చితికి పోతున్నాడు. శ్రీవల్లి ఉంటే ఇవ్వని జరగనిచ్చేది కాదు కేవలం ఆఫీస్ పని మాత్రమే తను పట్టించుకునేవాడు ఇంట్లోని విషయాలని,బయట ఆఫీస్ని తను ఒక్కతే సమర్థించుకునేది అందుకే ఈరోజు తను వల్లిని ఎలాగైనా వెనక్కి తీసుకురావాలి అని అనుకున్నాడు కానీ ఎలా వల్లి ఎలా చెప్పినా వినట్లా కాసెపటి ఆలోచన తర్వాత మధుకి ఒక చక్కని ఆలోచన వచ్చింది వెంటనే బైక్ మీద ఉమామహేశ్వరరావు గారి ఇంటికి వెళ్ళాడు ఉమామహేశ్వరరావు గారె వల్లికి మధుకి పెళ్లి చేసింది ఆయన స్కూల్లో టీచర్గా చేసేటప్పుడు శ్రీవల్లి ఆయన  ఫేవరెట్ స్టూడెంట్ తను కూడా వాళ్ళ అబ్బాయి ఆఫీస్ లోనే పనిచేస్తున్నాడు,ఆయన అంత పెద్ద మనిషి అయినా హుందాగా సింపుల్ గానె ఉంటాడు వల్లి మీద అభిమానం ఇప్పటికీ ఉంది అందుకే ఆయనే దగ్గరుండి పెళ్లి చేసాడు అందుకే ఆయన చెప్తే వల్లి వింటుందని ఇప్పుడు ఆయనని కలవడానికి వచ్చాడు ఆలోచన నుండి తీరుకునే లోపే ఉమామహేశ్వర రావు గారు వచ్చారు'భార్యని వదిలించుకున్న తర్వాత జీవితాం చాలా బ్రహ్మాండంగా ఉన్నట్టుంది' చాలా సంతోషంగా కనిపిస్తున్నావు అన్నారు ఆయన అంతరార్థం అర్థమై మౌనంగా తల దించుకున్నాడు మధు.

మీరే ఎలా అన్నా శ్రీవల్లి వెనక్కి తీసుకురావాలి తనకి నచ్చ చెప్పండి అన్నాడు మధు.అంటే ఇంకోసారి దాని గొంతు కొయమంటావ? ఉన్నప్పుడు హ్యాపీగా చూసుకోలేదు కానీ ఇప్పుడు ఎందుకు? పైగా మన మగవాళ్ళకి ఆడవాళ్ళకి మనసు ఉంటుంది అది ముక్కలయితే వాళ్ళు మాట వినరు అనే ఆలోచన ఉండదు మగవాళ్ళకి అహం అనే జబ్బు అడ్డం వస్తుంది అందుకే ఆడవాళ్ళ మనసు విరిగిన బాధపడుతున్న వాళ్లకి పట్టింపు ఉండదు,నాకు తెలిసి శ్రీవల్లి మంచి పని చేసింది ఇదే విషయమై నువ్వు వచ్చినట్లయితే నన్ను కలవడం అనవసరం అని బయలుదేరాడు ఆయన.

లేదు సార్ 'నా తప్పు తెలుసుకున్నాను' మీరే ఏదో ఒకటి చేయండి అడిగాడు.

ఏం చేయమంటావ్? నువ్వు తన నమ్మకం మీద ప్రేమ మీద ఇంకా తను జీవితం మీద దెబ్బ కొట్టావు తను క్షమిస్తుందని ఎలా అనుకుంటున్నావ్,అయినా నీకు ప్రేమకి, నమ్మకానికి, విలువ కి తేడా తెలియదు నీలాంటోడికి పెళ్ళాం గా ఉండడం కన్నా ఒంటరిగా ఉండడమే మంచిది అదే నా అభిప్రాయం అన్నాడు కోపంగా

సార్ అలా అంటారు ఏంటి!

అవును సమస్య నువ్వు ఒక్క మాట అన్నందుకే కాదు తను తప్పు చేయలేదని నువ్వు నమ్మి ఉంటే కనీసం చేసిందో చేయలేదు విచారణ చేసి ఉంటే లేదు కనీసం తన విషయంలో జాలిపడి ఉంటే తన గురించి ఆలోచించి ఉంటే తన కోసం నిలబడి ఉంటే నువ్వు నిప్పులపై నడిపించినా నీతో ఉండేది.

కథ

నీ తల్లి,నీ అక్క నీ చెల్లెలు అన్నా మాటలకి వెళ్లిపోలేదు నువ్వు అన్న మాటకి నువ్వు బంధాన్ని తెంపేసరికి వెళ్లిపోయింది. అందుకే నువ్వు వేరే మనిషినీ పెళ్లి చేసుకొని తనని అయినా హ్యాపీగా చూసుకో చెప్పాడాయన. ఒక్కసారి గతమంతా కళ్ళ ముందు తిరిగింది అంటే నాది తప్పు అంటార నీ చెల్లి తన స్థానంలో నీ స్థానంలో నీ బావ ఉంటే పరిస్థితి ఏంటి? ఒకసారి ఊహించుకో,

మౌనంగా ఉన్నాడు సమాధానం లేదు సరే వదిలేయ్ మీ అమ్మకే ఈ పరిస్థితి మీ నాన్న మూలంగా వచ్చి ఉంటే కొడుకు గా నువ్వు ఏం చేసే వాడివి

మూడో ప్రశ్న నీ స్థానంలో వల్లి తన స్థానంలో నువ్వు ఉండి ఉంటే ఆ రోజు జరిగిన గొడవలో వల్లి నిన్ను అలాగే వదిలేసి ఉండేదా?

మదు దగ్గర సమాధానం లేదు,ఊహించుకొని ఏం జరిగిందో నాకు చెప్పు అన్నారు వెంటనే ఆయన కాళ్ళ మీద పడ్డాడు''క్షమించండి సార్ తప్పైపోయింది నిజం తెలుసుకోలేకపోయాను నేను తనని బాధ పెట్టినందుకు సిగ్గు పడుతున్నాను నన్ను క్షమించండి తన కాళ్ళ మీద పడమన్నా పడతాను వల్లి కావాలి తనని పెట్టిన బాధలకి క్షమాపణ కోరుకోవాలి దానికి మీరే ఏదో ఒకటి చేయండి అని ఏడుస్తూ చెప్పాడు.దానితో ఉమామహేశ్వరరావు గారి కోపం తగ్గి శాంతించారు. మధుని కూర్చోబెట్టి తన ఎదురు కుర్చీలో కూర్చుని చూడు మధు తన మనసు విరిగిపోయింది మనసుకైనా గాయానికి మందు లేదు నువ్వు చూపించే ప్రేమె ఆ గాయానికి ముందు తనకోసం నువ్వున్నావన్నా నమ్మకం,నువ్వుంటే చాలు అన్న ధైర్యం,నీతో కలిసి ఉండాలనె కోరిక కల్పించు చాలు తనే ఆటోమేటిక్గా నీ జీవితంలోకి వస్తుంది అని చెప్పారు ఆయన.

ఏం చేయమంటారు,

నువ్వు చేసిన గాయానికి తను ఎంత కఠినంగా ప్రవర్తించిన నువ్వు తనని ప్రేమించు,అన్నిటికంటే ప్రేమే గొప్ప మందు అందుకే నువ్వు అలా ఉండు ఇప్పుడే తన మనసు మారకపోవచ్చు కానీ నీ ప్రేమ,నీ ఓర్పు నువ్వు తనని కావాలనుకుంటుంది నిజమైతే అవే తనని మళ్లీ నీ దగ్గరికి తీసుకొచ్చేలా చేస్తాయి గుడ్ లక్ అని చెప్పి ఒక పుస్తకం ఇచ్చి భుజం తట్టి లోపలికి వెళ్లిపోయారాయన.మధు ఆ పుస్తకం చదివాడు అప్పుడు అతనికి తన మార్గం తెలిసింది.

వెంటనే బయలుదేరి శ్రీవల్లి హాస్టల్ కి వెళ్ళాడు కానీ అక్కడ శ్రీవల్లి అప్పటికే ఖాళీ చేసి వెళ్ళిపోయింది అని తెలిసి తనకోసం వెతకటం ఆరంభించాడు.తన ఫ్రెండ్స్,పేరెంట్స్ ఎవరూ డీటెయిల్స్ ఇవ్వలేదు

ఇలా రెండు నెలలు గడిచాయి. ఒకరోజు మధు ఆఫీస్ నుంచి వస్తుంటే సందులోఎవరో కొత్తగా చేరినట్టు కనిపించింది కానీ పట్టించుకోకుండా వెళ్ళిపోతున్న మధుకి అక్కడ వల్లి ఇంట్లోకి సామాన్లు సర్దిస్తుండడం చూసి బండి ఆపి పరుగు పరుగున వల్లి దగ్గరికి వెళ్ళాడు 'మధుని చూస్తూనే శ్రీవల్లి కోపంగా లోపలికి వెళ్ళిపోయింది. నువ్వేంటి ఇక్కడ అన్నాడు,మీరు ఎందుకు వచ్చారు?ఇక్కడ కూడా ప్రశాంతంగా బ్రతకనివ్వరా దయచేసి వెళ్ళిపోండి కోపంగా అంది. మేము పాత ఇల్లు ఖాళీ చేసేసాను ఈ సందులోనే ఎదురు లైను లో అద్దెకు ఉంటున్నాం చెప్పాడు తను,మీరున్నారని తెలియదు తెలిస్తే వచ్చుండే దాన్ని కాదు అనవసరంగా సంవత్సరం అగ్రిమెంట్ రాశాను కానీ ఖచ్చితంగా ఈలోపే ఖాళీ చేసి వెళ్ళిపోతాను కోపంగా అంది శ్రీవల్లి.ఆ మాటకి మధు బాధపడ్డాడు కానీ శ్రీవల్లి నీ చూసిన సంతోషం అతనిలో ఆ బాధనితుడిచేసింది,ఆ సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్ళాడు.ఆ మరునాడు నుంచి మొదలు ఏదో ఒక పని పెట్టుకొని వల్లి దగ్గరికి వెళ్లడం మొదలు పెట్టాడు,పొద్దున్నే పాల ప్యాకెట్ ఇవ్వడం కూరగాయలు తీసుకెళ్లడం వల్లి ఎంత అవసరం లేదు అన్నా నీకు ఏరియా కొత్త కదా అందుకనే అని చెప్పి వెళ్ళిపోతున్నాడు.రోజు

పొద్దున ఒకసారి సాయంత్రం ఒకసారి ఏదో వంకతో వల్లి ఇంటికి వెళ్లి క్షేమ సమాచారం చూస్తూనే ఉన్నాడు ఇలా రెండు నెలలు గడిచిన తర్వాత అతనితో విసిగిపోయిన వల్లి అసలు మీకేం కావాలి ఎందుకిలా వద్దన్నా మాటిమాటికి వస్తున్నారు అని అడిగింది.దానికి అతను నేను నీతో చాలా తప్పుగా ప్రవర్తించాను అందుకు బాధపడుతున్నాను నువ్వు నన్ను క్షమిస్తే అంతే చాలు అని అన్నాడు కానీ శ్రీవల్లి అది కుదరదు! నేను మీతో కలవను అని చెప్పింది,కానీ అతను నువ్వు నాతో ఉండకపోయినా పర్వాలేదు నువ్వు నన్ను క్షమించు చాలు అన్నాడు ఇక నుంచి మనిద్దరం భార్యాభర్తలుగా కాదు కనీసం స్నేహితుల అయినా ఉండొచ్చు కదా నీ క్షేమం కోరుకునేటట్టు అయినా ఉండొచ్చు కదా లేదు కనీసం తెలిసిన వాళ్లకు లాగా ఉండొచ్చు కదా నీ మనసు ఎంతో బాధ పెట్టాను ఎంతో ఇబ్బంది పెట్టను నువ్వు నన్ను క్షమించావన్నా చిన్న మాట చెప్పు చాలు ప్రశాంతంగా ఉంటాను ఇకమీదట ఏ రకంగానో ఇబ్బంది పెట్టను గతం గురించి అస్సలు మాట్లాడను కేవలం స్నేహితులా ఉందాం అని అన్నాడు, శ్రీవల్లి ఏం మాట్లాడకుండా మౌనంగా లోపలికి వెళ్ళిపోయింది. మర్నాడు నుంచి నుంచి అతను ఇస్తున్నా పాల ప్యాకెట్ తీసుకోవడం ఇలా వారం పది రోజులకి మెల్లగా అతని లోపల రమ్మనడం సాయంత్రం అతను వచ్చినప్పుడు తనతో పాటు అతనికి కూడా టీ ఇవ్వడం చేస్తుంది.వాళ్ళిద్దరూ మధ్య మెల్లగా మళ్ళీ స్నేహం చిగురించింది.శ్రీవల్లిని మంగళవారం గుడికి తీసుకెళ్లడం తను ఆఫీస్ నుంచి వచ్చేసరికి లేట్ అవుతుంది అంటే బయట నుంచి కర్రీ తీసుకొచ్చి ఇవ్వటం ఇది చూసి ఆ సందులోని వాళ్లంతా గుసగుసలాడుకోవడం మొదలుపెట్టరు.ఒకరోజు ఇంటికి వెళ్లీ శ్రీవల్లిని అందరూ కలిసి నిలదీశారు తను బాధపడింది,అది చూసిన మధు వాళ్లందరి ముందే వల్లికి నాకు ఇంతకు ముందు పెళ్లి అయింది కానీ నా తప్పిదం వల్ల మా బంధం బీటలు వారింది నేను నా తప్పుని తెలుసుకున్నాను,అందుకే ఇప్పుడు మేము స్నేహంగా ఉన్నాం మా మధ్య ఎలాంటి అనుచిత సంబంధాలు లేవు నా గురించి కానీ తన గురించి కానీ తప్పుగా మాట్లాడొద్దు అని సీరియస్ గా చెప్పేసాడు.దాంతో అందరి నోర్లు మూతపడ్డాయి మళ్లీ ఏం మాట్లాడకుండా వెళ్లిపోయారు,వల్లి చూస్తుండి పోయింది.ఒకరోజు ఇంటికి వచ్చి పని చేసుకుంటున్నా వల్లికి కాలింగ్ బెల్ రింగ్ అవడంతో వెళ్లి తలుపు తీసింది ఎదురుగా ఉన్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయింది,ఎందుకంటే వచ్చింది శ్రీవల్లి అత్తగారు ఆవిడ శ్రీవల్లి మీద కోపంగా ఉంది శ్రీవల్లిని చూడంగానే ఏమే నా కొడుకుని ఇలా కూడా ప్రశాంతంగా బ్రతకనీయవా మా ఇంట్లో ఎన్నో కష్టాలు అన్ని నీవల్లే నిన్ను ఏం చేసినా పాపం లేదు అని అరుస్తూ ఉంది,దాంతో వల్లి చిన్నగా మాట్లాడండి అంది.అయినా ఆవిడ వినకుండా ఎందుకని నాటకాలు నోరు మూసుకొని వచ్చి కాపురం చేయక నా కొడుకుని నన్ను హింస పెడుతున్నావు నీకు నా కొడుకు కాకుండా ఇంకెవరైనా దొరుకుతారా ఏంటి మర్యాదగా వచ్చి వాడితో కాపురం చేయి ఇప్పటిదాకా నువ్వు చేసిన తప్పులన్నీ వదిలేస్తాను లేదంటే నా సంగతి నీకు తెలుసుగా సీరియస్ అయ్యిందా ఆవిడ. దాంతో వల్లి మీరేం మాట్లాడుతున్నారు,నేను నోరు తెరిచాను అంటే  బాగోదు నన్ను ఎన్ని చిత్రహింసలు పెట్టారు మీరు మీ కూతుళ్లు కలిసి సంతోషించండి ఇంకా కోర్టుకి ఎక్కి మీ మీద గృహం హింస చట్టం కింద కేసు పెట్టి బొక్కలో వేయించకుండా మీ అబ్బాయి మొహం చూసి వదిలేసాను.మీ అబ్బాయి నాతో సంబంధం తెంచుకున్న కొంచెం అభిమానంతో మిమ్మల్ని వదిలేసాను లేదంటే నేనేంటో చూపించేదాన్ని ఇప్పుడు ఈ విధంగా మాట్లాడి మర్యాద పోగొట్టుకోకండి ఎందుకంటే ఇప్పుడు నేను మీ కోడలిని కాదు నేను కేసు పెట్టాను అంటే విడాకులు,భరణం తో పాటు మిమ్మల్ని తీసుకెళ్లి జైల్లో పెడతారు ఆ విషయం గుర్తు

పెట్టుకొని నాతో మర్యాదగా మాట్లాడండి,ఇంతకాలం అంటే మీరు అత్తగారు నేను కోడల్ని కాబట్టి భరించాను ఇప్పుడు భరించాల్సిన అవసరం నాకు లేదు మర్యాదగా వచ్చిన దారిన వెళ్తే మీకే మంచిది సీరియస్ గా చెప్పింది తను.

శ్రీవల్లిని ఆవిడ అల చూడటం మొదటిసారి పెళ్లయిన దగ్గర నుంచి ఎన్ని కష్టాలు పెట్టినా,తను తన కూతుర్లు ఎన్ని మాటలు అన్నా, లేనిపోని మాటలు చెప్పి కొడుకుతో ఎన్నిసార్లు తిట్టించిన,శ్రీవల్లి ఏనాడు నోరు జారలేదు,అంతకన్నా పెద్ద గొడవలు జరిగిన అప్పుడు కూడా మాట్లాడలేదు. కానీ తన కొడుకు అన్న చిన్న మాటకి ఇంత కోపం ఎందుకు? రెండు రోజులు పుట్టింట్లో ఉండి వస్తుందిలే అనుకుంది ఎందుకంటే తన కోడలికి కొడుకు అంటే పిచ్చి ప్రేమ ఆ విషయం అందరికీ తెలుసు,వాడు లేకుండా బతకలేదని తెలుసు అందుకే తన కాపురం కోసం మౌనంగా ఉండేది చివరికి ఈ రోజు శివంగిలా తనమీద విరుచుకుపడిన వల్లిని చూసి ఒక్క నిమిషం ఆవిడకి భయమేసింది అందుకే మాట మాట్లాడకుండా బయటకి వచ్చేసింది.

ఎందుకో వంట చేస్తున్నా,ఓపిక లేకపోయినా,కొడుకు వంట చేసుకుంటున్నా, కూతుళ్లొచ్చి చూడకపోయినా అది ఇంట్లో ఉంటే బావుండు అనిపించింది ఇలా అరిస్తే అయిన వస్తుందనుకుంటే రాదని తెలిసింది' తన ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉంటుంది ఏదో ఒక పూట తిని ఒక పూట చేసి ఇంకా పూట తెచ్చుకుంటూ కష్టాలు పడుతున్నారు కొడుకు కి ఎవరు పిల్లనివ్వట్లేదు వీళ్ళ గురించి అందరికీ తెలిసిపోయింది అందుకనే ఎవరు ముందుకు రావడం లేదు అందుకే ఇది ఎలాగో తన కొడుకుకంటే చచ్చిపోతుంది కాబట్టి వచ్చి గట్టిగా మాట్లాడితే ఇంక మారు మాట్లాడలేక వచ్చి కాపురం చేస్తుందనుకుంది కానీ రాలేదు రాత్రికి మధు వచ్చాక జరిగింది చెప్పింది అతని తల్లి.వెంటనే శ్రీవల్లి దగ్గరికి వెళ్లి అడిగాడు ఏం లేదు మీరు స్నేహం అన్నారని మీతో మాట్లాడుతున్నాను ఇంకోసారి రిపీట్ కాకుండా చూసుకోండి అంది శ్రీవల్లి,జరిగిందానికి శ్రీవల్లికి క్షమాపణ చెప్పి ఇంటికెళ్ళిపోయాడు మధు.

శ్రీవల్లిని హింసలు పెట్టి ఇంటి నుంచి గెంటేసేదాకా తీసుకొచ్చారు ఈ రోజు తన కాళ్లు పట్టుకుందాము అన్నా వినట్లేదు తనని మనం ఏనాడు ప్రేమగా కూడా చూడలేదు పెళ్ళాంగా కూడా చూడలేదు కనీసం మనిషి లాగా చూడలేదు పనిమనిషి లాగా చూశారు మీరు అన్నాడు కోపంగా ఆవిడ కూడా మారు మాట్లాడలేదు నీ కన్నాకూతుర్ని ఇంత ఘోరంగా కాకపోయినా ఇందులో పదవ శాతం వాళ్ళ అత్తగారు చూసిన ఊరుకునే దానివేనా అమ్మ! అక్క,చెల్లెలు కి నువ్వు నీ బంగారం ఇచ్చావు,కట్నాలు ఇచ్చాము,ఏమిచ్చిన వాళ్ళు మన కష్టాల్లో తోడు ఉండట్లేదు సాయం చేయట్లేదు,కనీసం నీకు ఇలా ఉందని తెలిసి రాలేదు అన్ని నేనే చూసుకోవాలి పైగా అస్తమానం మేము ఎందుకు వచ్చి చూసుకుంటాము అంటున్నారు,అయినా వాళ్ళ అంటే పడి చచ్చిపోతావ్ తను ఏనాడు నిన్ను ఒక్క మాట కూడా అనదు కానీ తను మీద ఎప్పుడు నిప్పులు చెరుగుతూ ఉంటావు దేనికి అమ్మ! నిజంగా కడుపులో నుంచి వచ్చిన వాళ్ళని కాకుండా ఆడవాళ్లు మిగతా వాళ్లని కొడుకు కూతురుగా యాక్సెప్ట్ చేయలేరా ఇంటికి వచ్చినా ఆడపిల్ల ఆ అమ్మాయి తన వాళ్ళందరినీ వదిలి జీవితాంతం నాతో కష్టసుఖాలలో,సుఖదుఃఖాల్లో అన్నిట్లో సమానంగా ఉంటానని చెప్పి అన్నిట్లో నాకన్నా ఎక్కువగా ఉంది కానీ మనమేం చేసాం.... ఛి అంటుంటే అతని కళ్ళలో నీళ్లు చంపల మీదకి జారాయి వేరే ఏ అమ్మాయిని కోడలుగా తెచ్చుకున్న కొంతకాలంలో నువ్వు మళ్ళీ నీ బుద్ధి చూపిస్తావు అవసరమా అమ్మ కోడల్ని మనిషిలాగా కోడల్లాగా ప్రేమగా చూడగలిగితేనే కొడుకులకు పెళ్లిళ్లు చేయండి లేకపోతే పెళ్లిళ్లు వద్దు ఏమీ వద్దు కొడుకులని ఇంట్లోనే ఉంచండి. ఇంటికి అమ్మాయి మొగుడు చేయి

కథ

పట్టుకుని వస్తుంది అలా కాదని నువ్వు పెళ్లి చేసుకున్నది నా కొడుకుని అయినా సపరియాలు నాకే చేయాలని మొగుడు కాదు మనమే ముఖ్యం అనకూడదు ముందు భార్యాభర్త కలిసి ఉండాలి వాళ్లతో పాటు అమ్మానాన్న కలిసి ఉండాలి అంతేకానీ మొగుణ్ణి పట్టించుకోకుండా ఇంటికి పనిమనిషి లాగా చాకిరీ చేయాలి అని అనకూడదు ఇంటికి వచ్చిన ఆడపిల్ల మొగుడు అత్త మామలతో పాటు సంతోషంగా ఉండాలి అంతేకానీ మొగుడితో మాత్రమే కూడా కాదు ఆ విషయం గుర్తు పెట్టుకో' అని లోపలికి వెళ్తూ వల్లిని ఎన్ని హింసలు పెట్టిన అన్ని నవ్వుతూ భరించింది కానీ నీ మాటలు నమ్మి నేను తనతో బంధం లేదన్నాను ఆ మాట నా జీవితాన్ని నాశనం చేసింది” తను నన్ను వదిలి వెళ్ళిపోయింది. కనీసం ఇప్పుడైనా తనని సుఖంగా బతకని ఇంకొక్కసారి తనతో మాట్లాడావు అని బాధ పెట్టావని తెలిస్తే నిజంగా ఊరుకోను,అని కోపంగా తన అమ్మకి చెప్పిగదిలోకి వెళ్లిపోయాడు మధు,ఇదంతా బయట నుంచి విన్న వల్లి కన్నీళ్ళతో వెనుదిరిగింది. అప్పటినుంచి వల్లి మధుని నవ్వుతూ పలకరించడం ఇద్దరుఎప్పుడైనా లేట్ అయితే కలిసి ఆఫీస్ కి,అప్పుడప్పుడు షాపింగ్ కి సినిమాకి వెళ్లడం,డిన్నర్ కి వెళ్లడం వల్లికి ఏ అవసరమైన మధు దగ్గర ఉండి చూసుకునేవాడు వల్లి కూడా మధుకి లేట్ అయిన రోజు తనే కూర చేసి బాక్స్ లో సర్ది అతనికి ఇచ్చేది ఇలా మూడు నెలలు గడిచిపోయాయి ఒక్కరోజు వల్లి మీరు రేపటి నుంచి మా ఇంటికి రాకండి అని అంది దేనికి అన్న మధు తో ఊరి నుంచి మా అమ్మ నాన్న వస్తున్నారు నాతో కొన్ని రోజులు ఉండటానికి వాళ్లు మిమ్మల్ని చూస్తే ఏమన్నా అంటే మీరు బాధపడతారు అందుకని వద్దు రాకండి అని చెప్పింది.కానీ మర్నాడు సాయంత్రం ఫ్రూట్స్ ఇంకా ఇంట్లోకి కావలసిన కొన్ని సామాన్లతో సాయంత్రం వల్లి ఇంట్లో ప్రత్యక్షమయ్యాడు మధు అతని చూస్తూనే కోపంతో విసవిసా వంట గదిలోకి వెళ్ళిపోయింది శ్రీవల్లి వాళ్ళ అమ్మ. అతని చూసి షాక్ అయింది శ్రీవల్లి,ఇంతలో వల్లి వాళ్ళ నాన్న అతన్ని చూస్తూనే ఎందుకు వచ్చావు ఇక్కడికి?అని అడిగాడు. బాగున్నారా మీ ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగాడు మధు నా గురించి నీకెందుకు నువ్వు ఎందుకు వచ్చావో చెప్పు మర్యాదగా  అన్నాడయన,మీరు వచ్చారని తెలిసింది చూసి పోదామని వచ్చాను చెప్పాడు. మా గురించి నీకు అనవసరం నా కూతురుతో నీకేం పని అని.

నేను మీ కూతురు మంచి స్నేహితులం,పెళ్ళాంగా పనికిరానిది స్నేహితురాలిగా ఎలా పనికొచ్చింది పెళ్ళాం అంటే చేదు స్నేహాలు అంటే ముద్దు! నా కూతురికి ఎలాంటి స్నేహాలు వద్దు ఇప్పుడు నీకు ఇంకా ఏదో అనబోయి ఆపేసాడు.మధు మాట్లాడకుండా మౌనంగా తలదించుకున్నాడు వల్లి వద్దని ఆపుతున్న వల్లి వాళ్ళ అమ్మ వచ్చి వదిలేయమంటున్న ఇంకొకసారి నా కూతురుతో కనిపించిన ఇంట్లోకి వచ్చిన మర్యాదగా ఉండదు నీకు ఇచ్చి పెళ్లి చేసి దాని గొంతు కోశాను ఇంకోసారి దాని జీవితం నాశనం అయిపోతుంటే మాత్రం చూస్తూ ఊరుకోను వెళ్ళు బయటకి అని అన్నారు కోపంగా. మధు మాట్లాడకుండా మౌనంగా ఇంట్లో నుంచి బయటకు వచ్చేసాడు వెనకాలే పరిగెత్తుకుంటూ వచ్చింది శ్రీవల్లి,నేను మీకు చెప్పాను కదా రావద్దని ఎందుకు వచ్చారు మా నాన్న మిమ్మల్ని అన్నందుకు సారీ అంది బాధగా.

సారీ దేనికి సంతోషపడాలి ఇంకా మీ నాన్నగారు కొట్టి పోలీసులకు అప్పజెప్పాల్సిన వాళ్లు ప్రేమగా పెంచుకున్న కూతుర్ని ఎవరో ముక్కు మొహం తెలియని వాడి చేతిలో పెట్టి వాడు ఏం చేసినా భరించే తల్లిదండ్రులు ఎంతోమంది ఉన్నారు వాళ్లేమో పెళ్లాలని టార్చర్ చేస్తుంటే కూతుర్ల ఏడుపు చూడలేక తండ్రి పడే నరకం చాలా ఘోరంగా ఉంటుంది మీ నాన్నకి

ఉన్న మంచితనం నన్ను చూస్తూ కూడా ఏం చేయకుండా వదిలేసారు వేరే వాళ్ళ అయ్యుంటే నా..... ఈవెన్ నేనైనా కూడా కచ్చితంగా చెయ్ చేసుకొని ఉండేవాడిని, ఇది పట్టించుకోకుండా సంతోషంగా ఉండు ఏమైనా అవసరమైతే కాల్ చెయ్ వస్తాను సరేనా వాళ్లని జాగ్రత్తగా చూసుకో ఉంటాను అని చెప్పి నవ్వుతూ వెళ్ళిపోయాడు అతను.అతను ఇంట్లోకి వెళ్ళే వరకు తీక్షణంగా తన్నే చూస్తూ సంతృప్తిగా వెనక్కి తిరిగింది. రెండు రోజుల్లో శ్రీవల్లి వాళ్ళ అమ్మ నాన్న వెళ్లిపోయారు ఈ రెండు రోజుల్లో మధు రోడ్డు మీద అప్పుడప్పుడు కనిపించిన వాళ్ళ నాన్నగారు ఏమి కోపం తెచ్చుకోలేదు ఆ తర్వాత యధావిధిగా రోజుల కొనసాగుతున్న సమయంలో ఒకరోజు మధు ఆఫీసులో బిజీగా ఉన్నప్పుడు అతనికి ఒక ఫోన్ కాల్ వచ్చింది ఫోన్ విన్న వెంటనే అతను భయపడ్డాడు పని ముగించుకొని త్వరగా డైరెక్ట్ గా హాస్పిటల్ కి పరిగెత్తాడు మధు వాళ్ళ అమ్మకి బాలేక పోతే శ్రీవల్లి తీసుకెళ్లి హాస్పిటల్లో చేర్పించి తోడుంది మధు థాంక్స్ చెప్పాడు పర్వాలేదు మిమ్మల్ని అందుకే కంగారు పడొద్దు అన్నాను నేను ఈమాత్రం చేయగలను అని అన్నది. నువ్వెందుకు చేసావ్ ఇదంతా నాతో చెప్తే నేను వెంటనే వచ్చిండే వాడిని కదా అని అన్నాడు పర్వాలేదు ఏదో ముఖ్యమైన పని అన్నారు కదా,అని క్యారేజ్ తీసుకురావటానికి వెళ్ళిపోయింది.

చూసావా నీ కూతుర్లు కూడా రాలేదు కనీసం వాళ్లు కూడా పట్టించుకోవట్లేదు నిన్ను ఈ పరిస్థితుల్లో ఉన్నామని తెలిసిన ఫోన్ చేసి రమ్మన్నా మాకు కుదరదు నువ్వే చూసుకో అని చెప్పి అన్నారు కానీ వల్లి ని కూతుర్ల నిన్ను చూసుకున్నది కనీసం ఇప్పుడైనా పశ్చాత్తాపడు అమ్మ, తనతో అంత కఠినంగా ప్రవర్తించానని అని అన్నాడు.ఆవిడ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయింది. ఇప్పుడు మనిద్దరం బాధపడిన ప్రయోజనం లేదమ్మా చేతులు కాలిపోయినయ్ తన మనసు విరిగిపోయింది ఇకనైనా మనిషి మనసునీ,వ్యక్తిత్వాన్ని బట్టి తనని ప్రేమించడం మొదలుపెట్టడం మంచిదమ్మా మనకి' అని చెప్పాడు ఆ రెండు రోజులు వల్లి క్యారేజ్ తీసుకురావటం తో పాటు ఆవిడ వ్యక్తిగత పనులన్నీ వల్లి నే చేసింది ఇంటికి వెళ్ళిన తర్వాత కూడా నాలుగైదు రోజులు వల్లి ఇంట్లో అన్ని వండి పంపించడం కాఫీ అని గుర్తు చేయటం అన్నీ చేసింది మధు శ్రీవల్లి దగ్గర అన్ని తీసుకొని వెళ్లి వాళ్ళ అమ్మకి పెట్టడం,శ్రీవల్లి జాగ్రత్తగా పట్టించుకోవడంతో మధు కాస్త ధైర్యంగా ఉన్నాడు. ఆవిడకి కుదుటపడే దాకా శ్రీవల్లి దూరంగా ఉన్నా వాళ్ళకి అండగానే ఉంది. అప్పటికి వల్లి ఆ కాలనీకి వచ్చే సంవత్సరం అయింది ఆ రోజు శ్రీవల్లి పుట్టినరోజు కావడంతో తనని తీసుకొని గుడికి వెళ్ళాడు అక్కడ దర్శనం చేసుకుని ప్రశాంతంగా కూర్చున్నారు ఇద్దరు,వల్లి ఇంకెన్ని రోజులు ఇబ్బంది పడతారు పెళ్లి చేసుకోవచ్చు కదా ఎవరినైనా అని అన్నది ఆ మాటతో ఒక్కసారిగా కోపంగా చూశాడు అతను.ఎంత కాలమని మీ అమ్మగారి గురించి కంగారు పడుతుంటారు ఎవరైనా మంచి అమ్మాయి చూసి చేసుకుంటే బాగుంటుంది కదా అంది.

దానికి మధు మన జీవితంలో పెళ్లి ఒకసరి జరుగుతుంది ఇంకోసారి జరగదు నావరికి నాకు జీవితాంతం నువ్వే నా భార్యవి నువ్వు వేరే వాళ్ళని పెళ్లి చేసుకుంటే తప్ప నువ్వు నా భార్య అన్నా విషయాన్ని నేను నిద్రలో కూడా మర్చిపోను అన్నాడు అతను. ఆమె ఒక్క సారిగా షాక్ అయింది.

అవును,నిన్నే అంత బాధ పెట్టాను నువ్వు ఎంత మంచి భార్యవి అయినా నిన్ను సరిగా చూసుకో లేదు, అలాంటిది వేరే అమ్మాయిని బాగా చూసుకుంటానని ఎలా అనుకున్నావు. నాకు నీ విలువ తెలిసేసరికి నువ్వే దూరమయ్యావ్,ఇప్పుడు నీ స్నేహమైన నాకు వరంలా దొరికింది,దీన్ని కూడా దూరం



# కథ

చేయకు నువ్వు రెండో పెళ్లి చేసుకుంటాను చెప్పు నేనేమీ మాట్లాడను అంతేగాని నేను మాత్రం పెళ్లి చేసుకోను నా గురించి నువ్వు బాధపడొద్దు నా జీవితం నీతో ఇలానే కొనసాగుతుంది నీకు చేసిన దానికి నాకిది తప్పదు కనీసం నీ స్నేహం ఉందన్న తృప్తితో ఇలా మాట్లాడుతున్నాను నీకు ఇష్టమైతే నీతో కలిసి నడుస్తా లేదంటే నీ స్నేహంతోనే కొనసాగుత అంతే కానీ నిన్ను మాత్రం నా జీవితం నుంచి దూరం చేసుకోను నువ్వు నాతో ఉన్నావన్న సంతృప్తి నాకు ఉందని అని అన్నాడు.

కానీ నా వల్ల మీకు ఏమి ఉపయోగం లేదు కదా అంది శ్రీవల్లి. ఉపయోగాలు చూసుకోవడానికి వ్యాపారంలో ఉన్నామా? విడాకులు కూడా తీసుకోలేదు ఇప్పటివరకు నువ్వు నన్ను భర్త కాదనుకున్నవేమో నేను అనుకోలేదు కానీ నా మనసులో నువ్వు ఉన్నావ్ నువ్వు నన్ను ఎంత ప్రేమించావో ఇప్పుడు నేను నిన్ను అంతకన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నాను ఇప్పుడు నేను నీతో చాలా సంతోషంగా ఉన్నాను నిజమైన భార్య భర్తల బయట కలుసె తిరుగుతున్నాం, సినిమాలకు వెళ్తున్నాం కష్టసుఖాల్లు పంచుకుంటున్నాం అయినా జరుగుతున్న ఇదంతా స్నేహం అని నువ్వు అనుకున్న బంధం అని నేను అనుకుంటున్నా నువ్వు వేరే బంధంలో అడుగుపెడితే మన బంధం మిత్రులతో ఆగిపోతుంది తప్ప లేదంటే జీవితాంతం ఇట్లా అయినా కొనసాగుతాను కానీ నా జీవితంలో ఇంకో ఆడదాని ఊహించుకోలేను అది జరగదు కూడా అని ఇంటికి వెళ్దాం పద చీకటి పడుతుంది రేపు మళ్లీ ఆఫీస్ కి వెళ్ళాలి అంటూ అక్కడినుంచి లేచి బయలుదేరాడు వల్లి మాట్లాడుకుండ మౌనంగా చూస్తుంటేవెనకనుంచి కంగ్రాచులేషన్స్ అన్న మాట వినిపించటంతో వెనక్కి తిరిగి చూసింది నువ్వు కోరుకున్న మార్పు బానే వచ్చింది నీ భర్త లో,ఇదేగా నువ్వు కోరుకుంది అన్నాడు ఉమామహేశ్వరరావు.అవునండి అంది శ్రీవల్లి కళ్ళల్లో నీళ్లతో సంతోషంగా ఇంకేం ఆలస్యం చెప్పచ్చు కదా నువ్వు ఇదంతా కావాలని తనని మార్చుకోవడం కోసమే చేసావని, తనతో బంధాన్ని కోల్పోవాలని నువ్వు ఎప్పుడు అనుకోలేదని అని, లేదు ఇంక సమయం పడుతుంది ప్రస్తుతానికి ఆగండి.


నువ్వు చెప్పావని నువ్వు రాసిన పుస్తకాన్ని అతనికి బహుమానంగా ఇచ్చాను ఈరోజు ఆ పుస్తకాన్ని చూసి అతను మారడం అంటే ఆ విషయం సంతోషించేదే కదా! అమ్మ భారత స్త్రీ అంటే భర్తను మార్చుకుని అయినా సంతోషంగా ఉండాలి లేదా భర్తను భరిస్తూ అయినా బతికేయాలి అన్నారు ఉమామహేశ్వరరావు గారు, దానికి వల్లి నా అదృష్టం నా భర్తను మార్చుకోవడానికి నాకు ఎంత టైం పట్టిన ఆయనలో మార్పు వచ్చింది.మరి ఇప్పుడు ఏం చేద్దాం అనుకుంటున్నావ్? తెలీదు ఇప్పుడు ఏం చేయాలన్న ఆయన చేయాలి నేనేం చేయను అని చెప్పి అంది. ఉమామహేశ్వరరావు గారు తర్వాత మధుని ని కలిసి ఏంటి సంగతులు అడిగారు మదు జరిగిన విషయం అంత చెప్పి తన నన్ను క్షమించిందండి శ్రేయోభిలాషిలానే ఉండడానికి సంతోషిస్తున్నాను తనని మళ్లీ భార్యగా పొందాలంటే ఈ స్నేహం కూడా ఉండదేమో అని ఆలోచిస్తున్నాను అని అన్నాడు నువ్వు ఒకసారి అడిగి చూడు అని అన్నారు ఆయన. మళ్ళీ వల్లిని ఆ నరకంలోకి తీసుకురావాలనుకోవట్లేదు అమ్మలో కొంచెం మార్పు వచ్చిన అక్క చెల్లెలు మారరు దీనికి నేను ఏదో ఒక పరిష్కారం ఆలోచిస్తాను అని మధు అన్నాడు.చివరికి ఒక నిర్ణయంతో శ్రీవల్లి దగ్గరికి వెళ్ళాడు తనని గుడికి తీసుకెళ్లి శ్రీవల్లి ఈ సంవత్సరం పాటు మనం దూరంగా ఉన్నా భార్యాభర్తల్లానే ఉన్నాం, నా కష్టసుఖాలు నువ్వు నీ కష్టసుఖాలు నేను నా బాధ్యత నువ్వు నీ బాధ్యత నేను పంచుకొంటూనే ఉన్నాం నువ్వు ఒప్పుకుంటే ఇలానే జీవితాంతం నీతో కలిసి

కథ

నడవాలని కోరుకుంటున్నాను కాబట్టి నిర్ణయం నీదే నువ్వు ఒప్పుకుంటే కలిసి ప్రయాణిద్దాం, ఒప్పుకోకపోతే ఇలానే స్నేహితులనే కలిసి ప్రయాణిద్దాం కానీ ఇష్టం లేకపోతే నాకు దీన్ని కూడా దూరం చేయొద్దు ప్లీజ్ అని మోకాళ్ళ మీద కూర్చున్నాడు. శ్రీవల్లి ఏం మాట్లాడకుండా తన చేయి అందుకుంది మళ్లీ వాళ్ళ బంధం మొదలైంది ఈసారి శ్రీవల్లి అడగకుండానే మధు ప్రమాణం చేశాడు ఇక నుంచి నీకే కష్టం రానీకుండా చూసుకుంటా నీ ప్రతి కష్టంలో నేను నిలబడతా ఇంతలో శ్రీవల్లి వాళ్ళ అమ్మానాన్న ఉమామహేశ్వరరావు గారు చప్పట్లు కొడుతూ వచ్చారు ఇక నుంచి అయినా ఇద్దరు కలిసి సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. మధు శ్రీవల్లిని శ్రీవల్లి ఇంటికి తీసుకెళ్లాడు ఎందుకండీ రెండు ఇల్లు ఒకటి చాలు కదా అంది శ్రీవల్లి.

లేదు మనిద్దరం ఇక్కడే ఉందాం అమ్మకేం కావాలి అన్నా ఇక్కడి నుంచే చూసుకుందాం ఒకే సందులో దాదాపు ఎదురెదురు ఇల్లే కాబట్టి పెద్ద సమస్య ఉండదు,మనకు కూడా ఏకాంత ఉన్నట్టుంటుంది అని అన్నాడ,రెండు ఇళ్లల్లో ఖర్చులు అద్దెలు ఎందుకు వేస్ట్ అని వల్లి అంటే పోయే ఒక పదివేల కోసం చూసుకుంటే రేపు ఎప్పుడైనా అమ్మ లేదా మా అక్క చెల్లెల బుద్ధి మారి మళ్ళీ నిన్ను ఇబ్బంది పెడితే ఈ జన్మలో నేను నిన్ను సంతోషంగా చూసుకోలేను అందుకే ఒక్క పదివేల కోసం చూసుకొని నిన్ను ఇబ్బంది పెట్టను అని అన్నాడు రోజు అమ్మకి ఏం కావాలో మనం ఇక్కడి నుండే చూసుకుందాం ఓపిక ఉంటే తనే చేసుకుంటుంది లేదంటే నువ్వు చెయ్యి నేను బాక్స్ తీసుకెళ్లి ఇస్తాను అంతే కానీ అక్కడికి వెళ్లి అక్కడ ఉండి ఇవాళ బావుండి రేపు అలా లేకపోతే మళ్లీ బాధపడాల్సి వస్తుంది అంత కాకపోతే రేపు మనకి పిల్లలు పుట్టాక అంత సెట్ అయ్యాక అప్పుడు ఒక ఇంట్లో ఉందాం లే అని ఇంటికి కావాల్సిన సరుకులు తీసుకురావడానికి బయటకి వెళ్ళిన మధుని చూస్తే సంతృప్తిగా ఊపిరి పీరుచుకుంది శ్రీవల్లి. వెంటనే దేవుడి దగ్గరికి వెళ్లి దండం పెట్టుకొని దీపం వెలిగించి తన జీవితాన్ని శుభారంభంగా ప్రారంభించడానికి సిద్ధమైంది.

★★★



# చిట్టిబాబు ... ది గ్రేట్ ఫిలాసిఫర్

కొత్తపల్లి రవి కుమార్

చిట్టిబాబు ఒంటిమీదకి ముప్పై ఏళ్ళొచ్చి సంవత్సరంన్నర దాటుతోంది. అక్కడక్కడా తెల్ల వెంట్రుకలు నల్ల ముంగురుల లోంచి తొంగి చూస్తూ ఏజ్ బార్ ని గుర్తు చేస్తున్నాయి. ఎన్ని సంబంధాలు వచ్చినా ఒక్కటి కూడా కుదరట్లేదు. మాంచి వయసులో ఉన్నప్పుడు అది బాగోలేదు, ఇది బాగోలేదు అని వంకలు పెట్టి చేతికొచ్చిన సంబంధాలు చేజేతులా పోగొట్టుకున్నాడు. ఇప్పుడు చాలా విషయాల్లో కాంప్రమైజ్ అయ్యినా అవతలి వాళ్ళ స్థాయి కి మన చిట్టిబాబు కనబడట్లేదు. అలాగని చూడ్డానికి బాగోడా అంటే, కొంచెం హైట్ తక్కువైనా పాత సినిమాల్లో చంద్రమోహన్ లాగా ఒత్తైన జుట్టుతో, మంచి రంగుతో అందంగానే ఉంటాడు. పోనీ మంచి ఉద్యోగం లేదా అంటే అదీ కాదు. మంచి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్నాడు మన చిట్టిబాబు.

చిట్టిబాబు పెళ్ళి కోసం ఎక్కని గుడి మెట్లు లేవు, మొక్కని రాయి లేదు. ఇదివరకు ఎంత చెప్పినా గుడికి వెళ్ళని వాడు, ఇప్పుడు పొద్దున్నే దేవుడి దర్శనం చేసుకోనిదే తన దినచర్య మొదలు పెట్టట్లేదు. ఎప్పటిలాగే ఆ రోజు కూడా గుడికి వెళ్ళి

మొక్కుకుంటున్నాడు మన చిట్టిబాబు.

ప్రతిరోజూ తప్పనిసరిగా వచ్చి దేవుడికి దణ్ణం పెట్టుకొనే చిట్టిబాబుని చూసి ముచ్చటేసిన పంతులు గారు "నాయనా! నేనైనా ఒక్కపూట దేవుడి కార్యం చేయడానికి బద్ధకిస్తున్నానేమో గానీ నువ్వు మాత్రం రోజూ ఆ స్వామిని మొక్కకుండా ఏ పనీ చేయట్లేదు. ఏమిటి నాయనా నీకు వచ్చిన అంత కష్టం?" అని అడిగారు.

"స్వామీ! ఏజ్ బార్ అయిపోతోంది. చూసారా! పైన ఎకరాలు, ఎకరాలు పోతున్నాయి. ఎన్ని సంబంధాలు చూసినా కుదరట్లేదు స్వామీ! అందుకే నాకు త్వరగా పెళ్ళి చేయించమని ఆ దేవుడిని వేడుకుంటున్నాను పంతులు గారూ!" అని పంతులు గారితో తన మొర చెప్పుకున్నాడు చిట్టిబాబు.

"నువ్వు చాలా అదృష్టవంతుడివి నాయనా! ఇన్ని సంబంధాలు చూసినా, ఇంత అందమైన నీకు పెళ్ళి కుదరట్లేదు అంటే ఆ దేవుడు నీయందు ఉన్నాడు. కష్టాల ఊబిలో పడకూడదని ఆయనే నిన్ను కాపాడుతున్నట్టున్నారు. అయినా

కథ

ఈ గుడికొచ్చి దేవుడిని వేడుకుని తమ బాధను విన్నవించుకునే మగాళ్ళు రెండు రకాలు. పెళ్ళి ఎందుకు అవ్వలేదని బాధ పడే మగాళ్ళు ఒక రకం,

పెళ్ళి ఎందుకు అయ్యిందా అని మధన పడే మగాళ్ళు రెండో రకం. నా దృష్టిలో మొదటి ఏడుపే నయం. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు బాబూ! చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం ఎందుకు నాయనా! కావాలని సుడిగుండంలో దూకకు. ఏదో పెద్ద ముండావాడిని అనుభవంతో చెప్తున్నాను. విను నాయనా! ఒక్కసారి బాగా ఆలోచించి పెళ్ళి వైపు అడుగు వెయ్యి బాబూ!" అని తనకు తోచిన సలహా ఇచ్చారు పంతులు గారు.

పంతులు గారు నగ్న సత్యాన్ని ఇంత విడమర్చి చెప్పినా వినే స్థితిలో చిట్టిబాబు లేదు. "పంతులు గారూ! ఇప్పటికే పెళ్ళి కాక నానా అవస్థలు పడుతున్నాను. మీరు ఈ విషయం గూర్చి ఇలా మాట్లాడి నాలో ఉన్న కొద్దిపాటి ఉత్సాహాన్ని నీరుగార్చకండి గురువు గారూ!" అని మొక్కుకున్నాడు.

"సరే నాయనా! ఎవరు మాత్రం మర్యాదగా చెప్తే వింటారు? స్వానుభవం అవ్వందే ఎవ్వరికీ ఏమీ తెలియదు " అని మనసులోనే అనుకుని "మనోభీష్ట ఫల సిద్ధి రస్తు" అని దీవించారు పంతులు గారు.

★ ★ ★

ఆ రోజు తన పెళ్ళయి రెండేళ్ళు

అయ్యినందుకు పార్టీ ఇస్తున్నాడు, చిట్టిబాబు ఫ్రెండ్ ప్రసాద్. తన ఫ్రెండ్స్ నందరినీ పార్టీకి పిలిచాడు ప్రసాద్. పార్టీకి వచ్చిన వారందరూ పెళ్ళైన వాళ్ళే, ఒక్క మన చిట్టిబాబు తప్ప. అందరూ పెళ్ళైన తర్వాత జీవితం ఎలా సాగుతోందని మాట్లాడుకుంటున్నారు. నా పెళ్ళాం మంచిదంటే నా పెళ్ళాం మంచిదని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇది చూసి వాళ్ళ కన్నా చిట్టిబాబు ఆనందపడ్డాడు. పెళ్ళైతే ఇంత సంతోషంగా ఉండోచ్చన్న మాట అని మనసులో అనుకున్నాడు. మన చిట్టిబాబు ఆనందం ఎంతోసేపు నిలబడలేదు. ఒక పెగ్గు గొంతులో పడగానే మనసులో ఉన్న బాధను నోటితో కక్కేసారు.

పెళ్ళైన తర్వాత తాము పడే కష్టాలని ఒక్కొక్కరు ఏకరువు పెట్టారు. ఇప్పుడు ప్రసాద్ వంతు వచ్చింది. "ఒరేయ్! అది పెళ్ళాం కాదురా బాబూ! అనుమానం బాంబు. ఈ పెళ్ళాళ్ళు ప్రపంచంలో ఏ విషయాన్నైనా మొగుడి తోనే కంపేర్ చేసి చూస్తారు. అసలు వీళ్ళ టార్గెట్ అంతా మొగుళ్ళే. పక్కింట్లో వాడు ఇంట్లో ఉంటే మీరెందుకు ఇంట్లో ఉండరని, ఎదురింటి వాడు పెళ్ళాన్ని షికార్లకి తిప్పితే మీరెందుకు తిప్పరని, ప్రతీ దానికీ మనల్నే కంపేర్ చేసి చూస్తారు, ఈ మహా తల్లులు.

పెళ్ళి కాకముందు, పెళ్ళి చేసుకుని

ఎన్నో వండర్లు సృష్టిద్దామనిపిస్తుంది. కానీ పెళ్ళయిన తర్వాత, ఏం జరుగుతోందా అని వండర్ అవ్వడం తప్ప ఏమీ చేయలేము. కానీ పెళ్ళిలో ఏదో తెలియని మహత్తు ఉంది. ఎక్కడెక్కడో పుట్టి, ఎక్కడెక్కడో పెరిగిన రెండు జీవాలు, పెళ్ళి అనే బంధంతో ముడిపడి, నాణేనికున్న రెండు ముఖాల్లా, ఎడమొహం పెడమొహంలా కొట్టుకుంటూ ఒకే ఇంట్లో కలిసుంటారు. పెళ్ళి తర్వాత పెళ్ళాలని కంట్రోల్ లో పెట్టెద్దాం అని ఓ పగటి కలలు కనేస్తాం. కానీ పెళ్ళి అనేది ఒక భీకారణ్యంలాంటిది. ఈ అడవిలో ఎంతో తొడగొట్టిన భయంకరమైన పులులు కూడా అందమైన లేళ్ళ (లేడీల) చేతులలో బలవ్వాల్సిందేరా! ఒరేయ్ చిట్టీ! ఇక్కడ అందరం పెళ్ళిళ్ళు చేసుకుని అవస్థలు పడ్తున్నాం. ఒక్క నువ్వే పెళ్ళి చేసుకోకుండా సుఖంగా

ఉన్నావు. నా మాట విని ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపోరా! ఇది ఒక భార్యాబాధిత మొగుడిగా నా అభ్యర్ధన రా! నువ్వైనా బాగుపడరా చిట్టీ!" అని పెళ్ళి మీద తన ఒపీనియన్ చెప్పాడు ప్రసాద్.

ఇవన్నీ ఓపిగ్గా విన్న మన చిట్టిబాబు పంతం మాత్రం మారలేదు. వీళ్ళు తాగేసి వాగుతున్నారని నిశ్చయానికి వచ్చాడు. పెళ్ళి మీద, పెళ్ళాం మీద ఎంతమంది, ఎన్ని రకాలుగా బురద జల్లాలని చూసినా తను పెళ్ళి చేసుకుందామనే మహత్కార్యాన్ని ఆపకూడదనుకున్నాడు. ఆరునూరైనా, నూరు ఆరైనా పెళ్ళి చేసుకోవాలనే కోరికను చంపుకోలేదు. పెళ్ళి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు.

★ ★ ★

ఆఖరికి చిట్టిబాబు ప్రయత్నాలు ఫలించాయి. ఆ దేవుడు ఒక్కసారి మన చిట్టిబాబు వంక చూసి అతని మొర విని పెళ్ళి చేయించాడు. ఇక మన చిట్టిబాబు ఆనందానికి అంతులేదు. తన భార్యారత్నం కామేశ్వరిని కాలు కందనీయకుండా పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నాడు. కామేశ్వరి నోట్లోంచి రావడం పాపం, అవన్నీ క్షణాల్లో సమకూరుస్తున్నాడు. భార్యని బాగా చూసుకోవడం తప్పు కాదు కానీ మరీ ఇలా భార్య అడుగులకి మడుగులు ఒత్తడం తప్పని చెప్పినా ఎవరి మాటా బేఖాతరు అంటున్నాడు మన చిట్టిబాబు. వారి ప్రేమకు సాక్షిగా ఒక అమ్మాయి, ఒక అబ్బాయి పుట్టారు. ఇక పిల్లలు వద్దనుకుని తనే ఆపరేషన్ చేయించుకున్నాడు, ఎక్కడ తన భార్యకి ఆపరేషన్ చేయిస్తే కందిపోతుందోనని. చూస్తుండగానే నాలుగేళ్లు గడిచి ఐదో వసంతంలోకి అడుగుపెట్టారిద్దరూ.

★ ★ ★

చిట్టిబాబు మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఫోన్ రింగయ్యింది. ఎవరా అని చూస్తే చిట్టిబాబు ఫ్రెండ్ వెంకట్. "ఏంటిరా? ఇంత రాత్రి పూట ఫోన్ చేసావు " అని అడిగాడు చిట్టిబాబు, కళ్ళు తెరవకుండానే.

"బారెడు పొద్దెక్కితే, ఇంకా రాత్రంటావేంట్రా? " అని అడిగాడు వెంకట్.

"సరే! పగలో, రాత్రో ఏదైతేనేం? అసలు విషయం ఏంటో చెప్పరా?" అని గట్టిగా అడిగాడు చిట్టిబాబు.

"ఈ రోజు ప్రపంచ పెళ్ళి రోజంట. మీ ఆవిడకి విషెస్ చెప్తావని ఫోన్ చేసాను రా!" అని చెప్పాడు వెంకట్.

"ఇది చెప్పడానికేనా పొద్దున్నే లేపి మరీ నా నిద్ర పాడు చేసావు. మర్యాదగా ఫోన్ పెట్టేయ్" అని ఒక్క కసురు కసిరి ఫోన్ పెట్టేసాడు చిట్టిబాబు.

ఫోన్ పెట్టేసాక పడుకుందామన్నా ఇక నిద్ర పట్టలేదు మన చిట్టిబాబుకి. పక్కమీదనుంచి లేచి హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. అప్పటికే టీవీలో చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనాలు వింటూ ఏదో పని చేసుకుంటోంది కామేశ్వరి.

సోఫాలో కూలబడిన చిట్టిబాబుని చూసి "ఏంటి దొరగారు అప్పుడే లేచారు? ఎక్కడికైనా అర్జంటుగా వెళ్ళాలా" అని అడిగింది కామేశ్వరి.

"అర్జెంట్ పనా, పాడా! ఈ రోజు వరల్డ్ మ్యారేజ్ డే అంట. ఆ వెంకట్ గాడు నిద్ర లేపి మరీ ఈ విషయం చెప్పాడు. అప్పటినుండి నిద్ర పట్టక, ఇదిగో ఇక్కడ కూర్చున్నాను " అని చెప్పాడు చిట్టిబాబు.

"అవునులెండి! మీకు మన మ్యారేజ్ డే యే గుర్తుండదు. ఇక వరల్డ్ మ్యారేజ్ డే ఏం గుర్తుంటుంది? ఎవడో ఫోన్ చేసి చెప్తే గానీ మీకు తెలియదు.

కథ

అటువంటి జ్ఞాపక శక్తి ఉన్న మొగుడ్ని ఇచ్చాడు ఆ దేవుడు" అని గొణుక్కుంటూ కిచెన్ లోకి వెళ్ళి పోయింది కామేశ్వరి.

కామేశ్వరి వెళ్ళిన వైపే చూస్తూ తనలో తాను మాట్లాడుకుంటున్నాడు చిట్టిబాబు. "అసలు వాడు వరల్డ్ మ్యారేజ్ డే చెప్పడమేమిటి, ఇది మా మ్యారేజ్ డే మీద పడడమేమిటి? ఈ ఆడాళ్ళకి మొగుడ్ని సాధించడానికి సమయం, సందర్భం ఉండక్కర్లేదు. అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ, కుక్కపిల్ల కాదేదీ కవితకనర్హం అన్నట్టుగా ప్రతీ చిన్న విషయాన్ని తమకు అనువుగా మార్చుకోగల సమర్థులు. వాళ్ళతో ఏమన్నా ప్రాబ్లమే, అనకపోయినా ప్రాబ్లమే. వాళ్ళను

పట్టించుకున్నా ప్రాబ్లమే, పట్టించుకోకపోయినా ప్రాబ్లమే. పొరపాటున ఎప్పుడైనా సరదాగా పొగిడామనుకోండి, ఏంటి నాకు మస్కా కొడదామనుకుంటున్నారా అని అనుమానిస్తారు. పోనీ పట్టించుకోలేదంటే, కట్టుకున్న దాని అచ్చట, ముచ్చట తీర్చట్లేదంటారు. ప్రపంచంలోని సప్తసముద్రాల లోతును అవలీలగా కనుక్కోవచ్చేమో గానీ ఈ ఆడాళ్ళ మనసుల్లో ఏముంటుందో ఎవ్వరూ కనుక్కోలేరు. ఆఖరికి దేన్నైనా సెర్చ్ చేయగానే క్షణాల్లో మనేముందుంచే ఆ గూగుల్ కూడా వీళ్ళ గురించి అడిగితే తెల్లముఖం వేసి స్క్రీన్ స్ట్రక్ అయ్యి మనకేసి తింగరి చూపులు చూస్తుంది. టెక్నాలజీకి కూడా అందని అద్భుతమైన మెథడాలజీ వాళ్ళది. పేరుమోసిన సైకియాట్రిస్ట్ కి కూడా చెమటలు పట్టించే సైకాలజీ వాళ్ళది. ఈ ఆడవాళ్ళు మగాళ్ళతో మూడు ముళ్ళు వేయించుకుని మూడు రాత్రులలో ఆ మగాళ్ళ జాతకం చదివేస్తారు. కానీ ఆ మగాళ్ళు మాత్రం ఆడదాని జాతకం చదువుతూనే షష్టిపూర్తి చేసేస్తారు. ప్రతీ మగాడు ఆ ఇంటి ఆడదానితో సారీ ఆవిడ నోటితో పడే అగచాట్లు అన్నీ, ఇన్నీ కావు.

అగచాట్లు అంటే గుర్తొచ్చింది. మన మగాడు పడిన అగచాట్లు ఈ భూ ప్రపంచం మీద ఎవడూ పడడు. చిన్నప్పుడు ఈడు మగాడే కదరా అని

చిన్న నిక్కరుతో సరిపెడతారు. ఒక్కొక్క సారి ఆ నిక్కరు కూడా వేయరు అనుకోండి. కొంచెం ఎదిగిన తర్వాత ఏ పండగో, పబ్బానికో మనల్నేమైనా వెరైటీగా తయారు చేస్తారా? అదీ లేదు. మళ్ళీ అదే నిక్కరు, అదే చొక్కా. పోనీ ముచ్చట పడి ఏ ఫంక్షన్ కి వెళ్దామన్నా మగాడివి నువ్వెందుకురా, చదువుకోక అని మనల్ని రానివ్వరు. ఇలాంటివి ఎన్నో అవమానాలు, అవాంతరాలు దాటి యుక్త వయసుకి వస్తాం. పోనీ అప్పుడేమైనా మన మగ జాతిని గౌరవిస్తారా అంటే ఏమో అనే అనాలి. ఎందుకంటే పొరపాటున మంచి ప్యాంట్, షర్టు వేసుకుని బయటికి బయల్దేరితే 'ఎక్కడికి బయల్దేరావు? బలాదూర్ లు తిరుగుతూ అమ్మాయిలకు లైన్ వేయడానికి వెళ్తున్నావా?' అని మన మీద అభాండాలు వేస్తారు. మనం ఏదో మన చిన్న చిన్న ఆనందాలకి ఫ్రెండ్స్ తో తిరుగుతుంటే 'ఇక లాభంలేదు వీడికి పెళ్ళి చేస్తే దారిలో పడతాడు' అని మనకి పెళ్ళి చేసి మన మగ జాతిని తాకట్టు పెడతారు.

ఇక ఇక్కడి నుండి మన సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్. ఇప్పుడు మన పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుంటుంది. 'ఎక్కడికి వెళ్ళారు, ఎన్నింటికి వస్తారు, ఇంకా ఎంత సేపు, వస్తున్నారా, లేదా, ఇలా అయితే మా పుట్టింటికి వెళ్లి పోతాను'

ఇలాంటి ప్రశ్నలు, బెదిరింపులతో మన బతుకు సాగుతుంది. పోనీ ఏదో కరెక్ట్ టైమ్ కి వండి పెడుతున్నారని కంచం దగ్గర కూర్చుంటే ఇక్కడో బాగోతం. ప్రతి ముద్ద ముద్దకీ బాగుందా, బాగుందా అని ప్రశ్నల వర్షం. బాగుంటే మనమే చెప్తాంగా. బాగోనిది తినలేక, ఆ విషయం పైకి చెప్పలేక చాలా బాగుందని పెద్ద అబద్ధం ఆడాల్సి వస్తుంది. పోనీ రుచిగా వండుదామని ఒకరోజు వంట చేసి చూపిస్తే ఇక మొదలు. మీరే బాగా చేస్తారుగా చేసుకోండి అని మూతి విరుపులు స్టార్ట్. మనం చేయడం చూసి నేర్చుకుని బయట మాత్రం సూపర్ బిల్డప్ లు ఇస్తారు. ఇక్కడ ఒక విషయం మాత్రం ఖచ్చితంగా చెప్పాలండి. ప్రతీ మగాడి విజయం



వెనుక ఆడది ఉంటుందంటారు. అది నిజమో కాదో తెలియదు కానీ ప్రతీ ఆడదాని రుచికరమైన వంట వెనకాల మాత్రం ఖచ్చితంగా మగాడి హస్తం ఉంటుంది.

ఇక పిల్లలు పుట్టిన తర్వాత సీన్ ఇంకా బాగుంటుంది. పిల్లల డైపర్ లు మార్చే టైమ్ కి వాళ్ళు వంటింట్లో ఏదో పని ఉన్నవాళ్ళ లాగా 'నేను కిచెన్ లో మాంచి పనిలో ఉన్నాను. కొంచెం డైపర్ మార్చండి' అని ఆర్డర్ లు స్టార్ట్. ఇక ఒకటేమిటి, వాళ్ళని తీర్చిదిద్ది పెంచి ప్రయోజకులను చేసేదాకా మనమే. అమ్మో! తలచుకుంటే మైండ్ తిరిగిపోతోందండి. ఈ

అవస్థలు ఎవ్వరికీ రాకూడదని, మళ్ళీ జన్మలో ఈ మగ జాతిలో పుట్టకూడదని ఆ దేవుడిని వేడుకుందాం. సారీ ఆ మగ దేవుడు కూడా ఎన్ని కష్టాలు పడుతున్నాడో!

ఎవరో మహాకవి చెప్పినట్టు, అణుకువతో నీ మాట వినే మంచి పెళ్ళాం వస్తే నీలో మార్పేమీ రాదు. అదే ప్రతీ చిన్న విషయానికీ ఎడ్డెమంటే తెడ్డెమనే పెళ్ళాం వస్తే నీలో దాగి ఉన్న ఒక మంచి ఫిలాసిఫర్ బయటకొస్తాడు. ఏంటీ నేను కూడా ఫిలాసిఫర్ లా మారిపోయానా" అని చిట్టిబాబు అనుకుంటుండగా అతని తల మీద ఎవరో గట్టిగా కొట్టినట్టు అనిపించి ఉలిక్కిపడి లేచాడు.

# లే యువతా!

ఇది అలారం కాదు హెచ్చరిక!

మౌనం నీ అలవాటు అయితే

అన్యాయం నీ పాలన అవుతుంది.

భయం నీ నిర్ణయం అయితే

బానిసత్వం నీ భవిష్యత్తు అవుతుంది!

స్క్రీన్‌ల్లో కాదు జీవితం.,

సౌకర్యాల్లో కాదు స్వేచ్ఛ.,

ప్రశ్నల్లోనే మార్పు

పోరాటంలోనే చరిత్ర!

కత్తులు మాకు అవసరం లేదు

కలమే మా ఆయుధం

రాళ్లు మాకు భాష కాదు

చైతన్యమే మా శక్తి!

ఓటు అంటే గుర్తు కాదు గర్జన

స్వరం అంటే శబ్దం కాదు సవాల్

యువత అంటే వయసు కాదు బాధ్యత!

లే యువతా!

నిలబడకపోతే నలిపివేస్తారు

మాట్లాడకపోతే మరిచిపోతారు

నడవకపోతే నడిపిస్తారు!

యువత మేలుకో!

ఇది కవిత కాదు

ఇది రేపటి కోసం ఇచ్చే తుది పిలుపు!

**అనుష కృష్ణ**



## కబుర్లు... ఉత్తినే




# “ ఇంటి పేర్లు “

అరవై దాటేలోపు ఆరుసార్లు అమెరికాకైతే వెళ్ళగలిగాను కానీ ఫ్లైట్లో ఇచ్చిన చిన్నఫారమే సరిగ్గా నింపలేకపోయాను. ఆ ఫారమ్‌లో నేమ్ అన్న దగ్గర ఫస్ట్‌నేమ్, మిడిల్‌నేమ్, లాస్ట్‌నేమ్ అని మూడుగళ్ళున్నాయి. మనకు తెలిసిందల్లా మనపేరు, దాని వెనకాముందు ఓ ఇంటిపేరు. ఆది మధ్యాంతరాలు ఏవో తెలియక ఎలాగోలా ఆ గళ్ళు నింపి బయటపడ్డా. ఇంటిపేర్లు తెచ్చిన తంటా ఎలాంటిదంటే ఒకసారి భయస్తుడైన ఉద్యోగి సర్ నేమ్ అన్నకాలమ్ ఎదుట స్వామిభక్తితో వాళ్ళ బాస్ పేరు రాస్తే, అతి భయస్తుడైన భర్త ఎందుకొచ్చిన గొడవని సర్‌నేమ్ అన్న కాలమే కొట్టేసి మేడమ్ నేమ్ అని రాసేసుకుని దాని ఎదురుగా వాళ్ళావిడ పేరు రాసేసి గొప్ప రిలీఫ్‌గా ఫీలయ్యాడట.

గతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ కులపతిగా మేకా రంగయ్య అప్పారావు గారి తరువాత జస్టిస్ ఆవుల సాంబశివరావు గార్ని నియమిస్తే పత్రికల వాళ్ళు మేకలు పోయి ఆవులొచ్చాయి అని చమత్కరించారు. ఏనుగు లక్ష్మణకవి, కాశీయాత్ర రాసిన ఏనుగుల వీరాస్వామయ్య మనందరికీ పరిచయమే. గుంటూరు ప్రాంతంలో పూర్వం కొందరు ముర్రాజాతి గేదెపాలు అమ్మేవారట. ఆ గేదెకొమ్ములు జంగిలి (అడవి) దున్నల కొమ్ముల్లా ఉండటంతో వూరి వాళ్ళందరూ జంగిలి వాళ్ళింట్లో పాలు కొంటాం అనడంతో వాళ్ళ ఇంటిపేరు జంగిలి అయిపోయిందట.

మనదేశంలో ఇంటిపేర్లు అమెరికా పోయిన మన వాళ్ళకు పేర్లే కావడంతోనే ప్రమాదం. పోయినసారి అమెరికా వెళ్ళినప్పుడు మా బావ ఆనంద్ గారి ఇంట్లో ఫోన్ రింగైతే నేను ఎత్తితే అవతలి నుంచి ‘పిల్లి స్పీకింగ్’ అనగానే కంగారుపడ్డా. తరువాత మా బావ చెప్తే తెలిసింది వారు పిల్లి సురేష్ గారని. అదే ఏ పులి వెంకటరెడ్డిగారో ఎత్తితే పులి గాండ్రింగ్ అనో, పాముల నర్సయ్యగారో ఎత్తితే పాములు బుస్సింగో అంటారేమో.

మిగిలిన వాళ్ళేం తక్కువ. వాళ్ళు దూడల స్పీకింగనో, ‘కోడి’ కేరింగనో, కాకి ‘కావిం’గనో అనేస్తే, అవి విని మనం కెవ్వుకెవ్వు అనాల్సొచ్చేది. అమెరికాలో సైతం వృత్తులను ఆధారంగా చేసుకుని ఇంటిపేర్లు వస్తాయట. కమ్మరి పనిచేసేవాళ్ళు smith లు అయితే వడ్రంగి పనిచేసే కుటుంబాలు woods అవుతారు.

మనవైపు ఊళ్ళపేర్లు ఇంటిపేర్లు కావడం సర్వసాధారణం.

# కబుర్లు... ఉత్తినే

శ్రీరంగం, కాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం, వారణాసి, శంకరంబాడి, ద్రాక్షారం, ప్రయాగ, కంచి, మధురాంతకం, తిరువీధుల, రామేశ్వరం, తిరుమల వంటి పుణ్యక్షేత్రాలతో పాటు గుడివాడ, బెజవాడ, గూడూరు, కడప, కావలి, చల్లపల్లి, కొండపల్లి, గుంటూరు, టంగుటూరు, దర్శి, తెనాలి వూళ్ళు ఇంటిపేర్లయ్యాయి.
నీళ్ళకు సంబంధించిన చెఱువు, బురదగుంట, కోనేరు, తూము, నూతి, కడలి, రేవు, కలువ కొలను, కాలువ ఇంటిపేర్లయ్యాయి.
పక్షులైన దేగలు, కోడి, పిచ్చుకలు, కాకి, పావురాల, నెమలి, కొంగర, చిలక, పిట్టల, గువ్వల ఇంటిపేర్లే. కోడి రామ్మూర్తి గారు గతంలో గొప్ప మల్లయోధులు. ఇలాంటి ఇంటిపేర్లతో ప్రమాదమేమిటంటే దేగలవారింటి అబ్బాయికి పిచ్చుకల వారింటి అమ్మాయిని ఇవ్వడానికి వెనుకాడతారేమో. అసలే మన జాతకాలు (హర్రర్‌స్కోప్) చూసేవాళ్ళు దేవగణం, రాక్షస గణం, మనిషిగణం అని లెక్కలేసి అమ్మాయి పులి అయితే అబ్బాయి పిల్లి అయ్యాడనో భయపడి పులి తినేస్తుందని (కాకపోయినా అదే జరిగేది) పెళ్ళికి వెనకాడతారు.
లోహాలైన బంగారు, కంచు, రాగిరెడ్డి, కనకమేడలు, ఆభరణాలైన ఉంగరాలు, వడ్రాణం, సవరం, మెట్ల, కట్టుపోగుల, గాజులు, కడియాలతోపాటు పగడాలు, ముత్యాలు, మాణిక్యాలు, రవ్వలు, వజ్రం కూడా ఇంటిపేర్లయ్యాయి.
పనిముట్లైన తాపీ, వడంబం, ఉలి, వానం ఇంటిపేర్లే. తాపీ ధర్మారావు గారు గొప్పరచయిత సినీదర్శకులు.
ఉత్తర భారతదేశంలో ఇంటిపేర్ల కథ వేరే విధంగా ఉంటుంది. అగ్నిహోత్రం చేసే కుటుంబాలు అగ్నిహోత్రులు. వారణాశి ప్రాంతంలో నాలుగు వేదాలు చదివిన పండిత కుటుంబీకులు చతుర్వేదులైతే, మూడువేదాలు చదివినవారు త్రివేదిలు, రెండే చదివితే ద్వివేది. సామవేదం చదివితే సామవేదం వారౌతారు.
అదే ఫ్లోలో ఏ వేదమూ చదవని కుటుంబీకుల్ని నిర్వేదులనాలేమో. బెంగాలీలో బంధోపాధ్యాయులు, చటోపాధ్యాయులు, ముకోపాధ్యాయుల్ని ఎక్కువగా చూస్తాం. నా పరిమిత జ్ఞానంతో ముకోపాధ్యాయులు అంటే ముక్కుతో చదివేవారేమో అనుకునేవాడ్ని. వాజపేయుల, సోమయాజుల ఇలాంటివే మరికొన్ని.
ఉత్తర భారతదేశంలోని పేర్లమీద మోజుతో ప్రగతిశీలులైన మన తెలుగు సోదరులు కొందరు చాలాకాలం క్రిందటే వాళ్ళ పిల్లలకు టాగూరనో, రాయ్ అనో, ఛటర్జీ అనో, బెనర్జీ అనో, గాంధీ అనో, బోస్ అనో పేర్లు పెట్టేసారు. ఇలా పేర్లు పెట్టడం బాగానే ఉంది కాని నిజానికి అవి వాళ్ళ పేర్లుకావు. హౌస్‌నేమ్స్. ఇది గుర్రాన్ని వదిలి కళ్ళాన్ని పట్టుకున్నట్లే. పేరు ఏదైనేం లెండి అటువంటి పెద్దల పట్ల మనవాళ్ళకు గల భక్తి, గౌరవాలను మనం మెచ్చుకుందాం.
సంగీత ప్రపంచానికి చెందిన సంగీతం, చిడతల, మేళం, అందెల, గజ్జెల, తప్పెట, సన్నాయిలతో పాటు రణరంగానికి చెందిన ఈటెల, బల్లెం, కత్తుల, ఉండేలు, బాణాల, కత్తి, రంపాల కూడా ఇంటిపేర్లయ్యాయి. వృక్ష సంపదనుండి అడవి, తోట, అరణ్య, టేకు, వెదురు, రావి, తుమ్మల, మర్రి, తాడి, మామిడి, నేరెళ్ళ, చింత, జామి, నిమ్మల, నిమ్మకాయల, తోటకూర, వంకాయల, ఉల్లిలతోపాటు వండుకునే పచ్చిపులుసు, తియ్యగూరలు వచ్చి చేరాయి.
సువాసనలైన గంథం, జవ్వాజి, కస్తూరిలు ('ఇంటిపేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల కంపు' అనే నానుడి తెలిసిందే) ఇంటిపేర్లే! మా మేనమామ గారి ఇంటిపేరు కస్తూరేగాని వాళ్ళింట్లో గబ్బిబాలు లేవు. పూలకుటుంబం నుండి పూదోట, పుష్పాల, పువ్వుల సంపంగి, మల్లెల, మొగలి వచ్చి చేరాయి. పువ్వుల సూరిబాబు గొప్ప రంగస్థల నటులు. పాలకు పలురూపాలైన పాలపర్తి, మజ్జిగ, పెరుగు, వెన్న, నేతి, చల్లల ఇంటిపేర్లే అల్లం, మిరియాలు, శొంఠిలతోపాటు కారం, ఉప్పు, బెల్లపు కూడా ఇంటిపేర్లే. పాయసం, పానకం, గంజి కూడా ఇంటిపేర్లే.




# కబుర్లు... ఉత్తినే

పెద్దరికాల్ని, పెత్తనాల్ని తెలియజేసే కమతం, సుంకం, సేనాని, మంత్రం, పట్వారి, కరణం, రాయల, అధికారి, యాజమాన్యం, పెద్దింటి, దళవాయి, తలారి, టంకశాల, నీరుకట్టి, సంధానపు, మహాపాత్ర, వాడ్రేవు, పుల్రేవు, పెద్దింటి, పెద్దిరెడ్డిలు ఇంటిపేర్లే. కరణం మల్లీశ్వరి గొప్ప క్రీడాకారిణి. తలారి అనంతబాబు గారు ప్రఖ్యాత న్యాయవాది. మనశరీరంలోని గెడ్డపు, మీసాల, గడ్డం, సవరం, కొప్పు, కొప్పుల, శ్రీపాద, బొడ్డు, బుర్రా, బొజ్జా, కడుపు, చెవి, మెడబలిమి, ముక్కు, తలతోటి, పచ్చిగోళ్ళు, గుంటకండ్ల, మొండెం కూడా ఇంటిపేర్లే. న్యాయవాదులుగా ఖ్యాతిపొందిన కొందరికి ప్రతివాది, మహావాదిలుగా ఇంటిపేర్లయ్యాయట. కొంతమంది అదృష్ట దీపక్‌లను చూస్తే ఆవగింజంత విద్వత్తు, ప్రతిభలేకపోయినా (కాకా) పట్టు పరిశ్రమలో శ్రమించడం వలన రాజ్యసభసభ్యులుగా, ఛైర్మెన్‌లుగా ఎదగడం చూసిన తరువాత వారి ఇంటిపేర్లును 'పట్టు' గా మార్చేసి పట్టుప్రవీణ్, పట్టుప్రసాద్ అనాలనిపిస్తుంది. సాధారణంగా వీరికి ఏ పార్టీ సిద్ధాంతల మీద నమ్మకం ఉండదు. వీరు మేము ఎప్పటికీ రూలింగ్ పార్టీనే అని రూలింగ్ ఇచ్చుకున్నఘనులు కనుకనే ఎప్పుడూ ఏదో ఒక పదవిలో ఉండగలరు. వీరి చేత Great Art of Staying in Power అన్న పుస్తకం రాయిస్తే The Best Seller అయిపోతుంది. వీరు సిల్క్ బోర్డ్ అధ్యక్షులు కాదగినవారు. పట్టు తోబుట్టువు పుట్టు. కేవలం కొంతమందికి పుట్టినందుకు వీరు నటులైతే తెరంగేట్రం చేసేసి, నాయకులైతే యువనాయకులై పోయి మనల్ని వినోదింపజేస్తున్నామని, సేవించేస్తున్నామని భ్రమింపచేస్తారు. వెనకటికి బ్యాట్ ఎటువైపు పట్టుకోవాలో కూడా సరిగ్గా తెలియని యువకుడు ముఖ్యమంత్రి కుమారుడైనందున ఏకంగా రంజీట్రోఫీనే ఆడేశాడు. ఇలాంటి వాళ్ళ ఇంటిపేరు 'పుట్టి' గా మార్చేస్తే సరిపోతుంది. నాట్యంలో ముద్రలంటే పోస్టాఫీస్ ముద్రలనుకునే వాళ్ళకు పద్మశ్రీలు వచ్చాయిగా. వీళ్ళూ పట్టు పారిశ్రామికులే. వీరి పుణ్యాన పట్టు పరిశ్రమకున్న డిమాండ్ ఇంక దేనికీ లేదు. దేవతారాధనకు సంబంధించిన దీపాల, కర్పూరం, పరమాత్ముని, దేవభక్తుని, దర్భశయనం, బృందావనం, అయాచితం, నటేశం, అగ్నిహోత్రం, అగ్రహారం, పూజారి, మహంకాళి, శ్రీరామకవచం, సంకీర్తనం, సుదర్శనం, అర్చకం, పంచాగ్నుల, పండితారాధ్యుల, శ్రీరామ్, ద్వాదశి, నమశ్శివాయ, విష్ణుమొలకల, సరస్వతుల, భాగవతుల, రామాయణం, గుడిసేవ, గుడిమెట్ల లు ఇంటిపేర్లు. పెళ్ళికి సంబంధించిన కళ్యాణం, మేళం, అగ్నిహోత్రం ఇంటిపేర్లే. కళ్యాణం రఘురామయ్యగారు మన తొలి సినిమా కృష్ణులు, ఈలపాటకు ప్రసిద్ధులు. ఇవన్నీపోగా ఏ కోవకు చెందని ప్రత్యేకంగా అనిపించేవి కర్రతలుపులు, కిళ్ళి, అధ్వానం, చప్పిడి, కొండబోయిన, చోద్యం, జగడం, మొండి, శరణు, శకునాల, ఆకలి, తీగెల, కోడెబోయిన, (ఎన్నిసార్లు దూడల్ని పోగొట్టుకుంటే వారికీ ఇంటిపేరు దక్కిందో) దూడబోయిన, కొత్తావకాయ లాంటివి. ఇరవై ఐదేళ్ళ క్రితమే ఆప్తమిత్రుడు ప్రభాకర్ కడప బలిజ గృహనామాల మీద పరిశోధించి డాక్టరేట్ సాధించాడు. ఏది ఏమైనా ఇంటిపేర్లు వాటి పుట్టుపూర్వోత్తరాలు మంచి పరిశోధనాయోగ్యమైన విషయమే. అవి తెలుసుకునే కొద్దీ, చరిత్ర, సమాజం పరిణామాలతోపాటు వలసలు, వృత్తులు గురించి మరింత తెలుసుకోవచ్చు.

★★★★

మన పురాణాలు



# మరుత్తుడి చరిత్ర



ఆచార్య ఇరపని మాధవి

ఆ సంవర్తుడు తనను వెంట తీసికొని వెళ్లగా ఆ మరుత్తుడు ఆ పర్వతానికి వెళ్లి, శివుడిని స్తుతించి అతడి దయను పొంది బంగారు రాసులను కోకొల్లలుగా మూటలు కట్టించి, బంగారు శిలలను మోపులు కట్టించుకొని, పనివారి చేత మోయించుకొని హిమాలయాలు దాటి నగరం చేరుకొన్నాడు. ఈ విధంగా మహా ధనవంతుడై ఆ రాజు బంగారుతో యజ్ఞ వాటికను, కుండలు మొదలైన యాగ సాధనాలను, శయ్యలను, ఆసనాలను తయారు చేయించుకొని అక్కడ దివ్యమైన వైభవంతో యాగం ప్రారంభించగా బృహస్పతి అంతా తెలిసికొన్నాడు.అతడి శరీరం అవమానంతో కుంచించుకు పోయింది. దీనిని చూచి ఇంద్రుడు ఎందుకింత బాధపడుతున్నారని అడుగగా "మరుత్తుడు గొప్ప యాగం చేయటానికి ఆరంభించాడు. అతడికి నా విరోధి సంవర్తుడు యాజకత్వం వహిస్తున్నాడని విన్నాను. నా దుఃఖానికి కారణమిదే. నువ్వు ఆ రాజును నియంత్రించి సంవర్తుడు ఉపద్రష్ట కాకుండా మానిపించాలి" అని కోరగా ఇంద్రుడు తన పక్కనున్న అగ్నిదేవుడితో నీవు మరుత్తుడి వద్దకు వెళ్లి ఆ యాజకత్వాన్ని బృహస్పతి వహించేటట్లు ఏం చేయాలో అలా చేసి రా అని ఆజ్ఞాపించాడు.

అగ్నిదేవుడు అలాగే అని తన శరీరకాంతి మరింత అతిశయించగా క్షణ మాత్రంలో ఆ మరుత్తుడి ముందుకు పోగా మరుత్తుడు ఆశ్చర్యమగ్నుడయ్యాడు.

భక్తితో అగ్నిదేవుడికి నమస్కరించి మరుత్తుడు సంవర్తుడిని పిలిపించి అతడి సహాయంతో అగ్నిదేవుడికి ఆసనపాద్యార్ఘ్యుపచారాలను చేసి నమస్కరించి మరుత్తుడు అతడి సమీపంలో నిలబడ్డాడు. అప్పుడు అగ్నిదేవుడు " ఓ పుణ్యాత్మా! ఇంద్రుడు పంపగా నీ దగ్గరకు దూతగా వచ్చాను" అన్నాడు. అపుడు ఆ రాజు " ఓ అగ్నిదేవా! ఇంద్రుడు సుఖంగా ఉన్నాడా? దేవతలు అతడికి ప్రీతి కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారు కదా! ఆ సహస్రాక్షుడి నిండు మనసులో నా విషయంగా ఆదరం ఉన్నది కదా!" అని అడుగగా ఆ అగ్నిదేవుడు ఇలా అన్నాడు.

" ఓ రాజా! ఇంద్రుడు చాలా సుఖంగా ఉన్నాడు. దేవతలు కూడా అతడికి నిరంతరం ప్రీతిని సంఘటిస్తూ సేవ చేస్తున్నారు. ఆ పురుషసత్తముడికి నీ విషయంగా పరమాదరం ఉంది. నేను వచ్చిన పని చెపుతాను విను.

## మన పురాణాలు

నీ యాగానికి బృహస్పతి యాజకుడిగా ఉండి మానవుడవైన నిన్ను దైవత్వస్థితితో విరాజిల్లే వాడిగా చేస్తాడు. ఆ విధంగా మహావైభవోపేతంగా నీవు బృహస్పతి సహాయంతో ఈ యాగాన్ని నిర్వహించు. ఇంతవరకు నేను చెప్పింది ఇంద్రుడు నీతో చెప్పమన్న పని" అని అనగా ఆ రాజు అగ్నిదేవుడితో " ఓ పుణ్యాత్మా! ఆ బృహస్పతికి అనంతకోటి నమస్కారాలు చేస్తాను. ఆయన నిర్దయతో నన్ను పరిహాసం చేసి ఉపాధ్యాయుడిగా ఉండటానికి ఏ మాత్రం అంగీకరించకపోవటం వలనే నేను వెళ్లి ఈ సంవర్తన మహామునిని భక్తితో ప్రార్థించి అంగీకరింపచేసి, ఎంతో మర్యాదగాఆహ్వానించి పిలుచుకొచ్చాను. నా యాగ నిర్వహణను ఈ యోగీశ్వరుడే చేయించగల సమర్థుడు" అని చెప్పగా అగ్నిదేవుడిలా అన్నాడు. "బృహస్పతి నీకు ఉపద్రష్టగా ఉంటే ఇంద్రుడు నీకు మహాపుణ్యలోకాలు అత్యాశ్చర్యకరంగా అతిసులభంగా దొరికేటట్లు చేస్తాడు.అది కూడా మంచిదే కదా!" అన్నాడు. అది విని సంవర్తుడు మిక్కిలి కోపగించుకొని అగ్నిదేవుడితో "నీవు ఇలాగే ఇంకా మాట్లాడితే నా భయంకరమైన వాపుతోనే నిన్ను కాల్చివేస్తాను, తిరిగిపో. మరల ఈ పనికి ప్రయత్నం చేయకు, వెళ్లి పో" అన్నాడు. అగ్నిదేవుడు భయంతో పారిపోయి ఇంద్రుడికి జరిగిందంతా చెప్పాడు. దానికి ఇంద్రుడు అగ్నిదేవుడితో " అగ్నిదేవా! మరొకసారి వెళ్లి ఆ రాజుతో చెప్పు . నా మాటను లెక్కించకుండా అతిక్రమిస్తే వజ్రాయుధం ప్రయోగిస్తాను. మా ఆజ్ఞను పాలించటానికి అతడికి ఇంత నిర్లక్ష్యమా" అని పలుకగా అగ్నిదేవుడు ఇంద్రుడిని చూచి "మరొకసారి వచ్చావంటే నా కంటి చూపులతో నిన్ను కాల్చివేస్తాను అని మిక్కిలి కోపంతో సంవర్తుడు అన్నాడు. అందుచేత నాకు అక్కడికి పోవటానికి భయం. మరొకరిని ఎవరినైనా పంపించు" అని అన్నాడు.

అప్పుడు ఇంద్రుడు "అదేమిటి అంత నిస్సహాయంగా మాట్లాడుతున్నావు? నీవు ఇతరులను కాలుస్తావు తప్ప నిన్ను ఎవరైనా ఎలా కాలుస్తారయ్యా! ఇదేమిటి ఇలా అంటున్నావు?" అనగా దానికి అగ్నిదేవుడు "ముల్లోకాలను మహాపరాక్రమంతో పాలించే నిన్ను ఆనాడు వృతాసురుడు ఎలా ఆక్రమించాడో గుర్తుచేసుకో. అంతే కాదు ఓ ఇంద్రా! యోగశక్తి చాలా గొప్పది. ఎందుకో చెబుతాను విను. ఒకప్పుడు సయ్యాతి క్రతువును జరుపుతుండగా ఆ అశ్వినీదేవతలు సోమపానం కోసం రావటం నీకు ఇష్టం కాక, వారిని పంక్తిబాహ్యులుగా బయట ఉంచావు. అపుడు వారికోసం భార్గవ చ్యవన మహర్షి దేవతలందరితో సహా నిన్ను తన మంత్రశక్తితో ముప్పుతిప్పలు పెట్టలేదా! అప్పుడు నీవు కోపగించుకొని పరాక్రమంతో వజ్రాయుధాన్ని గ్రహించి ఆ ఋషి మీద ప్రయోగించలేదా? అప్పుడు ఆయన నవ్వుతూ నీ గర్వాన్ని అణగలేదా! పురిసెడు నీళ్లు ఆయన అడిగితే ఇవ్వగలిగావా? అప్పుడు నీవు సోమరసాన్ని అశ్వినీదేవతలకు కూడా పంచావు కదా! ఇదంతా చూస్తే ఓ ఇంద్రా! మంత్రశక్తి కున్న గొప్పదనాన్ని మించిన ఇతర బలాలు ఏమున్నాయి? "అని చెప్పాడు. ఇంద్రుడు "బ్రహ్మబలం మిక్కిలి గొప్పదని నేను ఎరుగుదును. కాని ఆ మరుత్తుడిని బాధించటానికి నేను తగనా?"అని గంధర్వ రాజైనటువంటి ధృతరాష్ట్రుడిని పంపాడు. పంపేటప్పుడు ఆ ధృతరాష్ట్రుడితో ఇలా అన్నాడు."నీవు వెళ్లి ఆ మరుత్తుడిని చూచి నెమ్మదిగా ఇలా అను. నీవు బృహస్పతిని ఉపద్రష్టగా తీసికొనటం అభిలషణీయం. అలా చేయకపోతే ఇంద్రుడికి కోపం వస్తుంది.

మండిపోయి వజ్రాయుధాన్ని ప్రయోగిస్తాడు జాగ్రత్త అని చెప్పు. ఈ మాటలు సంవర్తుడు ఎదురుగా ఉన్నప్పుడే చెప్పు" అని ఇంద్రుడు చెప్పగా అదే విధంగా చేస్తానని ఆ

# మన పురాణాలు

ధృతరాష్ట్రుడు అంగీకరించి సంవర్తుడితో కూడి ఉన్న మరుత్తుడిని సందర్శించి ఇంద్రుడు చెప్పమన్నవి చెప్పాడు. దానికి మరుత్తుడు " ఆ దేవగురువైన బృహస్పతి నా యాగాన్ని నడిపించటానికి ఇష్టపడకపోతే ఈ సంవర్తనమహర్షిని ప్రార్థించి తెచ్చాను. ఇక అలా చేయకుండా తెలియదా? సంస్తంభన విద్యతో ఆ వజ్రాయుధాన్ని అణచివేస్తాను. ఆ ఇంద్రాది దేవతల ఆయుధాలు నా ముందు పనిచేయవు. సుడిగాలులతో భయంకరమైన వర్షాలతో దేవతా సమూహాన్ని ముప్పుతిప్పలు పెడతాను" అంటుండగానే ఆ రాజు "అయ్యా! ఇదిగో వజ్రాయుధం పెనుమోతతో ఇటువైపే వస్తున్నది. నాకు భయం కలుగకుండా ఎలా ఉంటుంది" అనగా ఆ సంవర్తుడు చిరునవ్వు నవ్వి " ఓ రాజా! ఆ ఆయుధాన్ని గురించి ఇక లెక్కించకు, నీకు ఏమి వరం కావాలో అడుగు. నా తపశ్శక్తితో ఇస్తాను" అన్నాడు. అపుడు మరుత్తుడు " ఆ ఇంద్రుడి భయం ఇక నాకు లేదు. భక్తి తాత్పర్యాలతో ఒక వరం అడుగుతాను. ఇంద్రుడు తన ధిషణతో ఆలోచించి ఇకనైనా మనపైన విరోధం చాలించి ఈ యజ్ఞానికి ఇక్కడికి వచ్చి తనకు రావలసిన హవ్యభాగాన్ని తీసికొని వెళ్లే విధంగా మీరు మనసులో సంకల్పం చేసుకోండి. ఓ మునీంద్రా! తమతమ హవిర్భాగాలను తక్కిన దేవతలు కూడా ప్రీతితో తీసుకోవాలి. అప్పుడు మన యజ్ఞ ప్రయోగం చక్కగా చేయబడినదౌతుంది. ప్రపంచంలోనే అత్యంత మనోహరంగా



నిర్వహించబడిన యాగమై శాశ్వత కీర్తిని పొందుతుంది. ఇది నా కోరిక" అని కోరాడు. సంవర్తుడు " రాజా! నా ఆహ్వానంతో ఇంద్రుడు తప్పక సోమరసాన్ని త్రాగటానికి వస్తాడు. అతడితో తక్కిన దేవతలూ వస్తారు. ఇక యజ్ఞాన్ని మొదలుపెట్టు" అని చెప్పి సంవర్తుడు వజ్రాయుధాన్ని అల్లంత దూరంలోనే ఆపి, గంధర్వ రాజుకు వీడ్కోలు జరిపించి, మనసులో ఇంద్రుడిని, సకల దేవతలను పిలిచాడు.

ఆ మహానీయుడి మహా మంత్ర ప్రభావంతో పిలువబడిన ఇంద్రాది దేవతలు మరుక్షణంలో అక్కడ ప్రత్యక్షమయ్యారు. ఆ మహర్షి అనుజ్ఞతో ఆ రాజు వారిని ఆహ్వానించి పూజించాడు.

సంవర్తుడు కూడా వారిని అర్ఘ్యపాద్యాది అతిథి మర్యాదలతో సత్కరించాడు.

మరుత్తుడు ఇంద్రుడికి నమస్కరించి " ఓదేవా! నీవు విచ్చేసి నా యజ్ఞం సఫలంఅయ్యేటట్లు చేశావు. నేను ధన్యుడను. నామీద కోపం మాని, నన్ను చల్లని చూపులతోచూడు" అని ప్రార్థించి సంవర్త మునినిఇంద్రుడికి చూపి " ఈ ఋషీంద్రుడుబృహస్పతి వారి అపర స్వరూపమే. అందుకే వీరిని ఉపద్రష్టగా ప్రార్థించి పిలుచుకొచ్చాను" అని విన్నవించాడు.

అప్పుడు ఇంద్రుడు " రాజా! ఇప్పుడు నేను చాలా సంతోషం పొందాను. ఈ సంవర్తుడుబృహస్పతి తమ్ముడే కాబట్టి వారివంటివారేఅనటంలో సందేహం ఏమిటి?" అనగా ఆ సంవర్తుడు ఇంద్రుడితో " మహేంద్రా! మీరు నిఖిలలోకాలకు పాలకులు. అటువంటి మీరు ఆదరంతో ఇక్కడకు రావటం చూస్తే నా

# మన పురాణాలు

తపస్సు ఫలించిందన్న సంతోషం కలుగుతుంది. పవిత్రుడైన ఈ రాజు యాగం మీ రాకతో సఫలం అయింది. పుణ్యప్రదం అయింది. అంతేకాదు, నీవు సకల ధర్మాలు తెలిసి సంరక్షించేవాడవు. కృపతో కూడిన నీ చూపులు అన్ని దిక్కులా ప్రసరిస్తూ తంత్రనిర్వహణ సమర్థాలై వేదమంత్రాలను సార్థకాలుగా ఏ లోపాలూ లేనివిగా చేస్తాయి. లోకంలో ప్రసిద్ధుడైన ఈ రాజు కూడా మీ దయతో పుణ్యాత్ములలో ఒకడై అతిశయించాడు. పుణ్యలోకాలను పొందే భాగ్యాన్ని కలిగినవాడయ్యాడు" అని వినయంతో ప్రశంసాపూర్వకంగా మాట్లాడాడు.


ఇంద్రుడు ప్రసన్నుడై దేవతలనందరినీ చూచి " యజ్ఞ వాటికను మనోహరంగా తీర్చిదిద్దండి. అప్సరల నాట్యం, గంధర్వుల గానం ఏర్పాటు చేయండి" అని ఆజ్ఞాపించాడు. వారు అలాగే చేసి యజ్ఞ కార్యనిర్వాహణలో కూడా సహకారం అందించగా యజ్ఞం ప్రారంభమైంది.

సంవర్తనముని సముచితమైన ఆసనంపై కూర్చుని యాగవిధిని నడిపించగా యాగం మహావైభవంగా శాస్త్ర విధి ప్రకారం చక్కగా నిర్వహించబడింది. సంవర్తనుడు ఆదరంతో స్వయంగా సోమరసాన్ని పేరు పేరునా పిలిచి దేవతలందరికీ అందించాడు. ఇంద్రాది దేవతలందరూ ఆ రసాన్ని పానం చేసి ఆనంద సాగరంలో ఓలలాడారు. ఈ విధంగా మరుత్తుడు దేవతలనందరినీ సంతోషపెట్టి వారికి వీడ్కోలు పలికాడు. ఆ దేవతలు తమ తమ నివాసాలకు వెళ్లిన తర్వాత కూడ యాగం జరిగింది. యాగం పూర్తయిన రోజున అందరికీ ఆశ్చర్యం కలిగే విధంగా మరుత్తుడు వందలకొద్దీ బంగారు రాసులను బ్రాహ్మణులకు భక్తితో దక్షిణగా ఇచ్చాడు. హిమాలయాలలో యాగం పూర్తిచేసి బంగారంతో చేసిన ఆ యజ్ఞ వాటికను, అక్కడి వస్తు సామగ్రిని కూడా బ్రాహ్మణ సమూహాలను పిలిచి దానంగా ఇచ్చివేశాడు. సంవర్తుడి చేత అనుమతింపబడినవాడై మరుత్తుడు తన నగరానికి చేరుకొని, ధర్మ బద్ధంగా పరిపాలన చేశాడు. ఆ బ్రాహ్మణులు కూడా తాము మోయగలిగినంత బంగారాన్ని ఇళ్లకు తెచ్చుకొని తక్కిన దానిని అక్కడే ఒకచోట నిధిగా దాచిపెట్టి " దీనిని తర్వాతి కాలంలో ఎవరు కనుగొంటారో వారిదే ఈ నిధి" అని అందరూ ఒకమాటగా అన్నారు.

ఈ మరుత్తుడి కథను ఆ బంగారురాసులను తెచ్చి అశ్వమేధ యాగం చేసి దేవతలను సంతోషపరుచు అని చెప్పేసందర్భంలో వ్యాసుడు ధర్మరాజుకు చెప్పాడు.

★★★

వాల్ పోస్టర్



## కొత్త సినిమా –కథా కమీషు




# "ఓం శాంతి శాంతి శాంతి "

'రీమేక్ అని చెప్పి మరీ రిలీజ్ చేశారు ఓం శాంతి శాంతి శాంతిః సినిమాని. ఎందుకు చూడాలో లాజిక్స్ కూడా చెప్పారు. రీమేక్ అయినప్పటికీ తమ మేకింగ్ లో నిజాయితీ కనిపిస్తుందన్నారు. మా నిజాయితీ కనిపించకపోతే సినిమా చూడొద్దని, మూవీ చూడొద్దని మరో నలుగురికి చెప్పాలంటూ బహిరంగంగా స్టేట్ మెంట్ ఇచ్చారు మేకర్స్. మలయాళం సినిమాకు మన కల్చర్ యాడ్ చేసి తీసిన ఓం శాంతి శాంతి శాంతిః సినిమా మేకింగ్ లో నిజంగానే నిజాయితీ కనిపించిందా? చూద్దాం..

మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ప్రశాంతి (ఈషా రెబ్బా) కి ఎలాంటి స్వేచ్ఛ ఉండదు. తన అభిప్రాయాల్ని తల్లిదండ్రులు వినరు. అన్నయ్య పెత్తనం, మేనమామ అజమాయిషీ మధ్య పెరిగిన ప్రశాంతి.. దాదాపు అలాంటి లక్షణాలే ఉన్న మరో కుటుంబంలోకి కోడలిగా అడుగుపెడుతుంది. ప్రశాంతి మెడలో మూడు ముళ్లు వేసిన అంబటి ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్) కి కోపం ఎక్కువ. అన్నీ తను అనుకున్నట్టే జరగాలనే మనస్తత్వం. ఆ కోపాన్ని భార్యపై చూపిస్తాడు.

అలా ఇంటికొచ్చిన కొన్ని రోజులకే భార్యపై చేయిచేసుకోవడం మొదలుపెడతాడు. ఒక దశలో కన్నవారు కూడా పట్టించుకోకపోవడంతో ప్రశాంతి ఆన్ లైన్లో కరాటే నేర్చుకొని మరీ భర్తకు ఎదురుతిరుగుతుంది. దీంతో నాయుడు షాక్ అవుతాడు. ఆ తర్వాత ఆ కుటుంబంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి.. చివరికి భార్యాభర్తలిద్దరూ కలిసి కాపురం చేశారా లేదా అనేది ఈ సినిమా స్టోరీ.

ఆమధ్య వచ్చిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో ప్రేమలో టాక్సిక్ రిలేషన్ షిప్ ను చూపిస్తే, ఈ

# వాల్ పోస్టర్

సినిమా వైవాహిక బంధంలో టాక్సిక్ రిలేషన్ షిప్ ను చూపిస్తుంది. సగటు మధ్యతరగతి అమ్మాయి, ఓ కోపిష్టి భర్త బారిన పడితే, ఆమె జీవితం ఎలా ఉంటుందనే అంశాన్ని ఓం శాంతి శాంతి శాంతిః సినిమాలో చూపించారు. ఆ బంధం నుంచి ఓ వివాహిత ఎలా బయటపడిందనేది ఈ సినిమా స్టోరీ. అయితే ఇక్కడ మనం చెప్పుకున్నంత సీరియస్ గా సినిమా ఉండదు.

దాన్ని తొలి భాగంలో ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం కూడా మెప్పించింది. ఉన్నవి తక్కువ పాత్రలు, లిమిటెడ్ లొకేషన్లే అయినప్పటికీ మంచి కామెడీ జనరేట్ అయింది. కోపిష్టి భర్తకు బుద్ధి చెప్పే భార్య, సొంతంగా కరాటే నేర్చుకొని మరీ భర్తకు బుద్ధి చెప్పే సన్నివేశాలు సరదాగా అనిపిస్తాయి. బహుశా, ఒరిజినల్ చూసిన వాళ్లకు నవ్వు రాకపోవచ్చు కానీ, ఫ్రెష్ గా చూసిన ప్రేక్షకులు మాత్రం ఎంజాయ్ చేస్తారు. మరీ ముఖ్యంగా కీలకమైన ఫైట్ సన్నివేశానికి గోదారి యాసలో రన్నింగ్ కామెంట్రీ చెప్పించిన విధానం మెప్పిస్తుంది.

పేరుకు రీమేక్ అయినప్పటికీ ఓ ఫ్రెష్ ఫీల్ తో సినిమా స్టార్ట్ అవుతుంది. పూర్తిగా నేటివిటీ టచ్ ఇచ్చే ప్రయత్నంలో భాగంగా గోదావరి యాస, లొకేషన్లను బ్యాక్ డ్రాప్ గా ఎంచుకోవడం బాగుంది. దీంతో పాటు ఒరిజినల్ వెర్షన్ కు చేసిన చిన్నచిన్న మార్పులు కూడా బాగున్నాయి. జయ జయ జయ జయహే అనే మలయాళ సినిమాకు రీమేక్ ఇది. అందులో హీరోయిన్ పాత్ర పేరు జయ. తెలుగులో కూడా కావాలంటే అదే పేరు కొనసాగించొచ్చు. కానీ ప్రశాంతి అలియాస్ శాంతి అనే టైటిల్ పెట్టారు. టైటిల్ జస్టిఫికేషన్ కూడా ఇచ్చారు. దీంతో పాటు ఒరిజినల్ తో పోలిస్తే కొన్ని సన్నివేశాల్లో కూడా మార్పుచేర్పులు చేశారు. అయితే ఇలా ఎన్ని మార్పులు చేసినప్పటికీ కథ-స్క్రీన్ ప్లే విషయంలో మాత్రం పక్కదారి పట్టలేదు.

ఇలా ఇంటర్వెల్ వరకు ఎలాంటి కంప్లయింట్లు లేకుండా సాగిపోతున్న కథ, ఆ తర్వాత మాత్రం గాడి తప్పుతుంది. ఈ విషయంలో కూడా మేకర్స్ ను తప్పుపట్టడానికి లేదు. పూర్తిగా ఒరిజినల్ వెర్షన్ కు కట్టుబడి తీశారు. అయితే మలయాళం వెర్షన్ లో సెకెండాఫ్ లో కనిపించిన స్థాయిలో, ఈ తెలుగు వెర్షన్ సెకెండాఫ్ లో కామెడీ కనిపించలేదు. కామెడీ మాత్రమే కాదు, సందేశం ఇచ్చే విధానంలో కూడా ఇంపాక్ట్ తక్కువగా కనిపిస్తుంది. ఇక క్లయిమాక్స్ అయితే ఇంతేనా అన్నట్టుంది. 2-3 సన్నివేశాలతో సినిమాకు శుభం కార్డు వేసినట్టు అనిపించింది.

తరుణ్ భాస్కర్- ఈషా రెబ్బ కాంబినేషన్ పై చాలామందికి ఆసక్తి ఉంది. ఎందుకంటే, రియల్ లైఫ్ లో వాళ్లిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ అలాంటిది మరి. ఈ సినిమాకు కాస్త బజ్ రావడానికి అది కూడా ఓ కారణం. అయితే కథ ప్రకారం, సినిమాలో వాళ్ల మధ్య పెద్దగా కెమిస్ట్రీ కనిపించదు. కానీ ఎవరి పాత్రలకు వాళ్లు పూర్తి న్యాయం చేశారు.

★★★

# వెబ్ పోస్టర్




తుంబాడ్ (Tumbbad) అనేది భారతీయ సినిమా రంగంలో ఒక అరుదైన మాస్టర్‌పీస్. ఇది కేవలం ఒక హారర్ సినిమా మాత్రమే కాదు, మనిషిలోని దురాశ (Greed) గురించి చెప్పే ఒక అద్భుతమైన జానపద కథ (Folklore).

కథా నేపథ్యం

ఈ సినిమా మహారాష్ట్రలోని 'తుంబాడ్' అనే గ్రామం చుట్టూ తిరుగుతుంది. పురాణాల ప్రకారం, భూదేవికి తొలి సంతానమైన 'హస్తర్' అనే దేవుడికి అనంతమైన సంపద ఉంటుంది. కానీ అతని దురాశ వల్ల అతన్ని ఎవరూ పూజించకూడదని దేవతలు శాసిస్తారు. అయితే, తుంబాడ్‌లోని ఒక కుటుంబం హస్తర్‌ను పూజిస్తూ, అతని దగ్గర ఉన్న బంగారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తుంది. ఆ దురాశ మూడు తరాల పాటు వారి జీవితాలను ఎలా నాశనం చేసిందనేదే ఈ చిత్ర కథ.

సినిమా ప్రత్యేకతలు

★ అద్భుతమైన విజువల్స్: ఈ సినిమాలో వర్షం, చీకటి మరియు ఆ పాత వాడ (కోట) సృష్టించే వాతావరణం మిమ్మల్ని వేరే లోకానికి తీసుకెళ్తాయి. సినిమాటోగ్రఫీ అత్యున్నత స్థాయిలో ఉంటుంది.

మేకింగ్: ఈ సినిమా తీయడానికి దాదాపు 6 ఏళ్లు పట్టింది. కేవలం వర్షాకాలంలోనే షూటింగ్ చేయాలనే నిబంధన పెట్టుకుని సహజత్వం కోసం చాలా కష్టపడ్డారు.

★ హారర్ రకం: ఇది మిగతా హారర్ సినిమాల్లా జంప్ స్కేర్స్ (హఠాత్తుగా భయపెట్టడం) మీద ఆధారపడదు. సినిమా అంతా ఒక విధమైన భయం మరియు ఉత్కంఠ (Atmospheric Horror) కొనసాగుతుంది.

ముఖ్య పాత్రలు

సోహమ్ షా (Sohum Shah): వినాయక్ రావు పాత్రలో సోహమ్ అద్భుతంగా నటించారు. ఒక వ్యక్తి తన ప్రాణాలకు తెగించి మరీ సంపద కోసం ఎలా అర్రులు చాస్తాడో ఆయన నటనలో కనిపిస్తుంది.

ఎందుకు చూడాలి?

★ మీరు రొటీన్ సినిమాలకు భిన్నంగా, ఒక కొత్త ప్రపంచాన్ని చూడాలనుకుంటే ఇది ఖచ్చితంగా చూడాల్సిన సినిమా.

★ ఇది మనిషి నైజాన్ని, లోభత్వాన్ని చాలా లోతుగా విశ్లేషిస్తుంది. చిన్న మాట: "ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కానీ, మనిషి దురాశను కాదు" అనే గాంధీజీ మాట ఈ సినిమాకు సరిగ్గా సరిపోతుంది.

మీరు ఈ సినిమాను ఇంకా చూడలేదా? ఒకవేళ చూడాలనుకుంటే ఇది ప్రస్తుతం Amazon Prime Video లో అందుబాటులో ఉంది.

★★★ ★★★

సీరియల్

# పడిలేచిన కెరటం



**యశోదా కైలాష్**

తపస్వి కొంత ఎమౌంట్ హరిణి చేత డౌన్ పేమెంట్ చేయించి, మిగతా ఎమౌంట్ కి బేంక్ లోన్ అప్లై చేయించింది.

మరో నెలరోజుల్లో రిజిస్ట్రేషన్ ఫార్మాలిటీస్ పూర్తి అయ్యాయి. సరస్వతమ్మకి చాలా ఆనందంగా ఉంది. ఏది ఉన్నా లేకపోయినా, తలదాచుకోడానికి ఒక గూడుందన్న ఒకలాంటి ధైర్యం కలిగింది. జాగ్రత్తగా ఉంటూ, డబ్బున్నప్పుడు కాస్త కాస్తగా ఇంటిమీద అప్పుతీర్చేయాలని నిర్ణయించుకుంది.

మరో నెలలో గృహప్రవేశం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎంత రంగులు బాగున్నా, కొత్తదనంగా ఉండాలని ఇంటికి మంచి రంగులు వేయించారు. ఇల్లు కొత్త ఇల్లులాగ కళ కళ లాడిపోతోంది. బంధువులంటూ పెద్దగా లేకపోయినా ఉన్నవారిని పిలిచారు. మానసకు కూడా ఆహ్వానం వెళ్లింది. కానీ వినయ్ యు.ఎస్ నుండి ఒక నాలుగు వారాలకు శెలవు మీద వచ్చాడు. మహీ కూడా వస్తానంది. విన్నూ అన్నయ్యను కూడా చూసినట్లు ఉంటుంది.

ఆరోజు ఉదయం తపస్వి మానసకు ఫోన్ చేసింది. "అక్కా మరి హరిణి వాళ్ల గృహప్రవేశానికి వస్తున్నావా?"

"అదే చూస్తున్నానే, విన్నూ వస్తున్నాడు కదా. వాడిని, మీ బావగారిని విడిచిపెట్టి రావాలికదా!"

"విన్నూ, నా దగ్గరకు రాకుండా ఉండడు కదా!" పైగా మహీ కూడా రెండూ కలసి వస్తాయని వస్తోంది. ఫరవాలేదు, నీవూ, విన్నూ రండి. బావగారు వస్తే సరేసరి."

"లేదులే తపస్వీ, స్టూడెంట్స్ కు పరీక్షలు రోజులు. నేనూ, విన్నూ వస్తాములే!"

# పడిలేచిన కెరటం

"అక్కా, నేనెందుకు ఫోర్స్ చేస్తున్నానంటే, వినయ్ ను హరిణి కు పరిచయం చేద్దాం." నీవే అన్నావుగా, హరిణి నచ్చిందని, అటువంటమ్మాయి కోడలుగా రావడం అదృష్టమని."

"ఇప్పటికీ అదేమాట అంటానే తపసూ!" నాకు ఈ మధ్యనే ఒక వార్త తెలిసింది. మీ బావ పెదనాన్న మనవడు ఉన్నాడు కదా. అతను యు.ఎస్ లో ఉంటాడు. ఆ అబ్బాయికి పెళ్లి చేయాలని అతని తల్లుతండ్రులు సంబంధాలు చూస్తుంటే, వీడు అక్కడ ఎవరో అమెరికన్ అమ్మాయిని పెళ్లి చేసేసుకున్నాడుట. కనీసం చెప్పనేనా లేదు. సంబంధాలు రెడీగా ఉన్నాయి, రారా అని వీళ్లు పిలుస్తుంటే, అప్పుడు చెప్పాడుట అసలు విషయం. వీళ్లిక్కడ పాపం ఏడుపులే అనుకో. ఇవాళా, రేపూ ఇలాగే జరుగుతున్నాయి. అయినా ఇక్కడ అబ్బాయిలకు కూడా సరైన సంబంధాలు రావడం లేదుట. అమ్మాయిల వైపు నుండి బోలెడు కండిషన్స్ట. హరిణి విషయంలో, కులగోత్రాలు అన్నీ మనకు సరిపోతాయి. పైగా చలాకీ పిల్ల. నేర్పుగా సంసారం చేసుకుంటుంది. అయినా హరిణికి అమెరికా వెళ్లాలని ఉందో లేదో?" పాపం ఆమెకు తల్లి ఒక్కర్తే కదా. విడిచి వెళ్లనంటే?"

"అసలు వినయ్ గాడి మనస్సులో ఏముందో?" ఇప్పటికీ ఎవరినైనా ప్రేమించి ఉంటే?"

"అబ్బ, అక్క ఎన్ని ఆలోచిస్తోంది!" నిజమే ఆలోచించాల్సిన విషయమే కదా!"

"అక్కా, మీరు వచ్చాకా ఈ విషయాలన్నీ మాట్లాడుకుందాం." బావకు కూడా చెప్పీవిషయం.

"ఆయనకు కూడా అప్పుడు మీ ఇంటికి వచ్చినపుడు హరిణిని చూసారు కదే, అప్పుడే అన్నారు, ఆ అమ్మాయి లక్షణంగా ఉందని!"

"సరే అయితే, బయలదేరి రండంటూ" ఫోన్ పెట్టేసింది.

తపస్వి ఫోన్ పెట్టిందో, లేదో, వెంటనే సరస్వతమ్మ గారి నుండి ఫోన్.

"అమ్మా, తపస్వీ, మీ అక్కా, బావ పీటలమీద కూర్చుని గృహప్రవేశం చేస్తే బాగుంటుందని పిస్తోందమ్మా. ఆది దంపతులు, సహృదయులు. వారి చేతి మీద జరిగితే అన్నీ మంచే గుతాయనిపిస్తోంది. నన్ను ఫోన్ చేసి చెప్పమంటే చెపుతాను." ఒప్పుకుంటారా, ఏమనుకోరుకదా!"

"ఏమీ అనుకోరు బావ. నేను మాట్లాడతాను. తరువాత మీరు చెప్పండి."

వెంటనే అక్కకి ఫోన్ చేసింది. సరస్వతమ్మగారు ఇలాగ అనుకుంటున్నారు. ఆ ఒక్కరోజుకి బావవస్తే బాగుంటుందని"

"వస్తారులే, పాపం ఆవిడకు మనసులో అలా ఉన్నప్పుడు కాదనలేరులే తపస్వీ."

ఆ తరువాత సరస్వతమ్మ కూడా మర్యాదగా ఉంటుందని మానస, సందీప్ లతో మాట్లాడారు. వస్తానన్నారు. ఆవిడ ఆనందం వర్ణనాతీతం.

---

పెద్దమ్మా, పెదనాన్ననూ చూడగానే, పెద్దమ్మా అంటూ కౌగలించుకుంది మహీ. మహీ ఇప్పుడు ఒడ్డూ, పొడుగుతూ అందంగా మెరిసిపోతోంది. చదువు తెచ్చిన కళ కూడా ఒక కారణం.

"ఏమ్మా, కాబోయే ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ గారూ, ఎలా ఉన్నారంటూ వినయ్ హాస్యంగా మహీను ఏడ్పించాడు."

"నాకే, నిక్షేపంలా ఉన్నాను. నా పి.జి రిజల్ట్స్ కోసం దురుచూస్తున్నాను." కోచింగ్ సాగుతోంది.

"ఇంత హడావిడి లోనూ ఈ అన్నయ్యను చూడాలని వచ్చినందుకు, అమ్మాయిగారి మనసులో ఏదో ఓ పెద్ద ప్లానే ఉండి ఉంటుంది. యూ.ఎస్. నుండి నీకేమి తెచ్చానో అనే కదా?"

# పడిలేచిన కెరటం

"ఛ, ఛ, విన్నూ అన్నయ్యా, దానికోసమేమీ ఆశ పడడం లేదు. అసలు నీ గురించి వస్తేకదా?"

"మరి, నన్ను చూడాలని కాదా?"

"నో..నో మైడియర్ బ్రదర్, మా హరిణి కోసం వచ్చాను."

"ఆమె ఎవరు? పానకంలో పుడకలా!"

"ఏయ్ నా ఫ్రెండ్ ని అలా అంటే ఊరుకోను."

"ఓ... ఫ్రెండా!?" తనుకూడా మరో కాబోయే ఐ.ఏ.ఎస్ ఆఫీసరా?" అయినా దేశంలో మీ లాంటి లేడీ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ ఎక్కువైపోతుంటే, దేశమంతా శాంతి, భద్రతలు రాజ్యమేలుతాయేమో. అవినీతికి, దౌర్జన్యానికి చెక్ పెట్టేస్తారమో?"

"చూడు పెదనాన్నా, విన్నూ ఒటున్నాడోనంటూ పెదనాన్నకు ఫిర్యాదు చేసింది."

"సరదాగా అంటున్నాడులే మహీ. అయినా వినయ్ నీ గురించి మా దగ్గర ఎంత గొప్పగా చెపుతాడో తెలుసా!". డిగ్రీలో కాలేజ్ ఫస్ట్, అలాగే పి.జి లో కూడా యూనివర్సిటీ ఫస్ట్ వస్తుంది. అది తప్పకుండా ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ అనుతుందని చెపుతూ ఉంటాడు.

"అయ్యో, నాన్నా, అవన్నీదానికి ముందే చెప్పేస్తే కలక్టరమ్మకి కొమ్ములొచ్చేస్తే రేపు అందరూ నవ్వారా?" కొమ్ముల కలెక్టరమ్మ అని అనేస్తారు."

ఈలోగా హరిణి వచ్చింది వారింటికి. హాల్ లో సోఫాలో అందరూ కనబడేసరికి ఒక్క క్షణం తటపటాయిస్తూ అలా నిలబడిపోయింది. మహీ వెంటనే లేచి "హాయ్ హరిణీ, కమ్ఇన్!" నీవే ఎప్పుడొస్తావా అని నీ కోసం చూస్తున్నాను తెలుసా?" ఇప్పుడా రావడం అనేసరికి, "సో, సారీ మహీ, గృహప్రవేశం పనుల్లో బిజీగా ఉన్నాను. ఇంకా షాపింగ్ ఉంది."

"ఏమ్మా హరిణీ, బాగున్నావా?" కొత్త ఇల్లు కొన్నావుట, అభినందనలంటూ సందీప్ అనేసరికి, అంతా తపస్వీ ఆంటీ మూలానే అంకుల్ అంటూ చిన్నగా సిగ్గుపడింది.

ఒకవైపు నుండి వినయ్ హరిణినే గమనిస్తున్నాడు. ఈ అమ్మాయేనా హరిణి. వచ్చినప్పటి నుండి అందరి నోట్లోనూ తెగ నానిపోతోంది.

"భలే ఉందే ఈ అమ్మాయి. సన్నగా పొడుగ్గా, లైట్ పింక్ కలర్ డ్రస్ లో, కర్లీ హెయిర్ తో.

"ఆ అన్నట్టు హరిణీ, మా అన్నయ్య వినయ్. యూ.ఎస్ లో ఉంటాడు. వెకేషన్ తీసుకుని వచ్చాడు."

"విన్నూ అన్నయ్యా, తనే హరిణి. ఇంతకముందే చెప్పానుగా!"

"హాయ్ అనుకుంటూ" ఒకరినొకరు లకరించుకున్నారు.

మానస, సందీప్ అక్కడ నుండి లోపల గదిలోకి వెళ్లారు. ఇంక అక్కడ ఉన్నది ముగ్గురే. ఎన్నో కబుర్లు గల గలా చెప్పేసుకుంటూ. హరిణి తన ఉద్యోగం గురించి, మహీ, యూనివర్సిటీ కబుర్లు, వినయ్ అమెరికా కబుర్లతో అక్కడంతా సందడి సందడి గా ఉంది. యూ.ఎస్ లో తమ క్లైంట్స్ చాలామంది ఉన్నారని, అందుకనే రాత్రుళ్లు కూడా పనిచేయవలసి వస్తుందని హరిణి చెప్పింది. "దట్స్ గ్రేట్ అంటూ వినయ్ అన్నాడు."

ఈ అమ్మాయి చాలా తెలివైందని మనసులో అనుకున్నాడు వినయ్.

"షాపింగ్ కి వెడదామా మహీ అంటూ హరిణి అడిగేసరికి వస్తానంటూ, చెప్పడానికి తపస్వి దగ్గరకు వెళ్లింది.

"మీకు బోరుగా ఉందేమో ఇక్కడ అంటూ హరిణి అనేసరికి, బోరేమే లేదుగానీ, నా వెకేషన్ అయిపోతోందే, తిరిగి వెళ్లాలి కదా అన్న బెంగతో ఉన్నాను."

"మీరు యూ.ఎస్ లో నే ఉండిపోతారా అయితే?"

"అలా అనుకోవడం లేదు హరిణి

# పడిలేచిన కెరటం

గారూ, ఒక మూడు నాలుగు సంవత్సరాల పాటు ఉంటానంతే. తరువాత వచ్చేస్తాను."

"అక్కడకు వెళ్లిన వారంతా చెప్పే మాటే ఇది!" కానీ రారు.

హరిణి మాటలకు ఫక్కున నవ్వాడు. ఏమో అందరి సంగతి ఏమోగానీ, నేనైతే గేరంటీగా వచ్చేస్తాను.

"బెట్ అయితే!" బొటన వేలు పైకి చూపిస్తూ అంది.

"య్యా బెట్. మీరు ఓడిపోతే ఏమిస్తారుట, హరిణిని అడిగాడు"

"ఇప్పుడు నేనేమీ చెప్పను, అయితే నేనూ చెప్పను." ఓకే తరువాత చెప్పుకోవచ్చులెండి. నేను తపస్వి ఆంటీ ఇంటి దగ్గరే ఉంటాను కదా!"

ఈ లోగా మహీ వచ్చింది. "పద హరిణీ అంటూ!"

"విన్నూ అన్నా, నీవు వస్తావేమిటి మరి, ఇంట్లో బోర్ గా ఉంటుందేమో నీకు!"

"య్యా, అయితే గంటలకొద్దీ సెలక్షన్లు చేస్తే మటుకు ఉండకుండా వచ్చేస్తాను." లేదులే తొందరగానే వచ్చేద్దాం అంటూ ముగ్గురూ బయలదేరారు.

దారిలో వినయ్, తమ బెట్ గురించి చెప్పాడు. "వావ్ అయితే వెరీ ఇంట్రెస్టింగ్ అంది మహి."

బట్టల షాప్ లో హరిణి ఏవో పట్టుచీరలూ, పట్టు పంచెలూ, అలాగే మహీకి కూడా డిజైనర్ వేర్ డ్రెస్ కొంది.

"నాకెందుకు హరిణీ అనగానే, మా ఇంటి గృహప్రవేశానికి వస్తావుకదా, నీకు పెట్టాలని."

"ఓహో అయితే వచ్చిన వాళ్లందరికీ పెడతారా, కొంటెగా అడిగాడు వినయ్"

"దగ్గరవాళ్లకు పెడతాం, మిగతా వాళ్లకి గిఫ్ట్స్ ఇస్తాం."

"మరి, నేను ఏ కోవకో?"

"మహాశయా, మీరు మా ఆంటీకి అబ్బాయి కాబట్టి, మీరూ దగ్గరే, మీకూనూ అంటూ కుర్తా పైజామాల విభాగానికి దారితీసింది."

"అరే, ఊరికే అన్నాను హరిణీ గారూ."

"మీరు ఎలా అన్నా, మేము పెట్టి ్తామండీ"అంటూ అతనికి నచ్చిన డ్రెస్ ను సెలక్ట్ చేసింది.

మానస, సందీప్ లు పీటల మీద కూర్చుని గృహ ప్రవేశ ఉత్సవాన్ని చాలా బాగా చేసారు. పీటలమీద దంపతులకు పట్టుచీర, పట్టుపంచెలు పెట్టింది హరిణి.

"ఏమిటమ్మా హరిణీ, ఇంత ఖరీదు బట్టలా!"

"అయ్యో ఇది మా ఇంట జరిగే తొలి శుభ కార్యం. చెప్పగానే ఎంతో ఆనందంగా అంగీకరించారు, తీసుకోవాలమ్మా అంటూ సరస్వతమ్మ గారు అనేసరికి కాదనలేకపోయారు.

అలాగే తపస్వికి పట్టుచీర పెట్టి కాళ్లకు నమస్కరించింది హరిణి. ఆనందంతో కన్నీళ్లు పెట్టుకుంది. "అంతా మీ ప్రోత్సాహమే ఆంటీ అంటూ."

"అదేమీ లేదు హరిణీ, నీ ఆశయం కూడా ఇదేనన్నావుగా. ఏదో తోచిన మాట సాయం చేసాను, అంతేనమ్మా" అంటూ హరిణిని హృదయానికి హత్తుకుంది.

హరిణికి, వినయ్ కు శాంతమ్మ గారికి కూడా కొత్తబట్టలు పెట్టింది.

"విన్నూ కి కూడానా అంటూ సందీప్ అనగానే, కావాలని మరీ డిమేండ్ చేసి కొనిపించుకున్నాడు పెదనాన్నా అనగానే అక్కడ నవ్వులు పండాయి.

కంచి పట్టు చీరలో హరిణి అందంగా మెరిసిపోతోంది. సన్నగా, పొడుగ్గా పచ్చని ఛాయతో చూడడానికి దిష్టి తగిలేలా ఉంది. దుబ్బుగా ఉన్న కర్లీ హెయిర్ ను పొట్టి జడవేసుకుంది. ఆ జడ ఆమె అందాన్ని మరింత ద్విగిణీకృతం చేస్తోంది. వినయ్ మాటి మాటికి

# పడిలేచిన కెరటం

హరిణివైపు దొంగ చూపులు చూస్తున్నాడు. ఆమెకు పనుల్లో సహాయం చేస్తున్నాడు.

సరస్వతమ్మ ఆనందం వర్ణనాతీతం. మానస, తపస్వితో సాగనంపేటప్పుడు "ఇలాగే మీరు పూనుకుని మా హరిణికి ఎవరైనా మంచి అబ్బాయిని చూడండమ్మా. దాని పెళ్లి చేసేస్తే నాకు ఒక బాధ్యత తీరుతుందంటూ ప్రాధేయపడింది."

ఈలోగా మహీ హడావిడిగా ఒక పరుగులాంటి నడకతే వచ్చేసి తపస్విని కౌగలించుకుని ముద్దు పెట్టేసింది.

"ఏమిటే ఈ హడావిడి?" అమ్మా ఇప్పుడే నా ఫ్రెండ్ ఫోన్ చేసి చెప్పింది. మా రిజల్ట్స్ వచ్చాయి. యూనివర్సిటీ ఫస్ట్ వచ్చానుట."

"వావ్, ఎంతటి శుభవార్త!"

"అందరికీ చెప్పావా మరి." లేదు ముందు నీకే చెప్పాలని వచ్చాను.

ఇంతలో అందరూ అక్కడకు వచ్చేసారు. "వావ్ మహీ, వాట్ ఏన్ ఎఛీవ్ మెంట్!" పెదనాన్నా, వినయ్, హరిణీ అందరూ కంగ్రాట్స్ చెప్పారు.

అక్కడ ఆనందం అంబరాన్నంటింది.

ఆ శుభవార్త ఈ రోజే రావడం నిజంగా లక్. హరిణీ, మీ ఇంటి గృహప్రవేశం వేళావిశేషం అన్నారందరూ.

అందరూ బయలదేరే సమయాన్న బెంగుళూర్ లో ఉంటున్న అర్జున్ నుండి ఫోన్.

"రమ్య కన్సీవ్ అయిందని, రెండో నెల అని"

వావ్, శుభ వార్తల మీద శుభవార్తలు. మానస, సందీప్ లు బామ్మా,తాత అవబోతున్నారు.

అందరి ముఖాల్లోనూ చిందులేస్తున్న సంతోషాన్ని వర్ణించడానికి భాష లేనట్లుగా ఉంది.

---

మరుసటి రోజు పొద్దుటే ఫ్లైట్ కి మహీ వెళ్లిపోయింది. చాలా పనులున్నాయంటూ.

అది వెళ్లిపోయాకా అందరూ డైనింగ్ టేబిల్ చుట్టూ కూర్చుని టిఫిన్ చేస్తున్నారు. సడన్ గా సందీప్ వినయ్ తో "ఏరా విన్నూ, నీకు పెళ్లి చేసేయాలన్న తలంపులో ఉన్నాం. నీ మనసులో ఎవరైనా ఉంటే చెప్పు, లేకపోతే మేమే చూస్తాం సంబంధం.

"నాన్నా, నేను పెళ్లి చేసుకుంటాను గానీ, మహీ పెళ్లి తరువాతే. దాని కి పెళ్లి కాకుండా నేను చేసుకోను."

"ఓకే, కానీ దానికి కనీసం రెండు సంవత్సరాలు అయినా పడుతుంది. ఐ.ఏ.ఎస్ లో సెలక్ట్ అవడానికి. ఏమో ఎవరికి తెలుసు, ఫస్ట్ అటెమ్ట్ లోనే సెలక్ట్ అవచ్చుకదా?"

అయితే మంచిదేరా విన్నూ, దగ్గరగా అంత టైమ్ ఎలాగూ పడుతుంది.

అప్పుడే చేసుకుంటాను నాన్నా.

"సరే, పోనీ, హరిణి ని చూస్తున్నావు కదా!" ఆ అమ్మాయి మీద నీ అభిప్రాయం?"

"ఓ, తన మనస్సులోని అభిప్రాయాన్ని తండ్రే వెల్లడించేసరికి కొన్ని క్షణాలు మాట్లాడలేదు. హరిణి తనకు బాగా నచ్చింది. తను కోరుకున్న క్వాలిటీస్ అన్నీ ఉన్నాయి. కానీ చెప్పడానికి బిడియ పడ్డాడు. నీ కిష్టమైతే సరస్వతమ్మగారితో మాట్లాడుతాను. హరిణి అభిప్రాయం కూడా లుసుకోవాలికదా?"

తనకి ఇష్టమే అని చెప్పేసరికి తపస్వి మానస వైపు చూస్తూ "నేను చెప్పలేదూ" అన్నట్లు చూసింది.స్వతమ్మగారితోనూ, హరిణి తోగూడా ఈ విషయం పై చర్చించారు. హరిణైతే, అమ్మకు ఇష్టమైతే తనకు అభ్యంతరమేమీ లేదంది.

సరస్వతమ్మ అయితే మా అమ్మాయికి అంత అదృష్టమా అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆనందంతో ఆవిడకు



# పడిలేచిన కెరటం

మాటరాలేదు. అయితే వెంటనే కాదని, వినయ్ అన్న మాటలు చెప్పేసరికి అది న్యాయమే కదా అని ఆవిడన్నారు.

మొత్తానికి సంతోషాలన్నింటినీ మూటగట్టుకుని ముగ్గురూ కాకినాడ వెళ్లిపోయారు.

---

అది చర్లపల్లి జైలు. ఉదయం ఎనిమిది గంటల సమయం. అక్కడ గార్డన్ లో కొంతమంది ఖైదీలు పనిచేస్తుంటే, మరికొందరు వాకింగ్ యార్డ్ ను శుభ్రం చేస్తున్నారు. తనపనిని వెంటనే పూర్తి చేసుకున్న శ్రీకాంత్, యోగా రూమ్ లోకి వెళ్లి యోగా చేస్తున్నాడు. అతనొచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అవబోతున్నాయి. జైలర్ చెప్పిన పనులు శ్రద్ధగా చేయడం, ఎరితోనూ దెబ్బలాటలు పెట్టుకోకపోవడం, శాంతంగా ఉండడం అలవర్చు కున్నాడు. అక్కడ అనేకరకాల వృత్తుల్లో శిక్షణ కూడా ఇస్తున్నారు. కష్టపడి నిజాయితీగా పనిచేస్తూ, అక్కడున్న అందరి అభిమానాన్ని చూరగొన్నాడు. ఖాళీ సమయంలో భగవద్గీత చదవడం, అలాగే అక్కడ జైల్ లైబ్రరీ నుండి మంచి మంచి మహానుభావుల జీవిత చరిత్రలను తెచ్చుకుని చదువుతాడు. తన తోటి ఖైదీలకు వాటి సారాంశాన్ని అందరినీ సమావేశపర్చి బోధిస్తూ ఉంటాడు.

(ఇంకా ఉంది )



కథ



# జీవితాన్ని పోగొట్టుకోకండి ..

ఈ శ్రీనివాస రెడ్డి

"భర్త చనిపోయిన భార్యకు సమాజంలో గౌరవం వుండదు, భార్య మరణించిన భర్తకు కుటుంబం లో ఆదరణ ఉండదు "

మొదటిది ఏమోగాని రెండోది మాత్రం అక్షరాల నిజం అనిపిస్తోంది నాకు. ఆయనను మార్చలేము అని గ )హించిన భార్య , తనతో మాట్లాడిగెలవలేము అని గ్రహించిన భర్త కలసి బతకటమే కదా దాంపత్యం అంటే .

భార్యభర్తల బంధం అంటే రెండు దేహాలు ఒకే ప్రాణం.ఇన్నాళ్ళూ నేనూ జానకి పాలు నీళ్ళలా కలిసిపోయాము. ఒక సారి కలసి పోతే మాత్రం పాలను నీళ్ళ నుండి, నీళ్ళను పాలనుండి వేరు చెయ్యటం ఎవ్వరికీ సాధ్యంకాదు అనుకున్నా. కాని ఆశక్తి కాలానికి వుందని ఇప్పుడే అర్థం అయ్యింది. నా జానకి నానుండి వెళ్ళిపోయింది. పాలు ఆవిరయిన వట్టి నీళ్ళలా , కన్నీళ్ళతో మిగిలాను.

జానకి కాలం చేసి అప్పుడే ఆర్నెల్లు కావస్తోంది. నా జానకి కట్టెల మీద కాలుతుంద నాలో సగం కాలుతున్నట్టు కన్నీళ్ళు పెట్టాను .

తన అస్తికలను గంగలో కలపమని పిల్లల్ని ఎంత ప్రాధేయ పడినా వాళ్ళకు పట్టింది కాదు. అందుకనే నేనే బయలు దేరాను అస్థికలను గంగలో కలపటానికి.తోడుగా రమ్మని అడిగితే ఆఫీసులో శలవలు ఇవ్వరని ఇద్దరు కొడుకులూ మొహం చాటేశారు.

త్రివేణి సంగంలో అస్తికలు కలుపు తుంటే నన్ను నేను సంగమం లో కలిపేసుకున్నట్టు అనిపించింది. ఆ క్షణాన అక్కడే ప్రాణాలు పోతే బాగుండు ననిపించింది. కాని మనం అనుకున్నట్టు జరిగితే జీవితం ఎందుకు ఇలా వుంటుంది. భారమైన హృదయంతో తిరుగు ప్రయాణం అయ్యాను. తిరుగు ప్రయాణంలో డైరక్టు ఫ్లైటు దొరకక పోవటంతో , ఢిల్లీ గుండా వెళ్ళే విమానానికి టిక్కెట్టు తీసుకున్నా. అందుకని ఢిల్లీ ఎయిర్ పోర్టులో విమానం మారాల్సి వచ్చింది విజయవాడకు.

★★★

విజయవాడ విమానం రెండు

# జీవితాన్ని పోగొట్టుకోకండి ..

కథ

గంటలు అలస్యంగా నడుస్తోంది అని తెలియటం తో, ఎయిర్ పోర్టులోని బోర్డింగ్ గేటు దగ్గర వున్న కుర్చీల్లో కూర్చుందామని అటుగా నడిచాను.

అక్కడ ముందు వరసలో, మురికి బట్టలతో ఒకతను కూర్చుని వున్నాడు. అతని వాలకం చూస్తుంటే రోడ్ల మీద అడుక్కునే వాడు కూడా కాస్త నయం అని పిస్తుంది. మీసాలు గడ్డాలు పెరిగి పోయి, చిరిగిన దుస్తుల్లో, కళ్ళు గుంటలు పడి బికారిలా వున్నాడు. అసలతనిని ఎయిర్ పోర్టులోకి ఎలా రానిచ్చారో అర్థం కాలేదు .

కొంపదీసి రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల లలో అడుక్కునే వాళ్ళను అనుమతించినట్టు ,ఇక్కడ కూడా అనుమతిస్తున్నారా అని నాలో నేను గొణుక్కుంటు వెళ్ళి అతని వెనకాల వరసలో కొద్దిగా దూరంగా కూర్చుని అతన్నే గమనించటం మొదలుపెట్టాను.

ఇంతలో ముప్పైఏళ్ళు పై బడ్డ ఒకతను సూడు బూటు వేసుకుని, చేతిలో ఓ ల్యాప్ టాప్ బ్యాగ్ తో మావైపే రాసాగాడు.

దగ్గరగా వచ్చిన అతను బికారి వాడిని చూసి నా లాగానే మనసులో ఈసడించుకుంటూ నేను కూర్చున్న వరస దగ్గర కొచ్చి ఓక్షణం నిలబడ్డాడు. ఏమనుకున్నాడో ఏమో వెళ్ళి నావెనుక వరుసలో కూర్చున్నాడు. నావంక అదోలా చూస్తూ.

ఆక్షణం నామనసుకు చాలా బాధ వేసింది. ఏమిటి అతని గొప్పతనం, నాకన్నా, కాస్త డబ్బు ఎక్కువ వుండి వుండ వచ్చు. అంతమాత్రం చేత నేను అతని పక్కన కూర్చోటానికి కూడా తగనా అని అనిపించింది

"ఇంత కు ముందు నువ్వు చేసిన పనేమిటి " అని వెంటనే నా అంతరాత్మ నన్ను ప్రశ్నించింది

నిజమే నేను చేసిన తప్పును భగవంతుడు వెంటనే నాకు తెలియ చెప్పాడు. బికారి అతనిపట్ల కూడా నేను అలాగే ప్రవర్తించాను, అతను కూడా నాలాగే బాధ పడి వుంటాడు కదా అనిపించింది.

★★★

ఓ పది నిమిషాల తరువాత ఓ ఇద్దరు పోలీసులు వచ్చి అతనిలో ఏదో మాట్లాడి, ఏవో కాగితాలు ఇచ్చి వెళ్ళి పోయారు.అదంతా చూస్తుంటే అతనెవరో నేరస్తుడిలా అనిపిస్తున్నాడు. బహశా వేరే కోర్టుకేమన్నా తీసుకు వెలుతున్నారేమో అని సరిపెట్టుకున్నాను, నాకేమి అర్థం కాక పోయినా.

ఓ రెండు నిమిషాలు అతను చుట్టూ చూసి ఏమనుకున్నాడో ఏమో నా దగ్గరకు వచ్చి ,'సార్, ఒక సారి మీ సెల్ ఫోన్ ఇస్తారా.. ఒక కాల్ "చేసుకుని ఇస్తాను" అన్నాడు అతను ప్రాధేయపడుతూ.

ఇంకోసారి, ఇంకోసారి అయితే అవతలకు పొమ్మనే వాడ్ని, కాని ఇంతకు మునుపు అయిన అనుభవం నా కనుసన్నలలో నే మెదలాడుతూ వుండటంతో, మౌనంగా, నా ఓబులోని సెల్ ఫోన్ తీసి అతనికి ఇచ్చాను అతను దూరంగా వెళ్ళి ఎవరితోనో మాట్లాడు తున్నాడు .

'ఎందుకు సార్ అలాంటి వాళ్ళను ఎంకరేజ్ చేస్తారు. " వెనుకనుంచి మాటలు వినపడ్డాయి.

వెనక్కి తిరిగి చూసాను ఎవరా అని. ఇందాక నన్ను చూసి మనసులో చీదరించుకుంటూ దూరంగా వెళ్లి కూర్చున్న సూటు వేసుకున్న బడా బాబు నా వంక చూస్తూ అంటున్నాడు.

'ఏం జవాబు చెప్పాలో ముందు అర్థం కాలేదు.

'ఏదో ఇబ్బందుల్లో వున్నట్టున్నాడు.. పోనీలెండి "అన్నాను పొడి పొడిగా, అతని వాలకం ముందుగానే అర్థం అవ్వటం వల్ల

"అతని కోసం పోలీసులు కూడా వచ్చారు, తరువాత మీకేమన్నా ఇబ్బంది అవుతుందేమో " అన్నాడు సన్నగా నవ్వుతూ

" నిజమేకదా? అవవవసరంగా ఫోన్ ఇచ్చాను..." అవి నన్నునేను తిట్టు కున్నా



# జీవితాన్ని పోగొట్టుకోకండి ..

కథ

ఓ రెండు నిమిషాల తరువాత, బికారి అతను ఫోన్ తిరిగి ఇస్తూ, "సార్ మీరు ఎక్కడి దాకా ?' అంటూ అడిగాడు.

నేను జవాబు చెప్పకుండా, 'దేనికి"అన్నాను మనసులో భయం తో

" నేను రాజమండ్రి దగ్గర కత్తిపూడి దాకా వెళ్లాలి సార్, కాని పోలీసులు విజయవాడ దాకానే టిక్కెట్లు ఇచ్చారు. మీరు కూడా విజయవాడ అయితే, అక్కడ దిగిన తరువాత రాజుమండి ) కి బస్ టిక్కెట్టు డబ్బులు మీకు ఫోన్పే చెయ్యమని మా ఇంట్లో వాళ్ళకు చెబుదామని' అంటూ చెప్పుకొచ్చాడు.

"పోలీసులు టిక్కెట్లు కొనివ్వటమేమిటి.." అనుమానంగా అడిగాను

నాకు కాస్త దూరంగా కూర్చుంటూ , " నేను ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్ళాను సార్. అక్కడ నా పాస్ పోర్టు, వీసా లాగేసుకుని, ఎడారిలో మండుటెండల్లో గొర్రెలను కాయమని పడేశారు. తిండి తిప్పలు లేవు. వాళ్ళు పెట్టే బాధలు పడలేక , ఎలాగో అలా నా బాధలన్ని వీడియో తీసి ఫేస్ బుక్ లో పెట్టాను . అది కాస్త వైరల్ అయ్యింది . మన ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ నరకం లోనుండి బయట పడేసింది. మన ప్రభుత్వ అధికారులే అక్కడి నుంచి ఫ్లైట లో ఇండియా తీసుకొచ్చి, విజయవాడ దాకా టిక్కెట్టు కొనిచ్చారు' అంటూ వివరంగా చెప్పాడు.

ఇందాక పోలీసులు వచ్చింది టిక్కెట్లు ఇవ్వటానికి అన్న మాట. అతన్ని నేను పొరపాటుగా అర్థం చేసుకు న్నందుకు మనసులోనే క్షమాపణ కోరుకుంటూ ,"అంత కష్టపడి అక్కడికి వెళ్ళటం ఎందుకు, కోరి కష్టాలు తెచ్చుకోవటమే కదా?" అతను చేసింది తప్పన్నట్టు అన్నాను

"ఏం చేస్తాము, సార్ నేనా చదువుకోలేదు ఇక్కడ కూలి పని తప్ప ఇంకొకటి దొరకదు. అక్కడ ఏదో మంచి ఉద్యోగం దొరుకుతే , ఆ డబ్బుతో నాభార్య పిల్లల్ని పోషించుకోవచ్చనే ఆశతో వెళ్ళాను. కాని అలా మోసం చేస్తారనుకోలేదు" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు

అతని పరిస్థితి చూస్తే జాలి వేసింది . దూరపు కొండలు నునుపు అని చాలామందికి తెలియదు . ఉన్నదంట్లోనే కాలో గంజో తాగి బతకవచ్చు అనే ధైర్యం లేక ఇలా పరాయి దేశాలు వెళ్లి మోస పోతున్నారు

"ఊరుకో.. ఏడవకు .. మొత్తానికి బయట పడ్డావుగా. .." అంటూ ఓదార్చే ప్రయత్నం చేసాను.

అతను కళ్ళ నీళ్ళు తుడుచుకుని. "సార్ విజయవాడలో మర్చిపోకండి. " అన్నాడు

"మర్చిపోనులే.. అయినా ఆ డబ్బు నేను ఇస్తాలే... మీవాళ్ళను వేయవద్దని చెప్పు " అంటూ సెల్ ఫోన్ అతనికి ఇవ్వబోయాను

"వద్దు సార్.. మీడబ్బులు ...మా వాళ్ళు వేసింది ఇస్తే చాలు.. "అన్నాడు

'అత్మాభిమానం వున్న మనిషిలా వున్నాడు .. ఇంకొకరు అయితే వెంటనే తీసుకునేవాళ్ళు" అని మనసులోనే అతన్ని అభినందిస్తూ

'ఇప్పుడు ఇండియా కొచ్చి ఏం చేస్తావు ... "అని అడిగాను కుతూహలం కొద్ది

"ఏముంది సార్, అక్కడ చేసిన కూలి పనే ఇక్కడ చేస్తాను, నాభార్య పిల్లల దగ్గర వుంటే అదే పదివేలు" అంటు జవాబు చెప్పాడు

ఆ మాటలు అంటున్నప్పుడు అతని కళ్ళలో మెరప్పుల చూసాను.

అవును ఎంత మంది బతకటం లేదు . బతకడం గొప్పకాదు . అయిన వాళ్ళతో కలిసి బతకటం గొప్ప అయిన వాళ్ళతో కలసి బతికేతప్పుడు కష్టం తెలియదు .అదే జీవితం

ఇన్నాళ్ళు నేను కుడా నా జానకితో గొప్పగా జీవించాను, కాని ఇప్పుడు జానికి లేకుండా.. తల్చుకుంటేనే చాలా బాధగా వుంది... కానితప్పుడు

సాధారణ

# జీవితాన్ని పోగొట్టుకోకండి ..

కథ

బికారి అతను దూరంగా వెళ్ళి కూర్చోవటం గమనించి 'ఏమిటి సార్ ... వాడేదో మీకు కహాని వినిపిస్తున్నాడు." అన్నాడు నా వెనకాల ఉన్న బడాబాబు మెల్లగా నాకు మాత్రమే వినపడేటట్టు "ఏంలేదు అతనికష్టాలేవో అతను చెపుతున్నాడు.. "అంటూ సమాధానం ఇచ్చి

" ఇంతకీ మీరెక్కడికి వెళ్ళాలి అని మాట మార్చాను "

" యుస్ నించి వస్తున్నాను.. విజయ వాడ వెళ్ళాలి.. " అని జవాబిచ్చాడతను

"ఎన్నాళ్లు అయ్యింది మీరు వెళ్ళి యు.ఎస్. "

'ఎన్నో యేళ్ళు ఎక్కడైయ్యింది సార్ నేవెళ్ళి నాలుగేళ్లు, పెళ్లైన ఏడాదికే అమెరికాలో ఉద్యోగం వచ్చింది. ఇంకో ఏడాది వుండి వుంటే గ్రీన్ కార్డ్ వచ్చేది. కాని ఆ ట్రంప్ వెధవ వున్నాడు చూడండి వాడి వల్ల గ్రీన్ కార్డు ఇప్పట్లో వచ్చేటట్టు లేదు ... అంటూ ట్రంపు ను తిట్టిని తిట్టు తిట్టకుండా తిట్టటం మొదలుపెట్టాడు.

"అంటే మీ ఫ్యామిలి ఇక్కడే ఇండియాలోనే వుందా?" పట్టాడు

"అంటే మీ ఫ్యామిలి ఇక్కడే ఇండియాలోనే వుందా?"

"అవునండీ... గ్రీన్ కార్డు వస్తే తీసుకెళ్తామనుకున్నా..ఇప్పట్లో కుదిరేట్టు లేదు.. అందుకే ఏడాదికోసారి వచ్చి చూసి వెళుతున్నా భార్యా పిల్లల్ని "కాస్త బాధ పడుతున్నట్టు నీరసంగా చెప్పాడు.

నాకింకా గుర్తు, నాకు ప్రమోషన్ మీద వేరే ఊరు ట్రాన్స్ఫర్ అయ్యింది. ఒకరకంగా ప్రమోషన్ తీసుకుంటే మా కంపెనీకి నేనే రేజనల్ మేనే జర్ని అవుతాను, కారు, బంగ్లా,బంట్రోతులు అన్నీ ఉచితంగా వస్తాయి. కాని అప్పటికే పిల్లలు ఎదిగి కాలేజి చదువులకు వచ్చారు. వాళ్ల చ దువులు పాడవటం ఇష్టం లేక జానకి వేరే ఊరిలో కాపురం పెట్టటానికి ఇష్ట పడ లేదు. నాకు జానకిని విడిచిపెట్టి వెళ్ళటం ఇష్టంలేక, ప్రమోషన్ వద్దనుకున్నాను.

ప్రమోషన్ వద్దన్న నన్ను చాలామంది పిచ్చివాడిగా చూసారు. జీవితాన్ని అనుభవించటం తెలియదన్నారు.

జీవితాన్ని అనుభవించటం అంటే పెద్ద పెద్ద బంగ్లాల్లో ఒంటరిగా వుంటూ, ఏకాకీ లా కార్లలో తిరగటం కాదు .

స్కూటర్ వెనకాల భార్యను కూర్చొ బెట్టుకుని షికారుకెళితే వచ్చే అనందం, ఒంటరిగా లగ్సరి కారులో తిరిగితే వస్తుందా?

మూడు గదుల ఇల్లైనా భార్యపిల్లలతో కలసి కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేస్తే వచ్చే సంతోషం ఒంటరిగా ఉంటూ పెద్ద బంగ్లాలో బంట్రోతు వడ్డించే భోజనం చేస్తుంటే వస్తుందా?'

ఆ ఆనందాలు , సంతోషాలు వదులుకోలేకే ప్రమోషన్ వద్దను కున్నా,

నేను ఆలోచనలతో పడటం గమనించి, "ఏమిటిసార్ నేనేమన్నా తప్పు చేస్తున్నానా " అన్నాడు.

అబ్బే అదేమీ లేదు " భార్య పిల్లల్ని విడిచిపెట్టి ,అంత బాధ పడుతూ అక్కడ ఉద్యోగం చెయ్యాలా.. ఇక్కడికి వచ్చెయ్యొచ్చు కదా ఎదో ఒక ఉద్యోగం దొరక్క మానదు "

"ఎలా రమ్మంటారు సార్.. చూస్తూ చూస్తూ అంత జీతం వదులు కుని.. "తన అసక్తతను బయట పెట్టుకున్నాడు.

'పెళ్లై ఐదేళ్ళు కాలేదు... నీతో జీవీతాన్ని పంచుకోవటానికి వచ్చిన భార్య నిన్ను వదిలి ఎలావుండ గలుగుతున్నదో ఒకసారి ఆలోచించావా. నువ్వు వచ్చే డబ్బు గురించే ఆలోచిస్తున్నావు కాని, నువ్వు ఏం పోగట్టుకుంటున్నావో నువ్వు ఆలోచించటం లేదు " అంటూ అతనివంక చూస్తూ ప్రశ్నించాను.

# జీవితాన్ని పోగొట్టుకోకండి ..

కథ

నాకేం జవాబు చెప్పాలో అర్థంకాక తలదించుకున్నాడు బడా బాబు

'జీవితం అంటే కేవలం డబ్బు సంపాదించటం మాత్రమేకాదు. జీవితం అంటే మన భార్య పిల్లలతో సంతోషంగా గడపటం. వాళ్ళతో కలసి ఆనందాలు, ఆప్యాయతలు పంచుకోలేనప్పుడు ఎంత డబ్బు సంపాదించి ఏం ఉపయోగం. ఆ ఆనందాలు , సంతోషాలు మళ్ళీ తిరిగి రమ్మన్నా రావు .ఎంత డబ్బు పోసి కొందామనా దొరకవు .వయసులో చిన్న వాడివని నా అనుభవం తో చెబుతున్నాను మరోల అనుకోకు "అంటూ జీవితానికి అర్థం చెప్పాను

తను పోగొట్టుకున్నది ఏమిటో బహుశా అర్థమయినట్లు ఉంది అందుకే ఏమీ మాట్లాడకుండా మౌనాన్ని ఆశ్రయించాడు.


నాకు వాళ్ళు ఇద్దరు పరిచయం అయిన ఆ కొద్ది సమయంలో ఇద్దరికీ పెద్ద తేడా కనపడ లేదు. ఒకరు బతాకలేనేమో అనే భయం తో , భార్య బిడ్డలకోసం పరాయి దేశంలో బానిసలా బతుకుతూ తానేమి పోగొట్టుకున్నాడో తెలుసుకుని తిరిగివచ్చాడు. మరొకడు డబ్బే సర్వస్వం , డబ్బే సంతోషం అనే భ్రమలో బతుకుతూ తానేమి పోగొట్టుకున్నాడో తెలుసుకున్నవాడు.

జీవితంలో ఏదైనా పోగొట్టుకుంటేకాని దాని విలువ తెలిసిరాదు. జీవితం ఓప్రయాణం, ఆప్రయాణంలో నా అనుకునే వాళ్ళతో కలసి సాగితే వచ్చే ఆ ఆనందం వేరు. నా జానకితో కలసి ప్రయాణం చేసాను కాబట్టి దాని విలువ నాకు తెలుసు.

నాజానకి పోగొట్టుకున్నా తరువాత ,నేను పోగేట్టకోవటానికి ఇంకా ఏమిలేదు.ఇంక మిగిలింది నన్ను నేను పోగట్టు కోవటమే. దానికోసమే ఎదురుచూస్తున్నా ...

"సమాప్తం


+++






## మెదడుకు మేత

1.ముగ్గురు వర్తకుల్ని అడవిలో నలుగురు దొంగలు పట్టుకొని పోతున్నారు. ఇంతలో "చంపుతా, మింగుతా" అంటూ ఒక భూతం ఎదురైంది. మొదటివాడు చాలా తెలివైనవాడు. భూతంతో ఇలా అన్నాడు "భూతమా! మేము ఏడుగురం వరుసలో నిలబడుతాము. మొదటి నుండి ప్రతి 4 వ వాణ్ణి లెక్కపెట్టి తిను. వంతు వచ్చిన మొదటి నలుగుర్ని తిని నీదారిన నీవుపో". దయ్యం సరే అంది. వర్తకుడు ఏడుగుర్ని ఒక వరుసలో నిలబెట్టాడు. దయ్యం ప్రతి నాలగవ వాణ్ణి లెక్క పెట్టి తినేసింది; నాలుగుసార్లు దొంగల వంతే వచ్చింది. ఒక్క దెబ్బన దొంగలు, దెయ్యం రెండింటి పీడ వదలించుకున్నాడు వర్తకుడు. ఇందులో అతడు వరుస ఎలా ఏర్పాటు చేశాడు?




సమాధానాలు:1. వర్తకులు 2,3,7 స్థానాల్లో నిలబడ్డారు 2.25

# చిత్ర కథ

ఈ క్రింది బొమ్మకు సరసమైన కథ రాసి పంపండి. ఉత్తమ మైన కథకు నగదు బహుమతి 116/-అందించ బడును.



# చిత్ర కవిత

ఈ క్రింది బొమ్మకు కవిత రాసి పంపండి.
ఉత్తమ మైన కవితకు 58/-నగదు
బహుమతి అందించ బడును.



పంపవలసిన చిరునామా :

sumathi.potilu@gmail.com

ఆఖరుతేది :15-01-2026





ఆధ్యాత్మికం

# ధర్మ సందేహాలు

## ఆలయం గర్భగుడిలోకి ఎందుకు ప్రవేశించరాదు.............!!

మన దేశంలోని కొన్ని ఆలయాల గర్భగుడుల లోనికి కొందరిని రానిస్తున్నారు. ముఖ్యంగా జ్యోతిర్లింగాలను అందరూ స్పర్శించవచ్చు – అని కొందరంటారు.
కానీ కొన్ని ఆలయాలలో గర్భగుడిలోనికి వెళ్ళక పోవడం నియమం. అది శాస్త్రాలు ఏర్పరచినది. ఏ వర్ణంవారు కూడా గర్భగుడిలోనికి రారు. దానికంటూ నియమించిన అర్చకులు తప్ప. దీని వెనుక భౌతిక – ధార్మిక కారణాలున్నాయి..
మూర్తిని తాకాలన్నా, అర్చించాలన్నా సదాచారం, శాస్త్ర నియమాలు అవసరం. అవి అందరికీ సాధ్యం కావు.

"సదాచారం లేనివారు, రజస్వలయైన వారు గుడిలోకి ప్రవేశిస్తే విగ్రహం/లింగంలోని దైవశక్తి ఇంక ఉండదు. వెంటనే ప్రోక్షణాదులు జరపాలి. లేకపోతే క్రమంగా ఆ విగ్రహాదుల్లోకి పిశాచాలు ప్రవేశిస్తాయి.
ఆ గ్రామ, నగరాలలో ఉపద్రవాలు వస్తాయి. వ్యాధులతో , శోకాలతో ప్రేతాలు భయాన్ని కలిగిస్తాయి" – అని శాస్త్రం స్పష్టంగా చెప్తోంది.

సంప్రోక్షణం ప్రకుర్వీత
తద్దోషస్యోపశాంతయే|
దోషైరుపహతం జ్ఞాత్వా
ప్రాసాద ప్రతి మాదికం|| (ఈశ్వర సంహిత)
విలంబనే తు నిష్కృత్యా
వినశ్యేద్దేవ సన్నిధిః|
తత్స్థాః ప్రేతా భయం కుర్యుః
వ్యాధి శోకాదిభిర్నృణామ్|| (విష్ణు సంహిత)

ఆలయంలోని విగ్రహంలో దేవుడున్నాడని విశ్వసిస్తే, వీటినీ విశ్వసించాలి. విగ్రహాన్ని దేవతా శక్తిగా మార్చడం ఒక మహా ప్రక్రియ. ప్రతిమాశోధన – అనేది మంత్ర, యజ్ఞాదులతో చేసి, యంత్రాది, ప్రతిష్ఠాది విధానాలతో ఆ బింబంలో కళాన్యాసం చేసి దేవతని ప్రతిష్ఠిస్తారు. వాటిని స్పర్శించా లన్నా, అర్చించాలన్నా ఆయా నియమాలను అనుష్ఠించే వారికే అర్హత ఉంటుంది.

అయితే దేవాలయంలోని మూర్తిని తాకవలసిన అవసరమేముంది? నమస్కరిస్తేచాలు – ఆ మూర్తినుండి శక్తి తరంగాలు ప్రసరిస్తాయి. ధ్యానిస్తే చాలు – తరించిపోతాం. అందుకే – గర్భగుడి, అంతరాలయం, ముఖమండపం–వంటివి అంద రూ దర్శించి అనుగ్రహం పొందడానికై ఏర్పాటు చేశారు. యుగాలనుండి అందరూ ఆలయానికి వెళ్ళి స్వామి దయను పొందుతున్నారు.

భౌతికంగా ఆలోచించినా – గర్భాలయంలోకి జనం ఎక్కు వైనా, అందరూ తాకుతున్నా ప్రశాంతత దెబ్బతినడం, విగ్రహ శిల అరిగిపోవడం వంటివి జరుగుతాయి. కొద్దిమంది నియమితంగా సేవిస్తే – అవి పదిలంగా ఉంటాయి.
స్థూలంగా ఆలోచిస్తే అసమంజసంగా అనిపించేవి, సూక్ష్మం గా గమనిస్తే సముచితంగా అనిపిస్తాయి. ఆ సూక్ష్మదృష్టి, తెలివిలేని మూర్ఖులు మన మతాన్ని విపరీత దృష్టితో చూస్తున్నారు. వైద్యచికిత్సా కేంద్రాలలో శస్త్రచికిత్సవంటివి జరిగేచోట వైద్యుడు, రోగి తప్ప ఎవరూ ఉండరు. ఎందుకు? అది ఒక సూక్ష్మ విజ్ఞానం. అలాగే దేవతా వ్యవస్థది మరొక సూక్ష్మవిజ్ఞానమే. నమ్మితే ఈ విజ్ఞానాన్నీ నమ్మాలి.

సర్వవ్యాపకుడైన పరమేశ్వరునికి ఏ పరిమితులు, నియమాలు ఉండవు. ఎవరైనా, ఎక్కడైనా, ఎలాగైనా స్మరించి, ధ్యానించి, కీర్తించి ధన్యులు కావచ్చు. కానీ ఒక విగ్రహంగా దివ్యశక్తిని కేంద్రీకరించినప్పుడు మాత్రం నియమాలు వర్తిస్తాయి.

# పిల్లల సైన్స్ కథలు ..



" సి వి రామన్ "

ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ (CV Raman) అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ (Nobel) రావడం గగనం.. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, భౌతిక శాస్త్రంలో నోబెల్ ( Physics Nobel) అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా రికార్డు నెలకొల్పారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్.

సీవీ రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్య దేశాలకు చెందిన శాస్త్రవేత్తలకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా (Indian) ఈ గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసి.. భారత్‌కు నోబెల్ సాధించిపెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు ఆయన.

సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్.. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా (National Science Day) జరుపుకుంటున్నాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయసైన్స్ దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. 1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు.

# పిల్లల సైన్స్ కథలు ..

విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై ఆయన మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ 12 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించారు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి భౌతిక శాస్త్రంలో యూజీ, మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులోనూ గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

పద్దెనిమిదేళ్ల వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై రామన్ రాసిన పరిశోధనా వ్యాసాలు లండన్ నుంచి వెలువడే సైన్స్ జర్నల్ ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధనల పట్ల ఆయనకున్న అభిరుచిని గమనించిన అధ్యాపకులు ఇంగ్లాండు వెళ్లాలని సలహా ఇచ్చారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలో ఇంగ్లాండు వాతావరణానికి ఆయన ఆరోగ్యం సరిపడదని తేల్చడంతో ప్రయాణాన్ని విరమించుకున్నారు. ఆ తర్వాత ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగిగా చేరిన సీవీ రామన్ 1907లో బాధ్యతల రీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు. అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్లి పరిశోధనలు చేసేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ అశుతోష్ ముఖర్జీ.. నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రామన్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని ఆ లేఖలో సూచించారు. అయితే బ్రిటీష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్ పరిశోధనలపై పూర్తిస్థాయి సమయాన్ని వెచ్చించారు.

ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఒకసారి కలకత్తాలో వీధుల్లో తిరుగుతుండగా బౌబజారు స్ట్రీట్ దగ్గర ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూశారు. ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ అమృతలాల్ సర్కార్‌ను కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందారు.

రామన్ తల్లి పార్వతి అమ్మాళ్ వీణను అద్భుతంగా వాయించేవారు. అందుకే రామన్ తొలి పరిశోధనలు వయొలిన్, వీణ, మృదంగం లాంటి సంగీత వాయిద్య పరికరాలపై సాగింది. విజ్ఞాన పరిశోధనలపై తృష్ణతో ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరారు. తాను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై 1921లో లండన్‌లో ఉపన్యాసాలు ఇచ్చారు. శ్రోతల్లోని ఓ వ్యక్తి ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడవుదామని భావిస్తున్నావా అంటూ హేళన చేశాడు. దీంతో రామన్‌కు పరిశోధనలపై మరింత పట్టుదల పెరిగింది. శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతివైపు మళ్లించారు. ఇంగ్లాండు నుంచి తిరిగొస్తూ ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండూ నీలిరంగులో ఉండటాన్ని ఎంతో ఆసక్తితో గమనించాడు. అప్పటిదాకా అనుకుంటున్నట్లు సముద్రపు నీలం రంగుకు కారణం ఆకాశపు నీలిరంగు ప్రతిబింబంగా ఏర్పడటం కాదని.... సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణమని ఊహించాడు. కలకత్తా చేరుకోగానే తన ప్రాకల్పనలను నిరూపించడానికి ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణం గురించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో యువశాస్త్రవేత్తలైన కె.ఆర్.రామనాథన్, కె.యస్ .కృష్ణన్ ఆయనకు అండగా

నిలిచారు. 1927 ఏడాదికి భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి పొందిన కాంప్టన్ ఎక్స్ కిరణాలు పరిశోధన నిజమైనపుడు, కాంతి విషయంలోనూ అది నిజం కావాలంటూ ఆలోచనలో పడ్డాడు.

ఆ ఆలోచనే రామన్ ఎఫెక్ట్‌కు దారితీసింది. అధునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్న రామన్ అనుకున్నట్లుగానే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించారు. ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో వెల్లడించారు.

నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో రామన్ ను సత్కరించింది. రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని కేవలం రూ.200 కూడా విలువలేని పరికరాలతో దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైందని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ కొనియాడారు. ఈ పరిశోధనను గుర్తించిన రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రానికి 1930లో నోబెల్ బహుమతి ప్రధానం చేసింది. సైన్స్‌కు రామన్ చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయనకు 1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి పాటుపడ్డ సీవీ రామన్ 1970 నవంబర్ 21న కన్నుమూశారు.

అత్యంత ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్‌ను 1924లో ఇంగ్లండ్ రాయల్ సొసైటీ సభ్యత్వం.. 1928లో సర్ బిరుదు దక్కింది. ప్రతిష్ఠాత్మకమైన ఫ్రాంక్లిన్ మెడల్ కూడా 1947లో లభించింది. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తారు. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యం, ప్రతిభతో భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం

.★★★

# తాతయ్య కధలు ..

## "శ్రమ విలువ"

సుధావిశ్వం



రంగారావు తన కొడుకు సూరజ్ విషయంలో ఎప్పుడూ దిగులు పడేవాడు. రంగారావు నగరంలో పేరుగన్న ధనికుడు.

అతడి కొడుకు సూరజ్ తల్లి చేతిలో గారాబంగా పెరిగాడు. అతడు బాధ్యత లేకుండా ధారాళంగా డబ్బు ఖర్చు చేసేవాడు. తన చుట్టూ పదిమంది స్నేహితులను వెంటబెట్టుకుని తిరిగేవాడు. ఆ స్నేహితులు సూరజ్ ఖర్చు చేసే డబ్బు కోసం వెంట వుండేవారు.

కొడుక్కి ఎలా బుద్ధివస్తుందోనని దిగులుపడేవాడు రంగారావు.

అనుకోకుండా ఒకరోజు రంగారావు చిన్ననాటి స్నేహితుడు ధర్మారావు వచ్చాడు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ , తమ వ్యాపార వృద్ధి గురించి చర్చించుకున్నారు. ఇద్దరూ వ్యాపారస్థులే కనుక వ్యాపారంలో అభివృద్ధి కోసం సలహాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అప్పుడు మాటల్లో నా తదనంతరం ఈ ఆస్తి ఏమవుతుందో , తన కొడుక్కి ఎలా బాధ్యత తెలుస్తుందో అని తన గోడు వెళ్లబోసుకున్నాడు రంగారావు.

అప్పుడు ధర్మారావు ఆలోచించి ఒక సలహా చెప్పి, ఇలా చేస్తే మీ వాడిలో తప్పక మార్పు వస్తుంది అని చెప్పాడు.

#####

ఆ మరునాడు తన ఒక్కగానొక్క కొడుకు సూరజ్ ని పిలిచి " నీ చదువు అయిపోయింది కదా! నీ పనికిరాని ఫ్రెండ్స్ తో అల్లరిచిల్లరగా తిరగడం ఆపి వ్యాపారం చూసుకో" అన్నాడు

"నాన్నా! అలా అనొద్దు. నా ఫ్రెండ్స్ నా కోసం ఏమైనా చేస్తారు. ఇంకొన్నాళ్ళు నన్ను ఇలా ఆనందంగా వుండనీయండి. అప్పుడే అన్ని బాధ్యతలు నాపై పెట్టొద్దు. నాకో లక్ష రూపాయలు కావాలి ఇవ్వండి పార్టీ ఇవ్వాలి ఫ్రెండ్స్ కి" అన్నాడు.

"నేను ఇవ్వను. నువ్వు కష్టపడి సంపాదించు" అంటే ఆయన భార్య

" అదేంటండి! ఒక్కగానొక్క కొడుకు. వాడికే కదా ఇదంతా. ఎందుకు అలా అంటున్నారు" అని డబ్బుల కట్ట తెచ్చి ఇచ్చింది కొడుక్కి.

అందులోనుంచి తనకు కావాల్సినంత తీసుకుని మిగతాది టేబుల్ పైన విసిరికొట్టాడు సూరజ్.

"ఇది నా స్వార్జితం. అందుకే దాని విలువ నీకు తెలియట్లేదు నీకు ఉన్నది ఖర్చు చేయడం తప్ప. నువ్వు సొంతంగా కష్టపడి న్యాయంగా ఒక్క లక్ష సంపాదించు చాలు. అప్పుడు నిన్ను నమ్ముతాను. నీ ఫ్రెండ్స్ కి ఇంట్లోంచి వచ్చేసాను

అని చెప్పు, మా నాన్న డబ్బులు ఇవ్వనన్నాడు అని చెప్పు అప్పుడు ఎవరైనా నీకు తోడుగా వుంటారేమో చూడు. ఉంటే వాడే నీకు నిజమైన మిత్రుడు. ఆనందం లో నే కాదు కష్టాల్లో కూడా తోడుగా వుండేవాడే నిజమైన స్నేహితుడు" అన్నాడు.

"చూసుకోండి అదేమీ గొప్పా! ఈజీగా సంపాదిస్తాను. నా ఫ్రెండ్స్ ను అడిగితే వాళ్లే ఇస్తారు. ఎన్నోసార్లు వాళ్లకు ఖర్చు చేసాను. ఛాలెంజ్" అన్నాడు సినిమాలో హీరోగారి డైలాగ్ లా

######

ఫ్రెండ్స్ అందరినీ డబ్బులు అడిగాడు విషయం వివరించి. కానీ వీడికిస్తే మళ్ళీ తిరిగిరావు మన డబ్బులు అనుకుని ఎవ్వరూ సాయం చేయకుండా ఏదో ఒకటి చెప్పి తప్పించుకున్నారు.

నీరసం వచ్చింది. జాబ్స్ కోసం తిరిగాడు తనకు కావాల్సిన జాబ్ లేదు. ఆ రోజంతా ఇంటికి వెళ్ళడానికి ఉక్రోషం వచ్చింది. దాంతో అలాగే తిరిగాడు పట్టుదల గా ఏ చిన్న జాబ్ అయిన చేద్దామని.

చివరికి ఓ చిన్న హోటల్ లో ఎవరో సర్వర్ రాకపోవడంతో సూరజ్ కి పని దొరికింది. ఆ వారం అంతా పని చేస్తే వారం జీతం చేతిలో పెట్టారు. అతి తక్కువ డబ్బు అయినా అవి చేతిలో పట్టుకుంటే ఎంతో ఆత్మ సంతృప్తి, ఆనందం కలిగాయి.

ఇంటికి వెళ్లి తను ఈ వారంలో సంపాదించిన మొత్తం అని జాగ్రత్తగా టేబుల్ పై పెట్టాడు.

రంగారావు స్నేహితుడైన ధర్మారావుతో కలిసి కూర్చుని ఉన్నాడు అక్కడ. కొడుకు ప్రయోజకుడు అయ్యాడని సంతోషిస్తున్న రంగరావును సైగ తో వారించి,

ధర్మారావు "నువ్వు సంపాదించింది ఇంతేనా" అంటూ చేతిలోకి తీసుకుని లెక్కించినట్టు చేసి టేబుల్ పైకి విసిరాడు. ఆ డబ్బులో కొంత చిల్లర కూడా వుందేమో దొర్లుకుంటూ కింద పడ్డాయి.

వెంటనే కోపం, ఉక్రోషం వచ్చిన సూరజ్ " నేను ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బు అలా విసిరేస్తారేంటి మామయ్యా?" కోపంగా అని కిందపడ్డవి జాగ్రత్తగా తీసి టేబుల్ పై పెట్టాడు.

అప్పుడు ధర్మారావు చిరునవ్వు తో "సూరజ్! ఇప్పుడైనా డబ్బు విలువ తెలిసిందా నీకు! మనం ఎంత సంపాదించినది ముఖ్యం కాదు. ఎలా సంపాదించాము అన్నదే ముఖ్యం. కష్టపడి, న్యాయం గా సంపాధిస్తే దాని విలువ ఎక్కువ. అయాచితంగా వస్తే దాని విలువ తెలియదు. నిన్నటివరకూ మీ నాన్న సంపాదించింది ఎంత విచ్చలవిడిగా ఖర్చు చేసావు ఆలోచించుకో! కానీ అప్పటికి, ఇప్పటికీ తేడా నీకే తెలుస్తోందిగా!

మనిషి ఎదుగుతున్న కొద్దీ కొన్ని బాధ్యతలు నిర్వర్తించాలి. ఇప్పుడు నువ్వు నాన్న వ్యాపారం చూసుకుంటూ, పెళ్లి చేసుకుని ఆయనకు కాస్త విశ్రాంతి ని ఇవ్వాలి. మనిషి జీవితం హక్కులే కాదు బాధ్యతలతో కూడా ముడిపడి ఉంది. తల్లిదండ్రుల పట్ల కొన్ని బాధ్యతలు, పెళ్లి చేసుకున్నాక భార్యాపిల్లల పట్ల కొన్ని బాధ్యతలు, మనం జీవించే ఈ సమాజం పట్ల కొన్ని బాధ్యతలు ఉంటాయి ప్రతి మనిషికీ.

జీవితంలో ఏ దశలో దానికి అనుగుణంగా ఆ బాధ్యత నిర్వర్తించాలి" అంటూ హితబోధ చేసాడు ఇనుము వేడి మీద ఉన్నప్పుడే సమ్మెట దెబ్బలు వేయాలి అనుకుని.

డబ్బు విలువ తెలుసుకున్న సూరజ్ తండ్రి చెప్పినట్టుగా విని వ్యాపారం బాగా అభివృద్ధి చేసాడు. ధర్మారావు తన కూతురిని ఇచ్చి వివాహం చేసాడు. అలా రంగారావు దిగులు తీరింది.

శుభం

# సృజన






## దారి కనిపెట్టటానికి సహాయం



## బొమ్మకు రంగులు వెయ్యండి



## తప్పులు కనిపెట్టండి





# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




బహుళ వనరుల నుండి ఆదాయం మెరుగుపడుతుంది మరియు విదేశీ ప్రయాణం లేదా విదేశీ సంపాదన అనుకూలంగా కనిపిస్తుంది. విద్యార్థులు పరధ్యానాలను ఎదుర్కొంటారు, కానీ పోటీ పరీక్షల అభ్యర్థులు స్థిరమైన దృష్టితో విజయం సాధించగలరు. కుటుంబ జీవితం అప్పుడప్పుడు విభేదాలతో మిశ్రమ క్షణాలను చూపిస్తుంది, అయినప్పటికీ ఆర్థిక స్థిరత్వం బాలపడుతుంది మరియు తోబుట్టువులతో సంబంధాలు వెచ్చగా ఉంటాయి. ప్రేమ సంబంధాలు అపార్థాలను ఎదుర్కొంటాయి, అయితే వివాహ జీవితం సహకారంతో మరియు మద్దతుగా ఉంటుంది. ఆరోగ్యం నిర్వహించదగినది, అయినప్పటికీ పాత సమస్యలు తిరిగి తేలెట్టవచ్చు మరియు మీ తండ్రి ఆరోగ్యానికి జాగ్రత్తగా శ్రద్ధ అవసరం కావచ్చు. సామాజిక ఖ్యాతి మెరుగుపడుతుంది.




సుదీర్ఘ ప్రయాణాలు మరియు ఉద్యోగ బదిలీలు సాధ్యమే, మరియు ఉద్యోగ మార్పు కోరుకునే వారు విజయం సాధించవచ్చు. వ్యాపారవేత్తలు పనికి సంబంధించిన ప్రయాణాల నుండి లాభం పొందుతారు, అయితే ఉద్యోగ వ్యక్తులు తప్పులను నివారించడానికి దృష్టి పెట్టాలి. ప్రేమ సంబంధాలు బంధం మరియు ప్రయాణ క్షణాలతో అనుకూలంగా ఉంటాయి, అయితే వివాహ జీవితం తరువాత మెరుగుపడటానికి ముందు ఉద్రిక్తతతో ప్రారంభమవుతుంది. కుటుంబ జీవితం కొన్ని విభేదాలను చూస్తుంది కానీ మొత్తం సామరస్యం తిరిగి వస్తుంది మరియు తోబుట్టువులతో సంబంధాలు తీపిగా ఉంటాయి. విద్యార్థులు పరధ్యానం కారణంగా మరింత కష్టపడి పనిచేయాలి కానీ ఇంటర్వ్యూలు మరియు పోటీ పరీక్షలలో విజయం సాధించవచ్చు, ముఖ్యంగా రెండవ భాగంలో. ఆర్థికంగా, ఈ నెల ఆదాయం పెరుగుదల, పెట్టుబడి లాభాలు మరియు గురు మరియు శని నుండి మద్దతుతో బలంగా ఉంటుంది. వ్యాపారం మరియు స్టాక్ మార్కెట్ వెంచర్లు లాభాన్ని తీసుకురావచ్చు




ఆకస్మిక ఖర్చులు మరియు పనిభారం ఒత్తిడి ఏర్పడవచ్చు, అయితే పదవ ఇంట్లో శని మిమ్మల్ని కష్టపడి పని చేయిస్తుంది. బదిలీ లేదా ఉద్యోగ మార్పు సాధ్యమే, మరియు వ్యాపారవేత్తలు ప్రయాణం మరియు కొత్త అవకాశాల నుండి లాభం పొందవచ్చు. మొదటి వారం తర్వాత ప్రేమ సంబంధాలు సానుకూలంగా ఉంటాయి, బంధం మరియు సంతోషకరమైన క్షణాలను అందిస్తాయి, అయితే వివాహ జీవితం అప్పుడప్పుడు అహం ఘర్షణలతో స్థిరంగా ఉంటుంది. కుటుంబ జీవితం విభేదాలతో ప్రారంభమవుతుంది కానీ క్రమంగా సామరస్యంగా మారుతుంది మరియు తోబుట్టువులతో సంబంధాలు నెల మధ్యలో మెరుగుపడతాయి. విద్యార్థులు సవాళ్లను ఎదుర్కొంటారు కానీ స్థిరమైన ప్రయత్నం ద్వారా విజయం సాధించగలరు, విదేశాలలో పోటీ పరీక్షలు మరియు ఉన్నత చదువులకు మంచి అవకాశాలు ఉంటాయి. ఆర్థికంగా, మొదటి అర్ధభాగం బలహీనంగా ఉంటుంది, కానీ రెండవ భాగంలో ఆదాయం, లాభాలు మరియు ఆస్తి లాభాలు పెరుగుతాయి.




# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ఒత్తిడి మరియు ఊహించని సవాళ్లు పెరుగుతాయి. కెరీర్ జీవితం ఒత్తిడి మరియు అవకాశాలతో చురుగ్గా ఉంటుంది మరియు చాలా మందికి నెల మొదటి భాగంలో ప్రమోషన్లు లభించవచ్చు. వ్యాపారంలో ఒడిదుడుకులు ఎదురవుతాయి, అయితే దూరపు సంబంధాలు మరియు విదేశీ ఒప్పందాలు వృద్ధిని తెస్తాయి. లోతైన బంధంతో ప్రేమ సంబంధాలు మెరుగుపడతాయి మరియు ప్రేమ వివాహం కూడా జరిగే అవకాశం ఉంది, అయితే అప్పుడప్పుడు అపార్థాలు తలెత్తవచ్చు. వివాహిత స్థానికులు తమకు లేదా వారి జీవిత భాగస్వామికి ఉద్రిక్తత మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంబ జీవితం సున్నితంగా ఉంటుంది, వాదనలు మరియు తల్లిదండ్రుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. ఆర్థికంగా ఖర్చులు ఎక్కువగా ఉంటాయి అయితే ప్రమోషన్, వ్యాపారం లేదా ఆకస్మిక లాభం ద్వారా కొన్ని లాభాలు రావచ్చు. ఊహించని రాబడి అవకాశాలు ఉన్నప్పటికీ పెట్టుబడులలో జాగ్రత్త అవసరం. ముఖ్యంగా రెండవ భాగంలో అంతరాయాలు పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు మరింత కష్టపడి పనిచేయాలి.




అజాగ్రత్త అనారోగ్యానికి దారితీస్తుంది, కాబట్టి స్థిరమైన స్వీయ సంరక్షణ చాలా అవసరం. ప్రేమ సంబంధాలు బలపడతాయి మరియు ప్రేమ వివాహం చేసుకునే బలమైన అవకాశాలు ఉన్నాయి, అయితే అవివాహిత స్థానికులు వివాహ ప్రతిపాదనలను స్వీకరించవచ్చు. వివాహిత వ్యక్తులు పరిస్థితులను ఓపికగా నిర్వహించాలి మరియు వారి జీవిత భాగస్వామి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. అధిక ఖర్చుల కారణంగా ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది, అయితే స్థిరమైన ఆదాయం నెల చివరిలో ఉపశమనం ఇస్తుంది. కుటుంబ జీవితం మిశ్రమ క్షణాలను తెస్తుంది మరియు అప్పుడప్పుడు మాటల్లో చేదును కలిగిస్తుంది, అయినప్పటికీ బృహస్పతి మద్దతు తోబుట్టువులతో సామరస్యాన్ని కొనసాగించడానికి సహాయపడుతుంది. కెరీర్ ఒడిదుడుకులను తెస్తుంది, ప్రత్యర్థుల నుండి కార్యాలయంలో సవాళ్లు కానీ చివరికి విజయం. గత ప్రయత్నాలు, దీర్ఘకాలిక ప్రణాళిక మరియు అనుభవజ్ఞులైన వ్యక్తులతో సహకారం ద్వారా వ్యాపారం మెరుగుపడుతుంది.




దీర్ఘకాలిక ప్రణాళిక, భాగస్వామ్యాలు మరియు లాభదాయకమైన ప్రయాణాల ద్వారా వ్యాపార కార్యకలాపాలు విస్తరిస్తాయి. విద్యార్థులు ప్రారంభంలో ఏకాగ్రతతో ఇబ్బంది పడవచ్చు, కానీ స్థిరమైన ప్రయత్నం మరియు తరువాత గ్రహాల మద్దతు మంచి విద్యా ఫలితాలను తెస్తుంది. కుటుంబ జీవితం సాధారణంగా సామరస్యం మరియు పరస్పర మద్దతుతో సానుకూలంగా ఉంటుంది, అయినప్పటికీ అప్పుడప్పుడు విభేదాలు మరియు తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తుల పట్ల ఆకర్షణ కారణంగా ప్రేమ జీవితం గందరగోళంగా అనిపించవచ్చు, కానీ స్థిరమైన సంబంధాలు మరింతగా పెరుగుతాయి మరియు వివాహానికి కూడా దారితీయవచ్చు. వివాహిత వ్యక్తులు ఒత్తిడిని తగ్గిస్తారు, అయినప్పటికీ వారి జీవిత భాగస్వామి ఆరోగ్యానికి శ్రద్ధ అవసరం కావచ్చు. ఆర్థికంగా బహుళ వనరులు మరియు లాభదాయక అవకాశాల ద్వారా ఆదాయం పెరుగుతుంది, కానీ ఆకస్మిక ఖర్చులు – ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించినవి – ఒత్తిడిని సృష్టించవచ్చు.



# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ఉద్యోగ ఒత్తిడి, విభేదాలు లేదంటే ఉద్యోగ మార్పు అవకాశంతో కెరీర్ అస్థిరతను ఎదుర్కోవచ్చు,అయితే వ్యాపార యజమానులు పురోగతి మరియు మంచి లాభాలను ఆశించవచ్చు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇబ్బంది పడవచ్చు, పరధ్యానం మరియు విద్యా జాప్యాలను ఎదుర్కొంటారు.కుటుంబ జీవితం మితంగా ఉంటుంది, అప్పుడప్పుడు విభేదాలు మరియు తల్లి ఆరోగ్యంపై ఆందోళనలతో కూడిన సామరస్యంతో, తోబుట్టువులు మరియు తండ్రి నుండి మద్దతు బలంగా ఉంటుంది.అప్పుడప్పుడు విభేదాలు మరియు తల్లి ఆరోగ్యంపై ఆందోళనలతో కూడిన సామరస్యంతో, తోబుట్టువులు మరియు తండ్రి నుండి మద్దతు బలంగా ఉంటుంది. ప్రేమ సంబంధాలు ఆప్యాయతను చూపుతాయి కానీ అహంకార ఘర్షణలను కూడా చూపుతాయి, అయితే మంచి అవగాహన మరియు మద్దతుతో వివాహ జీవితం క్రమంగా మెరుగుపడుతుంది.




మీరు అనేక చిన్న ప్రయాణాలు చేయవచ్చు – కొన్ని పని కోసం, కొన్ని ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం మరియు మరికొన్ని స్నేహితులతో విశ్రాంతి కోసం. నెల మొదటి సగం పనిలో సమస్యలను తీసుకురావచ్చు, కానీ చివరి సగం మంచి గుర్తింపు మరియు విజయాన్ని ఇస్తుంది. వ్యాపారవేత్తలు అనుకూలమైన వృద్ధిని చూస్తారు, అయితే నెల చివరిలో కుటుంబ సంబంధిత అంతరాయాలు కనిపించవచ్చు. ప్రేమ సంబంధాలు పరీక్షించబడతాయి, దీనికి ఓపిక మరియు పరిపక్వత అవసరం, అయితే నెల గడిచేకొద్దీ వైవాహిక జీవితం సజావుగా మరియు మరింత మద్దతుగా మారుతుంది. ఆర్థికంగా గత పెట్టుబడుల నుండి లాభాలతో నెల మితంగా ఉంటుంది, కానీ జాగ్రత్తగా ఖర్చు చేయడం అవసరం. కుటుంబ ఆటంకాల కారణంగా విద్యార్థులు అడ్డంకులను ఎదుర్కోవచ్చు కానీ క్రమశిక్షణతో కూడిన ప్రయత్నం ద్వారా విజయం సాధించవచ్చు, ముఖ్యంగా పోటీ పరీక్షలలో కుటుంబ జీవితం ఒడిదుడుకులను చూడవచ్చు మరియు ప్రారంభంలో తోబుట్టువుల ఆరోగ్యం మరియు తరువాత తల్లి ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం.




ఈ నెల ధనుస్సురాశి వారికి మధ్యస్థమైన సవాళ్లను తీసుకురావచ్చు, నాల్గవ ఇంట్లో శని మరియు ఏడవ ఇంట్లో తిరోగమన బృహస్పతి స్థిరత్వం మరియు సంబంధాలను ప్రభావితం చేస్తాయి. మూడవ ఇంట్లో రాహువు ధైర్యాన్ని పెంచుతాడు కానీ అశాంతిని కూడా సృష్టించవచ్చు, తొమ్మిదవ ఇంట్లో కేతువు అదృష్టం మరియు ఆధ్యాత్మిక సమతుల్యతను ప్రభావితం చేస్తాడు. రెండవ ఇంట్లో సూర్యుడు, కుజుడు, బుధుడు మరియు శుక్రుడు ఆర్థిక మరియు కుటుంబ చర్చలను బలోపేతం చేస్తారు, అయితే కమ్యూనికేషన్ పదునుగా మారవచ్చు. తరువాతి భాగంలో ఈ గ్రహాలు మూడవ ఇంటికి వెళ్లి శక్తివంతమైన పంచగ్రహి యోగాన్ని ఏర్పరుస్తాయి, ఇది ఆత్మవిశ్వాసం, ప్రయాణం మరియు సామాజిక కార్యకలాపాలను పెంచుతుంది. కెరీర్ వారీగా ఈ నెల సహోద్యోగులతో మిశ్రమ ఫలితాలను తెస్తుంది, బహుశా ఇబ్బందులకు గురిచేస్తుంది, అయినప్పటికీ కష్టపడి పనిచేయడం ఫలితాలను ఇస్తుంది. వ్యాపార స్థానికులు రిస్క్ తీసుకోవడం మరియు విస్తరణ నుండి ప్రయోజనం పొందుతారు.



# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




కెరీర్ లో కష్టపడి పనిచేయడం అవసరం కానీ చివరికి మీకు గుర్తింపు నుండి మద్దతు మరియు జీతం పెరుగుదల లభిస్తుంది.వ్యాపార స్థానికులు చట్టపరమైన సమస్యలు, భాగస్వామి అభిప్రాయభేదాలు మరియు నెమ్మదిగా పురోగతిని ఎదుర్కోవచ్చు, అయితే రెండవ సగం లాభ అవకాశాలను తెస్తుంది. విద్యార్థులకు అనుకూలమైన నెల ఉంటుంది, కుటుంబ పరధ్యానం ఉన్నప్పటికీ మెరుగైన దృష్టి మరియు మెరుగైన పరీక్ష పనితీరుతో. రెండవ భాగంలో కుటుంబ జీవితం వాదనలు, ఆధిపత్య సమస్యలు మరియు తోబుట్టువుల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. ఎక్కువ బంధంతో ప్రేమ సంబంధాలు బలపడతాయి, అయితే వివాహ జీవితం అహంకార ఘర్షణలు, కోపం మరియు అత్తమామల జోక్యంతో బాధపడవచ్చు. ఆర్థికంగా, మొదటి సగం పెరుగుతున్న ఖర్చుల కారణంగా బిగుతుగా అనిపించవచ్చు, కానీ బహుళ వనరులు, ఆస్తి లాభాలు లేదా పెండింగ్ చెల్లింపుల ద్వారా ఆదాయం తరువాత మెరుగుపడుతుంది. బృహస్పతి మరియు కేతువు ప్రభావం వల్ల పిత్త రుగ్మతలు, జీర్ణ సమస్యలు, ఆహార విషప్రయోగం, మూలాలు లేదా కాలేయ సంబంధిత సమస్యల ప్రమాదాలతో ఆరోగ్యం అస్థిరంగా ఉంటుంది.




జీవిత భాగస్వామితో విభేదాలు, భావోద్వేగా దూరం మరియు సామరస్యం లేకపోవడం వివాహిత స్థానికులను ఇబ్బంది పెట్టవచ్చు, అయితే ప్రేమ సంబంధాలు పదేపదే చేసిన ప్రయత్నాల తర్వాతే విజయాన్ని తెస్తాయి. కుటుంబ జీవితం ప్రేమను చూపిస్తుంది కానీ పోటీ మరియు అహం ఘర్షణలను కూడా కలిగిస్తుంది, ఇది తాత్కాలిక చేదును కలిగిస్తుంది. కెరీర్ బిజీగా మరియు అధిక పనిభారం మరియు ఒత్తిడితో బిజీగా ఉంటుంది మరియు వ్యాపార భాగస్వామ్యాలు కేతువు ప్రభావం కారణంగా అపార్థాలను ఎదుర్కోవలసి ఉంటుంది. మొదటి అర్ధభాగం ఆర్థికంగా అస్థిరంగా అనిపిస్తుంది, అయినప్పటికీ ఆదాయం క్రమంగా పెరుగుతుంది మరియు విదేశీ వనరులు లాభాలను తెస్తాయి. ఆకస్మిక ఖర్చులు పొదుపును దెబ్బతీస్తాయి, కానీ శని సంపద చేరడం మరియు ఆస్తి ప్రయోజనాలకు మద్దతు ఇస్తుంది. విద్యార్థులు బలమైన దృష్టి, మంచి పరీక్ష ఫలితాలు మరియు విదేశీ ప్రవేశాల అవకాశాలతో అనుకూలమైన మాసాన్ని ఆస్వాదిస్తారు.




రీర్ పరంగా మీరు చాలా కష్టపడి పని చేస్తారు మరియు పనులను తిరిగి చేయవలసి రావచ్చు. వ్యాపారవేత్తలు ఈ నెల ప్రారంభంలో మంచి లాభాలను మరియు తరువాత విదేశీ పరీఛాయాల ద్వారా వృద్ధిని ఆశించవచ్చు, ముఖ్యంగా వారు దీర్ఘకాలిక ప్రణాళికా పైన దృష్టి పెడితే. విద్యార్థులు ప్రారంభంలో పరధ్యానాలను ఎదుర్కోవచ్చు, కానీ రెండవ అర్ధభాగంలో ఏకాగ్రత మెరుగుపడుతుంది, ముఖ్యంగా ఉన్నత విద్య లేదా విదేశీ ఆధ్యాయన అవకాశాలలో వారు బాగా రాణించడానికి సహాయపడుతుంది. పెద్దల మద్దతుతో కుటుంబ జీవితం ఎక్కువగా సానుకూలంగా ఉంటుంది, అయినప్పటికీ ప్రయాణం లేదా బాధ్యతలు మిమ్మల్ని కొంతకాలం ఇంటి నుండి దూరంగా తీసుకెళ్లవచ్చు. ప్రేమ సంబంధాలు అపార్థాలు లేదా భావోద్వేగ హెచ్చుతగ్గులా కారణంగా ప్రేమ క్షణాలు మరియు విభేదాలను తెస్తాయి, అయితే నిజాయితీ మరియు పరస్పర మద్దతు కారణంగా వివాహ జీవితం స్థిరంగా ఉంటుంది. ఆర్థికంగా, మొదటి అర్ధభాగంలో ఆదాయం బలంగా ప్రవహిస్తుంది, కానీ రెండవ అర్ధభాగంలో పెరుగుతున్న ఖర్చులకు కఠినమైన బడ్జెట్ అవసరం.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక 2026 నుండి

ప్రతి వెల. **రూ. 50 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 500/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 2500/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

